

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

27-8-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 208, పేజీలు : 10+6 వెల : 6.50


రూ.500కోట్లకు చేరిన శ్రీవాణి ట్రస్టు విరాళాలు

బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న తిరుమల

3లో

## కాంగ్రెస్‌కు 'నై' గులాం

### పదవులు, ప్రాథమిక సభ్యత్వానికి సైతం ఆజాద్ రాజీనామా

### రాహుల్ వల్ల కాంగ్రెస్‌కు ఈ దుస్థితి అంటూ నిశిత విమర్శలు

### సోనియాకు లేఖ పంపిన గులాం నబీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక నేత, 50 ఏళ్లపాటు కాంగ్రెస్ పార్టీకే సేవలందించిన కేంద్రమాజీ మంత్రి గులామ్‌నబీ ఆజాద్ కాంగ్రెస్ పార్టీలోని అన్నిపదవులతోపాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామాచేసారు. తన రాజీనామాలేఖను పార్టీ అధినేత్రి సోనియాగాంధీకి ఆయన పంపించారు. తన రాజీనామాలేఖలో తన రాజకీయ అరంగేట్రం కాంగ్రెస్‌పార్టీతోనే జరిగిందని, జమ్ము కాశ్మీర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రారంభించిన తన రాజకీయ జీవితం అంచలంచెలుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగిందని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ పార్టీ ఉపాధ్యక్షుడిగా వచ్చిన తర్వాత పార్టీలో అప్పటివరకూ కొన సాగుతున్న సంప్రదింపుల

≫2



## కడ ఊపిరిదాకా రాజ్యాంగ పరిరక్షణకే కృషి

- సాధారణ కుటుంబం నుంచి 'సుప్రీం'దాకా ఎదిగా..
- కరెంటును చూసింది నా 12వ యేటనే..
- జడ్జిల పోస్టుల భర్తీ చాలా వరకు పూర్తి
- న్యాయ వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానం పెంచాలి
- వీడ్కోలు సభలో కృతజ్ఞతలు తెలిపిన ఎన్వీ రమణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** న్యాయస్థానాల్లో పెండింగ్‌కేసుల పరిష్కారం అనేది ఇపుడు న్యాయవ్యవస్థకు అతిపెద్ద సవాల్‌గా నిలిచిందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీరమణ పేర్కొన్నారు. చీఫ్‌జస్టిస్‌గా శుక్రవారం పదవీవిరమణ చేస్తున్న సందర్భంగా ఆయనకు ఏర్పాటుచేసిన వీడ్కోలు సభలో ఆయన ప్రసంగించారు. పెండింగ్‌ఫరిష్కారానికి తగినంతగా సమయం కేటాయించలేకపోయానని, కేసుల లిస్టింగ్, పోస్టింగ్ వంటి వాటికి పూర్తిస్థాయి సమయం కేటాయించలేకపోయానన్నారు.

≫2

## మహిళలకూ 'జీవన క్రాంతి'

### వైఎస్సార్ సన్నజీవుల నష్టపరిహారం పథకంతో ఇన్సూరెన్స్ సౌకర్యం

### సిఎం జగన్



**విజయవాడ, ఆగస్టు26, ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయ అనుబంధరంగాల్లో స్త్రీల భాగస్వామ్యం వృద్ధి చేసేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది.వ్యవసాయంతో పాటుగా పాడి పరిశ్రమ,ఇతర అనుబంధ శాఖల్లో స్త్రీల కనబరిచే ఆసక్తిని ప్రభుత్వం గుర్తించింది.అందుకు అనుగుణంగా సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా జీవన క్రాంతి పథకంలో గ్రామీణ మహిళలను చేర్చనున్నది.సీఎం జగన్మోహనరెడ్డి ఈ అంశంలో అధికారులకు ఎప్పటికప్పుడు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు.ఈ సందర్భంలో ఆయన వ్యవసాయంలో రైతులు కీలక పాత్రను పోషిస్తున్న వాస్తవాన్ని గుర్తించాలని స్పష్టం చేసారు.వ్యవసాయానికి అనుబంధంగా పాల ఉత్పత్తి రంగాన్ని అభివృద్ధి చేస్తున్నట్లుగానే జీవక్రాంతి పథకాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.మహిళలకు మెరుగైన జీవనోపాధి, తద్వారా సుస్థిర ఆదాయం లక్ష్యమే 'జగనన్న జీవక్రాంతి'పథకం ముఖ్య ఉద్దేశమన్నారు.రైతులకు వ్యవసాయంతో పాటుగా ప్రత్యామ్నయ ఆదాయ వనరులను వృద్ధి చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం అనేక సంక్షేమపథకాలను అందుబాటులోకి తీసుకుని వస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు, సీఎం జగన్ జీవనక్రాంతితో పాటుగా వ్యవసాయరంగంలో అందుబాటులోకి తీసుకుని వచ్చిన వివిధ పథకాల అమలుపై ఎప్పటికప్పుడు విస్తృత స్థాయిలో పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. అధికారులకు ఈ పథకాల అమలుకు సంబందించి అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.ఏపీ సమాచార పౌరసంబంధాల శాఖ అందించిన వివరాలను అనుసరించి ఈ సందర్భంగా సీఎం జగన్ ఇల్లాలు బాగుంటే ఇల్లు బాగుపడుతుందని వ్యాఖ్యానించారు. ప్రతి ఇంట సిరులు నిలవాలంటే మహిళలు ఆర్థిక ంగా నిలద్రొక్కునేందుకు సంక్షేమ పథకాలను అమలు చేయాల్సి వుందన్నారు.ఆ దిశలోఅక్క చెల్లెమ్మలు తక్కువ శ్రమ, తక్కువ పెట్టుబడితో ఆర్థికంగా పరిపుష్టిని సాధించి, జీవనస్థాయిని పెంచుకునేందుకు ప్రభుత్వం వారిని ప్రోత్సహిస్తుందన్నారు.అందులో భాగంగానే అమూల్ పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా అమూల్‌తో చేసు కున్న ఒప్పందంతో అనువ్యా లాభాలను పాల ఉత్పత్తిదారులు సాధిస్తున్నారని వివరించారు. జీవన క్రాంతి పథకం కింద 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వారికి లబ్దికల్పిస్తారు. మొత్తం మూడు విడతలుగా జీవన క్రాంతిపథకాన్ని అమలు చేస్తారు.ఇప్పటికే ఈ పథకం రాష్ట్రవ్యా ప్తంగా అమలవుతుంది.మరింత మంది లబ్దిదారులను ఈ పథకం తీసుకుని రావాలని సీఎం జగన్ ఉద్దేశం.గతంలో వ్యవసాయ అనుబంధరంగాలపై ఇప్పటివరకు ప్రభుత్వాలు ఉదాశీనతను ప్రదర్శించారని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.గత ప్రభుత్వ హయాంలో ఇవి పూర్తి నిర్లక్ష్యానికి గురయ్యాయినట్లు ఆయన అధికారులకు వివరించారు.వాటికి పునర్జీవం కల్పించాలని ప్రభుత్వం ఎన్నడు

≫2

## జార్ఖండ్ సిఎం సోరెన్‌పై అనర్హత వేటు!

### ముఖ్యమంత్రి హోదాతో తనకుతానే గనుల లీజు కేటాయింపు



### గవర్నర్ రమేష్ బైస్‌కు ఎన్నికలసంఘం సీల్డ్‌కవర్ సిఫారసులు

### సోరెన్ వారసునికోసం రాష్ట్ర యుపిఎ తర్జనబర్జనలు

**రాంచి, ఆగస్టు 26:** జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ ఎమ్మెల్యేగా కొనసాగడానికి అనర్హుడని రాష్ట్రంలోని గనులను తనకుతానే కేటాయించుకోవడం చట్టవిరుద్ధమని, రాజ్యాంగంలోని నిబంధనలను అనుసరించి ఆయన ఎమ్మెల్యేగా కొనసాగేందుకు అర్హతలేదని ఎన్నికల సంఘం చేసిన సిఫారసులు ఇపుడు గవర్నర్ నోటిఫికేషన్‌కోసం వేచి ఉన్నాయి. రాష్ట్ర గవర్నర్ రమేష్ బైస్ ఏనిమిషంలో అయినా నోటిఫికేషన్ వెలువరిస్తే భవిష్యత్తు కార్యాచరణపై ఇపుడు సోరెన్ యుపిఎ వర్గాలన్నింటితోనూ కలిపి తన నివాసంలో సమావేశం ఏర్పాటు చేసారు. సిఎం సోరెన్ ప్రభుత్వ

≫2

## అన్ని వ్యవస్థలను దారిన పెడతా

### 2024 ఎన్నికల్లో సరైన వారినే పోటీకి దింపుతా: చంద్రబాబు

**కుప్పం, ఆగస్టు 26 ప్రభాతవార్త :** సిఎం జగన్‌రెడ్డి తాటాకు చప్పుళ్లను తాను భయపడే ప్రసక్తే లేదని ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా శుక్రవారం మోడల్ కాలనీ, కెడిపల్లి, గుడ్లనాయనపల్లి గ్రామాల్లో ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజలు తిరగబడితే సిఎం జగన్‌రెడ్డి పారిపోతారని, రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందని ప్రజలు కూడా ముందుకు రావాలని, త్యాగాలకు సిద్ధం కావాలని కోరారు. ధర్మాన్ని కాపాడేందుకు పనిచేద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజల ప్రాణాలకు రక్షణగా తాము ఉంటామన్నారు.చేసిన తప్పులకు బయట తిరగలేని స్థితిలో జగన్‌రెడ్డి ఉన్నారని రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోయిందన్నారు.ఎక్కడా అభివృద్ధికి తట్టమట్టి వేయలేదన్నారు. నార్త్ కొరియా అధ్యక్షుడు కిమ్‌కు అన్నలా జగన్ మారారన్నారు. తెదేపా అన్నం పెట్టే పార్టీ అయితే వైకాపా సున్నం పెట్టే పార్టీ అని విమర్శించారు. తమిళనాడులో గతంలో జయలలిత పెట్టిన అమ్మ క్యాంటీన్లను అక్కడి ప్రభుత్వం కొనసాగిస్తుంటే ఇక్కడ మాత్రం తాను తెరచిన అన్న క్యాంటీన్లను మూసేశారన్నారు.తాము పేదలకు అన్నం పెడితే దాడి చేస్తారా అని ప్రశ్నించారు. తాను అధికారంలోకి వస్తే అన్ని వ్యవస్థలను దారిన పెట్టడంతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తానని ప్రకటించారు.తాను అధికారంలో వస్తే సంక్షేమ పథకాలు తీసేస్తాననే దుష్ప్రచారం చేస్తున్నారని పథకాలు పెంచుతానే తప్ప తగ్గించేది లేదని పేర్కొన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపా నేతలకు

≫2



కుప్పం మోడల్ కాలనీలో ప్రసంగిస్తున్న ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు

## రైతుల మహాపాదయాత్రకు అఖిలపక్ష మద్దతు

**సచివాలయం, ఆగస్టు26 ప్రభాతవార్త:** ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలని 3 రాజధానుల నిర్ణయం వెనక్కి తీసుకోవాలని అధికార వైఎస్సార్ సీపీ తీరుకు నిరసనగా అమరావతి రైతులు పాదయాత్ర చేపట్టనున్నారు. సెప్టెంబరు 12నుంచి అమరావతి నుంచి అరసవల్లి వరకు కొనసాగనున్న రైతుల పాదయాత్రకు రాష్ట్రంలోని అన్ని రాజకీయపార్టీలు, అన్ని కార్మిక సంఘాలు, యువజన సంఘాలు అన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మద్దతు

≫2



### కరోనా సమాచారం

| ప్రపంచంలో |
|---|
| మొత్తం బాధితులు 60.45 కోట్లు |
| మరణాలు-64.83 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 10,256 |
| మరణాలు - 68 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 290 |
| మృతులు -0 |

## 2027 నాటికి 'ప్లాస్టిక్ ఫ్రీ' లక్ష్యం

### విశాఖలో పార్లే 2 బిలియన్ డాలర్ల పెట్టుబడి: సిఎం జగన్



**ప్రభాతవార్త, విశాఖపట్నం :** 2027 నాటికి రాష్ట్రాన్ని ప్లాస్టిక్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అడుగులు వేయాలని, అందుకు అన్నివర్గాల ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం విశాఖలోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో పార్లే ఫర్ ది ఓషన్స్' అమెరికా సంస్థతో ఎంఓయూ కుదుర్చుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్లాస్టిక్ నిషేధానికి సంబంధించి తొలి దశగా రాష్ట్ర వ్యాప్తంగా ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేధిస్తున్నట్టు ప్రకటించారు. టీటీడీ పరిధిలో ఇప్పటికే విజయాలు సాధించామని, ఆ ప్రాంతంలో ప్లాస్టిక్‌ను నిషేధించి గుట్ట సంచులకే ప్రాధాన్యత ఇస్తున్నట్టు గుర్తు చేశారు. ఇకపై ప్లాస్టిక్ బ్యానర్లు కనిపించకూడదని, ఎవరైనా వాటిని తయారు చేయిస్తే కఠిన చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. విశాఖ బీచ్ శుభ్రతలో భాగంగా గతంలో మరెన్నడూ లేనివిధంగా 22వేల మందితో 40 చోట్ల 28 కిలోమీటర్ల మేర శుక్రవారం తీరాన్ని శుభ్రం చేయగా 76 టన్నుల వ్యర్థాల్ని సేకరించగలిగారన్నారు. ఇదే తరహాలో త్వరలో ఏపీలోని తీర ప్రాంతాల్లో శుభ్రం చేయిద్దామన్నారు. గత అక్టోబర్ 2న రాష్ట్ర వ్యాప్తంగా క్లీన్ ఏపీ అమలు చేయగా, 497 గార్బేజ్ కలెక్షన్ వాహనాల్ని ప్రారంభించామన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా చెత్త సేకరణను విజయవంతంగా అమలు చేయగలుగుతున్నామన్నారు. విశాఖలో త్వరలో పేరొందిన పార్లే ఫర్‌ది ఓషన్ సంస్థ తన ఇన్స్టిట్యూట్‌ను ప్రారంభించనుందని, అది ప్రపంచానికే ఓ దిక్సూచి అవుతుందని, అదే సమయంలో పార్లే సూపర్ హబ్, రీసైక్లింగ్ యూనిట్ ప్రారంభిస్తుందని సీఎం జగన్ ప్రకటించారు. మూడు దశల్లో పార్లే సంస్థ రెండు బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతుందని అంతేగాకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20వేల మందికి రూ.16 వేల చొప్పున జీతం అందేలా ఉపాధి కల్పిస్తుందని స్పష్టం చేశారు. గ్రామాల్లోనూ పారిశుధ్య నిర్వహణ భేష్‌గా ఉందని ముఖ్యమంత్రి కితాబిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ చురుగ్గా సాగుతోందని, 22 శాతం నుంచి 62శాతానికి ఎగబాకిందని, త్వరలో శతశాతం అమలు చేస్తామని ఆయన ప్రకటించారు. ప్రపంచ వ్యాప్తంగా చెట్లు, అడవుల నుంచి 28శాతం ఆక్సిజన్ అందుతోందని తెలిపారు. నిజం ఒప్పుకోవాలని, ప్లాస్టిక్ కారణంగా ఎన్నో అనర్థాలు వాటిల్లుతున్నాయని, అందుకు పార్లే సంస్థతో

≫2




27-08Pg2exHMNWJQE:Layout 1 8/27/22 12:21 AM Page 1





శుక్రవారం విశాఖలో కొత్తరకం కళ్లదాలు ధరించి చూస్తున్న సిఎం జగన్

# 2027 నాటికి 'ప్లాస్టిక్ ఫ్రీ' లక్ష్యం

≫ ఒప్పందం కుదుర్చుకున్నామని, ఆ సంస్థకు మనం వ్యర్థాల్ని సేకరించి ఇవ్వగలిగితే ఆ సంస్థ వస్తు సామగ్రి తయారు చేయించి ఇస్తుందన్నారు. ఆడిదాస్, లీకూపర్, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ వంటి సంస్థలకు ఆ సంస్థే సామగ్రి సరఫరా చేస్తోందని వివరించారు. కళ్ళద్దాలు, పౌచ్‌లు, బ్యాగులు, టీషర్టులు, షూలు తయారీ చేస్తున్న ఆ సంస్థకు సిరిల్‌ఘోష్‌గా సీఈవోగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆయనతో మున్సిపల్‌శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, మున్సిపల్ అడ్మిన్ ప్రత్యేక కార్యదర్శి శ్రీలక్ష్మి సమక్షంలో పలు ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు సీఎం ప్రకటించారు. అదే విధంగా గ్లోబల్ క్లయిమేట్ చేంజ్ ప్రతినిధి సత్య త్రిపాఠి ప్రతిపాదనల్ని కూడా ఏపీ పరిగణలోకి తీసుకుందని, దీనికంతటికీ సహకారం వెనుక నీతి అయోగ్ మాజీ ఉపాధ్యక్షులు రాజీవ్ కుమార్ సేవల్ని మర్చిపోలే మని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. థాయ్‌లాండ్‌లోనూ పార్లే సంస్థ తన వస్తు సామగ్రిని ప్రదర్శించిందని మున్సిపల్‌శాఖ ప్రత్యేక కార్యదర్శి వై.శ్రీలక్ష్మి చెప్పారు. గతంలో జరిగిన వింబుల్డన్ క్రీడల్లోనూ ఆ వస్తువుల్ని చూశామన్నారు. త్వరలో ఏపీ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు సాధిస్తుందన్నారు. స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా పార్లేతో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏయూ కాన్వొషన్ హాల్‌లో మైక్రోసాఫ్ట్ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొం దిన విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో మంత్రులు ఆది మూలపు సురేష్, బూడి ముత్యాలనా యుడు, గుడివాడ అమర్‌నాథ్, ఎంపీలు భీశెట్టి సత్యవతి, ఎంవీవీ సత్యనారాయణ, మేయర్ గొలగాని హరివెంకటకుమారి, డెప్యూటీ చైర్‌పర్సన్ సుభద్ర, టీటీడీ చైర్మన్, ఉమ్మడి విశాఖ వైసీపీ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ్, వరుదు కళ్యాణి, ఎమ్మెల్యేలువాసుపల్లి గణేష్‌కుమార్, అదీప్‌రాజ్, పెట్ల ఉమాశంకర్‌గణేష్, కరణం ధర్మశ్రీ, తిప్పలనాగిరెడ్డి, ముత్తంశెట్టి శ్రీనివాస్, వైసీపీ సీనియర్ నాయకుడు సీతంరాజు సుధాకర్, విశాఖ కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీ షా తదితరులు పాల్గొన్నారు.

# 'నై' గులాం

≫ యంత్రాంగాన్ని పూర్తిగా రద్దుచేయడంపై గులామ్‌నబీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు. పార్టీ యంత్రాంగాన్ని మొత్తం ఈ చర్యతో రాహుల్ దెబ్బతీసారని గులామ్‌నబీ వెల్లడించారు. ప్రస్తుతం రిమోట్‌కంట్రోల్ సంస్కృతి పార్టీనే కాకుండా యుపిఎను సైతం దెబ్బతీసిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ వృద్ధనేతగా పేరున్న గులామ్‌నబీ ఆజాద్ తనకు పార్టీతో ఉన్న 50ఏళ్ల అనుబంధాన్ని ఎంతో బాధతో తెంచుకుంటున్నట్లు తెలిపారు. పార్టీలోని సీనియర్లను పక్కనపెట్టడం, తనకు జరిగిన అవమానాలపై గులాంనబీ ఏకరువుపెట్టారు. 2013 జనవరినుంచి రాహుల్ గాంధీ పార్టీలో ప్రవేశించి నప్పటినుంచి అందరు సీనియర్లు, అనుభవజ్ఞులైన నాయకులను పక్కనపెడుతూ వచ్చారని, కొత్త కోటరీని తయారుచేసుకుని అనుభవరాహిత్యంతో ఉన్న కోటరీ సాయంతోనే పార్టీని నిర్వీర్యం చేసారన్నారు. ఏకంగా ఆయన్ను పార్టీలో ఉపాధ్యక్షుడిగా నియమించడంతో అప్పటివరకూ పార్టీలో ఉన్న మొత్తం సంప్రదింపుల యంత్రాంగంమొత్తం శిధిలం చేసారని ఆరోపించారు. అందరు సీనియర్లు, అనుభవజ్ఞులైన నేతల స్థానంలో అనుభవరాహిత్యంతో ఉన్న నాయకులు పార్టీ వ్యవహారాలను నిర్వహించే స్థితికి వచ్చిందని పేర్కొన్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:26/08/22

DAY - SINGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 186183
2nd Prize Rs.7000/- 69594
3rd Prize Rs.3500/-
03166 05890 20108 36832 43059
63610 73301 77684 85668 86199
4th Prize Rs.200/-
1395 1822 2116 2290 3468 3728 4594
5549 6962 9785
5th Prize Rs.100/-
0232 0239 0335 0804 0962 1141 1465
4276 5344 7130
6th Prize Rs.50/-
0020 1320 3290 4800 5682 7061 8508
0098 1407 3373 4802 5735 7152 8579
0122 1674 3570 4861 5954 7184 8591
0159 1784 3659 4902 5987 7212 8709
0338 1958 3680 4997 6283 7314 8791
0428 2121 3907 5066 6293 7591 8964
0469 2200 3987 5199 6313 7725 9008
0675 2302 4131 5273 6445 7766 9517
0822 2583 4196 5362 6708 7815 9714
0842 2622 4296 5485 6735 7868 9932
1147 2796 4411 5496 6750 7977
1189 3018 4525 5565 6768 8163
1200 3067 4659 5578 6932 8172
1225 3122 4755 5607 6957 8205
1227 3205 4775 5632 7032 8352

DAY - KUIL SERIES Dr No:149
1st Prize Rs.100000/- 131897
2nd Prize Rs.7000/- 06715
3rd Prize Rs.3500/-
01773 06804 08191 09947 19668
31398 35573 54875 65483 70889
4th Prize Rs.200/-
0108 0181 0667 2874 5210 5217 6425
7853 7976 8323
5th Prize Rs.100/-
2350 2867 3056 4955 6317 6699 6915
7460 8515 9295
6th Prize Rs.50/-
0005 1727 2942 4151 5594 6918 8872
0206 1799 3028 4206 5733 6929 8903
0213 1861 3153 4279 5867 7241 8955
0294 1890 3282 4308 6001 7552 9197
0432 1920 3359 4383 6055 7556 9372
0563 1929 3553 4458 6063 7598 9440
0564 2134 3567 4539 6074 7701 9454
0608 2207 3681 4717 6081 8027 9636
0690 2258 3856 4877 6084 8060 9892
0972 2458 3921 5198 6250 8125 9986
1103 2461 3944 5238 6395 8486
1164 2489 3970 5251 6422 8510
1275 2580 4034 5261 6531 8674
1386 2788 4095 5334 6600 8769
1718 2860 4100 5421 6805 8795

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:26/08/22

DAY - ROSA SERIES Dr No:149
1st Prize Rs.100000/- 864135
2nd Prize Rs.7000/- 75469
3rd Prize Rs.3500/-
10571 15298 25989 50526 59242
73333 83772 84785 97325 97879
4th Prize Rs.200/-
2016 2590 3715 3966 5300 5484 5819
6686 7471 7473
5th Prize Rs.100/-
0076 0191 0644 0898 2676 3358 4631
6951 6964 8412
6th Prize Rs.50/-
0183 1684 2938 4019 6013 7746 8782
0455 1874 2952 4115 6201 7837 8796
0593 1897 3173 4207 6263 7870 8858
0635 1946 3314 4232 6355 7938 8864
0772 1970 3324 4268 6378 7955 9007
0778 1978 3457 4354 6515 7982 9335
0991 1987 3473 4507 6616 7988 9347
1103 2069 3495 4662 6626 8142 9419
1153 2373 3511 4893 6800 8271 9472
1236 2401 3635 4907 6953 8287 9682
1413 2431 3694 4958 7023 8311
1501 2523 3707 5102 7132 8467
1509 2561 3710 5214 7250 8508
1523 2708 3779 5220 7267 8641
1645 2876 3935 5861 7363 8744

DAY - DEER SERIES Dr No:149
1st Prize Rs.100000/- 263649
2nd Prize Rs.7000/- 42598
3rd Prize Rs.3500/-
16295 23688 27307 32005 37887
74197 93623 96470 98815 99173
4th Prize Rs.200/-
0775 1316 1877 2375 4058 4122 4853
7500 8775 9313
5th Prize Rs.100/-
1577 2121 2134 3044 3288 5542 5952
6110 6654 9118
6th Prize Rs.50/-
0262 1479 2941 4425 6490 7445 8605
0377 2027 3049 4506 6523 7457 8725
0478 2276 3147 4642 6598 7598 8798
0592 2281 3153 4704 6608 7662 8911
0620 2357 3184 4839 6664 7663 9430
0645 2384 3274 4875 6667 7680 9806
0670 2435 3356 5142 6762 7760 9825
0684 2450 3358 5193 6770 7836 9833
0980 2536 3463 5255 6889 7888 9836
1007 2557 3496 5735 7096 8115 9869
1204 2611 3556 5781 7150 8125
1216 2679 3977 5913 7178 8131
1239 2712 4059 6114 7227 8146
1244 2799 4263 6116 7262 8295
1428 2926 4274 6468 7361 8362

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:26/08/22

DAY - THANGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 786514
2nd Prize Rs.7000/- 98545
3rd Prize Rs.3500/-
01843 14442 19428 50358 59266
68510 72705 73948 84723 87647
4th Prize Rs.200/-
0856 0946 3979 4021 4266 6209 7793
7862 9259 9615
5th Prize Rs.100/-
0110 2254 2639 2666 3376 7508 7612
7859 9104 9189
6th Prize Rs.50/-
0295 1484 3288 4641 5943 7565 8809
0342 1572 3719 4790 6124 7594 8852
0446 1780 3802 4954 6545 7674 8886
0495 1796 3858 5012 6644 7959 8889
0641 1805 3887 5018 6677 8113 8931
0689 1853 3952 5114 6687 8200 9029
0705 1869 4042 5407 6791 8251 9233
0834 1913 4237 5443 6826 8374 9318
0838 1922 4271 5561 6916 8478 9862
0872 2159 4358 5576 6990 8617 9924
0997 2332 4383 5623 7007 8680
1030 2449 4455 5691 7081 8715
1044 2763 4466 5719 7106 8727
1345 2775 4496 5818 7148 8734
1380 3146 4622 5926 7475 8777

DAY - VAIRAM SERIES Dr No:8
1st Prize Rs.50000/- 698478
2nd Prize Rs.7000/- 87856
3rd Prize Rs.3500/-
06016 22778 52280 54584 57621
62870 77748 78590 89715 94062
4th Prize Rs.200/-
0676 1583 2189 3937 4022 4557 4638
5455 6945 7984
5th Prize Rs.100/-
0029 0944 1890 2283 2730 3687 6408
6973 8306 9331
6th Prize Rs.50/-
0193 1066 2326 3835 4996 7755 8756
0230 1119 2371 4005 5048 7781 8864
0283 1137 2631 4020 5071 7940 8922
0329 1150 2706 4143 5249 7942 9107
0330 1154 2766 4150 5270 8049 9159
0482 1286 3101 4282 5460 8226 9203
0484 1409 3217 4432 5697 8344 9332
0525 1678 3232 4492 5871 8350 9712
0633 1724 3490 4662 6051 8454 9892
0845 1764 3627 4665 6161 8573 9961
0962 1781 3686 4761 6552 8594
1004 1873 3728 4827 6935 8636
1014 2004 3731 4851 7283 8701
1034 2131 3747 4903 7373 8710
1063 2313 3770 4986 7652 8720

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:26/08/22

DAY - NALLANERAM SERIES Dr No:149
1st Prize Rs.50000/- 977199
2nd Prize Rs.7000/- 59156
3rd Prize Rs.3500/-
04971 06743 11261 16336 24070
46531 61993 69369 82232 97195
4th Prize Rs.200/-
0112 1807 2958 2971 5632 6163 8153
8528 9042 9417
5th Prize Rs.100/-
0973 1829 2829 3503 4165 4418 4629
7040 9786 9893
6th Prize Rs.50/-
0074 1349 2270 3757 6324 7995 9109
0124 1359 2272 3827 6509 8015 9223
0206 1448 2453 3946 6573 8017 9249
0291 1469 2471 4120 6811 8110 9273
0405 1528 2698 4163 6966 8222 9572
0431 1603 2941 4290 7179 8323 9684
0473 1680 3033 4322 7180 8354 9752
0528 1703 3041 4354 7384 8406 9901
0606 1988 3328 4400 7405 8421 9932
0802 2074 3374 4989 7423 8870 9960
0827 2146 3556 4991 7426 8926
0849 2154 3560 5166 7440 8957
1142 2174 3573 5207 7483 9038
1276 2187 3749 5228 7712 9046
1326 2241 3750 5297 7896 9081

DAY - MANI SERIES Dr No:8
1st Prize Rs.50000/- 536974
2nd Prize Rs.7000/- 32594
3rd Prize Rs.3500/-
12143 29333 33696 42540 43989
47389 52951 69006 75924 83621
4th Prize Rs.200/-
0214 1310 1908 2188 3007 3304 4679
7730 7971 9160
5th Prize Rs.100/-
1039 2379 2941 3668 3771 3858 4351
5301 5806 8113
6th Prize Rs.50/-
0447 1687 2743 4110 4719 7050 8727
0477 1709 2872 4119 4789 7280 9080
0646 1765 2918 4131 4934 7294 9170
0718 1778 3147 4222 5089 7488 9380
0754 1799 3174 4229 5130 7657 9428
0948 1915 3493 4238 5250 7854 9483
1134 1931 3503 4243 5274 7860 9632
1145 2013 3654 4443 5463 8281 9651
1313 2215 3707 4466 5591 8330 9909
1318 2228 3710 4474 5839 8337 9990
1333 2329 3777 4506 5951 8373
1421 2375 3850 4540 5974 8381
1427 2503 3898 4541 6328 8417
1434 2508 3922 4657 6544 8504
1584 2577 4024 4711 6817 8605

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:26/08/22

DAY - KUMARAN SERIES Dr No:149
1st Prize Rs.50000/- 574807
2nd Prize Rs.7000/- 82151
3rd Prize Rs.3500/-
11342 16685 19767 37778 38705
45681 76267 88315 90651 92778
4th Prize Rs.200/-
2302 3137 3713 4844 6556 7528 7851
7897 9597 9850
5th Prize Rs.100/-
0099 2486 3293 5454 5640 5743 6026
6793 8487 9062
6th Prize Rs.50/-
0021 1480 3305 4657 6104 7459 9030
0151 1945 3314 4676 6365 7505 9084
0238 2056 3586 4811 6466 7513 9167
0276 2133 3707 4812 6471 7757 9286
0348 2295 3709 4822 6484 7809 9442
0454 2304 3714 4955 6491 7869 9454
0467 2451 3860 4995 6779 7899 9625
0600 2504 4043 5061 6863 8164 9777
0601 2631 4051 5247 7034 8472 9838
0759 2654 4127 5318 7092 8514 9988
0770 2775 4207 5350 7122 8527
1089 2821 4262 5549 7184 8622
1127 2988 4314 5573 7249 8665
1257 2999 4563 5649 7320 8723
1262 3251 4645 5667 7328 8788

DAY - VISHNU SERIES Dr No:149
1st Prize Rs.50000/- 742857
2nd Prize Rs.7000/- 37554
3rd Prize Rs.3500/-
11436 13022 21731 30175 37788
48356 61246 81493 97255 99877
4th Prize Rs.200/-
0613 1104 4229 4771 5995 6572 6970
7968 9252 9385
5th Prize Rs.100/-
0691 2485 3995 5163 5234 5553 5866
7287 8026 9857
6th Prize Rs.50/-
0043 0833 2970 4856 6337 8077 9659
0045 1041 3111 4998 6482 8117 9705
0074 1382 3187 5123 6683 8133 9722
0110 1507 3424 5125 6685 8232 9737
0121 1859 3789 5367 6719 8299 9745
0145 1879 3882 5472 6848 8395 9785
0200 2039 3907 5547 7025 8665 9831
0249 2126 3992 5611 7272 8756 9882
0310 2278 4070 5641 7328 8784 9921
0372 2521 4125 5721 7346 8884 9980
0423 2588 4261 5937 7416 9043
0578 2605 4281 6032 7537 9156
0631 2609 4341 6091 7553 9446
0766 2810 4409 6269 7650 9478
0805 2831 4419 6307 8010 9514

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:26/08/22

SWARNALAXMI SERIES Dr No:149
1st Prize Rs.50000/- 454811
2nd Prize Rs.7000/- 65990
3rd Prize Rs.3500/-
19489 21665 32698 43732 54197
65402 65818 76897 87761 98369
4th Prize Rs.200/-
0715 1478 1760 1848 2075 2319 3572
6353 9251 9819
5th Prize Rs.100/-
0083 2717 3487 3496 4158 4866 6020
6645 7216 8443
6th Prize Rs.50/-
0197 1376 2801 4143 5993 7551 9136
0202 1411 2866 4219 6016 7592 9239
0421 1521 2874 4552 6034 7860 9265
0444 1846 2970 4923 6044 7926 9314
0544 1973 2982 5165 6122 7951 9382
0723 2008 3312 5182 6351 8146 9384
0785 2219 3469 5188 6383 8226 9494
0927 2333 3484 5296 6534 8342 9552
1045 2378 3774 5314 6652 8358 9603
1139 2421 3854 5392 6778 8594 9791
1177 2436 3899 5399 6786 8685
1260 2505 3945 5512 6832 8734
1341 2539 3955 5779 7217 8861
1344 2681 4014 5811 7260 9008
1368 2773 4043 5966 7458 9074

DAY - LION SERIES Dr No:8
1st Prize Rs.50000/- 742710
2nd Prize Rs.7000/- 75650
3rd Prize Rs.3500/-
18286 29410 31645 42866 53441
64385 64959 75261 86581 97386
4th Prize Rs.200/-
1152 1611 2081 3092 3987 4231 4833
5067 8460 9865
5th Prize Rs.100/-
0704 0915 1439 1581 4320 5583 6883
7224 7885 9245
6th Prize Rs.50/-
0168 1725 3192 4973 6671 8553 9604
0245 1770 3303 5010 6789 8562 9668
0314 1775 3330 5038 6871 8653 9762
0334 1889 3366 5061 7077 8803 9826
0473 2038 3556 5122 7095 8828 9904
0541 2228 3606 5393 7348 8840 9916
0637 2817 3681 5414 7440 8851 9920
0919 2847 3776 5415 7949 8853 9922
1208 2881 3827 5418 7969 9038 9929
1264 2904 3911 5447 8043 9292 9995
1268 3050 4089 5577 8185 9294
1434 3052 4118 5811 8492 9377
1453 3058 4378 6011 8517 9437
1499 3062 4588 6270 8531 9445
1557 3160 4786 6337 8543 9479

# మహిళలకూ 'జీవన క్రాంతి'

≫ ఆలోచన చేయలేదన్నారు.తాను ప్రజాసంకల్ప పాద యాత్ర సంద ర్భంగా ఇచ్చిన ఈ రంగాలకు మంచి చేకూరుస్తామని వాగ్దానం చేసామ న్నారు. చిత్తశుద్ధితో పథకాలు చేపడితే ఎలా ఉం టాయన్న అనే అందుకు ఉదాహరణంగా మనం సంక్షేమ పథకా లను అమలు చేస్తున్నామన్నారు. మహిళలకు మెరుగైన జీవనోపాధి, తద్వారా సుస్థిర ఆదాయం లక్ష్యమే జగనన్న జీవక్రాంతి'పథకం ముఖ్య ఉద్దేశం అన్న విషయాన్ని గమనిం చాలన్నారు,వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడం ద్వారా.. రైతుల్లో మరింత ఆర్థిక అభివృద్ధి వస్తుందన్నారు గత ప్రభుత్వాలు ఈ అంశాన్ని ఉద్దేశంగా నిర్లక్ష్యం చేశాయని ఆయన పలు పర్యాయాలు ప్రస్తావించారు,. జగనన్న జీవక్రాంతి పథకాన్ని అమూల ఒప్పందం చేసుకోవడం ద్వారా పాడి రైతులకు, మహిళలకు ఆర్థికంగా చేయూతనిస్తుందన్నారు.' జగనన్న జీవక్రాంతి' పథకం ప్రారంభించామన్నారు.. మహిళలకు ఆర్థిక వనరులు పెరగాలని.చేయూత, ఆసరా పథకాల ద్వారా ప్రతి ఏటా ఇం చుమించుగా రూ.6000వేల కోట్లుకుపైగా అందిస్తున్నామన్నారు. కర్నూలు, అనంతపురం జిల్లాల్లో పశువుల పెంపకంపై శిక్షణా కేంద్రాలు.తూర్పు గోదావరి జిల్లాలో అల్లానా ఫుడ్స్ కేంద్రం ఏర్పాటు చేయనున్నా మన్నారు.రాష్ట్రంలో మ్యాంగో ప్రాసెసింగ్ యూనిట్‌పై అల్లానా ఆసక్తిని కన్పరుస్తోందన్నారు.' వైఎస్సార్ సన్న జీవుల నష్టపరిహారం' పథకంతో ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడంతో పాటు పశుకిసాన్ క్రెడిట్ కార్డులు జారీ చేస్తాం. మూడు విడతల్లో గొర్రెలు, మేకల యూనిట్లు పంపిణీ చేస్తాం. పశువుల సంరక్షణ బాధ్యత రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఉంటుంది. జగనన్న క్రాంతిపథకం అత్యంత తృప్తినిచ్చే పథకం అన్నారు. వ్యవసా యంతో పాటుగా మేకలు,పశువులు,కోళ్ళు. చేపల సాగు వంటివి చేపడితే రైతు కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. కరువు,కాటకాలు వచ్చినా అవి ఆదుకుంటాయన్నారు.రైతన్నలకు అక్కచెల్లెమ్మలకు అదనంగా ఆదాయం కల్పించే వనరులు అవి అన్నారు.గత ప్రభుత్వాలు ఏనాడు వ్యవసాయ అనుబంధ రంగాలను బాగుచేయలని భావించని తరుణంలో మనం తీసు కుంటున్న నిర్ణయాలు,కార్యచరణ ప్రయోజనకరంగా పరిణమించాయన్నారు. అమూల్ ఒప్పందం తరువాత భారీగా ఆవులు,గేదేలు పంపిణీ చేసామన్నారుస.ఒక్కో యూనిట్‌లో 15మేకలు/గొర్రెలు.వాటిలో నాలుగు ఆడవి కాగా,ఒకటి మగది ఉంటుందన్నారు.4.69లక్షల యూనిట్లు ఆవులు,గేదేలు పంపిణీకి రూ.3500కోట్లుకుపైగా వ్యయం చేస్తున్నామనా న్నరు.మొత్తం రెండు విభాగాలకు కలిపి రూ.5500ల కోట్లు వ్యయం చేస్తున్నా మన్నారునామినేటెడ్ పదవులు, నామినేషన్ విధానంలో వచ్చే పనుల్లో 50శాతం అక్కచెల్లెమ్మలకు ఇచ్చే విధంగా చట్టం చేసామన్నారు. అందుకు అనుగుణంగా సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా జీవన క్రాంతి పథకంలో గ్రామీణ మహిళలను చేర్చనున్నది.సీఎం జగన్మోహనరెడ్డి ఈ అంశంలో అధికారులకు ఎప్పటికప్పుడు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు. ప్రతి ఇంట సిరులు నిలవాలంటే మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కునేందుకు సం క్షేమ పథకాలను అమలు చేయాల్సి వుందన్నారు.ఆ దిశలోఅక్క చెల్లెమ్మలు తక్కువ శ్రమ, తక్కువ పెట్టుబడితో ఆర్థికంగా పరిపుష్టిని సాధించి, జీవనస్థాయిని పెంచుకునేందుకు ప్రభుత్వం వారిని ప్రోత్సహిస్తుందన్నారు.అందులో భాగం గానే అమూల్ పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా అమూల్‌తో చేసుకున్న ఒప్పందంతో అనుష్య లాభాలను పాల ఉత్పత్తిదారులు సాధిస్తున్నారని వివరించారు. జీవన క్రాంతి పథకం కింద 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వారికి లబ్ధికల్పిస్తారు. మొత్తం మూడు విడతలుగా జీవన క్రాంతిపథకాన్ని అమలు చేస్తారు.ఇప్పటికే ఈ పథక ం రాష్ట్రవ్యాప్తంగా అమలవుతుంది. జగనన్న జీవక్రాంతి పథకాన్ని అమూల ఒప్పందం చేసుకోవడం ద్వారా పాడి రైతులకు, మహిళలకు ఆర్థికంగా చేయూతనిస్తుందన్నారు.' జగనన్న జీవక్రాంతి' పథకం ప్రారంభించామన్నారు.. మహిళలకు ఆర్థిక వనరులు పెరగాలని.చేయూత, ఆసరా పథకాల ద్వారా ప్రతి ఏటా ఇంచుమించుగా రూ.6000వేల కోట్లుకుపైగా అందిస్తున్నామన్నారు. కర్నూలు, అనంతపురం జిల్లాల్లో పశువుల పెంపకంపై శిక్షణా కేంద్రాలు.తూర్పు గోదావరి జిల్లాలో అల్లానా ఫుడ్స్ కేంద్రం ఏర్పాటు చేయనున్నామన్నారు.రాష్ట్రంలో మ్యాంగో ప్రాసెసింగ్ యూనిట్‌పై అల్లానా ఆసక్తిని కన్పరుస్తోందన్నారు.' వైఎస్సార్ సన్న జీవుల నష్టపరిహారం' పథకంతో ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడంతో పాటు పశుకిసాన్ క్రెడిట్ కార్డులు జారీ చేస్తాం. మూడు విడతల్లో గొర్రెలు, మేకల యూనిట్లు పంపిణీ చేస్తాం. పశువుల సంరక్షణ బాధ్యత రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఉంటుంది. ఒక్కో యూనిట్‌లో 15మేకలు/ గొర్రెలు. వాటిలో నాలుగు ఆడవి కాగా,ఒకటి మగది ఉంటుందన్నారు.4.69లక్షల యూనిట్లు ఆవులు,గేదేలు పంపిణీకి రూ.3500కోట్లుకుపైగా వ్యయం చేస్తున్నామన్నారు.మొత్తం రెండు విభాగాలకు కలిపి రూ.5500ల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు నామినేటెడ్ పదవులు, నామినేషన్ విధానంలో వచ్చే పనుల్లో 50శాతం అక్కచెల్లెమ్మలకు ఇచ్చేవిధంగా చట్టం చేసామన్నారు.తమది మహిళా పక్షపాత ప్రభుత్వంమని పునరుద్ఘాటించారు.అక్కచెల్లెమ్మలకు తోడుగా నిలవాలన్నదే తమ ప్రభుత్వ ఆశయ మన్నారు.వారికి జీవనోపాధి కోసం ఐటీసీ,అమూల్,రిలయెన్స్ ఫీఅండ్‌జీ, హెచ్‌ఎల్‌ఎల్,అల్లానా వంటి సంస్థలతో ఒప్పందంతో అక్కచెల్లెమ్మలకు ఆయా వ్యాపారాల్లో తోడ్పాటు కల్పిస్తామన్నారు.

# అఖిలపక్ష మద్దతు

≫ తెలుపుతున్నట్టు అమరావతి సాధనసమితి, సమన్వయ కమిటీ సభ్యులు వివరించారు. గతంలో రాజధాని అమరావతిలోని న్యాయస్థానం నుంచి తిరుపతి దేవస్థానం వరకు రైతుల పాదయాత్ర నిర్వహించిన విషయం పాఠకులకు విధితమే. అదే సంకల్పంతో తలపెట్టిన ఈ పాదయాత్రలో రాజధానిగా అమరావతినే కొనసాగించాలనే ప్రతి వ్యక్తి తమ మద్దతును తెలపాలని సమన్వయకమిటి ఆశాభావం వ్యక్తం చేస్తుందన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకే కృషి

≫సులపరిష్కారంకోసం న్యాయవ్యవస్థకు ఆధునిక టెక్నాలజీ అవసరమని, కృత్రిమమేధ కూడా ఇందుకు ఉపయోగపడుతుందని అన్నారు. అందుకోసంపూర్తి న్యాయవ్యవస్థలో అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏర్పాటుచేయాలని అన్నారు. కొవిడ్ మహమ్మారి కాలంలోకూడా కోర్టులు పనిచేసేందుకు ప్రాధాన్యతనిచ్చామని, ఇతర వాణిజ్యసంస్థల తరహాలో మార్కెట్‌నుంచి న్యాయవ్యవస్థకు నేరుగా టెక్నాలజీ సామగ్రిని సమకూర్చుకోలేమన్నారు. విశ్వ పౌరులుగా సమిష్టిగా ప్రగతిశీల ప్రపంచంకోసం కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నాలో ఊపిరి ఉన్నంతవరకూ రాజ్యాంగపరిరక్షణకోసం పాటుపడతానని, దేశమంటే మట్టికా దోయ్, దేశ మంటే మనుషులోయ్ అనే గురజాడ సూక్తిని నిత్యం గుర్తుంచుకుంటానని అన్నారు. అంతకుముందు ఆయన ప్రసంగిస్తూ కనీసవసతులులేని గ్రామంనుంచి తన ప్రస్థానం ప్రారంభం అయిందని 12 ఏళ్ల వయసులో తాను తొలిసారి కరెంటును చూసానన్నారు. ఓసాధారణకుటుంబంలో ఉండే అన్ని కష్టాలు అనుభవించానని, నాకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు, స్ఫూర్తిదాయకంగా నిలిచినవారికి రుణపడి ఉంటానన్నారు. 17ఏళ్లవయసులో విద్యార్థిసంఘం ప్రతినిధిగా వ్యవహరించానని, అంచలంచెలుగా ఎదుగుతూ సుప్రీం కోర్టువరకూ వచ్చానని జస్టిస్ రమణ వెల్లడించారు. సత్యమేవ జయతే అనేదితాను నమ్మేసిద్ధాంతమని, నా వ్యక్తిగత జీవితంలో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయని, అనేక అవాంతరాలు ఎదురైనా మౌనంగా భరిస్తూ నిలిచానన్నారు. నాతోపాటు నాకుటుంబం కూడా ఆవేదనకు గురైందని, కర్తవ్య నిర్వహణలో నావంతు పాత్రపోషించాననే విశ్వసిస్తున్నట్లు తెలిపారు. నేను సాధించిన ప్రతి గెలుపులోనూ నా సహచర జడ్జిల భాగస్వామ్యం ఎంతో ఉందని, నాపదవీకాలంలో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సహకారం మరిచిపోలేనని సుప్రీం కోర్టులో సహకారం అందించిన కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు చెప్పారు. కేసులపరిష్కారంలో కొత్త పంథా తీసుకువచ్చామని, మౌలిక సదుపాయాల కల్పనలోనూ మావంతు కృషిచేసానని, సుప్రీం కొల్లిజియంతో కలిసి చర్చించి మొత్తం 255మంది న్యాయమూర్తుల నియామకానికి సిఫారసుచేసామని, ఇప్పటివరకూ 224 మంది న్యాయమూర్తుల నియామకం జరిగిందని జస్టిస్ రమణ పేర్కొన్నారు. ఈ వృత్తిలో అనేక ఒడిదొడుకులు వస్తాయని న్యాయవాదులు గ్రహించాలని, న్యాయవాద వృత్తి కత్తిమీద సాములాంటిదని, ప్రతి పేదవాడికి న్యాయం అందించడమే జడ్జి ప్రధాన లక్ష్యమని, నవతరం జడ్జిలపై గురుతర బాధ్యత ఉందన్నారు.



దొంగలను పట్టుకుంటున్న స్థానికులు

# నెల్లూరులో సినీఫక్కీలో చోరీయత్నం

## నకిలీ విజిలెన్స్, ఐడీ పార్టీ పోలీస్‌లమంటూ హల్‌చల్

**నెల్లూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త:** నెల్లూరులోని కాకర్లవీధిలో లావణ్య జ్యూవెలర్స్‌లో ఐటీ అధికారులమంటూ చోరీకి యత్నించిన ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.సోదాల పేరుతో సుమారు 12కిలోల బంగారం తీసుకెళ్లడానికి ప్రయత్నించారు. దుకాణ యజమాని అప్రమత్తమై స్థానికుల సహాయంతో 100కు సమాచారం అం దించారు. అప్రమత్తమైన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆరుగురు నకిలీ అధికారులను అదుపులోకితీసుకున్నారు, వీరిలో పుట్టపర్తికి చెం దిన వారు ముగ్గురు, కర్నూలుకు చెందినవారు ఇద్దరు, హైదరాబాద్‌కుచెందిన ఒకరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని సీఐ అన్వర్‌బాష తెలిపారు. నకిలీ తుపాకీతో పోలీసు యూనిఫాం ధరించిన ఒక నకిలీ పోలీసుకూడా ఉన్నాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

# అన్ని వ్యవస్థలను దారిన పెడతా

≫ సరైన మొగుళ్లనే పోటీకి దింపుతానని పేర్కొన్నారు. తన నలభై ఏళ్ల రాజకీయజీవితంలో ఇందిరా గాంధీ లాంటి మహానేతలనే చూశానన్నారు. బాబాయ్‌ను చంపిన వ్యక్తికి ఓట్లేయాలా అని ప్రశ్నించారు.

**175సీట్లు కాదు గుండుసున్నా :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపాకు 175 సీట్లు కాదు గుండు సున్నా వస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. వైఎస్సార్సీ పరిస్థితి ఆరిపోయే దీపంలా మారిందన్నారు.సిఎం జగన్‌రెడ్డి పాలన మరో ఏడాదేనని అప్పటివరకు ప్రజల నెత్తిన 10లక్షల కోట్ల అప్పులు పెడు తున్నారని విమర్శించారు. గతంలో తాము సంపద సృష్టించి పేదలకు అందించేవారమన్నారు. మద్యం ఆదాయం చూపి 25వేల కోట్ల అప్పులు తెచ్చార న్నారు. చివరకు చెత్తపై సైతం పన్ను వేసే చెత్త సిఎం జగన్‌రెడ్డి అంటూ ఆగ్రహించారు. గురువారం కుప్పం చరిత్రలో బ్లాక్‌డే అని పేర్కొన్నారు. ఎపిలో ఉన్మాది, దద్దమ్మ పాలన సాగుతోందన్నారు. వైఎస్సార్సీ చిల్లర రాజకీయాలు చేస్తోందన్నారు. పోలీసు వ్యవస్థ సర్వనాశనమైందన్నారు. సిఎం జగన్‌రెడ్డి కరకట్ట కమల్ హాసన్‌గా మారి నాటకాలు ఆడుతున్నారన్నారు.

**కోతల ప్రభుత్వంలో అన్నీ కోతలే :** వైఎస్సార్సీది కోతల ప్రభుత్వమని చంద్రబాబు విమర్శించారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, అమ్మఒడి ఇలా వివిధ పథకాల్లో కావాలనే కోతలు విధిస్తున్నారన్నారు. మరో పక్క రాష్ట్రంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగాయని ప్రశ్నిస్తే కేసులు బనాయిస్తారా అని ప్రశ్నించారు. కందిపప్పు మొదలు కరెంట్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచేశారన్నారు. చివరకు వినాయక విగ్రహాలు పెట్టుకుంటే వెయ్యి రూపాయలు కట్టాలా అని ప్రశ్నించారు. మైనార్టీలకు అమలు చేసిన రంజాన్ తోఫా, దుల్హన్, విదేశీవిద్య పథకాలతో పాటు కార్పోరేషన్ రుణాలను అటకెక్కించారన్నారు. రాష్ట్రంలో శాండ్, మైన్,వైన్ మాఫియా పెరిగిపోయిందన్నారు. కార్యక్రమాల్లో నేతలు ప్రేమ్‌కుమార్, రాజ్‌కుమార్, సత్యేంద్రశేఖర్, డికెపల్లి మణి, వేలు, డా॥ వెంకటేష్, బాబు, డివి భాస్కర్,సోమశేఖర్‌లు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌కు సీబిఐ కోర్టు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు

## తెలంగాణ హైకోర్టు ఆదేశాలు

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిది:** ఏపీ సీఎం జగన్‌కు సీబిఐ కోర్టు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపును ఇస్తూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఆదాయానికి మించి ఆస్తులు కూడ బెట్టారన్న ఆరోపణలపై నమోదైన కేసుల విచారణకు సంబంధించి ఏపీ సీఎం జగన్‌కు తెలంగాణ హైకోర్టు ఊరటను ఇచ్చింది.నాంపల్లిలోని సీబీఐ ప్రత్యేక కోర్టులో ఏపీ సీఎం జగన్ కేసుల్లో ఇకపై రోజు విచారణ జరుగనున్నది..ఈ విచారణకు అన్ని కేసుల్లో ప్రథమ నిందితునిగా ఉన్న జగన్ తప్పని సరిగా వ్యక్తిగతంగా హాజరు కావాల్సి ఉంది.ఇదే విషయాన్ని సీబీఐ కోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.దాంతో ఏపీ సీఎం జగన్ సీబిఐ కోర్టు విచారణల నుంచి తనకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై శుక్రవారం హైకోర్టు విచారణ జరిపింది. తన బదులుగా తన న్యాయవాది విచారణకు హాజరవు తారని,అందుకు అంగీకరించాలని జగన్ తన పిటిషన్‌లో చేసిన అభ్యర్ధనను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఇందుకు సిబిఐ అభ్యంతరం తెలిపింది.ఇరువర్గాల వాదనలు విన్న తరువాత హైకోర్టు సీబిఐ కోర్టు విచారణలకు జగన్ వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపును ఇచ్చింది.

# అనర్హత వేటు

≫ పరంగా తనకుతానుగానే కాంట్రాక్టులు కేటాయించుకోవడంతో ఆయన అనర్హతకు గురవుతున్నట్లు ఎన్నికల సంఘం అభిప్రాయపడింది. ఎన్నికలసంఘం సిఫారసులను ప్రస్తుతం గవర్నర్ బైస్ పరిశీలనచేస్తున్నారు. సత్వరమే నోటిఫికేషన్ వస్తుందని అంచనా. అయితే తన భవిష్యత్తు కార్యాచరణపై సోరెన్‌కూడా రాజ్యాంగ నిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. యుపిఎ పార్టీలన్నింటితోను సోరెన్ తన నివాసంలో సమావేశం ఏర్పాటుచేసారు. యుపిఎ పరంగా తమకు ఎమ్మెల్యేలున్నారని, మరో సారి సిఎం నివాసంలోనే సమావేశం అవుతున్నట్లు కాంగ్రెస్ ఎమ్మెల్యే పూర్ణిమ నీరజ్‌సింగ్ తెలిపారు. జార్ఖండ్ గవర్నర్ రమేష్ బైస్‌కూడా ఎన్నికలసంఘం అభిప్రాయాలను పరిశీలించిన తర్వాత ఒక నిర్ణయానికి రాగలమని, ప్రస్తుతం రెండురోజులపాటు తాను ఎయిమ్స్ ఢిల్లీలో ఉన్నట్లు తెలిపారు. తాను రాజ్‌భవన్‌కువెళ్లిన తర్వాత పరిస్థితులను పూర్తిగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటానన్నారు. యుపిఎ కూటమిలో జార్ఖండ్ ముక్తిమోర్చా భాగస్వామిగానే కొనసాగుతోంది. 2024వరకూ సోరెన్ ముఖ్యమంత్రిగానే కొనసాగుతారని ప్రకటించింది. సోరెన్ కూడా తనకు ఎలాంట ఇసమాచారం ఇప్పటివరకూ రాలేదని, అవసరమైతే ఎన్నికలకు వెళతామని చెపుతున్నారు.రాజ్యాంగ నిపుణులు కూడా సోరెన్‌పై ఎమ్మెల్యేగా అనర్హత వేటు పడితే ఆయన తిరిగి ఉప ఎన్నికల్లో పోటీచేసే అవకాశం ఉందని చెపుతున్నారు. ఆయన కేబినెట్‌కూడా రాజీనామాచేస్తుందని దీనివల్లమధ్యంతర ఎన్నికలకు రావాల్సి ఉంటుందని చెపుతున్నారు. ముఖ్యమంత్రిగా సోరెన్ తనకు తానే గనుల లీజును కేటాయించుకున్నారని రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని బిజెపి ఆరోపిస్తోంది. నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్‌చేస్తోంది. అసెంబ్లీని రద్దుచేసి మధ్యంతర ఎన్నికలకు ఆదేశించాలని కోరారు. 82 మంది సభ్యులున్న అసెంబ్లీలో జెఎంఎంకు 30 స్థానాలు, కాంగ్రెస్‌కు 17, స్థానాలున్నాయి. తమ పరంగా మెజార్టీమార్కు 47మంది ఉన్నారని జెఎంఎం చెపుతోంది. బిజెపి ప్రధాన ప్రతిపక్షంగా 25 మంది సభ్యులతో కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

## వారం - వర్జ్యం

27-8-2022 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి మఖ
అమావాస్య మ.12-36; మఖ రా.8-34
వర్జ్యం ఉ.7-36 ల 9-19
తిరిగి వర్జ్యం తె.5-03 ల
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ఆకస్మిక ప్రయాణ సూచన.

**వృషభం:** సాహితీ సభల్లో పాల్గొంటారు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**మిథునం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. బ్యాంకు రుణాలు మంజూరు.

**కర్కాటకం:** విద్యార్థులకు శుభ యోగం. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**సింహం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ఖర్చులు ఉంటాయి.

**కన్య:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. మొండి బకాయిలు వసూలు.

**తుల:** ఎదురు చూస్తున్న ముఖ్య సమాచారం అందుకుంటారు. చిరు వ్యాపారులకు లాభం.

**వృశ్చికం:** వృత్తి వ్యాపారస్తులకు బాగుంటుంది. సాహస నిర్ణయాలు అమలు.

**ధనుస్సు:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

**మకరం:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**కుంభం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. విశేష వస్తువులు సమకూర్చుకుంటారు.

**మీనం:** చిరు వ్యాపారులకు లాభం. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రూ.500కోట్లకు చేరిన శ్రీవాణి ట్రస్ట్ విరాళాలు!

## 1342 ఆలయాల నిర్మాణానికి ప్రతిపాదనలు

పి.పద్మనాభమ్/తిరుమల

సనాతన హైందవ ధర్మాన్ని మరింత విస్తృతంగా వ్యాప్తి చేయడానికి, మత మార్పిడులను అరికట్టడానికి వీలుగా కార్యాచరణ రూపొందించి, ఆ దిశగా నిధుల సమీకరణకు తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం ఆరంభించిన "శ్రీవాణి" ట్రస్ట్‌కు విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. టిటిడి పూర్వ తిరు మల ప్రత్యేక అధికారి, ప్రస్తుత ఇఓ ఏవి ధర్మారెడ్డి మదిలో మెదిలిన మానసపుత్రిక "శ్రీవాణి" ట్రస్ట్, విఐపి బ్రేక్ దర్శనాల దళారులను నియంత్రించి, డబ్బున్న ప్రతి భక్తుడు శ్రీవాణి క్రింద విరాళాలతో బాటు విఐపి ప్రోటోకాల్ బ్రేక్ దర్శన భాగ్యం కల్పించేలా నిర్ణయించారు. ఈ పథకం క్రింద ప్రతి భక్తుడు 10వేల రూపాయలను ట్రస్ట్‌కు, అదనంగా 500 రూపాయలు విఐపి బ్రేక్ దర్శనం టిక్కెట్‌కు చెల్లిస్తారు. ఈ విరాళాలిచ్చిన దాతలకు ఆలయంలో ప్రతిరోజూ ఉదయం ప్రోటోకాల్ పరిధిలోని విఐపి భక్తులకు స్వామివారి దర్శనం చేయించిన తరువాత శ్రీవాణిట్రస్ట్ భక్తులను అనుమతించి కులశేఖరపడివరకు (సన్నిధిముందుకు)సాక్షాత్తు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన సమీపం వరకు సంతృప్తికర దర్శనం చేయిస్తున్నారు. ఈ పథకాన్ని 2019లో టిటిడిలో ధర్మారెడ్డి ఏర్పాటుచేశారు. తొలిరోజుల్లో అంతంతమాత్రంగా ఈ ట్రస్ట్‌పై ఆసక్తిచూపిన భక్తుల సంఖ్య రోజురోజుకూ మరింత రెట్టింపయ్యింది. గత మూడుసంవత్సరాల కాలంలో దాదాపు 500కోట్ల రూపాయలు పైగా విరాళాలు శ్రీవాణి ట్రస్ట్‌కు అందాయి. ప్రతిరోజూ ఈ పథకం క్రింద వెయ్యి కిపైగానే టిక్కెట్లు జారీచేస్తున్నారు. తిరుమలలో భక్తుల రద్దీ పెరిగితే ఈ టిక్కెట్లు 1500వరకు కూడా జారీ చేస్తారు. సాధారణరోజుల్లో తిరుమలలో ఐదారువందల వరకు శ్రీవాణి పథకం ద్వారా విఐపి బ్రేక్ దర్శనాలకు భక్తులు కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్‌తోబాటు ఆఫ్‌లైన్‌లో కూడా శ్రీవాణి ట్రస్ట్ విఐపి బ్రేక్ దర్శనాలను భక్తులు బుక్‌చేసుకుని ఆయా రోజుల్లో తిరుమలకు చేరుకుని ప్రశాంతంగా, సాఫీగా సంతృప్తికర దేవుని దర్శనం చేసుకుంటున్నారు. గతంలో ఈ పథకం ద్వారా విఐపి బ్రేక్ దర్శనాలను ఆఫ్‌లైన్‌లోనే జారీ చేసేవారు. భక్తుల రద్దీ, ట్రస్ట్‌కు విరాళాలు కోసం ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రతినెలా శ్రీవాణి ట్రస్ట్‌పై స్వయంగా ఇఓ ఏవి ధర్మారెడ్డి ఆలయ, దాతల విభాగం అధికారులతో సమీక్షిస్తుంటారు.


Tirumala Tirupati Devasthanams
TTD Admin. Building, K.T.Road
Tirupati - 517 501. AP. India

Darshan Receipt Tirumala

| | |
|---|---|
| Donor ID | |
| Booking No. | |
| Booked Date: 28-12-2021 | Time: 16:12:30 |
| Transaction No. | |
| Trust Name | Sri Venkateswara Aalayala Nirmanam Trust (SRIVANI TRUST) |
| Donation Amount | Rs. 10,116 |
| Primary Pilgrim Name | |
| Proof of ID: Aadhaar Card | |
| No. of Persons 1/Details | 1 Aadhaar Card, |
| Report at | VQC-1 \| Reporting Date & Time : 14-Jan-22 05:30 AM |
| Darshan Type | Beginning Break Darshan |
| Ticket Amount | 500.00 |
| Prasadam: Laddus | 1 (Free Laddus: 1) |
| NOT TRANSFERABLE | |



**హిందూ దేవాలయాల అభివృద్ధి లక్ష్యం:** తెలుగురాష్ట్రాల్లో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ, మత్స్యకారుల, బిసి కాలనీల్లో నివాసముంటున్న హిందువులకు హిందు మతంపై విశ్వాసం కలిగించేలా, మతమార్పిడులకు అవకాశం లేకుండా ఆలయాల నిర్మాణం చేయాలనే ఉద్దేశ్యంతో టిటిడి శ్రీవాణి ట్రస్ట్‌ను ప్రవేశపెట్టారు. అంతేగాక పురాతన హిందూ దేవాలయాలు, శిధిలమైపోతున్న ఆలయాలను పునఃనిర్మించడం, ఆధునీకరించడం కోసం ఈ ట్రస్ట్ ముఖ్యఉద్దేశ్యం. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో ఈ ట్రస్ట్‌ద్వారా 1342 ఆయాలను నిర్మిం చేందుకు టిటిడికి ప్రతిపాదనలు అందాయి. వీటన్నిటిపై సర్వేచేపట్టి వివరాలు అందించారు. మొదటవిడతగా 120 ఆలయాలను సమరసత సేవాఫౌండేషన్ సహకారంతో నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించిన ఆలయాల జాబితా, స్థల సేకరణ, ఆలయ కమిటీ ఏర్పాటు పూర్తిచేశారు. అంతేగాక ఆలయాల్లో ధూపదీపనైవేద్యాలకు ఆర్థిక సహాయం అందించి ఆలయాలకు జీవం తీసుకువస్తున్నారు. సెప్టెంబర్ 3వతేదీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆలయాల నిర్మాణంపై విధివి ధానాలు రూపొందించి మరింతగా హిందూ ఆలయాల ఖ్యాతి ని చాటిచెప్పేందుకు అవకాశం కల్పించనున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో సమరసత సేవాఫౌండేషన్ సహకారంతో మొదటివిడతలో 25కోట్ల రూపాయల వ్యయంతో 502 ఆలయా లను టిటిడి నిర్మించింది. కొత్తగా నిర్మించనున్న ఆలయాలను కూడా పథకం ప్రకారం ఆరునెలల్లోపు నిర్మాణం పూర్తిచేసే దిశగా అడుగులేస్తున్నారు.

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న తిరుమల

**తిరుమల,ఆగస్టు 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో తొమ్మిది రోజులుపాటు జరగనున్న దేవదేవుని సాలకట్ల వార్షిక బ్రహ్మో త్సవాలకు ఏడుకొండలు ముస్తాబవుతున్నాయి. బ్రహ్మోత్స వాల్లో ప్రధానంగా రోజుకు రెండు వాహనాలపై ఉదయం, రాత్రి శ్రీమల యప్పస్వామి ఊరేగనున్నారు. ఇందుకోసం భక్తులు ప్రశాంతంగా మాఢవీధుల్లో కూర్చుని వాహనసేవలు వీక్షించేందుకు వీలుగా గ్యాలరీలు ఏర్పాటుచేస్తున్నారు. వెంకన్న ఆలయంతోబాటు పరిసరాల్లోని ఆలయాలు, ఉప ఆలయాలను అందంగా రంగులు వేసే పనులు మొదలయ్యాయి. ఇప్పటికే గత నెలరోజులుగా పవిత్రమైన శ్రీవారి పుష్కరిణిని శుద్ధిచేసి కొత్తనీటిని నింపి భక్తులను అనుమతించడం కోసం పనులు జరుగుతున్నాయి. పుష్కరిణిలోని పైపులైన్లు మార్పు, చిన్నచిన్న ఇంజనీరింగ్ పనులు ముగింపుదశకు చేరుకున్నాయి. మరో రెండురోజుల్లో పుష్కరిణిలోనికి కొత్తనీటిని నింపి భక్తులను అనుమతించనున్నారు. ఇంకా ఆలయ మాఢవీధులు అందంగా తీర్చిదిద్ద డంతోబాటు గ్యాలరీలు విశాలంగా ఉండేలా చూస్తున్నారు. భక్తుల మధ్య తోపులాట లేకుండా ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఆలయానికి ఎదురుగా భక్తుల కోసం గ్యాలరీలు నిర్మాణం పనులు జరుగుతున్నాయి. గత రెండేళ్ల తరువాత ఈ ఏడాది రానున్న సెప్టెంబర్ 27నుంచి అక్టోబర్ 5వతేదీ వరకు తొమ్మిదిరోజులు తిరుమలేశుని బ్రహ్మోత్సవాల వాహనసేవలను ఆలయ మాఢవీధుల్లో భక్తుల నడుమ ఊరేగించనున్నారు. అంతేగాక తమిళభక్తులకు అత్యంత పవిత్రమైన పెరటాసి మాసం కూడా రావడంతో తిరుమలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశంవుంది. వీటన్నిటినీ ముందుగానే దృష్టిలో ఉంచుకుని టిటిడి అధికారులు, భద్రత విభాగం, పోలీసులు మరింత పటిష్ట ఏర్పాట్లుచేస్తున్నారు. భక్తులకు సౌకర్యవంతంగా సదుపాయల కల్పన పై చర్యలు తీసుకుంటున్నారు. జరగనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో 27వతేదీ రాత్రి తొలివాహనంగా పెద్దశేష వాహనం, అక్టోబర్ 1న గరుడసేవ, 2న స్వర్ణ రథం, 3వతేదీ రథోత్సవం, 5న చక్రస్నానం ముఖ్యఘట్టాలు జరుగు తాయి. ఆయా రోజుల్లో లక్షమందికిపైగా భక్తులు అదనంగా చేరుకునే అవకాశం వుంది. గరుడసేవరోజు 2.50లక్షల మంది వరకు భక్తులు తిరుమలకు రావడం పరిపాటి. రెండేళ్లతరువాత భక్తుల మధ్య జరిగే బ్రహ్మోత్సవాలను అత్యంత ప్రణాళికతో నిర్వహించేలా టిటిడి యంత్రాంగం జాగ్రత్తలు తీసుకుంటోంది.

## సంస్థ మనుగడకు మెరుగైన సేవలందించాలి

### ఏపిఎస్ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావు



శ్రీకాళహస్తి డిపో ఆవరణలో కార్మికులతో మాట్లాడుతున్న ఆర్టీసి ఎండి ద్వారాకా తిరుమలరావు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** ఏపిఎస్ఆర్టీసి సంస్థ మనుగడ కాపాడుకోవా లంటే ప్రయాణీకులకు మెరుగైన సేవలం దించాలని ఏపిఎస్ఆర్టీసి ఎండి, ఐపిఎస్ అధికారి ద్వారాకా తిరుమలరావు అన్నారు. శుక్రవారం శ్రీకాళహస్తి ఆర్టీసి డిపోకు విచ్చేసిన ఆయనకు డిపో మేనేజర్ రాజవర్ధన్‌రెడ్డి స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆర్టీసి డిపో ఆవరణను పరిశీలించి సం తృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్యారేజీకి వెళ్ళేసమయంలో పలువురు విద్యార్థి నులు ఆయనకు తమ సమస్యను వివరించారు. బస్సుపాసులు ఇప్పించినట్లయితే తమకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. తాను అనేకసార్లు తిరుపతికి వచ్చినా శ్రీకాళహస్తి ఆర్టీసి డిపోకు రాలేకపోయానని వివరిం చారు. పూర్వంలా యాజమాన్యం, కార్మికులు వేర్వేరు కాదని, ప్రస్తుతం అందరు ఒక్కటే అన్నారు. సంస్థ ఆదాయాన్ని పెం చుకుంటూ పోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సంస్థ ద్వారా ప్రయాణీకులకు, ప్రజలకుసేవలందించడం కోసం కార్గోసేవలను కూడా అందుబాటులోకి తెచ్చామని వాటిని కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏఏ మార్గాల్లో బస్సులు నడుస్తున్నాయో తెలుసుకున్నారు. నెల్లూరు మార్గంలో బస్సులు నడపాలని కోరారు. సంస్థ మనుగడ సాధించాలంటే ప్రయాణీ కులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డ్రైవర్లు ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రయా ణీకులకు టిక్కెట్లు ఇచ్చేటపుడు వారితో మర్యాదగా నడుచు కోవాలని సిబ్బంది పనితీరుతోనే సంస్థ అభివృద్ధిలోకి వస్తుం దన్నారు. తాను భాధ్యతలు స్వీకరించి 15నెలలు కావస్తోందని, సిబ్బంది సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్నా మన్నారు. కారుణ్యనియామకాలకు సంబంధించి జివోలు 2016 నుంచి 2019 వరకు ఆగిపోయాయని మళ్ళీ వీటిపై దృష్టిసారించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తిరిగి కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు కారుణ్యని యామకాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారన్నారు. కార్మికులు పిఎఫ్‌కు రూ.940కోట్లు, సిసిఎస్‌కు రూ.930కోట్లు నిధులు వెచ్చిస్తున్నామని ఇవి ఆర్థిక విజయాలుగా చెప్పుకోవచ్చన్నారు. ఆర్‌పిఎస్ రూ.580కోట్లు రావాల్సి ఉందని వచ్చే నెల నుంచి అమలుచేస్తూ విడతల వారీగా రిటైర్డ్ అయ్యే వారికి నగదు అందిస్తామన్నారు. వచ్చేనెల నుంచి వేతనాలు ఒకటోతేదీ లేదా రెండోతేదీన తప్పకుండా వారివారి ఖాతాల్లో జమఅవుతాయని భరోసా ఇచ్చారు. పిఆర్‌సి 2022లో కాస్తా సాంకేతిక సమస్య ఉందని దీన్ని త్వరలోనే పరిష్కరించి కార్మికులకు అందిస్తామన్నారు. సిబ్బంది సంక్షేమమే తమ లక్ష్యమని ఎవ్వరు దిగులు చెందాల్సిన అవసరం లేదన్నారు. సంస్థ మనుగడ కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని లేదంటే ప్రైవేటు, ఇతర సంస్థలు వస్తాయన్నారు. కార్మికులకు ఏవైనా సమస్యలు ఉంటే అది తమ హక్కుగా భావించి అడగ వచ్చన్నారు. అనంతరం ఆర్టీసిలో ఉత్తమపనితీరును కనపర్చిన సిబ్బంది ఎ.హ రనాధ్(పీలేరు), జి.ధనంజయ(పీలేరు), సి.అన్నా మలై(వాకాడు), సి.కృష్ణమ్మ (వాకాడు), కె.శ్రీనివాసులు(సత్యవేడు) తదితరులకు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కలును నాటారు. కార్యక్ర మంలో పలువురు ఆర్టీసి కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.


BAJAJ FINSERV

## బంగారు వస్తువులు వేలం కోసం దిన పత్రిక ప్రకటన

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("BFL")

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

సంబంధిత మరియు సాధారణ ప్రజానీకానికి BFL ఇక్కడ తెలియచేయునది ఏమనగా గోల్డ్ లోన్ పొందే సమయంలో కస్టమర్లు బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు అందచేసిన బంగారు ఆభరణాలు, ఈ క్రింద పేర్కొనబడిన ఖాతాల్లో ఉన్నవి "ఉన్నవి ఉన్నట్లుగా మరియు యథాతథంగా" ఈ క్రింది వేదికలో ఉదయం 10:00 గంటలకు వేలం వేయబడతాయి. ఈ క్రింద పేర్కొనబడిన లోన్ ఖాతాల్లో కస్టమర్లు లోన్ మొత్తాన్ని చెల్లించకపోవడం వలన లేదా నోటీసుల్ని పునరావృతం చేస్తున్నా కూడా కావల్సిన సెక్యూరిటీ డిపాజిట్ కేటాయించడంలో విఫలమైనందున ఈ మేరకు చర్య తీసుకోవడమైంది. వేలం వేసే రోజు నగదు రూపంలో బిడ్డర్స్ రూ.25,000 ధరావతు డిపాజిట్ చేయవలసిందిగా అభ్యర్థించడమైంది. బిడ్డర్స్ తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ కార్డ్‌ల్ని వేలం వేసే వేదిక వద్దకు తీసుకురావాలి. వేదిక మరియు వేలం తేదీలో మార్పు ఏదైనా ఉంటే, వేలం కేంద్రం వద్ద ప్రదర్శించబడతాయి. ఈ క్రింది వెబ్ లింక్ https://www.bajajfinserv.in/gold-loan-terms-and-condition-new-1.pdf?clgProductId=1614300951ని సందర్శించడం ద్వారా ఈ వేలం ప్రకటనకు సంబంధించిన పూర్తి నియమాలు మరియు షరతుల్ని ("టీఅండ్‌సీలు") దయ చేసి చదవండి. మీ బిడ్ సమర్పణ పేర్కొనబడిన నియమాలు మరియు షరతుల్ని ఆమోదించినట్లుగా భావించబడుతుంది. పబ్లిక్ వేలం (ఆక్షన్) సేల్ లేనప్పుడు/ఫెయిల్ అయినప్పుడు/రద్దయినప్పుడు, BFL, బారోయర్ (ర్ల) (అప్పు తీసుకునే వారి) సూచన మేరకు, తాకట్టు పెట్టిన (ప్లెడ్జ్) నగలను ప్రయివేటు సేల్ ద్వారా విక్రయించే హక్కుని కూడా కలిగి ఉండగలదు.

అద్దంకి (15-09-22): PX19GOL2703377, 2805530; అదోని (15-09-22): P4J4GOL2914908; అమలాపురం (15-09-22): P5T2GOL2847828, 2847883, 2857627, 2866538, 2874723, 2874810, 2894264, 2895905, 2918621, 2923224; అనకపల్లి (15-09-22): P570GOL2711031, 2755303, 2837110, 2882897; అనంతపూర్ (15-09-22): P567GOL2882260; చీరాల (16-09-22): P6R9GOL2703118, 2736027, 2736309, 2810246, 2810948, 2882586, 2894623; చిత్తూర్ (16-09-22): P572GOL2754543, 2818552; ద్వారకానగర్ జీఎల్ (24-09-22): PI52GOL2883133, 2887936, 2888027, 2888109, 2888300, 2888307, 2888398, 2888440, 2919089, 2919111; ఏలూరు (16-09-22): P566GOL2715903, 2725249, 2770282, 2809153, 2809915, 2859379, 2859417; గిద్దలూరు (16-09-22): PU35GOL2760750, 2809774, 2813336; గుడివాడ (16-09-22): P563GOL2852335; గూడూర్ (16-09-22): P5N7GOL2766399; గుంతకల్ (17-09-22): P6Q1GOL2901322, 2911466, 2911564, 2911647, 2911737, 2911774, 2911884; గుంటూర్ (17-09-22): P443GOL2760886, 2784587, 2807745, 2807779, 2807817, 2833450, 2878858, 2881381, 2890199, 2913836, 2913866, 2915394, 2915409, 2915447, 2915485, 2915499, 2916011; హెచ్‌బి కాలోని జీఎల్ (24-09-22): PI58GOL2909923, 2914978; హిందూపూర్ (17-09-22): P4J6GOL2796220, 2820941, 2821083, 2821160, 2838402, 2838501, 2844044, 2863824; కాకినాడ (17-09-22): P469GOL2809630, 2819242, 2844711, 2872014, 2879619, 2900195, 2906634, 2923031; కంచర పాలెం జీఎల్ (24-09-22): PI54GOL2838296, 2845768, 2845814, 2845899, 2845932, 2847972, 2855746, 2855794, 2855854, 2855901, 2855969, 2856014, 2857880, 2869227, 2891504, 2894410, 2907421, 2907444, 2909564, 2909696, 2909762, 2912167, 2915624, 2916194, 2925043, 2925452; కావలి (19-09-22): P6L6GOL2755737, 2868711; కొత్తపేట గుంటూర్ (17-09-22): P73FGOL2724311, 2857335, 2857559, 2857656, 2872582; కూర్మన్నపాలెం జీఎల్ (24-09-22): PI57GOL2834070, 2853775, 2853846, 2853910, 2896424, 2905095, 2905168, 2905230; కర్నూల్ (19-09-22): P482GOL2731095, 2749562, 2838332, 2842822, 2853136, 2863582, 2892267, 2900405, 2900765, 2900786, 2914386; మచిలీపట్నం (19-09-22): P5L7GOL2813829; మదనపల్లె (19-09-22): P6Q8GOL2687883, 2706534, 2711437, 2715468, 2735648, 2767025, 2830094, 2850069, 2858978, 2861988, 2862078, 2885794, 2889774, 2911136, 2911154 మధురవాడ జీఎల్ (24-09-22): PI93GOL2868383, 2923730; మార్కాపూర్ (20-09-22): PW03GOL2814757, 2816428, 2816557, 2816609, 2829160, 2829695; నంద్యాల్ (20-09-22): P4J5GOL2809664, 2855359, 2859216, 2868531; నెల్లూర్ (20-09-22): P468GOL2703060, 2715126, 2746307, 2775706, 2824102, 2828491, 2830748, 2842940, 2850049, 2866990, 2867102, 2885691, 2895347, 2918416, 2925251; నెల్లూరు జీఎల్ (21-09-22): P19IGOL2798104, 2816349, 2818634, 2821047, 2860259, 2871982, 2878511, 2891072, 2898247, 2919608; పాత గాజువాక జీఎల్ (24-09-22): PB47GOL2695913, 2711881, 2793283, 2804066, 2807866, 2807943, 2834098, 2834143, 2853016, 2866171, 2918020, 2918853; ఒంగోలె (21-09-22): P564GOL2818364, 2900026; పాలకొల్లు (21-09-22): P6Y1GOL2873904; పల్మనెర్ (21-09-22): PU32GOL2823021, 2839140, 2844667, 2854697, 2892417, 2914494; పెద్ద వాల్తైర్ జీఎల్ (24-09-22): PI56GOL2916797; పెందుర్తి జీఎల్ (24-09-22): PI92GOL2844654, 2863369, 2866329, 2886589; పీలేరు (22-09-22): P6U9GOL2916328 రైల్వే కోడూరు (22-09-22): PW04GOL2843459; రాజమండ్రి (22-09-22): P467GOL2699146, 2699244, 2809393, 2809469, 2858997, 2879194, 2920644, 2922720; రాజాం (22-09-22): PU36GOL2799756, 2845349, 2845750, 2905017; రాజంపేట్ (22-09-22): PT66GOL2810847, 2901438, 2901510, 2901909, 2902219, 2905593; రాయచోటి (22-09-22): P6Y3GOL2702335, 2702806, 2702990, 2765565, 2778753, 2785347, 2805518, 2823658, 2823671, 2823768, 2839075, 2855689, 2855693, 2874135, 2879778, 2879795, 2901979, 2920739; శ్రీకాళహస్తి (23-09-22): PX96GOL2721356, 2825823, 2882391, 2885492, 2891299, 2914295; సూళ్లూరుపేట (23-09-22): PT47GOL2741604, 2784220, 2790730, 2878557, 2883664, 2907000, 2914227; తాడిపత్రి (23-09-22): P6F5GOL2702316, 2735553, 2852583, 2876711, 2877457, 2878329, 2900751, 2901900, 2907369, 2907460, 2909505, 2910549, 2910568, 2911349; తణుకు (23-09-22): P6I4GOL2765591, 2766200, 2894087, 2894236, 2895475, 2902434, 2923129; తెనాలి (23-09-22): P5L0GOL2877224, 2877347, 2877382, 2877393, 2877688, 2877933, 2915251; తిరుపతి (23-09-22): P442GOL2847999, 2860354, 2867132, 2872486, 2873649, 2873726, 2873849, 2873962, 2914649, 2914679; తుని (23-09-22): P6I3GOL2730131, 2790138, 2790192, 2790332, 2790441, 2810168, 2823119, 2837153, 2876679, 2881934, 2894585, 2906950, 2914700, 2923427; విజయవాడ (23-09-22): P409GOL2766662, 2793880, 2807034, 2807854, 2808245, 2808270, 2810953, 2811055, 2827885, 2845039, 2853672, 2854671, 2863952, 2864357, 2864452, 2869316, 2873333, 2890595, 2890634, 2890917, 2890986, 2900779, 2906891, 2910815, 2911635, 2915352; విజయవాడ అడిషనల్ (23-09-22): PA76GOL2729519, 2818265, 2829002, 2899780; వైజాగ్ (24-09-22): P408GOL2829886, 2829942, 2833423, 2838394, 2839232, 2848016, 2849541, 2849566, 2849584, 2852507, 2855690, 2855741, 2855745, 2855778, 2855810, 2855881, 2857081, 2862654, 2864857, 2874081, 2879281, 2887716, 2887735, 2888169, 2891824, 2891882, 2892676, 2894477, 2895857, 2901458, 2903410, 2903434, 2906297, 2906320, 2906358, 2906379, 2907675, 2910016, 2910981, 2912193, 2912238, 2914009, 2915075, 2916191, 2918062, 2918388, 2919014, 2919016, 2922860, 2923288, 2923466; వైజాగ్ గోపాలపట్నం జీఎల్ (24-09-22): PB91GOL2706444, 2730982, 2760356, 2791001, 2791081, 2792039, 2795985, 2796053, 2834330, 2868928, 2885784, 2898122, 2924040; విఖియనగరం (24-09-22): P470GOL2805494, 2809953, 2810040, 2810094, 2814751, 2818355, 2818646, 2820476, 2821350, 2830697, 2838027, 2857396, 2859242, 2863907, 2887718, 2895988, 2896015, 2909928, 2911568, 2911659, 2916254, 2919300, 2920989, 2924250

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్




## శ్రీవారి సేవలో పంజాబ్ గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్

**తిరుమల,ఆగస్టు 26 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామిని పంజాబ్ గవర్నర్ బన్వారీలాల్ పురోహిత్ శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన పురోహిత్ ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. వెంకన్న దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇఓ పి.హరీంద్రనాథ్, అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజలకు మంచి జరగాలి: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ

**తిరుమల,ఆగస్టు 26ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలని ప్రార్థించినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ తెలిపారు. కుటుంబసమేతంగా శుక్రవారం వేకువజామున ఆలయం వద్దకు విచ్చేసిన సమీర్‌శర్మ దంపతులకు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ ఎం.రమేష్‌బాబు స్వాగతం పలికారు. తొలుత ఆలయంలోని ధ్వజస్తంభం మొక్కిన ప్రధాన కార్యదర్శి దంపతులు ఆనందనిలయం లోనికి చేరుకుని వెంకన్న అభిషేకసేవలో తరించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడిఇఓ ఏవి ధర్మారెడ్డి, అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రత్యేకంగా పుష్పాలతో తయారుచేసిన అగరబత్తీలను బహూకరించారు.



## పారిశ్రామిక వేత్తలకు,కార్మికులకు మేలు చేసేలా చట్టాల రూపకల్పన

### 47వ జాతీయ కార్మిక సదస్సు ముగింపు కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న సీఎం జగన్

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** పారిశ్రామిక వేత్తలకు,కార్మికులకు మేలు చేసేలా చట్టాలను రూపకల్పన చేస్తామని,నూతన పరిశ్రమల ఏర్పాటుకు అండగా నిలు స్తామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. తిరుపతిలో జరుగుతున్న 47వ జాతీయ కార్మిక సదస్సు ముగింపు కార్యక్రమంలో ఏపీ సీఎం జగన్ తాడేపల్లి లోని తన వ్యక్తిగత కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ సందేశం ఇస్తూ 19 రాష్ట్రాల నుంచి తిరుపతిలో జరుగుతున్న సదస్సుకు ప్రతినిధులు రావడం సంతోషమన్నారు. ఒక జాతీయ సదస్సుకు తిరుపతిని వేదికగా చేసిన కేంద్రమంత్రి భూపేం ద్రయాదవ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుంచి పారిశ్రామీక రంగానికి అత్యంత సమర్ధ నీయమైన సహకారం ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం నూతన పరిశ్రమలఏర్పాటుకు పెట్టుబడులను ఆహ్వానిస్తోం దన్నారు. గత రెండు రోజులుగా ఈ సదస్సులో చర్చించిన అంశాలు కార్మికచట్టాల పటిష్టతకు మరింతగా ఉపయోగ పడతాయని తాను భావిస్తున్నట్లు తెలిపారు.


VIJAYAWADA MUNICIPAL CORPORATION

'E' Procurement Notice No.26/VMC/CDB/2022-23, Dt.26-08-2022

1. Providing Temporary Illumination and Generators(1 work)Est. Rs.9.57 Lakhs (3 Days)
2. Providing compound wall, RGB Lighting, bore wells, Repairs to light & sound, Storm Water Drain, quarry rubbish, Foot Paths, pipe lines, water supply, fencing, greenery, hydraulic, CC road, BT, protective equipments (29 works)Est. Rs.1331..83 Lakhs (7 Days)
3. Providing CC Road, MS gratings, RCC, BT, steps, drains, culverts, paints, ramps, GLSR, UGD DI, greenery, Iron manholes, A.C. machines (16 works)Est. Rs.756.33 Lakhs (14 days)

Download/ Receipt of tenders for S.L.No.1 -27.08.2022 to 29.09.2022
Download/ Receipt of tenders for S.L.No.2 -30.08.2022 to 06.09.2022
Download/ Receipt of tenders for S.L.No.3 -30.08.2022 to 13.09.2022

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.

S/d-
For COMMISSIONER


భారత ప్రభుత్వము

రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ

బహిరంగ ప్రకటన

Roc. No. F/1929/2018 తేది: 25.08.2022

### జాతీయ రహదారుల చట్టం 1956 యొక్క విభాగము 3-G (3) మరియు (4) క్రింద జారీ

ఈ దిగువ నోటిఫికేషను ద్వారా అనుబంధపరచబడి నిర్దేశించబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా యందలి గ్రామాల్లో గల భూములు, ప్రజోపయోగ కార్యములకు అనగా **(ఫోర్ లేనింగ్ మొ॥)** వానికి నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్‌లను నిర్వహించుటకు అవసరమైయున్నవని కేంద్ర ప్రభుత్వము ప్రకటించుచున్నది. ఇట్టి భూములు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, చిత్తూరు జిల్లా యందలి NH-40 పైన కర్నూలు-రాణిపేట రోడ్డు NH-40 మరియు NH-69 పైన కి.మీ. 351+460 నుండి కి.మీ. 358+260 వరకు మిస్సింగ్ లింకులను వేయుట నిమిత్తం జాతీయ రహదారుల చట్టం 1956 (48 ఆఫ్ 1956) యొక్క విభాగం 3D ఉప విభాగము (1) ద్వారా ఇవ్వబడిన అధికారములను వినియోగించేందుకు జారీ చేయబడినది మరియు భారత ప్రభుత్వ రాజపత్రము యందు S.O.No.3291(E) ఎక్స్ట్రార్డినరీ నెం.3130, పార్ట్-II విభాగము-3, ఉప విభాగము (ii), తేది: 21.07.2022 యొక్క 1-5 పేజీల యందు ప్రచురింపబడినది.

తెలుపబడిన చట్టపు విభాగము 3D ఉప విభాగము 2 ప్రకారము, అనుబంధంలో తెలుపబడిన షెడ్యూలు యందు పేర్కొనబడిన భూములు భారత ప్రభుత్వపు 3D నోటిఫికేషను ప్రకారం సేకరింపబడుచున్నవని, ఇట్టి భూములు ఎటువంటి అభ్యంతరములు లేకుండా యున్నవని భారత ప్రభుత్వ అధికారిక రాజపత్రం ద్వారా ప్రకటింపబడుచున్నది.

ఈ దిగువ షెడ్యూలు యందు నిర్దిష్టపరచబడిన భూముల యందు ఆసక్తి గల వ్యక్తులు (భూముల యజమానులు మరియు ఇతరత్రా ఆసక్తి గల వ్యక్తులు) వ్యక్తిగతంగా లేదా ఏజెంటు ద్వారా లేదా న్యాయవాది ద్వారా రెవెన్యూ డివిజనల్ అధికారి, చిత్తూరు వారి ఎదుట మరియు అధీకృత అధికారి, చిత్తూరు-కర్నూలు-రాణిపేట రోడ్డు NH-40, చిత్తూరు జిల్లా వారి ఎదుట దిగువ తెలుపబడిన తేదీలు, ప్రదేశము మరియు సమయానికి హాజరయ్యి తమ క్లెయిమ్‌లను తెలుపుకొనవలెను మరియు విజ్ఞప్తి తరహా/అట్టి భూముల యందు తమకు గల ఆసక్తిని సంబంధిత రికార్డులు అనగా (1) గత 13 సం.ల EC. (2) అమక్కము/పార్టిషన్/టైటిల్ యొక్క అసలు ధృవపత్రాలు (3) పట్టాదారు పాసు బుక్కులు/టైటిల్ డీడ్‌లు (4) భవనముల ఆమోదిత ప్లానులు మరియు పన్ను మదింపు మరియు పన్ను చెల్లింపు రశీదులు (5) మ్యుటేషన్ పత్రాలు (6) భూముల మార్పిడి ప్రొసీడింగ్‌లు (7) డెవలప్‌మెంట్ ఛార్జీల చెల్లింపు రశీదులు (8) ఆమోదింపబడిన లే అవుట్ ప్లాను (9) తహశీల్దారు నుండి IB ఎక్స్ట్రాక్టు (10) ప్రభుత్వము నుండి పొందిన భూములు అయిన పక్షంలో అసలు DKT పట్టాలు (11) ఆధార్ కార్డు (12) బ్యాంకు ఖాతా పాస్ పుస్తకము (13) PAN కార్డు మరియు ఇతర సంబంధిత డాక్యుమెంట్లు పొందుపరచవలెను.

ఒకవేళ నిర్దేశించబడిన కాలపరిమితిలోగా ఎవరైనా దిగువ పేర్కొనబడిన కార్యాలయమునకు తమ క్లెయిమ్‌లను మరియు ధృవపత్రాలను సమర్పించని పక్షంలో, ఈ కార్యాలయం నందు లభ్యంగా గల రికార్డుల ప్రకారం నష్టపరిహారం మొత్తము నిర్ధారించబడుచున్నది.

| వ. నెం | మండలం పేరు | గ్రామం పేరు | సమావేశ తేది | సమావేశ సమయం | సమావేశ ప్రదేశము |
|---|---|---|---|---|---|
| | చిత్తూరు | మంగసముద్రం<br>తిమ్మసముద్రం | 02.09.2022 శుక్రవారం | ఉ.11.00 గంటలకు | తహశీల్దారు కార్యాలయం, చిత్తూరు (మం.) |

షెడ్యూలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, చిత్తూరు జిల్లా యందు సేకరింపబడుచున్న భూములు కట్టడములతో కూడినవి లేదా కట్టడములు లేనివి, NH-40 మరియు NH-69 పై కి.మీ.351.460 నుండి కి.మీ.358-260 పైన నాలుగు లేన్ల రహదారిపై మిస్సింగ్ లింకులు వేయు నిమిత్తం నిర్మాణం, నిర్వాహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ నిమిత్తం ఈ దిగువ ఇవ్వబడుచున్నవి.

| వ. నెం | జిల్లా పేరు | మండలం పేరు | గ్రామము పేరు | సర్వే నెం. మరియు సబ్ డివిజన్ | భూమి రకం | భూమి స్వభావం | ప్రదేశము హెక్టార్లలో | ప్రస్తుత భూమి యజమాని/ ఆసక్తి గల వ్యక్తి వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | చిత్తూరు | చిత్తూరు | మంగ సముద్రం | 31/3A | ప్రైవేట్ | మెట్ట | 0.0242817 | డి.పురుషోత్తం నాయుడు తండ్రి డి. మాణిక్యం నాయుడు |
| 2 | | | | 32/3C1 | ప్రైవేట్ | మెట్ట | 0.1537839 | డి.పురుషోత్తం నాయుడు తండ్రి డి. మాణిక్యం నాయుడు |
| | | | | ఉప మొత్తము | | | 0.1780656 | |
| 3 | | | తిమ్మ సముద్రం | 100/2 | ప్రభుత్వం | వాగు | 0.0283286 | ఆం.ప్ర. ప్రభుత్వం |
| 4 | | | | 102/2 | ప్రైవేట్ | I- మెట్ట | 0.0283286 | పి.వి. సాలమ్మ భర్త వేలు |
| 5 | | | | 450/40 | ప్రైవేట్ (DKT) | మెట్ట | 0. 0242817 | సుధాకర్ రెడ్డి తండ్రి జయరామ్ రెడ్డి |
| 6 | | | | 450/39 | ప్రైవేట్ (DKT) | మెట్ట | 0.0404694 | ఆం.ప్ర. ప్రభుత్వం |
| 7 | | | | 450/38 | ప్రైవేట్ ( DKT) | మెట్ట | 0.0485633 | ఆం.ప్ర. ప్రభుత్వం |
| 8 | | | | 475/18 | ప్రైవేట్ | మెట్ట | 0.0647511 | సీతమ్స్ విద్యా సంస్థలు |
| 9 | | | | 98/2 | ప్రైవేట్ | మెట్ట | 0.0526103 | 1. కె. అశోక్ కుమార్ తండ్రి ఎం. కృష్ణస్వామి<br>2. జి. బాలాజీ చౌదరీ తండ్రి జి. పార్థసారధి నాయుడు<br>3. సరస్వతి భర్త మణి<br>4. కేశవన్ తండ్రి దొరస్వామి మొదలి<br>5. దశరధన్ తండ్రి దొరస్వామి మొదలి<br>6. కె. వరదరాజులు తండ్రి కృష్ణస్వామి<br>7. భువనేశ్వరి భర్త ప్రకాష్<br>8. శరవనన్ తండ్రి కె. పొన్నుస్వామి<br>9. శశి కుమార్ తండ్రి కె. పొన్నుస్వామి<br>10. కేశవన్ తండ్రి కృష్ణస్వామి<br>11. కె. ఈశ్వరన్ తండ్రి కృష్ణస్వామి |
| 10 | | | | 99/2 | ప్రైవేట్ | I- మెట్ట | 0.0202347 | 1. కె. అశోక్ కుమార్ తండ్రి ఎం. కృష్ణస్వామి<br>2. పి.వి. సాలమ్మ భర్త వేలు |
| | | | | ఉప మొత్తం | | | 0.307568 | |
| | | | | పూర్తి మొత్తం | | | 0.4856333 | |

CALA & Rev. Divl. Officer, NH-40, CHITTOOR.

27-8Pg4:Layout 1 8/27/22 11:54 PM Page 1



వార్త

ఒప్పుగా ఆలోచించగలిగితేనే
చేయగలిగిందేదో చేయగలరు.

-ఫిలిప్స్

# సహాయం ముసుగులో స్వాహాస్వాములు!

అబ్బిగాడు బావిలో పడ్డాడంటే వాడు కట్టుకున్న పంచనాదే అన్నాడట వెనుకటికి ఎవరో. ఆపదలో ఒకరు అల్లాడుతుంటే దాన్ని ఎలా డబ్బు చేసుకుందామానేవారు ఉండడం దురదృష్టకరం. వారు చేస్తున్న పని ఎంత సంస్కారహీనమో వారి మనసుకు కూడా తెలియకుండా పోదు. అంతేకాదు రెక్కాడితే కానీ డొక్కాడని నిత్యం చేతుల కష్టంపై జీవనంసాగించేవారు అలాంటి నీచ కృత్యాలకు పాల్పడడం లేదు. అంతో ఇంతో డబ్బు ఉండి సంఘంలో గుర్తింపు ఉన్న కొందరు పెద్దలు వారి అనుచరులు ఇందుకు పాల్పడడం అత్యంత బాధాకరం. కష్టపడకుండా డబ్బు సంపాదించడం ఎలా అనేది అలాంటి వారి నిత్యాన్వేషణ. వారికి డబ్బే ప్రధానం. ఎవరు ఏమనుకున్నా, సిగ్గుఎగ్గువదిలి శవాల మీద డబ్బు ఏరుకున్నట్లు వ్యవహరిస్తారు. అలాంటి వారు దేశంలోనే కాదు ప్రపంచంలో అన్ని చోట్లా ఉన్నారు. వరదలు వచ్చినా, తుఫాన్‌లు వచ్చినా,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, ఆపదలు వచ్చినా సాటి మానవుడిగా స్పందించడం సహజం. ఎంతో మంది చిన్నా,పెద్ద తేడా లేకుండా ఆపదలో ఉండే వారిని ఆదుకోవాలని, తోచిన సహాయం చేస్తారు. తమ పేరు బయటపడకుండా గుప్తదానాలు చేసేవారు కొంద రైతే, మరికొందరు తమ పేరుతోనో, లేక తాము అభిమా నించే, ప్రేమించే పెద్దల జ్ఞాపకార్థం దానధర్మం చేస్తుం టారు. తాము కొద్దోగొప్పో ఇవ్వడమే కాకుండా రాత్రింబవళ్లు తిరిగి విరాళాలు సేకరించి ఆపదలో ఉన్నవారికి అందిస్తుంటారు. మానవుడిగా పుట్టినందుకు తోటి మనిషి ఆపదలో అల్లాడుతున్నప్పుడు తమశక్తి మేరకు సహాయం అందించడం కనీసధర్మం. ఉభయ రాష్ట్రాలకు సంబంధించి ఇలాంటివి నిర్వహించడంలో పార్టీలు, సంస్థలు, ఉద్యోగ సంఘాలు, ప్రజలు తమ వంతు కృషి చేసి సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటారు. కానీ ఇదే సమయంలో కొందరు వ్యక్తులు, మరికొన్ని సంస్థలు స్వలాభాపేక్షతో మంచి, చెడు విచక్షణ మరచి బాధితుల పేరుతో చందాలు వసూలు చేసుకొని స్వాహా చేయడం జరుగుతూనే ఉంది. మరోకపక్క కృత్రిమ కొరత సృష్టించి నిత్యావసర వస్తువులను ఇష్టానుసారంగా ధరలు పెంచి ప్రజలను దోచుకొనే ప్రబుద్ధులు కూడా ఉన్నారు. కల్తీ స్మ్రాట్‌లకు కొదవ లేదు. ఇలాంటి ఆపద సమయంలో అక్రమాలకు అడ్డే ఉండదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పెద్దఎత్తున స్పందించి ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సహాయ కార్యక్రమాలు చేపడుతుంటారు. అయితే ఈ సహాయ కార్యక్రమాల్లో కూడా కోట్లాది రూపాయల అవకతవకలు జరిగాయని ఆరోపణలు రావడం దురదృష్టకరం. ఇక కొన్ని స్వచ్ఛంద సంస్థలపై కూడా తీవ్ర ఆరోపణలు వెల్లువిరుస్తుంటాయి. కొందరు ఏ మేరకు వసూలు చేశారో? అందులో ఏ మేరకు బాధితులకు అందించారో స్పష్టమైన లెక్కలు ఉండవు కనుక బయటపడే అవకాశాలు లేవు. ప్రతిసారి ఈ సహాయ కార్యక్రమాల్లో అవకతవకలకు పాల్పడినా, విరా ళాలను భోంచేసినా తీవ్ర పరిణామాలు ఉంటాయని పాల కులు హెచ్చరిస్తూనే ఉంటారు. మోసాలతో సులభంగా డబ్బు సంపాదనకు అలవాటుపడినవారు కష్టపడడానికి ఇష్టపడరు. ఆపద వచ్చినప్పుడు ప్రకృతి సిద్ధమైన ఉపద్రవాలు వచ్చినప్పుడు,విషజ్వరాలు ప్రజారోగ్యంపై పంజా విసిరి ప్రజలను అతలాకుతలం చేసినప్పుడు వీరి ప్రవేశం ఏదోఒక రూపంలో జరుగుతూనే ఉంటుంది. స్వచ్ఛంధ సంస్థల పేరుతో వసూళ్లు చేసుకొని స్వాహాచేసే వారు కూడా లేకపోలేదు. అయితే అందరూ అలా చేస్తున్నారని చెప్పడం లేదు. ఇందులో సేవాదృక్పథంతో చేసేవారు ఉన్నారు. ఆ ముసుగులోనే స్వాహా స్వాములు చేరిపోతున్నారు. అడ్డుకోవడం అలవాటు అయితే మరో పనిచేయడానికి ఇష్టపడరు. భిక్షాటన అనేది పెట్టుబడిలేని వ్యాపారం. సర్వకాల సర్వవస్థలయందు ఇబ్బంది లేదు. దీనికి మోహమాటం, సిగ్గు, అభిమానం లాంటివి వదిలిపెట్టాలి. మొదలు ఇబ్బంది అయినా ఆ తర్వాత అందులో ఆదాయాన్ని అనుభవించడం అలవాటు అయితే మరోవృత్తిపై కన్నెత్తి చూడరు. ఇందులో కొందరు తమ పేరుమీద అడుక్కోలేనివారు ప్రకృతి సిద్ధమైన ఆపద వచ్చినప్పుడు విచ్చలవిడిగా వసూలు చేస్తుంటారు. ఇది ఐదారు దశాబ్దాలుగా జరుగుతున్నా ఎవరూ అదుపు చేయలేకపోతున్నారు. ఇందులో సేవాదృక్పథంతో చేసేవారు లేరని కాదు. కానీ ఈ స్వాహాస్వాములు కూడా ఎక్కువైపోతున్నారు. దీంతో సహాయం చేయాలన్న దాతల్లో తాము అందించే విరాళాలు చేరాల్సిన వారికి అందుతున్నాయా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉభయ రాష్ట్రాల్లో వేలాది మంది దాతలున్నారు. వారికి మనసులో సహాయ సహకారాలు అందించాలని ఉంది. కానీ తాము అందించే సహకారం అసలైన అన్నార్తులకు అందుతుందా? లేదా అనే సందేహం మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వపరంగా స్వాహాస్వాములపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి. ఆ వసూళ్ల కార్యక్రమాలను క్రమబద్ధంచేయాలి. ప్రజలు ఇస్తున్న ప్రతిపైసా ఆపదలో అల్లాడుతున్న అన్నార్తులకు అందేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి. విరాళాలు స్వాహా చేస్తున్న స్వాహాస్వాములపై కఠిన చర్యలు తీసుకోవాలి. చట్టపరంగానో, సాంఘికంగానో తీవ్రంగా నష్టపోతామన్న భయం వారిలో కలిగిస్తే తప్ప ఇలాంటివి ఆగే అవకాశాలు లేవు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే దాతలకు కూడా తాము ఇచ్చే డబ్బు సద్వినియోగం కాదనే అనుమానాలు పెరుగుతాయి. నిజమైన సేవాసంస్థలు వ్యక్తులు వెళ్లి అడిగినా ఇవ్వలేని పరిస్థితులు నెలకొంటాయి. ఇది సమాజానికి ఏమాత్రం శ్రేయస్కారం కాదు.

నీ గురించి ప్రజలు ఏమనుకోవాలని కోరుకుంటారో, అలా కావటానికి ప్రయత్నించడంలోనే జీవితానికి సార్థకత ఉంది.



సోక్రటీస్

ఒక వ్యక్తి పేదరికాన్ని, సంపదను నిర్ణయించేది ఆ వ్యక్తి సంపాదన గాని, ఆదాయంగాని కాదు. అతడి ఆదాయానికి, ఖర్చుకీ మధ్యలో ఉన్న వ్యత్యాసం అంతే.



డేనియల్

## ప్రజావాక్కు



### ప్రధాన న్యాయమూర్తి ఆవేదన అర్థవంతం

ఎన్నికల్లో ఉచితహామీలు,తాయిలాలువిషయంపై సుప్రీంకోర్టు విచారిస్తున్న సందర్భంలో ప్రధానన్యాయమూర్తి జస్టిస్ రమణ వ్యక్తం చేసిన ఆవేదన నూటికినూరుపాళ్లు నిజం. ప్రస్తుత పరిస్థితిలో 'నేడుపోటీ చేసినాపది ఓట్లు సంపాదించలే నన్న' ఆయనవ్యాఖ్య ఎన్నికల తతంగాన్ని పూర్తిగా అవగతం చేసే వ్యాఖ్య.ఎన్నికలబరిలో పార్టీలేతప్ప,వ్యక్తికి ప్రాధాన్యత తగ్గిందన్నది సారాంశం. అలాగే పార్టీలన్నీ తాయిలాల ప్రకటనకు సానుకూలమేనని, కాబట్టి పార్లమెంట్‌లో ఆ విషయమై జరిగే చర్చవద్ద అద్భుతాలేమీ జరగవని చెప్పడంకూడా సరైన అంచనాయే.అలా ఆలోచించినప్పుడు ఉచితాలు, తాయిలాలు గురించికన్నా ఎన్నికలప్రక్రియని సంస్కరించడమే ప్రాధాన్య తాంశం కావాలి. ఎందుకంటే నడుస్తూన్న ఎన్నికలప్రక్రియ వల్ల ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యం, ప్రాతినిధ్యం సాధ్యం కావడంలేదు. నిజమైన ప్రజాభిప్రాయం ప్రతిబింబించేలా ఎన్నికలు జరగాలంటే వాటిని డబ్బు ప్రభావం, నేరప్రభావం నుండి ముందు తప్పించాలి. సామాన్యుడు కూడా పోటీలో ఉండగలగాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### సమాచారవాక్కు చట్టం అమలు తీరు అధ్వానం

సమాచార హక్కుచట్టం ప్రజలచేతిలో వజ్రాయుధం లాంటిది. పాలనలో పారదర్శకత పెంచి, అవినీతిని నిర్మూలనకు బీజం వేసి, జవాబుదారీ తనం పెంచే ఈ చట్టం అమలులోకి వచ్చి సుమారు17సంవత్సరాలుఅవుతూఉన్నాప్రభుత్వం, సమాచార కమిషన్ ప్రజలకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలం అయినది. భారత ప్రభుత్వం అవినీతి లేని సమాజాన్ని నిర్మించాలనే తాపత్రయంతో అప్పటి యు.పి.యే ప్రభుత్వం గొప్ప చట్టమైన సమాచారహక్కు చట్టం అమలులోకి వచ్చింది. అన్ని రాష్ట్రాల్లో పకడ్బందీగా అమలవుతున్న ఈచట్టం మన రాష్ట్రంలో ఎందుకు పారదర్శకంగా అమలు చేయలేకపోతున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### అసత్య ఆరోపణలు తగవు!

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎటువంటి అవినీతి, అక్రమాలు చోటు చేసుకోలేదని కేంద్రమంత్రి బిశ్వేశ్వర్‌టుడు రాజ్యసభకు తెలియచేశారు.అయితే గత ఎన్నికల ముందు ప్రధాని మోడీ, ఇతర బిజెపి నేతలు అందుకు విరుద్ధంగా గత తెలుగుదేశంప్రభుత్వంపై నిందలువేశారు.మోడీ గారు అయితేచంద్రబాబు పోలవరంప్రాజెక్టును ఏటిఎంలా వాడుకుంటున్నారని అభాండాలు వేశారు. ఇలా అనేక అంశాల్లో గత ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం తగదు.

-జి. రామకృష్ణ, ఏలూరుజిల్లా

### జలకాలుష్యాన్ని అరికట్టాలి

యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసినది జలకాలుష్యం వలన పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న లక్షలాది ప్రజలు, పశువుల,తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నాయి.గత నలభై సంవత్సరాలనుండిఈప్రాంత ప్రజలు,పశువులు తాగునీటి అవసరాలను తీరుస్తున్నా మూసీ ప్రాంతం చెరువులు, నీటి కుంటలు నది కాలుష్యం కారణంగా విషతుల్యం అయిపోయాయి. అయినా వేరొక ప్రత్యామ్నాయం లేక ఈ కలుషిత నీటినే తాగుతూ అనేక అనారోగ్యాలను తెచ్చుకుంటున్నారు. ఈ ప్రాంతం ప్రజల కుతరచుగా డయేరియా,కలరావంటి వ్యాధులతోపాటు ఓస్టియోపోరోసిస్, మూత్రపిండాల వ్యాధులు, పేగుపూత, కాలేయ సంబంధిత వ్యాధులు ఎక్కువగా సంక్రమిస్తూ వారి జీవితాలను విచ్ఛిన్నం చేస్తున్నాయి. ఈ నీటిని తాగుతున్న పశువులు కూడా చిత్ర విచిత్ర వ్యాధుల బారినపడుతున్నాయి. ఈ నేపథ్యంలో మూసీ నదీజల కాలుష్యాన్ని తగ్గించడంతోపాటు పరివాహక ప్రాంతాల్లో జలవనరులను పరిరక్షించేందుకు కృషిచేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### మట్టి ప్రతిమతో పర్యావరణ పరిరక్షణ

వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించేందుకు ఊరూవాడా సిద్ధమైంది. ఈపండుగ వేళ మన సంప్రదాయాలను పాటిస్తూనే పర్యావరణ పరిరక్షణకు పూనుకోవాల్సిన తరుణమిది. పూజలు అందుకున్న గణనాథుని నీటిలో నిమజ్జనం చేయడం సంప్రదాయం. ప్లాస్టర్ ఆఫ్‌పారిస్, హానికరమైన రసాయనాలు అద్దిన విగ్రహాలను పూజించి నిమజ్జనం చేస్తే నీటి వనరులు కలుషితమవుతున్నాయి. దీంతోనీటిలో జీవించే పలురకాలైన ప్రాణులకు ప్రాణహాని పొంచిఉంది. ఇందుకు బదులుగా బంకమట్టి విగ్రహాలను పూజించి జలవనరులను కాలుష్యం కాకుండా కాపాడాలి. మన భక్తిజల ప్రాణుల ముప్పుకుకారణం కాకూడదు అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరిగి మట్టి గణపతిని పూజిద్దాం.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఆలయాలను అభివృద్ధి చేయాలి

భారతదేశంలో పురాతన ప్రసిద్ధిచెందిన ఆలయాలను శిథిలావస్థకు చేరిన ఆలయాలను అభివృద్ధి చేయాలి. ఆధ్యాత్మిక ప్రదేశాలైన ఆలయాలు, మసీదులు, చర్చిలు, దాతల చందాలు, హుండీ ఆదాయం, ఇతరత్రా వచ్చిన డబ్బుతో భక్తులకు నచ్చిన విధంగా ఆలయాలను సంరక్షిస్తూ ప్రజల్లో ఆధ్యాత్మిక ధోరణి అలవాటు చేస్తే బాగుంటుంది. పిల్లల్లో కూడా ఆధ్యాత్మికతను పెంచాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజారోగ్యాన్ని పట్టించుకునేవారేరి?

**ఇరవై శాతంపైగా డాక్టర్లు స్పెషలిస్టులు ఏదోరకంగా విదేశాలకు వెళ్లి అక్కడే స్థిరపడుతున్నారు. ప్రస్తుత జనాభాకు అవసరం మేరకు వైద్యసేవలు అందించాలంటే కనీసం మరో ఐదారు లక్షల మందికిపైగా డాక్టర్ల అవసరం ఉంది. అందుకు అనుగుణంగా కాలేజీలు స్థాపించి డాక్టర్ కోర్సును ప్రోత్సహించినా, వారంతా ఇక్కడ సేవలు అందిస్తారనే విషయాన్ని స్పష్టంగా చెప్పలేం. ఇక్కడ ప్రజల డబ్బుతో వైద్యవిద్యను అభ్యసించి విదేశాలకు వెళ్లి మరింత నైపుణ్యాన్ని పెంచుకొని అక్కడ ప్రజలకు సేవలు అందించడానికి ఎందుకు ఉవ్విళ్లూరుతున్నారో పాలక పెద్దలు ఆలోచించాలి. వైద్యనిపుణులకు ఆ దేశాలు అందించిన సదుపాయాలు, జీతభత్యాలు భారత్‌లో సమకూర్చకపోవడమే ప్రధాన కారణమనేది జగమెరిగిన సత్యం.**

దామెర్ల సాయిబాబ

'అప్పిచ్చువాడు, వైద్యుడు ఎప్పుడు ఎడతెగక పారుయేరు....' లాంటి వసతులు ఉన్న ఊరినే నివాసానికి ఎంపిక చేసుకోవాలని ఏనాడో సుమతీశతకకారుడు చెప్పారు. వైద్యానికి ఎంత ప్రాముఖ్యత ఉందో అంతకుమించిన ఉదాహరణ చెప్పనవసరం లేదు. ప్రజారోగ్యం కోసం దేశవ్యాప్తంగా స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తూనే ఉన్నారు. జనారోగ్యమే మహాభాగ్యమంటూ, అదే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఒకపక్క కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెప్తున్నా మరొకపక్క కేన్సర్, క్షయ, మెదడువాపు, స్వైన్‌ఫ్లూ, డెంగ్యూ, లాంటి వ్యాధులతోపాటు కరోనా,మంకీఫాక్స్ లాంటి కొత్తకొత్త రోగాలు కోరలు చాచి విజృంభించడంతో ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. వాతావరణంలో మార్పులు సంభవించినప్పుడల్లా విషజ్వరాలు ప్రజారోగ్యంపై దాడి చేస్తూనే ఉన్నాయి. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ఈ విషజ్వరాల బారినపడి అల్లాడిపోతున్నారు. ఎన్ని ఆస్పత్రులు నిర్మించినా, సిబ్బంది సంఖ్యను ఎంత పెంచినా, ఎన్నిలక్షల కోట్లు వెచ్చించినా ఈ వ్యాధులను అదుపు చేయడంలో పాలక పెద్దలు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ఉన్నత స్థాయిలో అవగాహన, ఆశ్రితపక్షపాతం,అవినీతి, నిర్లక్ష్యం, అసమర్థత కారణంగా ఆశించిన మేరకు లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నాం. దాహం అయినప్పుడు బావి తవ్వుకున్నట్లు రోగాలు వ్యాప్తి చెందిన తరువాత మన పాలకులు చేస్తున్న హడావిడి అంతాఇంత కాదు. పాత అనుభవాన్ని, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోలేకపోవడం దురదృష్టకరం. మొన్న కరోనా రక్కసి విజృంభించిన తరుణంలో మన దేశంలో వైద్యఆరోగ్య వ్యవస్థ డొల్లతనం బయటపడింది. మందులు, మిగిలిన కనీస అవసరాలు తీర్చే సదుపాయలు, మౌలికవసతుల మాట అటుంచితే ప్రాణవాయువు అందక అనేకమంది ప్రాణాలు కోల్పోయారంటే ఎలాంటి పరిస్థితుల్లో ఈ వ్యవస్థ వుందో చెప్పకనే చెపుతున్నది. ఇక ఇప్పటికీ దేశవ్యాప్తంగా అనేక ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదు. ఒకవేళ కొన్ని ఆస్పత్రుల్లో అవసరం మేరకు సిబ్బంది ఉన్నా మందులు ఉండవు. ప్రాణాపాయం నుండి కాపాడే అత్యవసర మందుల సంగతి అటుంచి కనీసం పెన్సిలిన్ లాంటి మందులు కూడా కొన్ని ఆస్పత్రుల్లో ఉండడం లేదు. ప్రతిదానికి బయటకు వెళ్లి కొనితెచ్చుకోమని చీటీలు రాసి ఇవ్వడం పరిపాటి అయిపోయింది. అంతేకాదు ప్రభుత్వ ఆస్పత్రిలో ఇచ్చే మందులు వాడితే రోగాలు తగ్గవనే అనుమానం రోజురోజుకు పెరిగిపోతున్నాయి. దీనికితోడు కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కొనుగోళ్లు చేస్తున్నా మందుల విషయంలో జరుగుతున్న అవకతవకలు, వస్తున్న ఆరోపణలను కొట్టివేయలేం. వైద్య రంగానికి నిధుల కొరత కూడా తీవ్రంగానే ఉంది. డాక్టర్ల కొరతవల్ల రోగులుపడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. సకాలంలో సరైన వైద్యసహాయం అందక ప్రాణాలు కోల్పోతున్నవారు కోకొల్లలు. వైద్యుల సంఖ్యాపరంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలు అందుకోవాలంటే 2030 నాటికి భారత్‌లో దాదాపు ఇరవై లక్షలకుపైగా డాక్టర్లు అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మౌలిక సదుపాయాలతోపాటు డాక్టర్లు, సిబ్బందిని భర్తీచేస్తే తప్ప ప్రభుత్వరంగంలో వైద్యం అందరికీ అందుబాటులోకి వచ్చే అవకాశాలు లేవు. ఇక ప్రైవేట్ వైద్యం బీదాబిక్కికే కాదు సామాన్యులకు అందుబాటులో లేకుండాపోయింది. రోగి జేబు చూసి చికిత్సచేసే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఫైవ్‌స్టార్ ఆస్పత్రి కల్చర్‌లోకి అడుగు పెట్టే పరిస్థితిలో మామూలు ప్రజలు లేరు. ఒకవేళ తప్పని సరిగా వెళ్లవలసి వస్తే ఆరోగ్యం మెరుగుపడినా ఆర్థికంగా మాత్రం కోలుకోలేకపోతున్నారు. మామూలు జ్వరం వచ్చినా, యూరిన్, బ్లడ్ వంటి చేయగలిగిన పరీక్షలన్నీ రోగి ఆర్థికపరిస్థితిని బట్టి చేయిస్తున్నారు. అవసరమో లేదో రోగులకు తెలియదు కనుక ప్రశ్నించే అవకాశం లేదు. అందరూ ఇలానే ఉన్నారని చెప్పలేం కానీ అధిక శాతం ప్రైవేట్ ఆస్పత్రులు ఇదేరకమైన వ్యాపారమార్గంలో పయనిస్తున్నాయి. దారిద్య్రరేఖకు దిగువనున్న కోట్లాది బడుగు వర్గాల

## ఒక్క మాట

కుటుంబాలకు ఈ వైద్యం అందుబాటులో లేదనే చెప్పొచ్చు. నగరాల్లో ప్రైవేట్, ప్రభుత్వ వైద్యం పరిస్థితి ఇలావుంటే గ్రామాల్లో ఎలావుంటుందో ఊహించుకోవచ్చు. వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ తోచినమందులు ఇస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో అటెండర్లుగా, వార్డుబాయ్‌లుగా పనిచేసినవారు గ్రామాల్లో డాక్టర్లుగా బాహాటంగా బోర్డులు పెట్టుకుని వైద్యులుగా చెలామణి అవుతున్నారు. కనీసం మందుల పేర్లు రాయలేనివారు కూడా డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్నచిన్న ఆపరేషన్‌లు కూడా చేయడానికి వెనుకాడడం లేదు. అర్హతలేని ఇలాంటి వైద్యులు చేసే చికిత్సతో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ పరిస్థితి దేశవ్యాప్తంగా అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఐదేళ్ల క్రితం విడుదల చేసిన నివేదిక ప్రకారం అల్లోపతి వైద్యం చేసే వారిలో యాభైఏడు శాతానికిపైగా ఎటువంటి విద్యార్హతలు లేవనే విషయం బయటపడింది. అలాగే వైద్యులుగా చెలామణి అవుతున్నవారిలో దాదాపు 19శాతం మందికి మాత్రమే అర్హత ఉన్నట్లు వెలుగుచూసింది. అలాగే అల్లోపతితోపాటు ఆయుర్వేదం, యునాని, సిద్ధ, యోగా విధానాల్లోని వైద్యులతో కలిపి దేశంలోని లక్షమంది జనాభాకు కేవలం ఎనభై మంది మాత్రమే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టాకలిగిన అర్హులు లక్షకు ముప్పైఆరుమంది మాత్రమే.ప్రతియేడాది దాదాపు డెబ్బైవేల మందికిపైగా ఎంబిబిఎస్ పట్టాతో బయటకువస్తున్నారు.ఇందులో అధికశాతం ప్రైవేట్ విద్యాకళాశాలలో చదివినవారే.భారీగా పెరిగిన రుసుములు,ఇతరఖర్చులు పెట్టి డిగ్రీలు పొందినవారు ప్రభుత్వ రంగంలో కానీ, గ్రామీణ ప్రాంతాల్లో కానీ పనిచేయడానికి ఇష్టపడడం లేదు. ఇరవై శాతం పైగా డాక్టర్లు స్పెషలిస్టులు ఏదోరకంగా విదేశాలకు వెళ్లి అక్కడే స్థిరపడుతున్నారు.ప్రస్తుత జనాభాకు అవసరం మేరకువైద్యసేవలు అందించాలంటే కనీసం మరో ఐదారు లక్షల మందికిపైగా డాక్టర్ల అవసరంఉంది. అందుకు అనుగుణంగా కాలేజీలు స్థాపించి డాక్టర్ కోర్సును ప్రోత్సహించిన వారంతా ఇక్కడ సేవలు అందిస్తారనే విషయాన్ని స్పష్టంగా చెప్పలేం. ఇక్కడ ప్రజల డబ్బుతో వైద్యవిద్యను అభ్యసించి విదేశాలకువెళ్లి మరింత నైపుణ్యాన్ని పెంచుకొని అక్కడ ప్రజలకు సేవలు అందించడానికి ఎందుకు ఉవ్విళ్లూరుతున్నారో పాలక పెద్దలు ఆలోచించాలి. వైద్యనిపుణులకు ఆ దేశాలు అందించిన సదుపాయాలు, జీతభత్యాలు భారత్‌లో సమకూర్చకపోవడమే ప్రధాన కారణమనేది జగమెరిగిన సత్యం. ఆ కోణంలో చర్యలు తీసుకునేందుకు కేంద్ర పెద్దలు ఒక నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించి ఆచరించేదిశగా అడుగులు వేయలేకపోవడం వైద్య రంగానికి ఈ దుస్థితి వస్తుందనేది కాదనలేని నిజం. ఇంకొకవైపు కనీస ప్రమాణాలు పాటించకుండా వైద్యకళాశాలు, ఆస్పత్రులు పుట్టుగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఉన్నతస్థాయిలో ఏదోరకంగా దక్షిణలు సమర్పించుకొని అనుమతులు పొంది కొన్ని మెడికల్ కాలేజీ యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.చివరకు ఎంసెట్ ప్రశ్నాపత్రాలు సంపాదించి వైద్యవిద్యలో ప్రవేశించి డాక్టర్లు అయిన ప్రబుద్ధులు ఎలాంటి వైద్యం అంది స్తారో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు వైద్యవిద్య అందని ద్రాక్షపండుగా తయారైంది. ఇక వ్యాధి నిర్ధారణ పరీక్షాకేంద్రాల వ్యవహారశైలి ఒక మిథ్యగామారిపోయింది. ఎలాంటి అనుమతులు పొందకుండా ఈ పరీక్షాకేంద్రాలు దేశ వ్యాప్తంగా లక్షల సంఖ్యలో నడుస్తున్నాయి. వీటిని క్రమబద్ధీకరణ చేసేందుకు ఒక నిర్దిష్టమైన చట్టరూపకల్పనకు చేస్తున్న ప్రయత్నాలు గత మూడు దశాబ్దాలుగా కొలిక్కిరాలేదనే చెప్పొచ్చు. కేంద్రప్రభుత్వం వద్ద ఏళ్లతరబడి పెండింగులో ఉన్నట్లు చెప్తున్నారు. వ్యాధిని సకాలంలో గుర్తించకపోవడం వల్ల జబ్బుముదిరి ప్రాణాలు కోల్పోతున్నవారు కోకొల్లలు. ఈ విషయంలో దక్షిణాసియాలోనే ఇతర దేశాలతో పోలిస్తే భారత్ పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వ్యక్తం చేసింది. అధిక రక్తపోటు, మధుమేహం భారతీయుల పాలిట పెనుశాపాలుగా మారాయని, అవి హృద్రోగాలకు,అనేక వ్యాధులకు దారితీస్తున్నాయని హెచ్చరించింది. ఇప్పటికైనా పాలకులు ప్రజారోగ్యంపై ప్రత్యేకదృష్టిపెట్టాలి. ప్రజారోగ్యమే తమ ధ్యేయమని మాటల్లోనే కాదు చేతల్లో చూపాలి. ●

# బడుల బలోపేతానికి కృషి జరగాలి!

య.రాంప్రదీప్

కరోనా కాలంలో దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని వివిధ అధ్యయనాలు చెబుతున్నాయి. కేరళ, ఢిల్లీ, ఆంధ్ర ప్రదేశ్ వంటి ప్రాంతాల్లో ప్రభుత్వబడుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో కూడా ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సదుపాయాలని కల్పించారు. ఎక్కడైతే బడుల్లో మౌలిక సదుపాయాలు ఉండి,విద్యార్థులకు అనుగుణంగా బోధనా సిబ్బంది ఉన్నారో, అక్కడ నాణ్యమైన విద్య అందుతుంది. ఇప్పటికీ దేశంలో నవోదయ, సైనిక పాఠశాలలకు ఆదరణ లభించడానికి మౌలిక సదుపాయాలతోపాటు, మంచి బోధనా సిబ్బంది ఉండటమే ప్రధాన కారణం. మిగతాఉద్యోగులతో పోల్చితే ప్రభుత్వఉద్యోగులకు సెలవులు ఎక్కువే. దీనికి తోడువీరి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఇందులో కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటువంటి వారివల్ల మిగతా వారికి కూడా చెడ్డపేరు వస్తుంది. పాఠశాలలపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు ఉపాధ్యాయులు సక్రమంగా పనిచేయడం లేదు. అయితే పాలకులు వీరి నియంత్రణకు తీసుకొనే చర్యలుకూడా ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి.ఇటీవల నల్గొండ జిల్లాలోని దేవరకద్ర మండలంలో గుంటిపల్లి గ్రామంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విజిలెన్స్ నివేదిక ఆధారంగా పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వులు యావత్ తెలంగాణా ఉపాధ్యాయ లోకాన్ని విస్మయానికి గురిచేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారం విద్యాశాఖ పరిధిలో పనిచేసే ఉపాధ్యాయులందరూ యేటా ఆస్తుల వివరాలు ప్రకటించాలనీ, అదే విధంగా స్థిరచరాస్తుల క్రయవిక్రయాలకూ ముందస్తు అనుమతిని తప్పక తీసుకోవాలని తెలియచేస్తున్నాయి. విద్యాశాఖ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే కోణంలో ఏమైనా ఉత్తర్వులు వెలువడితే ఉపాధ్యాయలోకం హర్షించేది. కానీ ఈ ఉత్తర్వుల వల్ల విద్యావ్యవస్థకు వచ్చే ప్రయోజనం ఏముంది? అనేదే మిలియన్ డాలర్ల ప్రశ్న. ఉపాధ్యాయులందరూ ప్రతీసంవత్సరం తమ జీతభత్యాలకు సంబంధించి ఇన్‌కంటాక్స్ సబ్మిట్ చేస్తూనే ఉంటారు. ప్రతీ ప్రాపర్టీ కొనుగోలు సమయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వారి పేరుతోనే డాక్యుమెంటేషన్ ఉంటుంది. అవే వివరాలను అదనంగా ఇంకోకాగితంలో నిర్ణీత ఫార్మట్‌లలో ఉన్నతాధికారులకు అందచేస్తారు. ఆస్తుల వివరాలు చెప్పడం,



క్రయవిక్రయాలకు అనుమతి తీసుకోవడంతో సమస్యకు పరిష్కారం లభించినట్టేనా? అనేప్రశ్న తలెత్తుతుంది. కానీ అసలు సమస్య పాఠశాల సమయాన్ని వృథా చేస్తున్నారని కదా! పాఠశాల పనివేళల్లో ఉపాధ్యాయుడు విద్యార్థులకు అందుబాటులో ఉండడం లేదు.పాఠశాల పనివేళల్లో బోధన చేయకుండా, ఇతర వ్యక్తిగత పనులు, బిజినెస్‌లు, రియల్ దందాలు చేసే వారిని దారిలోకి తీసుకురావాలనే కదా అందరూ కోరుకునేది.సాధారణంగా ఏ ప్రభుత్వశాఖలోనైనా కొందరు తప్పులు చేస్తుంటారు. తప్పు చేసిన ఆ కొందరిపై శాఖాపరమైన చర్యలు తీసుకుని శిక్షించాలి. అది వదిలేసి, చెప్పి ఆస్తులు కొనండి, ఉన్న ప్రాపర్టీ చూపించండి అంటే దానివల్ల ఉపాధ్యాయలోకం మొత్తాన్ని ఏదో తప్పుడు వారిలా చిత్రీకరించడమే తప్ప మరోటికాదు అని ఉపాధ్యాయులు భావిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఉపాధ్యాయులను పర్యవేక్షించడానికి చాలా మండలాల్లో రెగ్యులర్ మండల విద్యాశాఖాధికారులు లేరు. ఒకరే రెండు లేదా మూడు మండలాల బాధ్యతలు చూస్తున్నారు. ఒక్కరు తప్పుచేస్తే అతన్ని శిక్షించి మిగిలిన వారిని క్రమశిక్షణలో ఉంచితే సరిపోతుంది. రెవెన్యూశాఖ, పోలీసుశాఖ, ఇరిగేషన్‌శాఖ, ఆరోగ్యశాఖ, రిజిస్ట్రేషన్‌శాఖ ఇంకా ఇతర ప్రభుత్వశాఖలకు ఇట్లాంటి ఉత్తర్వులు ఇవ్వనందున ఉపాధ్యాయులకే ఇటువంటి ఉత్తర్వులుఇస్తే ప్రజల్లోకి మరిన్ని తప్పుడుసంకేతాలు వెళ్తాయంటున్నారు ఉపాధ్యాయులు. అయితే తెలంగాణ ప్రభుత్వం క్షణాల వ్యవధిలో వీటిని వెనక్కి తీసుకుంది. ప్రభుత్వబడులు బాగుపడాలంటే ప్రభుత్వాలు కొన్ని చర్యలు తీసుకోవాలి. ప్రతియేటా వేసవిసెలవుల్లో బదలీలుచేపట్టాలి. ప్రతినెలా పదోన్నతులు కల్పించాలి. ఎవరైనా ఉపాధ్యాయులు దీర్ఘకాలిక సెలవులో ఉంటే, వారిస్థానంలో తాత్కాలికంగా వలంటీర్లని నియమించాలి.ఊరి జనాభా ప్రాతిపదికన అన్ని వసతులతో కూడిన ఒక పాఠశాల ఉండాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యలో కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉంది. అయితే ఈ మార్పులని దశలవారీగా అమలు చేయాలి. నూతన విద్యావిధానంలో నిధులు మంజూరు విషయంలో స్పష్టత లేదు. ప్రభుత్వాలు విద్యారంగానికి అధికంగా నిధులు మంజూరు చేయాలి. మాతృభాషకు ప్రాధాన్యత ఇస్తూనే, నాణ్యమైన ఆంగ్ల విద్యని అందించాలి. మౌలిక సదుపాయాల కల్పన, ఎప్పటికప్పుడు బోధనా సిబ్బంది నియామకం, నిరంతర పర్యవేక్షణ తదితర మార్గాల ద్వారా బడులని బలోపేతం చేయవచ్చు. ●

# భారత్ పేద దేశం కాదు.. పెద్దల పెన్నిధి

డాక్టర్ ఏనుగొండ నాగరాజు నాయుడు

స్విస్ బ్యాంక్ ప్రకారం భారత్ పేద దేశంకాదు. ధనికులు ఉన్న దేశం. ఎందుకంటే మన ధనికులు డబ్బులు దాచుకునేది ఆ బ్యాంకులోనే కదా. అయితే ప్రపంచ పేదలలో ఎక్కువ శాతం పెద్దలున్నది భారత్‌లోనేనని ప్రపంచ బ్యాంక్ మరొకపక్క చెబుతున్నది. ప్రపంచ పేదలలో ఒకటిబై నాలుగోవంతు పేదలు భారత్‌లోనే ఉన్నారని అంచనా వేశారు. ఒక విచిత్రమైన ఆర్థిక వ్యవస్థ మనది. కరోనా కాలంలో మన బిలియనీర్ల సంపద 30శాతం పెరగగా 75 మిలియన్ల భారతీయులు పేదరికంలోకి నెట్టివేయబడినారు. అమెరికా, చైనా తరువాత ఎక్కువ మంది బిలియనీర్లు ఉన్నదేశం మనది. వరల్డ్ ఇన్ ఈక్వాలిటీ రిపోర్ట్ ప్రకారం 2020లో మనదేశంలో సగటు జాతీయ ఆదాయం 204200 రూపాయలు ఉండగా దిగువ భాగాన ఉన్న అల్పాదాయ వర్గాల చేతిలో కేవలం సగటు ఆదాయం 53615 మాత్రమే. ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం 2020లో మనదేశ జీడీపిలో సంపన్నుల సంపద శాతం ఎక్కువగా ఉన్న దేశాలలో భారతదేశం ఒకటి. అత్యంత అసమానతలతో కూడిన దేశం భారతదేశం అని 157 దేశాలలో 95వ స్థానంలో మనదేశం ఉన్నదని సి.ఐ.ఎ ప్రపంచ ఫేస్‌బుక్‌లో తెలియచేసింది. హ్యాపీనెస్ ఇండెక్స్‌లోభారత ప్రజలు 153 దేశాలలో 144వస్థానంలో ఉన్నారు. తాగేందుకు మంచినీళ్లు కూడా లభించని దేశాలలో మనదేశం 122 దేశాలలో 120వ స్థానంలో ఉన్నది. ఉప్పొంగే జీవనదులు ఏమైనాయో తెలియదు. ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా పెరుగుతున్న ఆదాయాలు ఎటుపోతున్నాయో అర్థంకావడం లేదు. 2020లో ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం మనదేశంలో ఒకే ఒక్కశాతం జనాభా దగ్గర 42.5 శాతం సంపద ఉండగా 50 శాతం జనాభా దగ్గర కేవలం 2.8 శాతంసంపద ఉంది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ ప్రకారం మనదేశం 107 దేశాలలో 94వస్థానంలో ఉంది. అంటే దేశం ఆకలితో అలమటిస్తూపోతున్నది. స్వాతంత్య్ర అమృత మహోత్సవాలు మాత్రం ఘనంగా జరుపుకుంటున్నాము. 1990 లో మన దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో ఒక్కశాతం మాత్రమే కలిగి ఉన్నా బిలియనీర్ల సంపద 2021 నాటికి 22శాతానికి



పెరిగింది. 2000లో మనదేశంలో తొమ్మిది మంది మాత్రమే బిలియనీర్లు ఉండగా 2020నాటికి 40 మందికి పెరిగారు. మన బిలియనీర్ల సంపద మన పేదలకు పంచితే ఒక్కొక్కరికి మూడు లక్షల 20 వేల రూపాయలు వస్తుందని నిపుణుల అంచనా. బిలియనీర్ల సంపద మనదేశ ప్రజల 140 కోట్ల మంది తలరాతలు రాసే వార్షిక బడ్జెట్ కన్నా ఎక్కువగా ఉంది. కార్పొరేట్ ప్రపంచీకరణ అనుకూల ప్రభుత్వ విధానాలవలన మిలియనీర్లు రాత్రికిరాత్రే బిలియనీర్ల అవుతున్నారు. ఒకవైపు మనదేశం బిలియనీర్ల రాజ్యంగా మరొకవైపు నిరుపేదల దేశంగా ఉన్నది. మన దేశంలో కరోనా కాలంలో 953 భారతీయ ధనికులు కూడగట్టు కున్న ఆస్తి సగటు ఐదువేల కోట్ల రూపాయలుగా ఉన్నది. ఇది మన దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో ఒకటిబై నాలుగోవంతు. మరొకవైపు పేదరికం నిరుద్యోగం ఆదాయ అసమానతలు పెరిగి పోతున్నాయి. సగభాగం జనాభా వస్తు సేవల మార్కెట్లో పాలు పంచుకునే విధంగా లేరు. అనగా వారికి కొనుగోలుశక్తి లేదు. మనదేశం మాత్రం ప్రపంచ దేశాల్లోనే అగ్రగామి దేశంగా స్థూల జాతీయ ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉన్నాం. నూరు దేశాలకు అప్పులిచ్చిన దేశం మనది. అనేక రంగాలలో వివిధ ఉత్పత్తులలో అగ్రగామి దేశంగా ఉన్నది. ప్రపంచ కుబేరులలో మనవారు మూడు నాలుగుస్థానాల్లో ఆక్రమించుకున్నారు. వాస్తవంగా భారతదేశం పేదదేశం కాదు నిరుపేదలు ఉన్నదేశం. స్థూల జాతీయ ఉత్పత్తిలో ప్రజలకు భాగస్వా మ్యంలేక అంటే ఉపాధి అవకాశాలులేక ఆదాయాలు లేక పేదరికం లోకిపోతున్నారు. మిలియనీర్లు మాత్రం బిలియనీర్ల అవుతున్నారు. ఇదే పెట్టుబడులు మాయాజాలం. దేనిపై పెట్టుబడులు చేస్తున్నారో ఏ వస్తు సేవలను ఉత్పత్తి చేస్తున్నారు? అసలు ఉత్పత్తులు జరిగేది శ్రామి కులతోనేనా? యంత్రాలతోనేనా? గణనీయంగా యంత్రాలతో ఉత్పత్తి చేసి జాతీయ ఆదాయాలు పెరిగితే అదే దేశాభివృద్ధి అనుకొని పాలకులు పండగ చేసుకుంటుంటే నిరు పేదలు మాత్రం ఎండిన కడుపులతో ఆకలి దప్పికలతో అల్లాడు తున్న దేశం మనది. అయితే మన పాలకులు మాత్రం అప్పుడ ప్పుడు అక్రమంగా మన కుబేరులు స్విస్ బ్యాంకుల్లో దాచుకున్న డబ్బులు తెచ్చిపేద ప్రజల అకౌంట్లలో జమచేస్తారని ఆశలు రేపుతూనే ఉన్నారు. ●

## అదృశ్య వనరుల నుంచి పార్టీలకు

# విరాళాలు రూ.15,078 కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** జాతీయ రాజకీయ పార్టీలు అదృశ్య వనరులనుంచి సుమారు 15,077.97 కోట్లరూపాయలు విరాళాలుగా సేకరించాయని ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ ప్రకటించింది. 2004:05 సంవత్సరం నుంచి 2020:21 సంవత్సరం వరకూ అధృశ్య వనరులనుంచి ఈనిధులు అందినట్లు ఎడిఆర్ వివరించింది. జాతీయ , ప్రాంతీయ పార్టీలకు 2020:21 సంవత్సరంలోనే 690.67 కోట్లు విరాళాలుగా అందినట్లు తేలింది. ఎనిమిది జాతీయ పార్టీలు, 27 ప్రాంతీయ పార్టీలకు అందిన విరాళాలను మాత్రమే విశ్లేషించినటున లెడిఆర్ వివరించింది. భారతీయ జనతాపార్టీ, కాంగ్రెస్‌పార్టీ, తృణమూల్‌కాంగ్రెస్, సిపిఎం, ఎన్‌సిపి, బిఎస్‌పి, సిపిఐ, ఎన్‌పిఇపి పార్టీలకు అందిన ఈ అదృశ్య నిధులపై అంచనాలువేసారు. ఇకప్రాంతీయ పార్టీలపరంగా చూస్తే ఆప్, ఎజిపి, ఎఐఎడిఎంకె, ఎఐఎఫ్‌బి, ఎఐఎంఐఎం, ఎఐయుడిఎఫ్, బిజెడి, సిపిఐఎంఎల్, డిఎండికె, డిఎంకె, జిఎఫ్‌పి, జెడిఎస్, జెడియు, జెఎంఎం, కెసిఎం, ఎంఎన్‌ఎస్, ఎన్‌డిపిపి, ఎన్‌పిఎఫ్, పిఎంకె, ఆర్‌ఎల్‌డి, ఎస్‌ఎడి, ఎస్‌డిఎఫ్, శివసేన, ఎస్‌కెఎం, టిడిపి, టిఆర్‌ఎస్, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలకు అందిన అదృశ్య విరాళాలను కూడా ఎడిఆర్ వివరించింది. ఆదాయపు పన్ను రిటర్నులను రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘానికి అందించాయి. వీటి ఆధారంగానే అధ్యయనంచేసినట్లు ఎడిఆర్ తెలిపింది. మొత్తంగా జాతీయ పార్టీలు 15,077.97 కోట్లు గుర్తుతెలియని గుప్త వనరులనుంచి సాధించినట్లు ఎడిఆర్ వివరించింది. 20:21లో ఎనిమిది జాతీయ పార్టీలు 426.74 కోట్ల నిధులను గుప్తనిధులుగా రాబట్టాయి. ఇక 27 ప్రాంతీయ పార్టీలు సమిష్టిగా 263.928 కోట్లరూపాయలు వసూలుచేసినట్లు తేలింది. కాంగ్రెస్ పార్టీకి 178.72 కోట్ల నిధులు వస్తే ఈ ఒక్క ఏడాదిలోనే మొత్తం అన్ని పార్టీలకు 426.72 కోట్లు గుప్తనిధులుగా వచ్చాయి. బిజెపి తనకు 100.502 కోట్లరూపాయలు వచ్చాయని తెలిపింది. ఐదు టాప్ ప్రాంతీయ పార్టీలు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ 96.2507 కోట్లు, డిఎంకె 80.02 కోట్లు, బిజెడి 67 కోట్లు, ఎంఎన్‌ఎస్ 5.773 కోట్లు, ఆప్ 5.4 కోట్లు అదృశ్యవనరులనుంచి నిధులు వచ్చినట్లు తెలిపాయి. ఇక ఎన్నికల బాండ్లపరంగా 47.06శాతం నిధులు అంటే 690.67 కోట్లు వచ్చినట్లు తేలింది. కాంగ్రెస్, ఎన్‌సిపి సమిష్టిగా కూపన్ల విక్రయం ద్వారా 4261.83 కోట్లు రాబట్టినట్లు తేలింది. ఏడు రాజకీయ పార్టీలపరంగా ఆడిట్, విరాళాల నివేదికల్లో కొంతమేర లోపాలున్నాయి. ఆ పార్టీలు ఎఐటిసి, సిపిఐ, ఆప్, ఎస్‌ఎడి, కెసిఎం, ఎఐఎఫ్‌బి, ఎఐయుడిఎఫ్‌పార్టీలున్నట్లు ఎడిఆర్ వివరించింది.

**ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక విశ్లేషణ**

# ప్రపంచదేశాల్లో 60.45కోట్లకు చేరిన కరోనా కేసులు

## 64.83 లక్షలకు పెరిగిన మృతులు

**జెనీవా, ఆగస్టు 26:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 4.54 లక్షలమందికి కరోనాసోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 77,547 మందికి వైరస్ సోకుతుంటే వారిలో 832 మంది చనిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 60.45 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 64.83 లక్షలమంది చనిపోయారు. మరో 43,657 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 57.93 కోట్లకు చేరుకోగా మరో 1.86 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 22.07 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 18.99 లక్షలమంది చనిపోయారు. మరో 9337 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 21.41 కోట్లకుపైగా చేరుకోగా మరో 47.55 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.37 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.20 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 10.72 కోట్లకుపైగా నమోదుకాగా మరో 50.50 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.18 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.63 లక్షలమంది చనిపోయారు. మరో 13,056 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 74.84 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.34 కోట్లమందికి కరోనాసోకితే వారిలో 13.24 లక్షలమంది చనిపోయారు. మరో 10,558 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7.25 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,57,342 మంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,08,433 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్ప దేశాల్లో మొత్తం 1.21 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 19,114 మంది చనిపోయారు. మొత్తంగాచూస్తే ప్రపంచ దేశాల్లో కరోనా మహమ్మారి మళ్లీ చాపకిందనీరులా విస్తరిస్తున్నట్లు ఆదేశాల్లో నమోదవుతున్న కేసులు స్పష్టంచేస్తున్నాయి.

## సోనాలి ఫొగట్‌కు సింథటిక్ డ్రగ్స్ ఇచ్చారు

### గోవా ఐజి ఓం వీర్‌సింగ్ బిష్ణోయ్ వెల్లడి

**పనాజి, ఆగస్టు 26:** హర్యానా బిజెపి నాయకురాలు, టిక్‌టాక్‌స్టార్ సోనాలిఫొగట్ గోవాలో హత్యకు గురయిన సంగతి తెలిసిందే. ముందు ఆతహత్యగా భావించిన ఈకేసు ఆమె సోదరుడు రింకూ ధాబా ఫిర్యాదుతో హత్యకేసుగా మారింది. దీనికితోడు పోస్టుమార్టం నివేదికలో కూడా సోనాలికి సింథటిక్ డ్రగ్స్ ఇచ్చారన్న అభి ప్రాయాలు వెల్లడి అయ్యాయి. ఈ కేసులో సోనాలి ఫొగట్ సహ యకులు సుధీర్ సాంగ్వాన్, సఖ్వీందర్ వాసిలను అరెస్టుచేసారు. పోలీసుల విచారణలో ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. సోనాలిఫొగట్‌కు కర్లీస్ క్లబ్‌లో ఒక సింథటిక్‌డ్రగ్ ఇచ్చారని గోవా ఐజి ఓంవీర్‌సింగ్ బిష్ణోయ్ తెలిపారు. సింథటిక్ డ్రగ్ అని చెప్పారని కానీ ఆ మత్తుపేరు ఏమిటన్నది వెల్లడించలేదన్నారు. ఆ పదార్థాన్ని గుర్తిం చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. సోనాలి ఫొగట్‌తో సుధీర్ సాంగ్వాన్, సుఖ్వీందర్ వాసి కర్లీస్‌క్లబ్‌లో పార్టీచేసుకున్నారని, వీరిద్దరిలో ఒకరు సోనాలి ఫొగట్‌తో బలవంతంగా ఒక డ్రింగ్ తాగించినట్లు సిసిటివిపుటేజిద్వారా తేలింది. ఈ విడియో ఆధారంగా సుధీర్, సుఖ్వీం దర్‌లను గట్టిగా ప్రశ్నించామని, దాంతో ఆడ్రింక్ లో ఓ రసాయనం కలిపినట్లు అంగీక రించారని, ఆమె అపస్మారక స్థితిలోకి జారుకోగా వారు ఆమెను టాయిలెట్‌లోకి తీసుకెళ్లారని, అక్కడే వారు రెండు గంటలపాటు ఉన్నారని, టాయి లెట్‌లో ఏంజరిగిందన్నది వారు బయట పెట్టడంలేదని, విచారణసాగేకొద్దీ వివ రాలు బయటికి వస్తాయని గోవా ఐజి వివరించారు.





## పాకిస్థాన్‌లో అత్యవసర పరిస్థితి.. 937 మంది మృతి

**ఇస్లామాబాద్, ఆగస్టు 26:** గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదలకు పాకిస్థాన్ అతలాకుతలమైపోయింది. ఈ వరద భీభత్సానికి పాకిస్థాన్‌లో దాదాపు 343 మంది చిన్నారులతో సహ సుమారు 937 మంది మృతి చెందారు. దీంతో పాకిస్థాన్ ప్రభుత్వం జాతీయ అత్యవసర పరిస్థితి విధించింది. ఈ విపత్తులో దాదాపు 30 మిలియన్ల మందికిపైగా ఆశ్రయం కోల్పోయినట్లు పేర్కొంది. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్‌ఎండిఎ) ప్రకారం, సింధూ ప్రావిన్స్‌లో ఈ వరదల కారణంగా అత్యధిక సంఖ్యలో చనిపోయారని, సుమారు 306 మందికిపైగా తమ జీవనాన్ని కోల్పోయినట్లు పేర్కొంది. అలాగే బలోచిస్తాన్‌లో 234 మంది, పంజాబ్ ప్రావిన్స్‌లో 165 మంది ఖైబర్ పంక్త్వులలో 185 మంది రికార్డుస్థాయిలో చనిపోయారని వెల్లడించింది. పాక్ ఆక్రమిత్ కశ్మీర్‌లో 37 మంది, గిల్గిట్-బాల్టిస్థాన్‌లో తొమ్మిది మంది చనిపోయినట్లు పేర్కొంది. అంతేకాకుండా ఆగస్టులో పాకిస్థాన్‌లో 166.8 మి.మీటర్ల వర్షం కురిసిందని, సగటున 48 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని ఎన్వైఎండిఏ వెల్లడించింది. ఈ అసాధారణ వర్షాలకు దక్షిణ పాకిస్థాన్‌లోని దాదాపు 23 జిల్లాల్లో బాగా ప్రభావితమయ్యాయని పేర్కొంది. వాతావరణ మార్పుల మంత్రి షెర్రీ రెహ్మాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ దేశవ్యాప్తంగా యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టమని ఆదేశించినట్లు పేర్కొన్నారు.

ప్రస్తుతం వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితి చాలా అధ్వాన్యంగా ఉందని చెప్పారు. భారీ వర్షాల కారణంగా సంభవించిన ఆకస్మిక వరదలు దేశంలోని పలు ప్రాంతాల్లో వంతెనలు కొట్టుకుపోయిన, కమ్యూనికేషన్ వ్యవస్థ, మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని వెల్లడించారు. పైగా వేలాది మంది నిరాశ్రయులయ్యారని, తినేందుకు ఆహారం లేక అల్లాడిపోతున్నట్లు చెప్పారు. తమకు అంతర్జాతీయ దాతల సాయం అవసరమని నొక్కి చెప్పారు. ప్రస్తుతం పాక్‌లో ముంపుకు గురైన ప్రాంతాల్లో ఆశ్రయం, తక్షణ సహాయ చర్యలు ఆవశ్యకత చాలా ఉందని పేర్కొన్నారు.

## అవి జ్వరం కేసులు, కొవిడ్ కేసులు కావు వెల్లడించిన ఉత్తర కొరియా



**ప్యాంగ్యాంగ్, ఆగస్టు 26:** తాము కరోనా మహమ్మారిపై విజయం సాధించామని ఉత్తర కొరియా ప్రకటించి రెండు వారాలు అయిందో లేదో మళ్లీ చైనా సరిహద్దులో జ్వరం కేసులు బయటపడ్డాయి. దాంతో అంతంత మాత్రంగా వైద్యసదుపాయాలు ఉండే ఆ దేశంలో మరో వేవ్ విరుచుకుపడుతుందనే అభిప్రాయం వ్యక్తమైంది. ఈ క్రమంలో ఉత్తరకొరియా స్పందించింది. కొత్తగా వెలుగుచూసినవి ఇన్‌ఫ్లూయెంజా కేసులు. ముందుగా అనుమానించినట్లుగా అవి కొవిడ్ కేసులు కాదు. ఈ కేసులు గుర్తించిన వ్యక్తుల్లో జ్వరం సాధారణంగా ఉంది. వారంతా కోలుకున్నారు. అవి కొవిడ్ కేసులు కాకపోవడంతో లాక్‌డౌన్ ఎత్తివేశాం అని అక్కడి అధికారికి మీడియా సంస్థ వెల్లడించింది. సరిహద్దు ప్రాంతంలో బయటపడిన జ్వరం కేసులకు కారణమేమిటో నిర్ధారించేవరకు కిమ్ ప్రభుత్వం సంబంధిత ప్రాంతంలో లాక్‌డౌన్ విధించింది. దాంతో దిగుమతులకు ఆటంకం కలిగింది. అసలే పేదరికంలో మగ్గుతోన్న ఆ దేశాన్ని ఆంక్షలు మరింత దయనీయ పరిస్థితుల్లోకి నెట్టాయి. వైద్య సదుపాయాలు లేకపోవడంతో అందరికీ పరీక్షలు చేయలేకపోవడంతో కరోనా కేసుల్ని మిస్టరీ జ్వరం కేసులుగానే చెప్పుకుంది.

74 మంది మాత్రమే కొవిడ్‌తో చనిపోయారని వెల్లడించింది. ఆ పేద దేశంలో మరణాలు ఇంత తక్కువగా ఉండటం అసంభవమని నిపుణులు అంటున్నారు.



## సిజెఐ వీడ్కోలు సభలో దుష్యంత్ దవే భావోద్వేగం

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** సిజెఐ ఎన్వీ రమణ వీడ్కోలు సభలో సీనియర్ లాయర్ దుష్యంత్ దవే భావోద్వేగానికి గురయ్యారు. న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, పార్లమెంట్ మధ్య పరిధులు, సమతౌల్యాన్ని సిజెఐ బాగా ధైర్యంగా పాటించారని దవే అభివర్ణించారు. వెంకట రమణను ఆయన ప్రజా న్యాయమూర్తిగా అభివర్ణించారు. హక్కులు, రాజ్యాంగాన్ని ఆయన నిల బెట్టారని పేర్కొన్నారు. దవే మాట్లాడుతూ, నేను ఈ దేశంలో చాలా మంది తరపున మాట్లాడుతున్నా, మీరు వారి కోసం నిలబడ్డారు. మీరు రాజ్యాంగం, హక్కుల పక్షాల నిలిచారు. మీరు తొలుత బాధ్యతలు స్వీకరించిన సమయంలో కొంత సందేహించాం. ఇప్పుడు చెబుతున్నా, మీరు మా అంచనాలకు మించి రాణించారు. మీరు న్యాయ, కార్యవర్గ, పార్లమెంట్‌ల మధ్య పరిధులు, సమతౌల్యాన్ని బాగా పాటించారు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది, కాంగ్రెస్ నేత కపిల్ సిబల్ మాట్లాడుతూ సముద్రం ప్రశాంతంగా ఉంటేనే నౌక కదిలేది. మనం ప్రస్తుతం క్లిష్టపరిస్థితుల్లో జీవిస్తున్నాం. ఇలాంటప్పుడు నౌక కదలడం కష్టం క్లిష్ట సమయాల్లో కూడా సమతౌల్యత పాటించిన వ్యక్తిగా మిమ్మల్ని న్యాయస్థానం గుర్తుంచుకొంటుంది. మీరు కోర్టు గౌరవాన్ని, చిత్తశుద్ధిని కొనసాగించారు. అదే ప్రభుత్వంతో సమాధానాలు చెప్పించింది అని సిబల్ అన్నారు.

## ప్రార్ధనలకు వెళ్లకుండా హురియత్ చైర్మన్ అడ్డగింత

**శ్రీనగర్,ఆగస్టు 26:** కాశ్మీర్ మతపెద్ద హురియత్ ఛైర్మన్ మీర్వాయిజ్ ఉమర్ ఫరూక్‌ను జామామసీదులో ప్రార్ధనలకు వెళ్లేందుకు పోలీసులు అనుమతించ లేదు. శుక్రవారం ఆయన తన ఇంటి నుంచి బయలుదేరుతుండగా పోలీసులు ఆయన్ను అడ్డగించారు. జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా ఆయన స్వేచ్ఛాజీవి అని ప్రకటించిన తర్వాత కూడా తనను అడ్డుకున్నారని మీర్వాయిజ్ ఆరోపించారు. జామియా మసీదుకు తాను 12.40 గంటలకు బయలుదేరానని, కేవలం తాను నమాజ్ కోసమే బయలుదేరినా పోలీసులు తన ఇంటిబయటనే నిలిపివేసారని, లెఫ్టినెంట్ గవర్నర్ ప్రకటనను వారికి చెప్పినా వారు సమ్మతించలేదని అన్నారు. మీర్వాయిజ్‌ను అదుపులోకి తీసుకోలేదని, గతంలో ఆయన తండ్రిని హత్యచేసారని అందువల్లనే ఆయన ఇంటిచుట్టూ సెక్యూరిటీని ఏర్పాటుచేసి ఆయనకు రక్షణ కల్పించామన్నారు. ఆయన ఏంచేయాలనుకున్నా ఆయనేనిర్ణయించుకోవాలని, ఆయన్ను గృహ నిర్బంధంలో ఉంచలేదని, లేదా పోలీసులు అదుపులోకి తీసుకోలేదని ప్రకటించారు. ఈ ప్రకటనతో మీర్వాయిజ్ తాను శుక్రవారం నమాజ్‌ప్రార్ధనలకు హాజరవుతానని 370వ అధికరణం రద్దు తర్వాత మొట్టమొదటిసారి జామియా మసీదుకు వస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అయితే పోలీసులు అడ్డుకోవడం తనకు ఎంతో బాధ కలిగించిందని, తన ప్రసంగం వినేందుకు వచ్చిన ఆరాధకులకు కూడా ఈ విధానంవల్ల ఎంతో అసౌకర్యం కలిగిందన్నారు. అలాగే జామియా మసీదుచుట్టూ భద్రతను మరింత కట్టుదిట్టంచేసారు. టూవీలర్లను కూడా అటుగా వెళ్లనీయలేదు.



మసీదుకు దారితీసే అన్ని రోట్లలోను మొబైల్ బంకర్లు ఏర్పాటుచేసారు. మసీదులోపల శుక్రవారం ప్రార్ధనలు మాత్రం అనుమ తించారు. మీర్వాయిజ్‌ను గడచిన మూడే ళ్లుగా శ్రీనగర్‌లోని ఆయన ఇం టికే పరిమితంచేసారు. తనను స్వేచ్ఛాజీవిగా ప్రకటించినందున తాను తన సహచరులు, పార్టీ ప్రతినిదులను కలుసుకుని వారితో చర్చలు జరపదలిచినట్లు ఆయన పేర్కొనన్నప్పటికీ పోలీసులు మాత్రం అనుమతించలేదు.



## భారత్ ఆర్థికవృద్ధి 7.4%

### ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**ముంబయి, ఆగస్టు 26:** భారత్ ఆర్థికవృద్ధి ఈ ఆర్థికసంవత్సరంలో 7.4శాతంగా నమోదవుతుందని, ఇదే స్థాయిలో వచ్చే ఆర్థికసం వత్సరంలో కూడా నమోదవుతుందని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఆర్థికశాఖ పరంగా సొంత అంచనాలు అభివృద్ధి ఆధారంగా నిర్ణయించినట్లు తెలిపారు. వచ్చే ఏడాది కూడా 7.4శాతమే కొనసాగుతుందని తెలిపారు. ఉత్తమ బ్యాంక్స్ అవార్డు వేడుకల్లో పాల్గొన్న సీతారామన్ మాట్లాడుతూ ఆర్థికవృద్ధి పెరుగుదల సంతృప్తికరంగా ఉందన్నారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకులు కూడా వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాల్లో మరింత వేగంగా ఉంటుందని వెల్లడించినట్లు నిర్మలాసీతారామన్ తెలిపారు. ఆర్థిక శాఖ అంచనాలు కూడా రిజర్వు బ్యాంకు అంచనాలకు సమాంతరంగా ఉన్నాయన్నారు. ప్రపంచ ఆర్థికవృద్ధి మందగమనంతో ఉన్న తరుణంలో భారత్ ఎగుమతులరంగం సవాళ్లు ఎదుర్కొన్నా ఆర్థిక వృద్ధిని నమోదుచేయగలిగామని తెలిపారు. పవర్ డిస్కమ్‌లు, విద్యుత్ ఉత్పత్తి కంపెనీలు ఇప్పటివరకూ ఈ ఉచితాల భారాన్ని మోసాయని అన్నారు. ఉచితాలభారం ప్రభుత్వంపై ఉండకూడదని బడ్జెట్‌కేటాయింపులు రాబడులు, ఆదాయవనరులను బేరీజు వేసుకున్న తర్వాత మాత్రమే హామీలు ఉండాలని ఆమె తన అభిప్రాయంగా చెప్పారు. ఇలాంటి ఉచిత హామీలు విద్యుత్‌పరంగా ఉన్నాయని, వీటివల్ల డిస్కమ్‌లకు కొంత బకాయిలు పేరుకుపోవడానికి కారణం అయిందని ఆర్థికమంత్రి వివరించారు.

## ప్రమాదంలో 3.3 కోట్ల మంది పాస్‌వర్డ్‌లు!

**న్యూఢిల్లీ, ఆగస్టు26:** ప్రపంచవ్యాప్తంగా 3.3 కోట్ల మంది వినియోగించే పాస్‌వర్డ్ మేనేజర్ 'లాస్ట్‌పాస్' సోర్స్ కోడ్ ఇటీవల హ్యాక్ అయింది. ఈ విషయాన్ని ఆ సంస్థే స్వయంగా ప్రకటించింది. ఓ హ్యాకర్ తమ సిస్టమ్స్‌లోకి చొరబడి సోర్స్ కోడ్, ప్రాపర్టీ ఇన్ఫర్మేషన్‌ను తస్కరించినట్లు పేర్కొంది. కాకపోతే కస్టమర్స్ ఎన్‌క్రిప్టెడ్ పాస్‌వర్డ్ వాలెట్లను మాత్రం హ్యాకర్ అపహరించలేదని తాము భావిస్తున్నట్లు కంపెనీ బ్లాగ్‌లో వెల్లడించింది. సదరు హ్యాకర్ ఓ డెవలపర్ ఖాతా నుంచి డెవలపింగ్ విభాగంలోకి చొరబడ్డాడు. అక్కడ కొన్ని విభాగాల్లోకి యాక్సెస్ సాధించాడు. దీంతో సోర్స్‌కోడ్‌లో కొంతభాగం, టెక్నికల్ ఇన్ఫర్మేషన్ హ్యాకర్ పాలైనట్లు కంపెనీ పేర్కొంది. తాము హ్యాకింగ్‌ను అడ్డుకునే చర్యలు చేపట్టామని వెల్లడించింది. ఇందుకు ఓ సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ సంస్థను నియమించుకొన్నట్లు తెలిపింది. తమ ఉత్పత్తులు సాధారణంగానే పనిచేస్తాయని పేర్కొంది. మరోవైపు వినియోగదారులు పాస్‌వర్డ్‌ల భద్రతపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

సోర్స్‌కోడ్ ద్వారా హ్యాకర్ వినియోగదారుల పాస్‌వర్డ్‌లను తెలుసుకోగలుగుతాడని పేర్కొంటున్నారు.

ఈ సంస్థ వినియోగదారుల తరఫున జీమెయిల్, నెట్‌ఫ్లిక్స్ వంటి పలు ఖాతాలకు కఠినమైన ఆటో జనరేటెడ్ పాస్‌వర్డ్‌లను ఇస్తుంది.

## ఢిల్లీ అభివృద్ధి పనులను కేంద్రం జీర్ణించుకోలేకపోతోంది: సిసోడియా

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** ఢిల్లీలో శుక్రవారం ఒకరోజు ప్రత్యేక సమావేశమైన అసెంబ్లీలో వివాదాస్పదమైన ఢిల్లీ ఎక్సైజ్ విధానంపై ఆప్, బిజెపి ఎమ్మెల్యేలు ఒకరినొకరు నిందించుకుంటూ నినాదాలు చేశారు. దాంతో డిప్యూటీ స్పీకర్ రాః బిర్లా ప్రతిపక్షనేతలను బయటకు పంపాలని సెక్యూరిటీ మార్షల్‌ను ఆదేశించారు. ఎక్సైజ్, ఎడ్యుకేషన్, ఫైనాన్స్ శాఖలను నిర్వహిస్తున్న ఆప్ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా ఇంటిపై సిబిఐ దాడులు నిర్వహించింది. తనిఖీల్లో సిబిఐ సిసోడియాకు వ్యతిరేకంగా ఏమీ నిరూపించలేకపోయింది. బిజెపియేతర రాష్ట్రాల్లో సిబిఐ దాడులు చేయిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సీరియల్ కిల్లర్‌గా వ్యవహరిస్తున్నదని ఆప్‌తో పాటు ఇతర పార్టీలు కూడా అంటున్నాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున మనీష్ సిసోడియా తన కుటుంబంతో పాటు ఆలయానికి వెళ్లే సందర్భంలో సిబిఐ సోదాలు నిర్వహించేందుకు ఆయన నివాసానికి చేరుకుందని సిసోడియా తెలిపారు. ఢిల్లీ ప్రభుత్వం రాష్ట్రంలోని పాఠశాలలను అభివృద్ధి చేస్తున్న తీరును ఇతర దేశాలు ప్రశంసిస్తున్నాయన్నారు. తాను అక్రమంగా చేసిందేమీ లేదని, అయినా బిజెపి ప్రభుత్వం తన ఇంటిలో సిబిఐ సోదాలు నిర్వహించేందుకు పురమాయించిందని, తన ఇంటిలో ఒకటి కాదు వెయ్యిసార్లు సోదాలు నిర్వహించినా ఏమీ దొరకదని సిసోడియా ఎద్దేవా చేశారు. 14 గంటలపాటు సోదాలు నిర్వహించిన సిబిఐ తన బట్టలు, తన పిల్లల బట్టలు, పడక మంచాలు వంటి వాటిలో కూడా తనిఖీలు నిర్వహిం చిందని అయినా అవినీతికి సంబంధించి ఒక చిన్న ఆధారం కూడా పట్టుకోలేక పోయిందన్నారు. జన్మాష్టమి సెలవు దినం అయినా సిబిఐ సెక్రటేరియట్‌లోని నా కార్యాలయంలో సోదాలు చేసింది. ఢిల్లీ విద్యాభివృద్ధికి పనిచేస్తున్న నేను ఆ పనికి చేస్తున్నందుకు అవ మానంగా భావించాలా అంటూ సిసో డియా వాపోయారు. జాతీయ రాజధానిలో విద్యాశాఖ పరిధిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రపంచం ప్రశంసిస్తున్నది. ఈ విషయాన్ని కేంద్రంలోని బిజెపి జీర్ణించు కోలేక పోతున్నదన్నారు. బిజెపియేతర ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక కేంద్ర ప్రభుత్వం అభద్రతకు లోనవుతుందన్నారు. ఎక్సైజ్ విధానంపై తనపై వస్తున్న అభియోగాలకు చాలా కాలం బాధపడాల్సి వస్తుందని కొన్ని రోజుల కొంత మంది అన్నారన్నారు. అటువంటి వాటికి నేను కాని ముఖ్యమంత్రి కాని భయపడేది లేదని ఆ వ్యాఖ్యలను ఖండించినట్లు సిసో డియా పేర్కొన్నారు. అంతేగాక నేను రాజకీయాల్లోకి వచ్చింది పదవులు చేపట్టేందుకు కాదు, కేవలం ప్రజలకు మంచి పనులు చేయడం కోసమే వచ్చానంటూ సిసోడియా స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశం బహిష్కృత ప్రతిపక్ష బిజెపి సభ్యులు సిసోడియాను కేబినెట్ నుంచి పంపించి వేయాలని అసెంబ్లీ వెలుపల ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు.





## త్రిసభ్యధర్మాసనానికి 'ఉచితాల' విచారణ

**న్యూఢిల్లీ, ఆగ స్టు 26 :** ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలుచేసే ఉచిత తాయిలాల వాగ్దానాలను నిషేధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి ఎన్వీరమణ శుక్రవారం మరో త్రిసభ్య ధర్మాసనానికి రిఫర్‌చేసారు. న్యాయమూర్తులు సూర్యకాంత్, హిమాకోహ్లిలతోకూడిన సిజెఐ నేతృత్వంలోని ధర్మాసనం ఎన్నికల ప్రజాస్వామ్యంలో నిజమైన అధికారం ఓటర్లదేనని పేర్కొన్నది. ఓటర్లు, పార్టీలు అభ్యర్థులకు న్యాయనిర్ణేతగా ఉంటారనేది కాదనలేని విషయమని తెలిపింది. పనున్నచెల్లింపుదారుల నిధులను ఉపయోగించి అందించే ఉచితాలు పార్టీలప్రజాదరణను పెంచే లక్ష్యంతో రాష్ట్రానికి ఉచితాలు అందించలేని పరిస్థితిని సృష్టించవచ్చని సొలిసిటర్‌జనరల్ భారత ఎన్నికలసంఘం ఇతర పార్టీలుపేర్కొన్నాయి. మేం అన్ని కోణాలనుంచి ఈపరిస్థితిని పరిశీలించామని, అంతిమ నిర్ణయం ఓటర్లచేతుల్లోనే ఉందని పార్టీలపనితీరును వాళ్లే నిర్ణయిస్తారన్నారు. సిజెఐగా తన చివరిపనిరోజున ప్రధాన న్యాయమూర్తి రమణ ఈ తీర్పును వెలువరించారు. ఈ విషయంలో అనేక అంశాలను పరిగణనలోనికి తీసుకోవాల్సి ఉందన్నారు. 2013నాటి బాలాజీ తీర్పును ప్రస్తావిస్తూ టివిలు మొదలైనవాటిని పంపిణీచేయడం సంక్షేమచర్య అని అది ఉచితప్రయోజనం కాదని అన్నారు. ఉచితాల విషయాన్ని ఇపుడు మరో త్రిసభ్య ధర్మాసనం పునఃపరిశీలన చేస్తుందని సుప్రీం బెంచ్ వెల్లడించింది. ముందురోజు ఈ పిటిషన్ విచారణ సందర్భంగా చీఫ్‌జస్టిస్ ఎన్వీరమణ మాట్లాడుతూ రాజకీయ పార్టీల ఉచితాలను వాగ్దానంచేసే ఆచరణకు సంబంధించిన తీవ్రమైన అంశంపై చర్చలు తప్పక జరగాలన్నారు. దానిపై కేంద్రం అఃలపక్ష సమావేశాన్ని ఎందుకు ఏర్పాటుచేయడంలేదని ప్రశ్నించారు. ఉచితాలు ఆర్థిక వ్యవస్థను నాశనం చేయబోతున్నాయని వాటిని నిలిపివేయాలని రాజకీయ పార్టీలమధ్య ఏకగ్రీవ నిర్ణయం వచ్చేంతవరకూ ఇవి ఆగవని కోర్టు వెల్లడించింది.

## డీఆర్డీవో నూతన చైర్మన్‌గా సమీర్ వి కామత్



**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** భారత రక్షణ రంగ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డిఆర్డీవో) నూతన చైర్మన్‌గా ప్రముఖ శాస్త్రవేత్త సమీర్ వి కామత్ నియమితులయ్యారు. ఇప్పటి వరకు డీఆర్డీవో చైర్మన్‌గా జి.సతీశ్ రెడ్డి బాధ్యతలు నిర్వర్తించారు. సతీశ్ రెడ్డి స్థానంలో డీఆర్డీవో అధిపతిగా సమీర్ వి కామత్ శుక్రవారం బాధ్యతలు అందుకున్నారు. కొంతకాలంగా డీఆర్డీవో పనితీరు పట్ల కేంద్రం అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ప్రముఖ శాస్త్రవేత్తగా గుర్తింపు పొందిన సమీర్ వి కామత్‌ను ఏరికోరి నియమించినట్లు భావిస్తున్నారు. 59యేళ్ల సతీశ్ రెడ్డి నాలుగేళ్ల పదవీకాలంలో శుక్రవారంతో ముగిసింది. సతీశ్ రెడ్డిని కేంద్ర రక్షణ మంత్రి సైంటిఫిక్ అడ్వైజర్‌గా నియమించారు. ఇక సమీర్ వి కామత్ ప్రస్తుతం విశాఖపట్నంలో డీఆర్డీవోకు చెందిన నావల్ సిస్టమ్స్ అండ్ మెటీరియల్స్ డైరెక్టర్ జనరల్‌గా భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి శాఖ కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఆయన 1985లో ఐఐటి ఖరగ్ పూర్ నుంచి మెటలర్జికల్ ఇంజినీరింగ్ పట్టా అందుకున్నారు. 1988లో అమెరికాలోని ఓహియో స్టేట్ యూనివర్సిటీ నుంచి మెటీరియల్ సైన్స్‌లో పిహెచ్‌డి చేశారు. ఆయన తొలుత డీఆర్డీవో హైదరాబాద్ విభాగంలో సి క్లాస్ సైంటిస్టుగా ప్రస్థానం ప్రారంభించారు 2013లో ఆయనకు హెచ్ క్లాస్ శాస్త్రవేత్తగా పదోన్నతి లభించింది. పదార్థాల యాంత్రిక ప్రవర్తన అంశంలో ఆయన నిపుణుడిగా పేరుగాంచారు.

27-8Pg6exHMNWJQE:Layout 1 8/27/22 12:13 AM Page 1



# హెచ్ఐవి నివారణపై వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాల సిబ్బందికి శిక్షణ

**సచివాలయం. ఆగస్టు 26. ప్రభాతవార్త.** హెచ్ఐవి నివారణ, నియంత్రణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణా సంస్థ (ఏపీ శాక్స్) వైయస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్‌ల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఎన్టీఆర్ జిల్లాలో 48, కృష్ణా జిల్లాలో ఉన్న 13 వైయస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్స్‌లలో హెచ్ఐవి నివారణ, నియంత్రణకు సంబంధించిన సేవల్ని మెరుగుపర్చేందుకు ఇప్పటికే ఏపీ శాక్స్ చర్యలు మొదలు పెట్టిందని అధికారులు తెలిపారు. హెచ్ఐవి సీ ్రనింగ్ టెస్ట్‌కు సంబంధించి రాష్ట్ర ంలోని అన్ని వైయస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్‌లలోని ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్ నరు ్సలకు తగిన శిక్షణ ఇచ్చేందుకు ఏపీ శాక్స్ కార్యాచరణ రూపొందించిన్నట్లు తెలిపారు. గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ ఉన్న స్టేట్ రిఫరెన్స్ లేబరేటరి ఆధ్వర్యంలో ఏపీ శాక్స్ నిర్వహించిన శిక్షణా కార్యక్రమం సిబ్బందికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఏపీ శాక్స్ ఎపిడి డాక్టర్ ఉమాసుందరి తెలిపారు. టెస్ట్ కిట్స్‌కి సంబంధించి తీసుకోవాలసిన జాగ్రత్తలు, కోల్డ్ చైన్ మేనేజ్మెంట్ గురించి ల్యాబ్ టెక్నీషియన్లుకు పలు సూచనలు చేశారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన 95-95-95 లక్ష్యాలను చేరుకోవడంలో సిబ్బంది కృషి చేయాలనా ్నరు. రిస్క్‌లో ఉన్న వారందరు హెచ్ఐవి పరీక్షను విధిగా చేయించుకోవాలనే ఉద్దేశంతో వైయస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్స్‌లో హెచ్ఐవికి సంబంధించిన పరీక్షను అందుబాటులోకి తీసుకొచి ్చనట్లు తెలిపారు. ప్రతి గర్భిణి విధిగా తను గర్భం దాల్చిన సమయంలో హెచ్ఐవి పరీక్షను చేయించుకోవాలన్నారు. అర్బన్ క్లినిక్స్‌లో ఉన్న సిబ్బంది పరీక్షించిన తరువాత రిపోర్టులను గర్భిణిలకు ఎంసిహెచ్ కార్డులపై తప్పకుండా నమోదు చేయాలన్నారు. వైయస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్స్‌లో గర్భిణిలతో పాటు ఏపీ శాక్స్ ఆధ్వర్యంలో నడిచే స్వచ్ఛంద సేవా సంస్థలు తీసుకొచ్చే రిస్క్ గ్రూపు వారికి కూడా పరీక్షలు నిర్వహించాలని ఏపిశాక్స్ జెడి డాక్టర్ కామేశ్వర ప్రసాద్ తెలిపారు. హెచ్ఐవి పరీక్ష చేసే విధానం, తీసుకోవలసిన జాగ్రత్తలు, ల్యాబ్ ప్రోటోకాల్స్, రిజిస్టర్ రికార్డ్స్ రిపోర్టి ్టంగ్ గురించి శిక్షణ ఇస్తున్నట్లు ప్రెప్ ఫర్ సమన్వయకర్త డాక్టర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

## ్రకేంద్ర ప్రభుత్వ సహకారం రాష్ట్రానికి ఎల్లవేళలా ఉండాలి

### వర్చువల్‌లో సిఎం జగన్మోహన్‌రెడ్డి

**తిరుపతి కలెక్టరేట్, ఆగష్టు 26 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ సహకారం ఆంధ్రప్రదేశ్‌కు ఎల్లవేళలా ఉండాలని సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. తిరుపతి తాజ్ హోటల్‌లో రెండవ రోజు శుక్రవారం జాతీయ కార్మిక సదస్సు ముగిసింది. కేంద్ర కార్మిక ఉపాధి పర్యావరణ, అటవీ, వాతావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ అధ్యక్షతన జరిగిన జాతీయ కార్మిక సదస్సుకు హాజరైన కేంద్ర సహాయ కార్మిక ఉపాధి పెట్రోలియం, సహజ వాయువుల శాఖా మంత్రి రామేశ్వర్ తేలి, పంజాబ్ గవర్నర్ భన్వర్‌లాల్ పురోహిత్, అతిథి రాష్ట్రాల, సహచర కార్మిక ఉపాధి శాఖల మంత్రులు, కేంద్ర కార్మిక ఉపాధి శాఖా కార్యదర్శి ఉపాధి శాఖల కార్యదర్శులు, ఉన్నతాధారులను నుద్దేశించి సీఎం జగన్మోహన్‌రెడ్డి వర్చువల్ విధానం ద్వారా మాట్లాడారు. పవిత్ర తిరుపతి జిల్లాలో ఈ జాతీయ స్థాయి కార్మిక శాఖ మంత్రుల సదస్సును ఏర్పాటు చేసిన కేంద్ర కార్మిక శాఖా మంత్రి భూపేంద్ర యాదవ్‌కు మొదట కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు రోజుల కార్మిక శాఖ మంత్రుల కార్యదర్శుల మేధోమథన సదస్సులో కార్మిక శ్రామిక వర్గాలకు మంచి చేకూరే విధమైన అనేక నిర్ణయాలు ఇటు కార్మికులకు, పారిశ్రామిక వేత్తలకు ఉపయుక్తంగా ఉంటాయని కోరుకుంటున్నట్లు తెలిపారు. తిరుమల శ్రీవారి దర్శనం అనుగ్రహం వారికి పుష్కలంగా లభించాలని కోరుకుంటున్నానని తెలిపారు.



నిరసన తెలియజేస్తున్న పరిటాల సునీత, శ్రీరామ్, బికె.సార్థసారథి, టీడీపీ నేతల

## కుప్పం ఘటనపై కార్యకర్తలతో కలిసి మాజీ మంత్రి పరిటాల నిరసన

### - వైఎస్సార్సీ నాయకులు చేస్తున్న దౌర్జన్యాలకు మూల్యం చెల్లించుకుంటారన్న శ్రీరామ్

**అనంతపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త బ్యూరో** కుప్పం ఘటనపై రాప్తాడు నియోజకవర్గంలోని ఎన్ఎస్‌గేట్ వద్ద టీడీపీ నేతలు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్, బికెపార్థసారధిలు ఈ నిరసనలో పాల్గొన్నారు. కుప్పంలో వైసీపీ నేతలు చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం..

అన్నా క్యాంటీన్‌ను ధ్వంసం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈ ఆందోళన చేపట్టారు. వైసీపీ నేతలు అధికారం ఉందని, ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని, 14 ఏళ్ల సీఎంగా ఉన్న వ్యక్తికి సరైన భద్రత కల్పించలేదంటూ మాజీ మంత్రి పరిటాల సునీత మ ండి పడ్డారు. తాము అధికారంలో ఉన్నప్పుడు మీపై ఎప్పుడైనా ఇలా ప్రవర్తించామా అంటూ మండి పడ్డారు. ఇటు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. వైసీపీ నేతలు చేస్తున్న దౌర్జన్యాలకు తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. టీడీపీ అధినేత కానీ, టీడీపీ కార్యకర్త కానీ మీ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

## 25వేల మందితో 40 పాయింట్ల



# సముద్ర తీర స్వచ్ఛత

### రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

**ప్రభాతవార్త, విశాఖపట్నం** సముద్ర తీర ప్రాంతాన్ని అందరం కలిసి కాపాడుకుందామని రాష్ట్ర మున్సిపల్ పరిపాలనా, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పిలుపునిచ్చారు. అమెరికాకు చెందిన పార్లే ఫర్ ది ఓషన్స్ సంస్థతో బీచ్ శుభ్రపరిచే కార్యక్రమాన్ని రామకృష్ణ బీచ్‌లో భారీఎత్తున శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లే సంస్థతో తీర ప్రాంత స్వచ్ఛతపై ఒప్పందం చేసుకుంటున్నట్లు చెప్పారు. సముద్ర తీరప్రాంతాన్ని కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దేశంలో మొట్టమొదటి కార్యక్రమం అని తెలిపారు. విశాఖలో 25వేల మందితో 28 కిలోమీటర్ల దూరం 40 పాయింట్లలో మోగా సముద్ర తీర స్వచ్ఛత కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర పరిశ్రమలు, ఐటిశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. పార్లే సంస్థతో ఒప్పందం చేసుకుంటున్నామని, రీ సైక్లింగ్ ద్వారా వివిధ వస్తువులను తయారుచేస్తారన్నారు. తీర ప్రాంతం అధికంగా ఉన్న రాష్ట్రంగా ఆయన వివరించారు. అందరం నగరాన్ని సుందరంగా ఉంచుకుని పర్యావరణాన్ని పరిరక్షించుకుందుమన్నారు. నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత అందరం తీసుకుంటామన్నారు. సముద్ర తీరాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ 25వేల మందితో 28 కిలోమీటర్ల దూరం 40 పాయింట్ల మెగా సముద్ర తీర స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుకుందామన్నారు. పార్లె సంస్థ ప్రతినిధి సిరిల్ మాట్లాడుతూ ఇండియా గొప్ప దేశమని, ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో తీర ప్రాంత స్వచ్ఛత కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్టు వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు మనిషి అవయువాలకు నష్టం కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వై శ్రీలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, నగర కమిషనర్ శ్రీకాంత్, నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు, జివిఎంసి కమిషనర్ లక్ష్మీశ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి సంపత్ కుమార్, పార్లె ఫర్ ఓషన్స్ సిరిల్ ప్రతినిధి త్రిపాఠి, జిల్లా అధికారులు, జివిఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బీచ్ శుభ్రపరచే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

### - టిటిడి జెఇఓ వీరబ్రహ్మాం

**తిరుమల,ఆగస్టు 26ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని నోడల్ గోశాలల నిర్వాహకులు గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, తమ పరిధిలోని గోశాలలను తరచూ సందర్శించి రైతులకు అవసరమైన సూచనలు ఇవ్వాలని తిరుపతి జెఇఓ వీరబ్రహ్మం సూచించారు. రెండురోజులు తిరుపతి శ్వేతలో జరిగిన నోడల్ గోశాలల నిర్వాహకులు, గోఆధారిత వ్యవసాయ రైతుల శిక్షణ తరగతులు శుక్రవారం సాయంత్రం ముగిశాయి. గోవుల పోషణ. దేశవాళీ గోవుల సంరక్షణ, గో ఆధారిత వ్యవసాయం, పంటల ఉత్పత్తులు, మార్కెటింగ్ తదితర వాటిపై టిటిడి అధికారులు, రైతులు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం వీరికి ఆయుర్వేద మందుల కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి గోసంరక్షణ కమిటీ సభ్యుడు శ్రీరామ్‌సునీల్‌రెడ్డి, ఎస్వీగోశాల డైరెక్టర్ డాక్టర్ హరినాథరెడ్డి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకుడు డాక్టర్ వెంకటనాయుడు, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.



## చంద్రబాబు పిచ్చాసుపత్రిలో చేరే రోజు దగ్గర్లోనే!

## మంత్రి రోజా కీలక వ్యాఖ్యలు

**రాజమహేంద్రవరం, ఆగష్టు 26, ప్రభాతవార్త:** అయితే మంత్రి రోజా రాజమహేం ద్రవరంలో శుక్రవారం పర్యటించారు. విఎల్‌పురంలో మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆమె శంకుస్థాపన చేశారు. ఇటీవల కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా- సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్ సమావేశం విపరీతంగా చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖా మంత్రి రోజా కీలక వ్యాఖ్యలు చేస్తూ స్పందించారు. పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను జూనియర్ ఎన్టీఆర్ కలిసినప్పటి నుంచి టిడిపి అధినేత చంద్రబాబు వెను న్నులో వణుకు మైదలైందంటూ ఆరోపించారు. మరోవైపు బాలకృష్ణ ఉచిత ఆరోగ్య రథం ప్రారంభించి ఆ రథంపై కేవలం ఎన్టీఆర్, బాలకృష్ణ ఫోటోలనే ముద్రించుకున్నారని చంద్రబాబు ఫోటో ఆ రథంపై ముద్రించలేదంటూ ఎద్దేవా చేశారు. దీనిని బట్టి చూస్తే నందమూరి ఫ్యామిలిలో చంద్రబాబు విలువ పడిపోయినట్లుగా అర్థం అవుతోందని ఆశక్తి కర వ్యాఖ్యలు చేశారు. త్వరలో చంద్రబాబు పిచ్చాసుపత్రిలో చేరే రోజులు దగ్గర్లోనే ఉన్నాయంటూ ఘాటుగా స్పందించారు. చంద్రబాబు కుప్పంలో పర్యటన గురించా మంత్రి రోజా మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కుప్పంలో చంద్రబాబు ఓటమి పాలవ్వడం ఖాయమన్నారు. చంద్రబాబు కోట నేలకూలిపోతుందని ఎద్దేవా చేశారు. ఆయన పిచ్చాసుపత్రిలో చేరే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని, అందుకే పిచ్చి ఎక్కినట్లు ప్రవర్తిస్తున్నారంటూ మండిపడ్డారు. సంక్షేమ కార్యక్రమాల పేరుతో సీఎం జగన్ ఎప్పుడు బటన్ నొక్కినా ఏదో ఒక రార్థాంతం చెయ్యాలని చూస్తున్నారన్నారు.

ఎంపి గోరంట్ల మాధవ్ ఫేక్ వీడియోను అడ్డం పెట్టుకుని టిడిపి నేతలు రాజకీయాలు చేస్తున్నారన్నారు.

కుప్పంలో అల్లర్లు సృష్టించి ఆ బురదను వైఎస్సార్‌సిపిపై జల్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని రోజా తూర్పారబట్టారు. ఆమె వెంట ఎంపి మార్గాని భరత్‌రామ్, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

# వ్యవస్థలను బలోపేతం చేద్దాం - బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

### - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు

**అనంతపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త బ్యూరో** గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బాల్య వివాహాలను అరికట్టేందుకు ఏర్పాటు చేసుకున్న వ్యవస్థలను బలోపేతం చేయడం ద్వారానే చిన్న వయస్సులోనే పెళ్లిళ్లు చేసే దురాచారాన్ని నిర్మూలించగలమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీల దగ్గరనుంచి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే టాస్క్‌ఫోర్స్ వరకు అన్ని వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో బాల్య వివాహ నిషేద చట్టం-2006 అమలుపై జిల్లా స్థాయి కన్వర్జెన్స్ సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు, కమిషన్ సభ్యులు ఎం.లక్ష్మిదేవి, జి.సీతారాం, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, సిడబ్ల్యూసి చైర్మన్ మేడా రామలక్ష్మి, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు రుఖయా బేగం, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, కళ్యాణదుర్గం ఆర్డిఓ నిశాంత్‌రెడ్డి, తహశీల్దార్లు, సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కేసలి అప్పారావు మాట్లాడుతూ.. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అంగన్‌వాడీలు, పాఠశాలల్లో పెద్ద ఎత్తున ప్రచార, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. థియేటర్లలో పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని నిరసిస్తూ వచ్చే ప్రకటనలతోపాటు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రకటనలు వచ్చేలా చూడాలన్నారు. నియోజకవర్గాల వారీగా మహిళా పోలీసులకు బాలల పరిరక్షణ చట్టాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పంచాయితీ, పాఠశాలలు, సచివాలయాలలో బాలల సంరక్షణ, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించే పోస్టర్లు విధిగా ప్రదర్శించాలన్నారు. ఆధార్‌కార్డు ఒక గుర్తింపు కార్డు మాత్రమేనని, అది వయస్సు ధృవీకరణ పత్రం కాదు. ఆధార్‌కార్డులో వయస్సు ఆధారంగా పెళ్లి వయస్సు వచ్చిందో లేదో నిర్ధారించుకునే విధానాన్ని అధికారులు స్వస్తి పలకాలన్నారు. .గ్రామ/వార్డు సచివాలయాల నుంచి ప్రతి పెళ్లికి వధువరుల వయస్సు నిర్ధారణ పత్రం తీసుకున్న తర్వాతే పెళ్లిళ్లు జరిగేలా చూడగలిగితే బాల్య వివాహాలు అడ్డుకోవడానికి మరో అవకాశం సృష్టించిన వారవుతామన్నారు. సామూహిక వివాహ కార్యక్రమాలుబాల్య వివాహ వేదికలు కాకుండా చూడాలన్నారు. చిన్న వయస్సులో విద్యకు దూరమవుతున్న బాలల్లోనే బాల్య వివాహాల ద్వారా ఒకరికి భాగస్వామిగానో, ఏదైనా సంస్థలో బాలకార్మికుడిగానో మారడం కనిపిస్తోందన్నారు. కెజిబివి పాఠశాలల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్ కౌన్సిలింగ్ ద్వారా తల్లిదండ్రులు లేని బాలికలకు, విద్య దూరమయ్యే అవకాశం ఉందని, ఆఫ్‌లైన్ విదానాన్ని కొనసాగించి సాంకేతిక అవగాహన లేని పేద బాలికలకు విద్య అందేలా చూడాలన్నారు. జిల్లాలో బాల్య వివాహాలను అడ్డుకునే శాఖల్లో భాగస్వామ్యులైన అధికారులపై కేసలి అప్పారావు ప్రశంసలు గుప్పించారు.




కేసలి అప్పారావును సన్మానిస్తున్న కలెక్టర్ తదితరులు

## ముందస్తు అనుమతులంటూ అవినీతికి పాల్పడ్డ షాడో మేయర్

### - వైఎస్సార్సీ కార్పొరేటర్ పప్పు ఉమా ఆరోపణలు

**ప్రభాతవార్త-ఏలూరు** ఒకే పార్టీకి చెందిన మేయర్‌పై అదే పార్టీకి చెందిన కార్పొరేటర్ బహిరంగంగా అవినీతి, అక్రమాల ఆరోపణలు చేయడం ప్రస్తుతం ఏలూరు జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గత టిడిపి ప్రభుత్వ హయాంలో మేయర్ పదవిలో మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఏ విధంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారో ప్రస్తుతం వైకాపా తరుపున మేయర్ పగ్గాలు చేపట్టిన తర్వాత కూడా అదే అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని 30వ డివిజన్ కార్పొరేటర్ పప్పు ఉమామహేశ్వరరావు ఆరోపించారు. మున్సిపల్ కార్పొరేషన్ యాక్టులో లేని “ముందస్తు అనుమతి” అనే పదాలు వినియోగించి అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు. తాను చేసిన ఆరోపణలు అబద్ధమని తేలితే ప్రభుత్వం తనపై ఎటువంటి చర్య తీసుకున్నా తాను సిద్దంగా వున్నానని, అదే విధంగా తాను చేసిన ఆరోపణలు వాస్తవమని తేలితే అందుకు మేయర్ బాధ్యత వహించి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గతంలోనే కార్పొరేషన్ అక్రమాలపై తాను మేయర్ నూర్జహాన్‌ను ప్రశ్నించినప్పటికీ తనకు సరైన సమాధానం అందలేదని, అందువల్లే తాను కార్పొరేషన్‌లో జరుగుతున్న అవినీతి, అక్రమాలను బహిర్గతం చేసేందుకు సిఎం వైఎస్.జగన్మోహనరెడ్డికి,



ప్రిన్సిపల్ కార్యదర్శికి ఫిర్యాదు చేయడం జరిగిందని చెప్పారు. అసలు ఏలూరు నగరానికి ఎవరు మేయర్ అనేది కూడా తెలియడం లేదన్నారు. శుక్రవారం ఏలూరు నగరంలోని అశోక్‌నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో కోట్లు విలువ చేసే స్థలాలను షాడో మేయర్‌గా వ్యవహరిస్తున్న పెదబాబు తన అనుచరులకు కట్టబెట్టారన్నారు. ఈ క్రమంలోనే ఏలూరు నగరంలోని వన్‌టౌన్ ప్రాంతంలో గల ఎడ్లబండి సైకిల్ స్టాండ్ స్థలాన్ని గత టిడిపి హయాంలో మేయర్‌గా కొనసాగుతున్న సమయంలో ముందస్తు అనుమతి అనే పదాన్ని వినియోగించి దుకాణ సముదాయాలు నిర్మించి టిడిపి అనుచరులకు అందజేశారన్నారు. అదే విధంగా ఏలూరు త్రీ టౌన్ ప్రాంతంలోని జిల్లా కోర్టుకు సమీపంలోని నిషిద్ధ ప్రదేశంలో వున్న మంచినీటి రిజర్వాయర్ ప్రాంతంలో కూడా నిర్మాణం పూర్తి చేసి టిడిపి సానుభూతిపరులకు అందజేశారు. వాస్తవానికి మంచినీటి రిజర్వాయర్ వున్న ప్రాంతంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని సుప్రీంకోర్టు ఉత్తర్వులు వున్నప్పటికీ చట్టాన్ని కూడ లెక్కచేయకుండా గత టిడిపి హయాంలో నిర్మాణాలు పూర్తి చేశారని ఆరోపించారు. 2015-16 సంవత్సరంలో ఏలూరు నగరంలో రోడ్లపై వ్యాపారాలు చేసుకునే వారి నుండి ఆశీలు వసూలు చేసుకోవడానికి కార్పొరేషన్ రూ.53.17 లక్షలకు వేలం పాట అప్పగించిందన్నారు. ఆ సమయంలో ఆశీల కాంట్రాక్టు కూడా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అగ్రిమెంట్ జరగలేదని ఆరోపించారు. అయితే ప్రస్తుతం 7 ఏళ్ళలో ఏలూరు నగరం ఎంతగానో విస్తరించిందని, అప్పటి జనాభా కంటే ప్రస్తుత జనాభా పెరగడంతో పాటు నగరంలో మరో 7 మేజర్ పంచాయతీలు సైతం విలీనమైనప్పటికీ 2022-23 సంవత్సరానికి గాను ప్రస్తుత మేయర్ ఆశీల వేలాన్ని రూ.45.20 లక్షలకు అప్పగించడం బట్టి చూస్తే అవినీతి ఏ స్థాయిలో వుందో అర్థం అవుతుందన్నారు.



## ఎపి వైద్య, ఆరోగ్యశాఖ డిజిటలైజేషన్ విధానాలకు జాతీయ స్థాయి అవార్డు

అవార్డును సిఎం జగన్‌కు చూపిస్తున్న మంత్రి రజని

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వానికి వైద్య,ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న డిజిటలైజేషన్ విధానాలకు జాతీయ స్థాయి అవార్డు లభించింది. ద ఎకనిమిక్ టైమ్స్ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన డిజిటెక్ కాన్‌క్లేవ్-2022ను నిర్వహించింది. ఈ సదస్సులో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజనీ పాల్గొన్నారు. రాష్ట్రానికి ప్రజల ఆరోగ్య రికార్డులను డిజిటలైజెషన్‌లో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచినందుకు అవార్డును ప్రకటించారు. ఈ అవార్డును మంత్రి రజనీ స్వయంగా అందుకున్నారు. ఈ అవార్డును శుక్రవారం సీఎం జగన్‌ను ఆయన వ్యక్తిగత కార్యాలయంలో మంత్రి విడదల రజనీ కలుసుకుని ఆయనకు చూపించారు. వైద్య,ఆరోగ్య శాఖ మరింత మెరుగ్గా తీర్చిదిద్దబడాలని సీఎం జగన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. విలేజీ క్లినిక్ నుంచి బోధనాస్పత్రి వరకు రోగులకు వైద్యసేవలు అందుబాటులో ఉండాలన్నారు. ఆరోగ్యశ్రీ పథకంను పటిష్టంగా అమలు చేయాలన్నారు. జాతీయ స్థాయిలో అవార్డు రావడానికి కృషిని మంత్రి విడదల రజనీ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులను సీఎం జగన్ అభినందించారు. అవార్డులతో సంతృప్తి చెందితే సరిపోదని ప్రతి ఒక్కరికి వైద్యసేవలు అందాలన్నారు.

# ఏటియం చోరీలకు పాల్పడుతున్న బంగ్లాదేశీయులు అరెస్ట్

**గన్నవరం(కృష్ణా), ఆగస్టు 26, ప్రభాతవార్త :** ఏటియం చోరీలకు పాల్పడుతున్న ఇరువురు బంగ్లాదేశీయులను గన్నవరం పోలీసులు పట్టుకున్నారు. ఈమేరకు శుక్రవారం ఉదయం స్థానిక రాయ్‌నగర్ కళ్యాణ మండపంలో దొంగల ముఠా వివరాలను కృష్ణాజిల్లా ఎస్పీ జాషువా మీడియాకు వివరించారు. ఎస్పీ కథనం ప్రకారం ఈనెల 21వతేదీ అర్ధరాత్రి 2.30 గంటల సమయంలో జాతీయరహదారిపై స్థానిక ఎస్‌బిఐ ఏటియం కేంద్రంలోకి ప్రవేశించిన 7గురు సభ్యుల దొంగల ముఠా ఏటియం యంత్రాన్ని ఎత్తుకు పోవటానికి ప్రయత్నిస్తుండగా రాత్రి గస్తీలో ఉన్న గన్నవరం పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ మణీందర్, హోంగార్డు నాగరాజులు ప్రాణాలకు తెగించి దొంగలను పట్టుకున్నారని ఎస్పీ తెలిపారు. ఈక్రమంలో దొంగలు పోలీసులపై దాడికి దిగినా చాకచక్యంతో ఇరువురు దొంగలను పోలీసులు పట్టుకున్నారన్నారు. మిగిలిన వారు పరారు కాగా చోరీకి వినియోగించిన వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిని స్టేషన్‌కు తరలించి విచారించగా వీరంతా బంగ్లాదేశ్‌లోని నల్లా రాష్ట్రానికి చెందిన వారిగా నిర్ధారించామనీ, పట్టుబడిన నిందితులను షేక్ నదీంఖాన్, మహమద్ జహంగీర్‌లుగా గుర్తించినట్లు చెప్పారు. ముఠాలోని మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. ఈముఠా మనదేశంలోకి అక్రమంగా ప్రవేశించి దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఏటియం చోరీలకు పాల్పడుతున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. వీరు చోరీచేయాల్సిన ఏటియం కేంద్రం వద్ద రెక్కీ నిర్వహించి అర్ధరాత్రి 2-3గంటల మధ్య చోరీలకు పాల్పడతారని ఎస్పీ తెలిపారు. వీరు రైల్వేస్టేషన్‌లలో ఉంటూ చోరీ చేయాల్సిన ఏటియం కేంద్రాన్ని ఎంచుకుని చోరీ చేసేందుకు అవసరమైన రంపం, ఇతర పనిముట్లను కొనుగోలు చేస్తారనీ, ఈవిధంగా నెల రోజులకు ఒకచోట ఏటియంల దొంగతనాలు చేస్తుంటారని ఎస్పీ పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఈముఠా ఎక్కడా పోలీసులకు దొరకలేదని, వీరు గతంలో గోవా, బెంగుళూరు, తదితర ప్రాంతాల్లో ఇదే తరహా దొంగతనాలు చేసినట్లు తమ విచారణలో తేలిందని ఎస్పీ చెప్పారు.




అనంతరం అదేప్రాంతంలో ఆటోను లేదా వ్యాన్‌ను దొంగిలించి ఏటియం కేంద్రం వద్దకు చోరీకి వస్తారన్నారు. ఓవ్యక్తి బయట కాపలా ఉండగా మిగిలిన వారు కేంద్రంలోకి వెళ్లి ముందుగా సెన్సార్‌లను, సిసి కెమెరాలను తొలగించి లైట్‌లు ఆర్పివేసి ఏటియం యంత్రాన్ని పెలించి వాహనంలో నిర్మానుష్య ప్రదేశానికి తీసుకువెళతారని వివరించారు. అక్కడ దానిని పగులగొట్టి అందులోని నగదును తీసుకుని బంగ్లాదేశ్‌కు వెళ్ళిపోతారని, దేశంలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లకు నిందితుల వివరాలను పంపించినట్లు వివరించారు. ప్రాణాలకు తెగించి దొంగలను పట్టుకున్న మణీందర్, నాగరాజులతోపాటు కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన సీఐ శివాజీలను ఎస్పీ అభినందించి రివార్డులు అందించారు. వీరికి గుడ్‌సర్వీస్ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో గన్నవరం డిఎస్పీ విజయ్‌పాల్, గన్నవరం సీఐ కోముకుల శివాజీ, ఎస్ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చింతామణి నాటకంపై విచారణను వాయిదా వేసిన హైకోర్టు

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో చింతామణి నాటకంపై ప్రభుత్వం నిషేదాన్ని విధించడాన్ని సవాల చేస్తూ దాఖలైన పిటిషన్‌పై రాష్ట్ర హైకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. ఈ కేసు విచారణను నాలుగువారాలు వాయిదా వేసింది. ఈ విచారణలో పిటిషనర్ తరపు న్యాయవాది ఉమేష్‌చంద్ర హైకోర్టు తన వాదనలు విన్పించారు. నాటకం నిషేదించాలని ఎవ్వరు కోరలేదన్నారు. కించపరిచే పదాలను తొలిగించాలని మాత్రమే కోరారని హైకోర్టుకు వివరించారు. ఒక సామాజికవర్గం సంతృప్తి కోసం రాష్ట్ర ప్రభుత్వం చింతామణి నాటకంపై నిషేదం విధించాలని నిర్ణయం తీసుకుందన్నారు.

దీనిపై వాదనలను విన్న హైకోర్టు ఈ కేసులో ఫిర్యాదుదారులు నాటకం అసలు నాటక ప్రతిని అందించాలని కోరింది. ఏపీలో ప్రభుత్వం చింతామణి నాటకాన్ని నిషేదించింది. ఈ నాటకంలో కీలక హాస్య పాత్ర సుబ్బిశెట్టి ఆహార్యాన్ని వైశ్యుల మనోభావాలను దెబ్బతీసేరీతిలో ప్రదర్శిస్తున్నారని, ఈ పాత్ర ద్వారా చేప్పే డైలాగులు పలికిస్తున్నారని ఆ సామాజిక వర్గం నుంచి సుదీర్ఘకాలం నుంచి అభ్యంతరాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో చింతామణి నాటకాన్ని ప్రభుత్వం నిర్దేశించింది.







# 28 కిలో మీటర్లు..
# 25వేల మందితో 40 పాయింట్ల సముద్ర తీర స్వచ్ఛత

## సముద్ర తీర ప్రాంతాన్ని కాపాడుకుందాం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్



ప్రభాతవార్త, విశాఖపట్నం

సముద్ర తీర ప్రాంతాన్ని అందరం కలిసి కాపాడుకుందామని రాష్ట్ర మున్సిపల్ పరిపాలనా, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పిలుపునిచ్చారు. ఆమెరికాకు చెందిన పార్లే ఫర్ ది ఓషన్స్ సంస్థతో బీచ్ శుభ్రపరిచే కార్యక్రమాన్ని రామకృష్ణ బీచ్‌లో భారీఎత్తున శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లే సంస్థతో తీర ప్రాంత స్వచ్ఛతపై ఒప్పందం చేసుకుంటున్నట్టు చెప్పారు. సముద్ర తీరప్రాంతాన్ని కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దేశంలో మొట్టమొదటి కార్యక్రమం అని తెలిపారు. విశాఖలో 25వేల మందితో 28 కిలోమీటర్ల దూరం 40 పాయింట్లలో మోగా సముద్ర తీర స్వచ్ఛత కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్టు వివరించారు. రాష్ట్ర పరిశ్రమలు, ఐటిశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుడుతు న్నామన్నారు. పార్లే సంస్థతో ఒప్పందం చేసుకుంటున్నామని, రీ సైక్లింగ్ ద్వారా వివిధ వస్తువులను తయారుచేస్తారన్నారు. తీర ప్రాంతం అధికంగా ఉన్న రాష్ట్రంగా ఆయన వివరించారు. అందరం నగరాన్ని సుందరంగా ఉంచుకుని పర్యావరణాన్ని పరిరక్షించుకుందామన్నారు. నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత అందరం తీసుకుంటామన్నారు. సముద్ర తీరాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ 25వేల మందితో 28 కిలోమీటర్ల దూరం 40 పాయింట్ల మెగా సముద్ర తీర స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దు కుందామన్నారు. పార్లె సంస్థ ప్రతినిధి సిరిల్ మాట్లాడుతూ ఇండియా గొప్ప దేశమని, ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో తీర ప్రాంత స్వచ్ఛత కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్టు వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు మనిషి అవయువాలకు నష్టం కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, మున్సిపల్ పరిపాలన, మిగతా11లో







# పేదరికం విద్యకు ఆటంకం కారాదు

## విద్యలో విప్లవాత్మక మార్పులు-చదువుకున్న డిగ్రీకి ఉద్యోగం అందించడమే లక్ష్యం-ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి



విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త

పేదరికం విద్య అడ్డు కాకూడదనే సదుద్దేశంతో అమ్మఒడి, విద్యాదీవేన, విద్యావసతి తదితర సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నగరానికి విచ్చేసిన ఆయన సిరిపురం సమీపంలో వున్న ఏయూ కాన్వికేషన్ హాల్లో జరిగిన మైక్రో సాఫ్ట్ అప్ స్కిల్లింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ చదువుకున్న డిగ్రీకి జాబు ఓరియెంటెడ్ కోర్సులతో ముడిపడి వుంటే తప్పకుండా ఉపాధి అవకాశాలు వస్తాయని, ఆ మిగతా11లో

# 2027 నాటికి ప్లాస్టిక్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యం

## తొలి దశగా రాష్ట్ర వ్యాప్తంగా ప్లాస్టిక్ ప్లెక్సీల నిషేధం

## పర్యావరణాన్ని పరిరక్షిస్తేనే ఆర్థిక పురోగతి - విశాఖలో పార్లే సంస్థ ద్వారా 3 దశల్లో 2 బిలియన్ డాలర్ల పెట్టుబడి - పార్లే సూపర్ హబ్, రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటుకు ఒప్పందం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి




ప్రభాతవార్త, విశాఖపట్నం

2027 నాటికి రాష్ట్రాన్ని ప్లాస్టిక్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అడు గులు వేయాలని, అందుకు అన్నివర్గాల ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని మిగతా11లో

# కలెక్టర్‌ను ప్రశంసించిన సీఎం జగన్



ప్రభాతవార్త, విశాఖపట్నం

ప్లాస్టిక్ నిషేధానికి ఓవైపు యత్నాలు చేస్తున్నాం. ప్లాస్టిక్ వ్యర్థాల ఏరివేతకు సంబంధించి బృహత్తర కార్యక్రమానికి శ్రీకా రం చుట్టాం. కార్యక్ర మం లో పాల్గొనడానికి నేను వస్తే నాకు స్వాగతం పలికేం దుకు నగరాన్ని ప్లాస్టిక్ బ్యాన ర్లతో ముంచెత్తడం ఎంతవరకూ సబబు, ప్రజలకు సందేశం ఇవ్వాల్సిన సమ యంలో నా ఫొటోలతో బ్యానర్లు ఏర్పాటుచేయడం ఏమిటని రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌ను నిలదీశారు. ప్లాస్టిక్ నిషేధానికి శ్రీకారం చుడుతూ నిషేధిత ప్లాస్టిక్‌తో పార్లే కంపెనీతో వస్తు సామగ్రి తయారు చేయించడంతో పాటు ఉపాధి కల్పనకు ఒప్పందాలు కుదుర్చు కునేందుకు ముఖ్యమంత్రి శుక్రవారం విశాఖ విచ్చేశారు. విమానాశ్రయంలో దిగిన సీఎం రోడ్డమార్గంలో బీచ్ కు చేరుకున్నారు. మార్గ మధ్యలో తనకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన బ్యానర్లను గుర్తించిన ముఖ్యమంత్రి ఏయూ కన్వెన్షన్ సెంటర్ వద్ద కలెక్టర్‌ను ప్రశ్నించారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో ప్రదర్శించిన బ్యానర్లన్నీ క్లాత్ బ్యానర్లేనని, వీటి ఏర్పాటుకు ఖర్చు కూడా అధికంగా అయిందంటూ ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తంచేస్తూ కలెక్టర్‌ను అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇకపై ప్లాస్టిక్ బ్యానర్లు నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా, ఎంతటి వారైనా, ఎంతపెద్ద సైజుల్లోనైనా ఇకపై క్లాత్‌తో తయారు చేసిన బ్యానర్లే వాడాలని ఆదేశించారు.

# కుప్పంలో పర్యటిస్తూ మాజీ సీఎం ఏంచెప్పాలనుకుంటున్నారు?

## ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మూడు రోజులుగా సొంత అసెంబ్లీ స్థానం కుప్పంలో పర్యటిస్తున్నారని, ఈ సందర్భంగా అనవరసర ఉద్రిక్తతలకు కారణమవుతూ పా లకపక్షాన్ని పాలనా యంత్రాంగాన్ని తిట్టిపోయడానికి చక్కటి అవకాశంగా మలుచుకున్నారని రాజ్యసభ సభ్యులు వి.విజయ సాయిరెడ్డి వ్యా ఖ్యానించారు. రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కుప్పం ఒకటి, అంది అంతకన్నా ఎక్కువ కాదు, తక్కువ కాదున్నారు. ఆయన మూడు రోజులుగా అక్కడే పర్యటిస్తూ అలజడి, అల్లకల్లోలం సృష్టించడం ప్రజాస్వామ్యం సాంప్రదాయాలకు విరుద్ధమన్నారు. నాయకులకు ప్రాతినిధ్యం వహించే స్థానాలు ఉంటాయిగానీ, శాశ్వత సొంత నియోజకవర్గాలు అంటూ ఉండవున్నారు. రాయ్ బరేలీ అయినా, ఆమేథీ అయినా ఇదే సూత్రం వర్తిస్తుందన్నారు. రెండు పార్టీలు అధికారం కోసం పోటీపడే పరిస్థితుల్లో ఏ స్థానంలోనైనా రాజకీయ ఉద్రిక్తతలు సహజమన్నారు. చంద్రబాబు వంటి అనుభవజ్ఞుడైన నేత వేడెక్కిన పరిస్థితులను చాకచక్యంగా చల్లబరచాలన్నారు. ప్రజలంతరితో నేను మీవాణ్ని అని చెప్పాలేగానీ మేం అధికారంలోకి వస్తే అధికార్లు పనిపడతామన్నారు. ఇప్పటి పాలకపక్షం కార్యకర్తల భరతం పడతామన్నారు. రాజకీయ ఉష్ణోగ్రతలు విపరీతంగా పెంచకూడదన్నారు. ఇందుకు విరుద్ధంగా మాజీ సీఎం గత మూడు రోజులుగా కుప్పంలో వేస్తున్న వీరంగం ప్రజాస్వామ్యం విలువలకు విరుద్ధమన్నారు. 72 ఏళ్ల విపక్ష నేత తనకన్నా 40 -50 ఏళ్ల చిన్నవారిపై సవాళ్లు విసరడం తెలుగుదేశం సంస్కృతికి మిగతా 11లో

# గ్రీన్‌టెక్ సీఎస్ఆర్ అవార్డులు 2022ను గెలుచుకున్న గంగవరం పోర్టు

## గ్రామీణాభివృద్ధి, సాంఘిక సంక్షేమం రంగాల్లో జీపీఎల్ సాధించిన -అసాధారణ విజయాలను ఈ అవార్డు గుర్తించింది




అల్లిపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త

అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రీన్‌టెక్ సీఎస్ఆర్ అవార్డు 2022ను 9వ వార్షిక సీఎస్ఆర్ ఇండియా అవార్డుల వద్ద గంగవరం పోర్ట్ అందుకుంది. ఆరోగ్య సంరక్షణ, విద్య, క్రీడలు, మౌలిక సదుపాయాల కల్పన పరంగా పోర్ట్ కృషి గుర్తిస్తూ పోర్టుకు ఈ అవార్డను గ్రామీణాభివృద్ధ విభాగంలో అందజేశారు. ఈ అవార్డును అస్సాం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ప్రభుత్వ రంగ సంస్థల శాఖామాత్యులు బిమల్ బోరా చేతుల మీదుగా డాక్టర్ జ్యోతి, డి వీపీ, గంగవరం పోర్టు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అస్సాం రాష్ట్ర ప్రభుత్వ రవాణా, ఎక్సైజ్ శాఖా మాత్యులు పరిమల్ బైద్యశుక్లా, అస్సాం కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ అరుపకుమార్ మిశ్రా పాల్గొన్నారు. ప్రజా సంక్షేమం పట్ల గంగవరం పోర్టు మిగతా11లో

# ఏపీ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి వై.శ్రీలక్ష్మిని సత్కరించిన మేయర్ గొలగాని



విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త

ఏపీ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి వై.శ్రీలక్ష్మిని శుక్రవారం జీవీఎంసీ సమావేశమందిరంలో మేయర్ గొలగాని హరి వెంకటకుమారి కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువతో సత్కరించారు. విశాఖ నగరాన్ని పరిపాలనా రాజధానిగా చేసేందుకు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృషిచేస్తున్నారని, విశాఖ ముడసర్లోవ పార్కును ఇంటర్నేషనల్ పార్కుగా అభివృద్ధిపరిచేందుకు రూ.రెండు వందల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అందుకు ప్రభుత్వపరంగా మీ వంతు సహాయ, సహకారాలు అందించాలని ఏపీ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి వై.శ్రీలక్ష్మిని మేయర్ కోరారు. నిధుల కేటాయింపులో నగరాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యదర్శి మిగతా11లో

### విశాఖ సముద్ర తీర ప్రాంత పరిశుభ్రతలో..

# గ్రేటర్‌కు 'వండర్ బుక్ ఆఫ్ రికార్డు'

## వెల్లడించిన మేయర్ గొలగాని

విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త

విశాఖ సముద్ర తీర ప్రాంత పరిశుభ్రతలో జీవీఎంసీ 'వండర్ బుక్ ఆఫ్ రికార్డు'ను కైవసం చేసుకుంది. ఈమేరకు మేయర్ గొలగాని హరి వెంకటకుమారి ఒక ప్రకటనను విడుదల చేశారు. శుక్రవారం నిర్వహించిన విశాఖ సముద్ర తీర ప్రాంత పరిశుభ్రతకు రాష్ట్ర ప్రభుత్వం, న్యూయార్కు చెందిన పార్లే ఫర్ ద ఓషన్ ఎన్జీవో ప్రతినిధులు సంయుక్తంగా సాగర తీర పరిశుభ్రతకు శ్రీకారం చుట్టారని, ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కూడా భాగస్వామి అయిందని మేయర్ వివరించారు.







22,157 మంది పౌరులు స్వచ్ఛందంగా ఈ పరిశుభ్రతా కార్య క్రమంలో పాల్గొన్నారని కమిషనర్ లక్ష్మీశ వివరించారు. విశాఖ నగరంలో ఇంతమంది భాగస్వామ్యంతో అతిపెద్ద కార్యక్రమం నిర్వహించడం, ఇంతటి మహోత్తర కార్యక్రమాన్ని తలపెట్టినందుకు ప్రతి అధికారిని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభినందించారని పేర్కొన్నారు. ఈ రికార్డును జీవీఎంసీ సొంతం చేసుకోవడం పట్ల నగర ప్రజలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ, ప్రయివేటు రంగ అధికారులందరికీ కమిషనర్ లక్ష్మీశ కృతజ్ఞతలు తెలిపారు.

# జీవీఎంసీ 86వ వార్డులో పట్టాల పంపిణీ కార్యక్రమం



గాజువాక, ఆగస్టు 26, ప్రభాతవార్త

జీవీఎంసీ 86వ వార్డులో పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా దువ్వాడ సచివాలయం పరిధి సెక్టార్-2 అర్హులైన వారి అందరికీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, 86వ వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జి దామా సుబ్బారావు చేతుల మీదుగా పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దామా సుబ్బారావు మాట్లాడుతూ అందరికి సొంత ఇల్లు ఉండాలనే మంచి ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం పెట్టడం జరిగింది. కావున లబ్ధిదారులు అందరూ ఆరు నెలలో ఇంటి నిర్మాణం పూర్తిచేసుకోవాలని అన్నారు. దువ్వాడ సచివాలయం పరిధిలో 179 పట్టాలు మంజూరు చేయడం జరిగింది. వారి అందరికీ జేర్రిపోతులపాలెం లో ప్లాటు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం తరుపున 1,80,00 రూపాయలు లబ్దిదారులకు ఇవ్వడం జరగుతుందని అలా కట్టుకొలేని నిరుపేద కుటుంబాలకు జగనన్న ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇవ్వడం జరుగుతుందని మిగతా11లో



# మాతృ మరణాల నివారణకు పటిష్ట చర్యలు

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, ఆగస్టు 26 ప్రభాతవార్త

మాతృ మరణాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ అధికారులతో మాతృ మరణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మిగతా11లో

# "రియల్" కేటుగాళ్ళు

## - "ఎనీవేర్"తో భూదందాకు తెరలేపిన వైనం
## - కోట్లలో లావాదేవీలు

గోపాలపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త

రిజిస్ట్రేషన్ శాఖలో వున్న 'ఎనీవేర్' వెసులుబాటును చక్కగా వినియోగించుకుని భూదందాకు తెరలేపారు. పరారీలో వున్న రియల్టర్‌ను ప్రత్యేకంగా రప్పించుకుని ప్రభుత్వ భూములతో పాటు ప్రయివేటు ప్లాట్లను కూడా కబ్జా మిగతా 11లో



## చోడవరం టౌన్ సీఐను కలిసిన టీడీపీ నాయకులు

చోడవరం, ఆగస్టు 26, ప్రభాతవార్త



చోడవరం టౌన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావును చోడవరానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. టీడీపీ టౌన్ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, ప్రధాన కార్యదర్శి పప్పు శ్రీను, ఎంపీటీసీ కొట్టాపు చిన్నా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు యాలక మల్లిబాబు, వార్డుమెంబర్ పట్నాల సంతోష్, గుమ్మల సత్తిబాబు, జె.హనుమంతు, జోగా చైతన్య, బొబ్బిలి చంద్రశేఖర్ తదితరులు కలిసిన వారిలో వున్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన చోడవరం విద్యార్థి కార్తీక్

చోడవరం, ఆగస్టు 26, ప్రభాతవార్త



చోడవరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థి వేచలపు కార్తీక్ విశాఖ జిల్లా యోగాసన చాంపియన్‌షిప్ 2022 అండర్ 8-10 పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ప్రధానోపాధ్యాయురాలు రవికళ వీ.కార్తీక్‌ను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలకు కార్తీక్ వెళ్లేందుకు ఫిజికల్ డైరెక్టర్ జె.సంధ్యారాణి మరియు ఉపాధ్యాయులు ఆర్థిక సహకారం అందించి అభినందించారు.

## యుద్ధం కన్నా శాంతి భద్రతలు ముఖ్యం

### వైస్ అడ్మిరల్ బిశ్వజిత్

గోపాలపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త



రాబోయే తరాలు శాంతి, భద్రతల నడుమ సుఖంగా జీవించడం కోసం సాయుధ బల గాలను మరింత బలోపేతం చేయాలని ఈస్టర్న్ నావల్ కమాండ్ వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాస్‌గుప్తా అభిప్రాయపడ్డారు. యుద్ధ కాంక్ష ఎప్పుడూ చేటునే తెస్తుందని, అయితే శత్రు దేశాలు మన వైపు కన్నెత్తి కూడా చూడడానికి భయపడేలా మన శక్తి యుక్తులుండాలన్నారు. స్థానిక ఎన్ఎడి కొత్తరోడ్డు దరి నావికా సమర శాస్త్ర మరియు సాంకేతిక ప్రయోగశాల (ఎన్ఎస్‌టిఎల్) 53వ ల్యాబ్ రైజింగ్ డే వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ డిఆర్‌డిఓ ప్రయోగశాలల సమగ్ర మద్దతు దేశానికి రక్షణ రంగంలో ఎంతో కీలకమన్నారు. దేశ ప్రయోజనాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ శక్తి మేరకు కృషి చేయాలని, అప్పుడే దేశం పట్ల మనకున్న అపార భక్తి స్పష్టమవుతుందన్నారు. ఎన్ఎస్‌టిఎల్ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, వర్క్స్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ మను కోరుల్లా, ఎన్ఎస్‌టిఎల్ సివిల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు సిహెచ్‌వివిఎస్ఎన్. మూర్తి తదితరులు ప్రసంగించారు. డిఆర్‌డి ఛైర్మెన్ డాక్టర్ సమీర్ వి.కామత్ వీడియో సందేశానిచ్చారు. ఈ సంధర్భంగా ప్రతిభ కనబరిచిన పలువురు సిబ్బందికి ల్యాబ్ టెక్నాలజీ అవార్డులను అందజేసారు.

## సింహగిరిపై సామూహిక వరలక్ష్మి వ్రతాలు

సింహచలం, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహలక్ష్మి నృసింహస్వామివారి ప్రధాన రాజగోపురం, కళావేదిక వద్ద ఆఖరి శ్రావణ శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతం ఘనంగా జరిగాయి. 5వ శ్రావణ జరిగాయి. 5వ శ్రావణ శుక్రవారం ఇఓ భ్రమరాంబ ఆధ్వర్యంలో సామూహిక వ్రతంలో 1500 మంది మహిళలు, పాలకమండలి సభ్యులు, భక్తి శ్రద్ధలతో అత్యంత వేడుకగా వరలక్ష్మి వ్రతాన్ని జరపటం ద్వారా పసుపుకుంకుమ చిరకాలంగా ఉంటాయని, సకల సంపదలు కలుగుతాయని, సంతానప్రాప్తి కలుగుతుందని మహిళలు ప్రగాఢ విశ్వాసం. దేవాదాయ ధర్మదాయ శాఖ ఆదేశాల మేరకు సింహాద్రిపై సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అని కార్యనిర్వహణధికారి డి.భ్రమరాంబ తెలిపారు. సామూహిక వరలక్ష్మి వ్రతాల్లో పాల్గొన్న ముత్తైదువులకు పసుపు, కుంకుమ అరటిపళ్ళు, విడిపూలు, దీపారాధనకు కావలసిన నూనె ,వత్తులు దేవస్థానం వారు ఉచితముగా ఏర్పాటు చేసిందన్నారు.

## అడవివరం సహకార ఎన్నికలు ఏకగ్రీవం

### అధ్యక్షులుగా కర్రి. అప్పలస్వామి ?

(సింహచలం, ప్రభాతవార్త)



గ్రేటర్ విశాఖ 98వ వార్డు పరిధిలో ఉన్న అడవివరం క్రెడిట్ సొసైటీ సహకార ఎన్నికల్లో వైకాపా ఏకగ్రీవంగా గెలుపొందింది. ఈ ఎన్నికలలో 26 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా 13 మంది ఉపసంహరణ చేసుకున్నారు. చినగదిలి నుండి 19 మంది నామినేషన్ దాఖలు చేయగా శుక్రవారం 10 మంది ఉపసంహరించుకోన్నారు. అదేవిధంగా పెందుర్తి నుండి ఇద్దరు నామినేషన్ చేయగా ఒకరు ఉపసంహరించుకోనగా, గాజువాక నుంచి ఇద్దరు నామినేషన్ చేయగా ఒకరు ఉపసంహరించుకోన్నారు. విశాఖపట్నం ముగ్గురు నామినేషన్ వేయగా ఒకరు ఉపసంహరించుకోన్నారు. ఇద్దరు డెరెక్టర్ ఎకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ఎన్నికల అధికారి శ్యామల తెలిపారు. కార్యవర్గ ఎన్నిక సోమవారం ఎన్నుకోనట్లు ,ఎన్నికల అధికారి తెలిపారు. అడవివరం సోసైటి ఎన్నికకు ఏకగ్రీవం చేసుకుని అధ్యక్షులుగా కర్రి. అప్పలస్వామి ఎన్నుకోనున్నట్లు అయా నియోజకవర్గాలు లో ఉన్న రాజకీయ పార్టీల మధ్య కుదిరిన పోత్తుతో కర్రి. అప్పలస్వామి నీ సోసైటీ అధ్యక్షునిగా ముచ్చటగా మూడోసారి ఎన్నిక కావడం సంతోషంగా ఉందని డిప్యూటి మేయర్ జియ్యాని శ్రీధర్ జి.వి.యం.సి కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు ,పలువురు నాయకులు తెలిపారు. పెందుర్తి నుండి కోరడా ఈశ్వరరావు ,గాజువాక నుండి పోలవరపు .రాజకుమారి విశాఖ -1 నుండి గునిశెట్టి .శ్రీనివాసరావు ,విశాఖ 2 నుండి గోంతిన రామకృష్ణ ,ఎకగ్రీవంగా ఎన్నిక అవ్వగా చినగదిలి నుండి 9 మంది కర్రి. అప్పలస్వామి బోర.ప్రసాద్ రెడ్డి ,బంటుబల్లి .మహేష్ ,మజ్జి .ధర్మరాజు ,ఆకుల .నాగరాజు ,లండ. వెంకటరమణ ,పాలూరి. సూరిబాబు ,కోలుసు. గురునాధరావు ,గేదెల .మురళికృష్ణంనాయుడు ,ఎకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ఎన్నికల అధికారి యం.శ్యామల తెలియపరిచారు.

## కొండ దిగువ పూలతోటకు పూర్వవైభవం : ఇవో డి.భ్రమరాంబ

(సింహచలం, ప్రభాతవార్త)



శ్రీవరహలక్ష్మి నృసింహస్వామివారి దేవస్థానం కోండ దిగువ ఉన్న పూలతోటలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇవో భ్రమరాంబ ,ట్రస్టుబోర్డు మెంబర్లు గంట్ల శ్రీనుబాబు, దినేష్‌రాజు, శ్రీదేవి వర్మ ,రాజేశ్వరి ,ప్రత్యేక ఆహ్వానితులు చందుయాదవ్ గేదెల. వరలక్ష్మి, చామంతి మొక్కలు ,బంతి మొక్కలు ,నాటారు. ఈ కార్యక్రమంలో ఇవో మాట్లాడుతూ పూలతోటకు పూర్వవైభవం తీసుకుని వస్త్రా ం అని, గతంలో కూడా తానే పూలతోట అభివృద్ధి పూనాదులు వేశా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇఇ. శ్రీనివాసరాజు, ఏఇఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గోన్నారు.

## దళితులపై కులవివక్షత తగదు

పాయకరావుపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త



దళితులపై కులవివక్షత తగదని దళిత ఆదివాసీ జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాయకరావుపేట పంచాయితీరాజ్ వసతిగృహం ఆవరణలో దళితులకు కుర్చీలు వేయొద్దని ఒకనాయకుడు చెప్పడంపట్ల దళితుల మనోభావాలను దెబ్బతీసిందని దళిత ఆదివాసీ జేఏసీ ప్రధానకార్యదర్శి నెలపర్తిఅర్జున్, జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ పల్లావిలియంకేరి ఆవేదన వ్యక్తంచేసారు. గతరోజు పంచాయితీరాజ్ వసతిగృహం చెట్లనీడన కూర్చుని భార్యాభర్తల సమస్యతీర్చేందుకు కూర్చున్నామన్నారు. దళితులకు ఇక్కడ స్థానంలేదన్న విధంగా కూర్చీలు తీసెయ్యండంటూ అటెండర్ రాజుకు ఒక నాయకుడు చెప్పడంపట్ల కుర్చీలు తీసెయ్యడంతో దళితులమైన తామంతా జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. పంచాయితీ రాజ్ వసతిగృహం లోపల గదులలో అనేక అసాంఘిక కార్యకలాపాలు మద్యం సేవించడం ఇసుక, గ్రావెల్ వాళ్ళతో సెటిల్‌మెంట్లు జరుగుతున్నా వీటిని పట్టించుకునే నాదుడు లేకపోయారన్నారు. ఇష్టారాజ్యంగా వసతి గృహాన్ని వాడుకుంటున్నట్లు తెలిపారు. భారతరాజ్యాంగంలో అంభేద్కర్ దళితులకు పొందుపరచిన హక్కులను కాలరాస్తున్నట్లు చెప్పారు. దళితులనుకించపరచినందుకు ఎస్సీఎట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ మండలకోకన్వీనర్ జొన్నకూటి సూరిబాబు, 1వసెగ్మెంటు ఎంపీటీసీ గుల్లా దివ్యనాగరాజు, జేఏసీ కోకన్వీనర్ తుమ్మలపల్లికుమార్, గబ్బర్‌సింగ్, నాని, సలికేగోవిందు, 20వ వార్డు సభ్యులు తుమ్మలపల్లి సతీష్, మారెళ్ళదుర్గాప్రసాద్, ముక్కుడుపల్లినాగరాజు, గుల్లాశివ, ఏనుగుపల్లిఅప్పారావు, మారెళ్ళయేసు, ఎంఆర్‌పిఎస్ నాయకులు వేమగిరిలక్ష్మణరావు, ఇందుగుపల్లిశివప్రసాద్, పండాడశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాష్టమి వేడుకలలో భాగంగా ముగ్గుల పోటీలు

పాయకరావుపేట, ఆగష్టు 26 ప్రభాతవార్త



శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకుని పాయకరావుపేట పట్టణ కృష్ణవీదిలో గతరోజు రాత్రిముగ్గులపోటీలను నిర్వహించారు. శ్రీకృష్ణయాదవ యువజనసంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలలో భాగంఠ నవరాత్రి వేడుకలను ఎంతో భక్తిశ్రద్ధలతో ు. ఈ వేడు కలను పురస్కరించుకుని నిర్వహించిన ముగ్గులపోటీలలోవిజేతలకు తగిన విధంగా బహుమతులు అందచేసి అభినందించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పియంపాలెం ఆగస్టు 26, ప్రభాతవార్త

ఆపరేషన్ జోన్3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శనివారం 11కెవి పెప్సీ ఫీడర్ నిర్వహణ నిమిత్తం స్టేడియం ప్రాంతం,సాంకేతిక కాలేజీ ప్రాంతం, ఏపీహెచ్‌బీ కాలనీ, కార్‌షెడ్, పిలకవానిపాలెం,బృందానగర్, ధర్మపురి కాలనీ,చానక్యనురి కాలనీ, ఫీర్‌లెస్ కాలనీ, తారకరమ్‌నగర్, షిప్‌యార్డ్, సప్తగిరి కాలనీ తదితర ప్రాంతాలలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం3 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగునని వినియోగదారులు సహకరించవలసిందిగా పియంపాలెం ఎఈఈ డి.నరేష్ కోరారు.

## బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఈపీడిసియల్ సిబ్బంది

పియంపాలెం ఆగస్టు 26, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్లాస్టిక్ వాడకం నిషేదాన్ని అమలు చేయాలని చేపట్టిన బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో బాగంగా రాడిసన్ బ్లూ హోటల్ వెనుక బీచ్‌లో క్లీనింగ్ ఈపీడిసియల్ సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ ఆపరేషన్ ఎల్ మహేంద్రనాద్, ఇఇ జాన్ 3 ఆపరేషన్ పోలాకి శ్రీనివాసరావు సుమారు 270 సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానం మహాదానం

పియంపాలెం ఆగస్టు 26, ప్రభాతవార్త



మధర్ థెరిస్సా 112 వ జయంతిని పురస్కరించుకొని ఆర్.ఎస్.ఎ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని లైన్స్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన మధురవాడ పిహెచ్‌సి వైద్య అధికారిని డాక్టర్ ప్రశాంతి, మధురవాడ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నక్కా శ్రీధర్ ఆర్ఎస్ఎ కార్యలయంలో ఏర్పాటు చేసిన మధర్ థెరిస్సా చాఇత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రక్తదాన చేయడానికి ముందుకు వచ్చిన యవతను అభినందించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సునీల్ కుమార్, పోలిమాటి, చీప్ పాట్రాన్ వాసం సంతోష్ కుమార్, కోశాధికారి బుజ్జి ప్రసాద్, గౌరవ అధ్యక్షులు జీలకర్ర గణేష్, పెంకి దయానంద్, సురేష్, కెల్లా చిన్న, శశియాదవ్, బాలు పాత్రో, అప్పలరెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీచ్ క్లీన్‌లో పాల్గొన్న సెయింట్ జోషప్ కళాశాల విద్యార్థినులు

జ్ఞానాపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త



స్వచ్ఛభారత్‌లో భాగంగా జ్ఞానాపురం సెయింట్ జోషప్ కళాశాల విద్యార్థినులు బీచ్ క్లీన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ మణికుమారి ఆధ్వర్యంలో విద్యార్థినులు బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో పాల్గొని చెత్తను ఎత్తి పారవేశారు. విద్యార్థినులు జీవియంసి శానిటరీ సిబ్బందితో కలిసి వుడాపార్కు, లైట్ హోస్ సమీపంలోని ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి మాధవ్, స్థానిక నాయకులు కలిసి వచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు చేసిన సేవలను పలువురు అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షై.ఈ, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ హేమ, సిస్టర్ నాన్సీ, సిస్టర్ మేరీలతో పాటు విద్యార్థులు, అద్యాపకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్

పాడేరు,ఆగస్టు 26,ప్రభాతవార్త:



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని అల్లూరిసీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ శుక్రవారం పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ దంపతులను అమ్మవారి గర్భగుడిలోకి తీసుకువెళ్లి ఎస్పీ దంపతుల పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను ఆలయ ప్రధానఅర్చకులు సుబ్రమణ్యంశాస్త్రీ అందజేసారు.అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌ను ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు,బైరాగిమజ్జి తదితరులు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

## వినాయక ఉత్సవాలకు అనుమతులు తప్పని సరి

### చట్ట నిబంధనలు ఉల్లంఘిస్తే - ఉత్సవ నిర్వాహకులపై చర్యలు

### అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ హెచ్చరిక

పాడేరు, ఆగస్టు 26,ప్రభాతవార్త

ఈనెల 31వ తేదీన జరగనున్న వినాయక చవితి పండుగ సందర్భంగా పండుగ నిర్వాహక కమిటీ సభ్యులు తమ పరిధిలో వినాయక విగ్రహం పెట్టదలుచుకున్న స్థలం కోసం సంబంధిత గ్రామ సర్పంచ్ మరియు సచివాలయం వద్ద నుండి అనుమతులు తీసుకోవాలని అల్లూరి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ పేర్కొన్నారు. అలాగే విగ్రహం వద్ద విద్యుత్ దీపాలంకరణ నిమిత్తం సంబంధిత విద్యుత్ శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలని ఎస్పీ సతీష్‌కుమార్ స్పష్టం చేసారు.మండపాల్లో ఉంచే వినాయకుని విగ్రహం సైజు,నిమజ్జనం చేసే తేదీలను పోలీసులకు తెలియజేయాలన్నారు.మైక్ పర్మిషన్ డిఎస్పీ వారి నుంచి అనుమతి తీసుకోవాలన్నారు.అలాగే మండపాల వద్ద సిసికెమెరాలను ఏర్పాటు చేయాలని ఊరేగింపు సమయంలో అశ్లీల నృత్యాలు,ధ్వని కాలుష్యం,అలాగే ప్రజలకు అసౌకర్యం కలిగించే రెచ్చగొట్టే ప్రసంగాలు,మద్యం సేవించడం,లౌడ్ స్పీకర్లు వాడటం గురించి పూర్తి బాధ్యత ఉత్సవ నిర్వాహకులేదనని ఎస్పీ స్పష్టం చేసారు.అంతేకాకుండా ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఏకార్యక్రమాలు చట్ట నిబంధనలు ఉల్లంఘేచే కార్యక్రమాలు నిర్వహించినా సంబంధిత నిర్వాహకులపైచట్టపరమైనచర్యలు తీసుకుంటామని అల్లూరి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ స్పష్టం చేసారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఈక్వీలటీ డే నిర్వహణ

అల్లిపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త



విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉమెన్ ఈక్వీలటీ డే ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జోన్-1 డాక్టర్ ఎస్ శోభారాణి మాట్లాడుతూ స్త్రీలు ఏరంగంలో పురుషులకు తీసిపోరని విద్యార్థినులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల పూర్వ విద్యార్థిని అయిన ఆర్మీ సోల్జర్ డాక్టర్ డి శ్రీదేవి ముఖ్య అతిథిగా విచ్చేసి తన అనుభూతులను తోటి విద్యార్థినులలో పంచుకొని స్ఫూర్తిగా నిలిచారు. ఈకార్యక్రమంలో ఉమెన్ ఎన్‌పొరమెంట్ సెల్ సమన్వయకర్త కె వి ఎస్ నాగలక్ష్మీ, ఏజీఓ డాక్టర్ కె సుధా, ఐక్యూఏసి కోఆర్డినేటర్ వి అరుణపద్మ, ఉమెన్ ఎన్‌పొరమెంట్ ఎమ్మెలయ్‌మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ ఆర్ క్రిష్ణయ్య, అధ్యాపక బృందం, అద్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ దుర్గాలమ్మ ఆలయంలో ఉచిత లక్ష కుంకుమార్చన

అల్లిపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త



విశాఖ వెలంపేటలో వేంచేసియున్న శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం నందు సామూహిక ఉచిత కుంకుమార్చన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మదాయాశాఖ ఆదేశాల మేరకు ఆఖరి శుక్రవారం నాడు లక్ష కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు శ్రీ అమ్మవారికి సామూహిక పూజలు నిర్వహించారు. పూజలో పాల్గొన్న ప్రతివారికి దేవస్థానం వారు పూజద్రవ్యములు, ప్రసాదములు ఉచితంగా అందజేశారు. దేవాలయం ధర్మదాయ ధర్మకర్తల మండలి చైర్మన్ నాయన మల్లిబాబు, ధర్మకర్తలు ధవళలక్ష్మీనారాయణ, కండిపల్లి వరలక్ష్మి, సరిపల్లి వెంకటలక్ష్మీ, బత్తి మంగరాజు, మెల్ల రమణమ్మ, కాండ్రేగుల రూపవతి, దశమంతుల వేణుగోపాల్‌ల ఆధ్వర్యంలో దేవాలయ కార్యనిర్వహణికారి కీర్తి శ్రీనువాసురావు, దేవాలయసిబ్బంది, అర్చకులు ఏర్పాట్లు నిర్వహించారు.

## పర్యావరణ శాస్త్రానికి పెరుగుతున్న ప్రాధాన్యత

### గీతం అవగాహన తరగతులలో డాక్టర్ సరిత

రుషికొండ, ఆగస్టు 26, ప్రభాతవార్త

వస్తు వినియోగం పెరగడం పరిశ్రమలు, వాహనాల వినియోగంతో కాలుష్య సంబంధ అంశాలను ముఖ్యంగా పర్యావరణ శాస్త్రానికి ప్రాధాన్యత పెరుగుతోందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ పర్యావరణ శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ వి.సరిత పేర్కొన్నారు. నూతన విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన అవగాహన తరగతులలో ఆమె ప్రసంగించారు. పర్యావరణ శాస్త్రానికి, నిపుణులకు గల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని బిఎస్సీ, ఎమ్మెల్సీ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ కోర్సులను గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు. కోర్సు పూర్తి చేసిన రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఐబిఎమ్, విప్రో సహపలు జాతీయ అంతర్జాతీయ సంస్థలలో అవకాశాలు సాధించారని వెల్లడించారు. విద్యార్థులు కోర్సు లక్ష్యాలను అర్థం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు.

## ప్రభుత్వానికి వెన్నుముఖ వాలంటీర్ల వ్యవస్థ

### గడప గడపలో వాలంటీర్ల సేవలను కొనియాడుతున్న ప్రజలు

### వాలంటీర్ల సేవలు అమోఘం

### సిఎం వైఎస్ జగన్ కృతజ్ఞత సభలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు,ఆగస్టు 26,ప్రభాతవార్త



వాలంటీర్ల వ్యవస్థతో ఆంధ్రప్రదేశ్ వైపి ఇతరరాష్ట్రాల చూపు వాలంటీర్లు రాష్ట్ర ప్రభుత్వానికి వెన్నుముఖ అని ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వంలో గడపగడపకు వెళ్లిన ప్రతీసారీ వాలంటీర్ల కోసం ప్రజల గొప్పగా చెబుతున్నారని వాలంటీర్ల సేవలను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కొనియాడారు.వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ వార్డు వాలంటీర్స్ అసోషియేషన్ అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఓపెన్ ఆడిటోరియంలో భారీ సిఎం జగన్‌కు కృతజ్ఞత సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హాజరై వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగించారు.రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్ వాలంటీర్ల వ్యవస్థ ప్రవేశపెట్టడంతో లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయన్నారు.ప్రతీ ఇంటికీ సంక్షేమ పథకాలను చేరవేస్తూ ప్రజలకు ఎంతో సేవలు అందిస్తున్న వాలంటీర్లను ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ప్రభుత్వానికి వాలంటీర్లు వెన్నుముఖలా ఉన్నారని అన్నారు.వాలంటీర్ల వ్యవస్థఏర్పాడిన తర్వాత పింఛన్లు,సంక్షేమ పథకాలు అర్హులైన పేదవారికి ఇంటి గడప వద్దకే తీసుకువెళ్లి అందజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాలను నెరవేర్చుతూ వాలంటీర్లు అందరి మన్నలను పొంతుతున్నారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు.జగనన్న సృష్టించిన వాలంటీర్ల వ్యవస్థ దేవానికే ఆదర్శంగా నిలిచిందని ఇతరరాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంవైపు చూస్తున్నాయని అంతగొప్ప వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసినసిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్ గాందీజి కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని వాలంటీర్ల వ్యవస్థ ద్వారా తీసుకువచ్చిఅమలు చేసిన ఘనత సిఎం వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు.అభివృద్ధి పథంలో భాగస్వాములైన ప్రజలకు ప్రభుత్వం తరుపున సేవలు చేస్తున్న వాలంటీర్లకు ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్బ నరసింగరావు మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థ సృష్టి కర్త గిరిజనుల పక్ష పాతి రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలను డా.నరసింగరావు తెలియజేసారు.మూడేళ్ల పాటు వాలంటీర్లు ప్రజలకు అందిస్తున్న సేవలు అమోఘమని ప్రభుత్వ పథకాలకు ఇంటివద్దకే చేరవేస్తూ ప్రభుత్వంలో భాగస్వామ్యం అయిన వాలంటీర్ల వ్యవస్థ ఎంతో గొప్పదన్నారు.అభివృద్ధి,సంక్షేమ పథకాల్లో భాగమే వాలంటీర్ల వ్యవస్థ అన్నారు.కరోనా సమయంలో వాలంటీర్ల వ్యవస్థ అందించిన సేవలు కారణంగా ఎంతో మంది ప్రజల ప్రాణాలు కాపాడిన వాలంటీర్ల సేవలను డా.నరసింగరావు అభినందించారు.వాలంటీర్ల ప్రజలకు అందిస్తున్న సేవలకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాని ఇదే స్ఫూర్తితో ప్రభుత్వ సంక్షేమంలో భాగస్వాములైన వాలంటీర్లు సేవలను మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.నరసింగరావు కొనియాడారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ వాలంటీర్లు సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషిచేయాలని వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని వేతనాలు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పీట నాగేశ్వరరావు,రాష్ట్ర ప్రధానకార్యదర్శి మచ్చిలి కాళిదాసు,రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతాళం రవి,సంయుక్త కార్యదర్శి కొమ్ముసురేష్‌కుమార్, విజయనగరం జిల్లా అధ్యక్షులు పిల్లా సుధాకర్,అల్లూరి జిల్లా అధ్యక్షులు కొమ్మురాంబాబు, పీట నాగమల్లేష్ తదితరులు మూడేళ్ల వాలంటీర్ల వ్యవస్థ పూర్తి చేసుకున్న సందర్భంగా సభలో ప్రసంగిచారు. అనంతరం రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు,సతక బుల్లిబాబు,వాలంటీర్ల సంఘం ప్రతినిధులు పాలాభిషేకం చేస్తూ జైజగన్ జైజైజగన్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సభకు రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల అధ్యక్షులు,కార్యదర్శులు, అల్లూరి జిల్లాలో ఉన్న వాలంటీర్లు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



## అనిల్‌నీరుకొండ ఆధ్వర్యంలో బీచ్ క్లీనింగ్‌లో పాల్గొన్న ఎన్ఎస్ఎస్

అల్లిపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా పర్యాటక నగరంలో విశాఖలో జీవిఎంసీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో శుక్రవారం అనీల్‌నీరుకొండ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని భీమిలి నవోటల్ హోటల్ నుంచి మున్సిపల్ ఆఫీస్ వరకు బీచ్ రోడ్డు పై వున్న వ్యర్థపదార్థాలను సేకరించి ప్లాస్టిక్ గ్లాసులను, బాటిల్స్‌లు వంటివి సేకరించి జీవీఎంసీ వారికి అందజేశారు. ఈ బహుత్తర కార్యక్రమంలో అనిట్స్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ జి సుర్యనారాయణ, ఎన్ఎస్ఎస్ వాలంటర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జ్ఞానాపురంలో భారీ అన్నదానం

### మదర్‌థెరిసా జయంతోత్సవంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్

జ్ఞానాపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త



ఏ మతమైనా చెప్పేది ఒకటే... నిజాయితీగా బతకమని... వీలైతే నలుగురికి సాయం చేయమని... ఈ నినాదాలతో జనసేన జ్ఞానాపురంలో ఉద్యమిస్తోంది. శుక్రవారం మదంథెరిస్సా 112వ జయంతోత్స వాన్ని ఎం తో ఘనంగా నిర్వహించి, జ్ఞానాపురంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జనసేనాని నాయకులు ఆంతోని శేఖర్ నాయకత్వంలో ఈ భారీ అన్నదాన నిర్వహణ చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ పాల్గొని జనసేనాని ఆంతోని శేఖర్‌ను అభినందించారు. మదర్‌థెరిసా స్ఫూర్తితో పేదలకు అన్నదానం చేయడం ఎంతో గొప్ప విషయంగా తెలిపారు. జనసైనికునిగా ఎంతో గుర్తింపు పొందిన ఆంతోని శేఖర్ ఏటా క్రమం తప్పకుండా మదర్‌థెరిసా జయంతిని నిర్వహించడం మంచి పరిణామంగా కొనియాడారు. అనేకమంది మహిళలు పెద్దఎత్తున పాల్గొని జనసేన పార్టీకి మహిళా అండదండలు ఉంటాయని భరోసా ఇచ్చారు. 41వ వార్డు దక్షిణ నియోజకవర్గం పరిధిలో జనసేన పార్టీ బలోపేతానికి శేఖర్ చేస్తున్న సేవలకు జనసైనికులు తోడునీడగా నిలుస్తున్నారు. పిల్లలు మదర్‌థెరిసా వేషాదారణతో అన్నదాన కార్యక్రమంలో ఆకట్టుకున్నారు. శేఖర్ సతీమణి యాదవ్ కూడా తనవంతుగా సహాయ, సహకారాలు అందిస్తున్నారు. ఈ భారీ అన్నదాన కార్యక్రమంలో సుమారు వెయ్యిమందికి పైగా జనాలు పాల్గొని భోజనాలు చేశారు. ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించాలంటూ జనసే పార్టీ నాయకులను వారంతా ఆశీర్వదించారు.

## బీచ్ క్లీనింగ్ పివిఎస్ ట్రస్ట్ శ్రమదానం

గాజువాక, ఆగస్టు 26, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా పర్యాటక నగరం విశాఖలో జీవీఎంసీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంతానికి చెందిన పివిఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పెద్దఎత్తున ఉత్సాహంగా పాల్గొని సముద్ర తీరాన్ని శుభ్రం చేశారు. ట్రస్టు వ్యవస్థాపకులు, జివిఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, 60వ వార్డు కార్పొరేటర్ పివి సురేష్ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి సముద్రతీరంలోని చెత్తాచెదారాలను తొలగించారు ఈ సందర్భంగా పివి సురేష్ మాట్లాడుతూ సుందర నగరంగా పర్యాటకుల స్వర్గధామంగా విరాజిల్లుతున్న విశాఖ సాగరతీరాన్ని పరిశ్రుభంగా ఉంచాలన్న ఆలోచనతో జీవీఎంసీ పాలనా విభాగం చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమైన సాగరతీర అందాలను పరిరక్షించుటలో తమవంతు బాధ్యతను నిర్వహించామని అన్నారు. తమ ట్రస్టు ఆధ్వర్యంలోనూ భవిష్యత్తులో నగరంలోని ఇతర సాగరతీరాలలోనూ వ్యర్థాలను తొలగించనున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తిప్పల వంశీ, గుడివాడ అనూషలతీశ్, రాజాన రామారావు, మహమ్మద్ ఇమ్రాన్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 28 కిలో మీటర్లు.. 25వేల మందితో 40 పాయింట్ల సముద్ర తీర స్వచ్ఛత

7వపేజీ తరువాయి

పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వై శ్రీలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, నగర కమిషనర్ శ్రీకాంత్, నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు, జివిఎంసి కమిషనర్ లక్ష్మీశ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి సంపత్ కుమార్, పార్లే ఫర్ ఓషన్స్ సిరిల్ ప్రతినిధి త్రిపాఠి, జిల్లా అధికారులు, జివిఎంసి అధికారులు పాల్గొన్నారు. అనంతరం బీచ్ శుభ్రపరచే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 2027 నాటికి ప్లాస్టిక్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యం

7వపేజీ తరువాయి

రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం విశాఖలోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో 'పార్లే ఫర్ ది ఓషన్స్' అమెరికా సంస్థతో ఎంఓయూ కుదుర్చుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్లాస్టిక్ నిషేధానికి సంబంధించి తొలి దశగా రాష్ట్ర వ్యాప్తంగా ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేధిస్తున్నట్టు ప్రకటించారు. టీటీడీ పరిధిలో ఇప్పటికే విజయాలు సాధించామని, ఆ ప్రాంతంలో ప్లాస్టిక్‌ను నిషేధించి గుట్ట సంచులకే ప్రాధాన్యత ఇస్తున్నట్టు గుర్తు చేశారు. ఇకపై ప్లాస్టిక్ బ్యానర్లు కనిపించకూడదని, ఎవరైనా వాటిని తయారు చేయిస్తే కఠిన చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. విశాఖ బీచ్ శుభ్రతలో భాగంగా గతంలో మరెన్నడూ లేనివిధంగా 22వేల మందితో 40 చోట్ల 28 కిలోమీటర్ల మేర శుక్రవారం తీరాన్ని శుభ్రం చేయగా 76 టన్నుల వ్యర్థాల్ని సేకరించగలిగారన్నారు. ఇదే తరహాలో త్వరలో ఏపీలోని తీర ప్రాంతాల్లో శుభ్రం చేయిద్దామన్నారు. గత అక్టోబర్ 2న రాష్ట్ర వ్యాప్తంగా క్లీన్ ఏపీ అమలు చేయగా, 497 గార్బేజ్ కలెక్షన్ వాహనాల్ని ప్రారంభించామన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా చెత్త సేకరణను విజయవంతంగా అమలు చేయగలుగుతున్నామన్నారు. విశాఖలో త్వరలో పేరొందిన పార్లే ఫర్‌ది ఓషన్ సంస్థ తన ఇన్స్టిట్యూట్‌ను ప్రారంభించనుందని, అది ప్రపంచానికే ఓ దిక్సూచి అవుతుందని, అదే సమయంలో పార్లే సూపర్ హబ్, రీసైక్లింగ్ యూనిట్ ప్రారంభిస్తుందని సీఎం జగన్ ప్రకటించారు. మూడు దశల్లో పార్లే సంస్థ రెండు బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతుందని అంతేగాకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20వేల మందికి రూ.16 వేల చొప్పున జీతం అందేలా ఉపాధి కల్పిస్తుందని స్పష్టం చేశారు. గ్రామాల్లోనూ పారిశుధ్య నిర్వహణ భేష్‌గా ఉందని ముఖ్యమంత్రి కితాబిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ చురుగ్గా సాగుతోందని, 22 శాతం నుంచి 62శాతానికి ఎగబాకిందని, త్వరలో శతశాతం అమలు చేస్తామని ఆయన ప్రకటించారు. ప్రపంచ వ్యాప్తంగా చెట్లు, అడవుల నుంచి 28శాతం ఆక్సిజన్ అందుతోందని తెలిపారు. నిజం ఒప్పుకోవాలని, ప్లాస్టిక్ కారణంగా ఎన్నో అనర్థాలు వాటిల్లుతున్నాయని, అందుకు పార్లే సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నామని, ఆ సంస్థకు మనం వ్యర్థాల్ని సేకరించి ఇవ్వగలిగితే ఆ సంస్థ వస్తు సామగ్రి తయారు చేయించి ఇస్తుందన్నారు. ఆడిదాస్, లీకూపర్, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ వంటి సంస్థలకు ఆ సంస్థే సామగ్రి సరఫరా చేస్తోందని వివరించారు. కళ్ళద్దాలు, పౌచ్‌లు, బ్యాగులు, టీషర్టులు, షూలు తయారీ చేస్తున్న ఆ సంస్థకు సిరిల్‌ఘోష్‌గా సీఈవోగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆయనతో మున్సిపల్‌శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, మున్సిపల్ అడ్మిన్ ప్రత్యేక కార్యదర్శి శ్రీలక్ష్మి సమక్షంలో పలు ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు సీఎం ప్రకటించారు. అదే విధంగా గ్లోబల్ క్లయిమేట్ చేంజ్ ప్రతినిధి సత్యత్రిపాఠి ప్రతిపాదనల్ని కూడా ఏపీ పరిగణలోకి తీసుకుందని, దీనికంతటికీ సహకారం వెనుక నీతి అయోగ్ మాజీ ఉపాధ్యక్షులు రాజీవ్ కుమార్ సేవల్ని మర్చిపోలేమని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ప్రపంచంలోని సముద్రాలన్నీ ప్లాస్టిక్ కారణంగా కలుషితమైపోతున్నాయని, ఇండోనేషియా, ఇండియా ప్లాస్టిక్ కారణంగా జీవరాశులు, అంతమైపోతున్న సందర్భాల్ని మనం చూస్తున్నామన్నారు. ఎక్కడ చూసినా ప్లాస్టిక్ పేరుకుపోతుందని, దానిని నిర్మూలించాల్సిన అవశ్యకత ఏర్పడిందన్నారు. ప్రపంచ సంస్థలన్నీ మనకు ఐడియాలిస్తున్నాయని, మనం వాటిని అమలు చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా మారుదామని సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. థాయ్‌లాండ్‌లోనూ పార్లే సంస్థ తన వస్తు సామగ్రిని ప్రదర్శించిందని మున్సిపల్‌శాఖ ప్రత్యేక కార్యదర్శి వై.శ్రీలక్ష్మి చెప్పారు. గతంలో జరిగిన వింబుల్డన్ క్రీడల్లోనూ ఆ వస్తువుల్ని చూశామన్నారు. త్వరలో ఏపీ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు సాధిస్తుందన్నారు. స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా పార్లేతో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. శిక్షణ పొందిన ఉద్యోగస్తులతో చెత్తను సేకరించడం, ప్లాస్టిక్ నిషేధించడం, వ్యర్థాల్ని ఏరివేయడం జరుగుతుందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏయూ కాన్వొషన్ హాల్‌లో మైక్రోసాఫ్ట్ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో మంత్రులు ఆదిమూలపు సురేష్, బూడి ముత్యాల నాయుడు, గుడివాడ అమర్‌నాథ్, ఎంపీలు భీశెట్టి సత్యవతి, ఎంవీవీ సత్యనారాయణ, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, చెడ్పీచైర్‌పర్సన్ సుభద్ర, టీటీడీ చైర్మన్, ఉమ్మడి విశాఖ వైసీపీ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ్, వరుదు కళ్యాణి, ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్‌కుమార్, అదీప్‌రాజ్, పెట్ల ఉమాశంకర్‌గణేష్, కరణం ధర్మశ్రీ, తిప్పలనాగిరెడ్డి, ముత్తంశెట్టి శ్రీనివాస్, వైసీపీ సీనియర్ నాయకుడు సీతంరాజు సుధాకర్, విశాఖ కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్‌లక్ష్మీ షా పాల్గొన్నారు.

## జీవీఎంసీ 86వ వార్డులో పట్టాల పంపిణీ కార్యక్రమం

7వపేజీ తరువాయి

అన్నారు. ఈ కార్యక్రమంలో గుండాసు రాజు, అప్పారావు, రమణ, నానాజీ, నరేంద్ర, సచివాలయం సెక్రటరీలు నాగబాబు అశోకసచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కుప్పంలో పర్యటిస్తూ మాజీ సీఎం ఏం చెప్పాలనుకుంటున్నారు?

7వపేజీ తరువాయి

అద్దంపడుతోందన్నారు. కుప్పం బాబుకు ఎప్పుడు సొంత అయింది? అని ఆయనప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రతిపక్షనేత కూడా చంద్రబాబు అక్కడ రోజుల తరబడి తిష్టవేసి గలాటా చేయడం రాజకీయ సంస్కారం అనిపించుకోదాన్నారు. 1989 నుంచి 2019 వరకు కుప్పం నుంచి గెలిస్తూ వస్తున్నారని, తమిళనాడు, కర్ణాటక అనుకుని ఉండే ఈ నియోజకవర్గం నుంచి వరుసగా ఏడుసార్లు ఎన్నికయ్యారన్నారు. ఈ కారణంగా కుప్పం తన ఇలాకా అనో, ఎదురులేని సామ్రాజ్యమనో అనుకోవడం పార్లమెంటరీ ప్రజాస్వయ్య వ్యవస్థలో ఏమాత్రం సబబుకాదని హితవుపలికారు.

### ఏపీ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి వై.శ్రీలక్ష్మిని సత్కరించిన మేయర్ గొలగాని

7వపేజీ తరువాయి

శ్రీలక్ష్మి మాట్లాడుతూ విశాఖ నగరంపై ఎప్పుడూ ప్రేమాభిమానాలుంటాయని, విశాఖ నగరాభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని మేయర్‌కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎయూడి కమిషనర్ ప్రవీణ్‌కుమార్, జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశ తదితరులు పాల్గొన్నారు.

## మాతృ మరణాల నివారణకు పటిష్ట చర్యలు

7వపేజీ తరువాయి

మాట్లాడుతూ పాడేరు ఐటిడిఏ పరిధిలోని ఉప్ప, దారకొండ, గోమంగి, సుంకరమెట్ట, రంపచోడవం ఐటిడిఏ పరిధిలోని గంగవరం మండలం పిడగు మామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరిగిన మాతృ మరణాలకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. హై రిస్క్ గర్భవతులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రసవ సమయానికి ముందుగానే ఆసుపత్రిలో చేర్పించాలని సూచించారు. గర్భవతుల ఫోను నంబర్ల వైద్యసిబ్బంది వద్ద ఉండాలని అన్నారు. గర్భవతులకు ఫోను చేసి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అల్ట్రా సౌండ్ స్కానింగ్‌పై ఆరా తీశారు. ఆశ కార్యకర్తలు, అంగన్వాడీలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రక్తహీనత లేకుండా నాణ్యమైన పౌష్టికాహారాన్ని గర్భవతులకు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా.బి.సుజాత, అదనపు జిల్లా వైద్యాధికారి డా.కె.లీలా ప్రసాద్, వైద్యాధికారులు, సిడిపిఓలు, సూపర్‌వైజర్లు ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "రియల్" కేటుగాళ్ళు

7వ పేజీ తరువాయి

చేసేస్తున్నారు. కోట్లాది రూపాయల రియల్ దందాను దర్జాగా అమలు చేస్తున్నారు. ఈ వైనంపై 'ప్రభాతవార్త' అందిస్తున్న మరో కథనం.

ఎనిమిదేళ్ళ క్రితం ప్రజలతో పాటు పోలీసుల కళ్ళుగప్పి పరారయిన నిందితుడు ఇటీవలి కాలంలో తిరిగి మోసపూరిత చర్యలకు ఉపక్రమించాడు. గతంలో తను వేసిన లేఅవుట్‌లలోని ఇప్పటికీ ఖాళీగా వున్న జాగాలను తనకు అనుకూలమైన వారికి రిజిస్ట్రేషన్లు చేసేస్తున్నాడు. ఇలా తానే విక్రయించిన ప్లాట్లను మరో మారు అడ్డదారిన విక్రయించేస్తున్నాడు.

### ఎనీవేర్‌ను వినియోగించుకుని...

కాగా 'ఎనీవేర్' పేరిట రిజిస్ట్రేషన్ శాఖలో రాష్ట్ర పరిధిలోని ఎక్కడి ఆస్తి అయినా మరో ప్రాంత రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వీలుంది. ఇప్పుడు ఇదే రియల్ కేటుగాళ్ళ పాలిట వరమయ్యింది. కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ వున్నప్పటికీ పరారీలో వున్న ఓ రియల్ వ్యాపారి గోపాలపట్నం పరిసర ప్రాంతాల్లో ఇదివరకు తాను వేసిన లేఅవుట్‌లోని స్థలాలను ఇక్కడి రిజిస్ట్రార్ కార్యాలయంలో కాకుండా మరో ప్రాంతంలోని రిజిస్ట్రార్ కార్యాలయాలలో దొంగ చాటుగా వచ్చి రిజిస్ట్రేషన్ చేసి వెళ్ళిపోతున్నట్టు స్పష్టమయిన ఆధారాలు వున్నాయి. గోపాలపట్నం రిజిస్ట్రార్ కార్యాలయంకు వస్తే దొరికిపోతానన్న ఉద్దేశ్యంతో ఇలా చేస్తుండడం గమనార్హం.

### పలువురు రియల్టర్ల నిర్వాకం:

పోలీసులకు అంతు చిక్కని ఓ రియల్ వ్యాపారి సమాచారం స్థానికంగా వున్న పలువురు రియల్టర్ల వద్ద వుండడం విశేషం. వ్యాపారి ఎక్కడ వున్నదీ, ఏ ఫోను నంబరు వాడుతున్నది వారికి స్పష్టంగా తెలుసునన్నది బహిరంగ రహస్యం. లావాదేవీలు జరపడానికి వారు వ్యాపారితో టచ్‌లో వున్నట్టు వినికిడి. విమాన ఛార్జీలను చెల్లిస్తూ రహస్యంగా వ్యాపారిని రప్పిస్తూ ఇతరుల స్థలాలను దొడ్డిదారిన రిజిస్ట్రేషన్లు చేసుకుంటూ రియల్ దందాకు పాల్పడుతున్నట్టు సమాచారం. ఇలా కోట్లాది రూపాయల విలువ చేసే ప్లాట్ల అన్యాక్రాంతమయినట్టు తెలుస్తుంది.

### అనకాపల్లి, రాజమండ్రిలలో రిజిస్ట్రేషన్లు:

గోపాలపట్నం, మధురవాడ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలోని స్థలాలను అనకాపల్లి, రాజమండ్రి రిజిస్ట్రార్ కార్యాలయాలలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలను జరిపించినట్టు సమాచారం. దీనిని బట్టి ఆయా రిజిస్ట్రార్ శాఖలలో ఎనీవేర్ పేరిట జరిపిన కార్యకలాపాలపై పోలీసులు దృష్టి సారిస్తే వ్యాపారి వద్ద నుంచి ఇటీవల దొడ్డిదారిన రిజిస్ట్రేషన్లు చేయించుకున్న వారి వివరాలు బయటపడతాయి. వారిని విచారిస్తే వ్యాపారి ఆచూకీ ఇట్టే లభ్యమయిపోతుంది. దీనిపై పోలీసులు దృష్టి సారించి వ్యాపారిని అదుపులోకి తీసుకుంటే మరికొంత మంది అమాయకపు ప్లాటు యజమానులు కష్టాలలో పడకుండా వుండేందుకు అవకాశముంటుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## ఏపీ విభజన చట్టం హామీలపై సానుకూల స్పందన

### ట్విట్టర్ వేదికగా ఎంపీ విజయసాయిరెడ్డి

ప్రభాతవార్త, విశాఖపట్నం



ఏపీ విభజన చట్టంలోని హామీల అమలుపై ప్రధాని నియమించిన కమిటీ సమావేశంలో గురువారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి సోమనాథన్ నేతృత్వంలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరై మొత్తం 11 అంశాలపై చర్చించినట్టు రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. చర్చించిన అంశాలకు సంబంధించిన కేంద్ర అధికారులంతాసానుకూలంగా స్పందించారని తెలిపారు.

### కోర్టు ప్రొసీడింగ్స్ లైవ్ టెలికాస్ట్

కోర్టు ప్రొసీడింగ్స్ లైవ్ టెలికాస్ట్ చేయాలన్న సుప్రీంకోర్టు నిర్ణయం ఆహ్వానించదగ్గదని, ఈ నిర్ణయం ద్వారా కోర్టుల పనితీరుపై పారదర్శకత మరింతగా పెరుగుతుందని అన్నారు. యువ న్యాయవాదులు వృత్తి నైపుణ్యం సంపాదించుకోగలుగుతారని అన్నారు.

### కాంగ్రెస్ పార్టీకి పార్టీ నేతలతోనూ సంబంధాలు కట్..

కాంగ్రెస్ పార్టీని వీడడంతో ఆ పార్టీ సీనియర్ నేత గులాం నబీ అజాద్‌కి నెహ్రూ వంశ సామ్రాజ్యం నుంచి విముక్తి లభించిందని విజయసాయిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో లీడర్లకు బదులుగా సెక్యూరిటీ గార్డులు, పీఏలు నిర్ణయాలు తీసుకుంటే ఇటువంటి సంఘటనలే ఎదురవుతాయని ఆజాద్ తన లేఖలో ప్రస్తావించిన అంశానిన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలో సంబంధాలు సంగతి, అటుంచితే, ఆ పార్టీ నేతలు, కార్యకర్తలతోనూ సంబంధాలు తెగిపోయాయని అన్నారు.

### మంకీపాక్స్‌పై అప్రమత్తంగా ఉండాలి...

ప్రపంచ వ్యాప్తంగా మంకీ పాక్స్ వ్యాధి తీవ్రత తగ్గిందన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక కొంతమేర ఉపశమనం కలిగించినప్పటికీ ప్రజలు, ప్రభుత్వాలు ఈవ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, అన్ని జాగ్రత్తలు పాటించాలని అన్నారు. డబ్ల్యు హెచ్ ఓ నివేదిక ప్రకారం కొత్తగా నమోదైన మంకీ పాక్స్ కేసుల్లో 21శాతం తగ్గుదల కనిపించిందని అన్నారు.

### చైనా - తైవాన్ యుద్ధం జరిగితే భారత ఆర్థిక వ్యవస్థకు దెబ్బ..

తైవాన్ చైనా దేశాల మధ్య యుద్ధ వాతావరణ ఛాయలు కనిపిస్తున్నాయని, ఒక వేళ యుద్ధం జరిగితే ఆ ప్రభావం భారతదేశ ఆర్థిక వ్యవస్థపై పడుతుందని అన్నారు. 20.6శాతం ఎలక్ట్రానిక్స్ వస్తువులు, 13.4శాతం యంత్రాలు చైనా నుంచే మన దేశానికి దిగుమతి అవుతున్నట్టు తెలిపారు. యుద్ధప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడకుండా కేంద్ర ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# పేదరికం విద్యకు ఆటంకం కారాదు



7వపేజీ తరువాయి

దిశగా ఆలోచించి మైక్రోసాఫ్ట్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందన్నారు. దేశ చరిత్రలోనే గర్వించదగ్గరోజు అని, సుమారు 36 వేల మంది విద్యార్థులకు మైక్రో సాఫ్ట్ సర్టిఫికేట్లను అందజేస్తున్న గొప్పదినమన్నారు. మైక్రోస్టాఫ్ట్‌లో క్వాలిఫై అయిన విద్యార్థిని విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఈ ఏడాది నవంబర్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న మిగిలిన వారికి కూడా మైక్రోసాఫ్ట్ సర్టిఫికెట్లు అందనున్నాయన్నారు. మైక్రోసాఫ్ట్‌లో శిక్షణ పూర్తిచేఉకున్న వారు పోటీ పరీక్షల్లో పాల్గొని మంచి ఉద్యోగాలు సంపాదించగలరని తెలిపారు. కేవలం పది నెలలు శిక్షణ పూర్తి చేసుకొని మైక్రోసాఫ్ట్ సర్టిఫికెట్లను పొందడం గర్వనీయమన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు చదువుకోవాలని, చదువుతోనే పేదరికం నుంచి బయటపడగలరని అభిప్రాయం వ్యక్తంచేశారు. 18 నుంచి 23 సంవత్సరాల మధ్యలో ఎంతమంది పిల్లలు పాఠశాల, కళాశాల స్థాయికి వెళ్తున్నారన్నది, ఇతర దేశాలతో పోలిస్తే మనదేశంలో 26శాతం ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే ఇలా జరుగుతుందని ఆయన చెప్పారు. ఇంగ్లీషు మీడియం లేకపోతే భవిష్యత్ లేదనే దృష్టితోనే, ప్రాథమిక స్థాయి నుంచి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ సర్టిఫికేట్ ద్వారా 36 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని ఆయన ఆనందం వ్యక్తంచేశారు. కార్యక్రమానికి ముందుగా ఏయూ వీసీ పీవీజీడీ ప్రసాద్‌రెడ్డి ప్రసంగిస్తూ దేశ చరిత్రలోనే ఇంతమందికి రాష్ట్ర ప్రభుత్వం మైక్రోసాఫ్ట్ సర్టిఫికెట్లను ప్రధానం చేయడం ఇదే ప్రథమం అన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్ర విద్యార్థులు ప్రావీణ్యత సాధించి, ఉపాధి పొందాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని తెలిపారు. మైక్రోసాఫ్ట్ సంస్థతో మాట్లాడి రాష్ట్రంలోని ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇప్పించడంలో ముఖ్యమంత్రి కృషి మరువలేనిదని కొనియాడారు.

### ఉద్యోగాల దిశగా.. పాఠ్య ప్రణాళిక

ఏపీలో పాఠ్య ప్రణాళికలో సమూల మార్పులు తీసుకువచ్చినట్టు సీఎం జగన్మోహన్‌రెడ్డి వివరించారు. ఉద్యోగాల సాధనే ధ్యేయంగా, నైపుణ్యాలను పెంచేదిగా పాఠ్యప్రణాళికను తీర్చిదిద్దామన్నారు. సర్టిఫైడ్ కోర్సులను అందిస్తున్నట్టు వివరించారు. రాష్ట్రంలోనూ, దేశంలోనూ కూడా పెద్ద సమస్య వుందని, మనకు డిగ్రీలు వుంటున్నాయి కానీ వాటి మీద ఉద్యోగాలు వస్తున్నాయా? లేదా? అన్న విషయాన్ని మనం ప్రశ్నించుకోవాలన్నారు. ఉద్యోగాల కల్పన దిశగా చదువులుండాలని ఆయన వివరించారు.

### కరికులంలో రూపురేఖలు మార్పు..

కరికులంలో రూపురేఖలు మార్చే గొప్ప కార్యక్రమం జరుగుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మొట్టమొదటి సారిగా చదువుకున్న డిగ్రీకి జాబ్ ఓరియంటెడ్‌గా అడుగులు వేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. పిల్లల చదువులతో పాటు స్కిల్స్‌కు సంబంధించిన అవసరాలను గుర్తించి వారి స్కిల్స్‌ను డెవలప్ చేసే విధంగా అడుగులు పడుతున్నాయన్నారు. ఆన్‌లైన్ వర్టికల్స్ డెవలప్‌చేయడం, ఆన్‌లైన్ స్కిల్స్ ద్వారా స్కిల్స్ సర్టిఫికేషన్స్‌ను కూడా క్రెడిట్ ట్రాన్స్‌ఫర్స్‌లో భాగంగా పెట్టడం, ప్రతీ స్టూడెంట్‌కు ఇంటర్న్‌షిప్ తప్పనిసరిగా తీసుకురావడం, కరికులం కూడా జాబ్ ఓరియంటెడ్‌గా తీర్చిదిద్దడం, ఇవన్నీ ఎందుకు చేస్తున్నామో ఆలోచన చేయాలని కోరుతున్నాని సీఎం జగన్ పేర్కొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చేతులమీదుగా మైక్రోసాఫ్ట్ శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్య క్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ఐటీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడుదల రజని, మేయర్ హరి వెంకటకుమారి, జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్‌కుమార్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కరణం ధర్మశ్రీ, అదీప్‌రాజ్, మైక్రోసాఫ్ట్ సంస్థ ప్రతినిధి నవదీప్ సింగ్ పాల్, లింక్డ్ ఇన్ ఇండియా ప్రతినిధి సాబా కరీం, నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు, వీఎంఆర్‌డిఏ ఛైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రీన్‌టెక్ సీఎస్ఆర్ అవార్డులు 2022ను గెలుచుకున్న గంగవరం పోర్టు

7వపేజీ తరువాయి

నిబద్ధతకు నిదర్శనంగా ఈ అవార్డు ఉంటుంది. కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి పరంగా, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ పోర్టు మేనేజ్‌మెంట్ ఓ కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ లైబ్రరీని జెడ్‌పీహెచ్ఎస్ గంగవరం వద్ద ఏర్పాటుచేయడం ద్వారా విద్యార్థుల నైపుణ్యం గణనీయంగా వృద్ధి చేయడంతో పాటుగా డిజిటల్ క్లాస్‌రూమ్స్ వినియోగాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ పోర్టు పరిశుభ్రతను నిర్వహించడంతో పాటు తమ దగ్గరలోని పలు పాఠశాలల్లో పౌష్టికామారం పథకాలకు మద్దతునందిస్తుంది. గ్రామాల్లో నిత్యావసర సదుపాయాలను జీపీఎల్ అభివృద్ధి చేసింది. వీటిలో కమ్యూనిటీ సెంటర్లు రెండు అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు నీటి సదుపాయాలను సృష్టించడం వంటివి ఉన్నాయి. ఈ పోర్ట్ మేనేజ్‌మెంట్ ఇప్పుడు యువతను జాతీయ స్థాయిలో ఆడేందుకు సైతం ప్రొత్సహిస్తుంది. అలాగే వారికి ఉపాధి అవకాశాలను సైతం అందిస్తుంది. గంగవరం గ్రామంతో పాటుగా చుట్టుపక్కల గ్రామాలలో కూడా నీటి సదుపాయాలను పోర్టు అందిస్తుంది.

పర్యావరణ, నిర్వహణ, వృత్తి పరమైన ఆరోగ్యం భద్రత, సీఎస్ఆర్, హెచ్ఆర్ రంగాలలో అత్యుత్తమ ప్రక్రియలను గుర్తించి ప్రోత్సహించడంతో పాటుగా ఈ కారణాలకు పూర్తిగా అంకితమైన భారతదేశంలోని సు ప్రసిద్ధ సంస్థ గ్రీన్‌టెక ఫౌండేషన్ ప్రతి సంవత్సరం సీఎస్ఆర్ అవార్డు వేడుకలను కమ్యూనిటీల అభివృద్ధికి తోడ్పాటునందించే కార్పొరేషన్స్, ఇనిస్టిట్యూట్లను గుర్తించేందుకు నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా గంగవరం పోర్టు మేనేజ్‌మెంట్ మాట్లాడుతూ ఈ ఆవార్డు అందుకోవడం పట్ల మేము చాలా సంతోషంగా ఉన్నాము. మా సీఎస్ఆర్ కార్యక్రమాలను సుదీర్ఘకాలం కమ్యూనిటీకి ప్రయోజనం కలిగించే రీతిలో తీర్చిదిద్దాము, ఇవి స్థిరమైన అభివృద్ధికి తోడ్పడే రీతిలో ఉంటాయి. సమాజ సంక్షేమ, అభివృధ్ధి మాకు అత్యంత ప్రాధాన్యతాంశాలలో ఒకటి మేయు స్థిరంగా ఆ దిశగా కార్యక్రలాపాలను నిర్వహిస్తున్నాము. ఈ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను అమలుచేయడంలో అత్యంత కీలకంగా వ్యవహరించడంతో పాటుగా భవిష్యత్‌ను మార్చడంలో కీలకంగా వ్యవహరిస్తోన్న మా మొత్తం బృందానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.

## వాలంటీర్ల పోస్టుల భర్తీకి చర్యలు

భీమునిపట్నం, ఆగష్టు 26, ప్రభాతవార్త

మండలంలోని మూలకుద్దు, అమనాం గ్రామ సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న ఒక్కో గ్రామ వాలంటీర్ పోస్టుకు 27లోగా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకావాలని ఎండీఓ, పి.వెంకటరమణ శుక్రవారం తెలిపారు. 2022 ఆగస్టు 1 నాటికి 18 ఏళ్లపై బడి, 35 ఏళ్ల లోపు ఉన్న వారు, పదోతరగతి పైబడి విద్యార్హత కలిగిన వారు వాలంటీర్ పోస్టుకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. 28న దరఖాస్తుల పరిశీలన, 29న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 30న ఎంపిక, సెప్టెంబర్ 1న నియామకపు ఉత్తర్వులు ఇస్తామన్నారు.

## బీచ్‌లో స్వచ్ఛ భారత్

భీమునిపట్నం, ఆగస్టు 26 ప్రభాతవార్త

స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా శుక్రవారం ఉదయం జీవిఎంసి నిర్వహించిన విశాఖ నుండి భీమిలి వరకు ఉన్న బీచ్‌లో 28 కిలోమీటర్ల పొడవున 40 ప్రాంతాలను గుర్తించి 25000 మందితో సముద్ర తీరంను పరిశుభ్రంగా చేయుటకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశాఖ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, టీడీపీ జీవిఎంసి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, జీవీఎంసీ 2వ వార్డు కార్పొరేటర్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, తెలుగు దేశం పార్టీ కార్పొరేటర్లు తెలుగు దేశం నాయకులు జాలారిపేట వద్ద బీచ్‌ను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర పౌరులందరూ బాధ్యతగా భావించాలని, బీచ్‌లో ఎటువంటి ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తను వేయకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవిఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు, గంధం శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, నొల్లి నూకరత్న, గొలగాని మంగ వేణి,బొండా జగన్, రౌతు శ్రీనివాస్, బల్ల శ్రీనివాసరావు, పిల్ల మంగమ్మ, శరగడం రాజశేఖర్, ముక్కా శ్రావణి, గొలగాని వీరారావు, గోడె విజయలక్ష్మి, సీనియర్ నాయకులు మొల్లి లక్ష్మణరావు, పిల్ల వెంకట్రావు, గోడె నరసింహాచారి, తెలుగు దేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశానికే వన్నెతెచ్చిన ఆదర్శమూర్తి మథర్ థెరీసా

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, ఆగస్టు 26 ప్రభాతవార్త



సేవా కార్యక్రమంలో తనకంటూ ప్రత్యేకమైన ఒడవడికను అవలంభించి విశిష్ట సేవలందించిన గొప్ప ఆదర్శమూర్తి మథర్ థెరీసా అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. మథర్ థెరిసా జయంతి సందర్భంగా భీమిలి జోన్ 3వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. భీమిలి బీచ్‌లో ఉన్న మథర్ తెరీసా విగ్రహానికి 3వ డివిజన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గంటా నూకరాజు, గొలగాని నరేం ద్ర కుమార్ సంయుక్తంగా పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధాన కార్యదర్శి గొల గాని నరేంద్రకుమార్ మాట్లాడుతూ మథర్ తెరీసా తన జీవితాన్ని అంతటిని మానవసేవకే అం కితం చేసిన గొప్ప త్యాగమూర్తి అని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగ రాజు, పెంటపల్లి యోగీశ్వరరావు, మారోజు సంజీవకుమార్, కె.ఎస్.ఆర్. కృష్ణారావు, కాసరపు ఎల్లజీ, వాడమొదలు సత్యారావు, గండిబోయిన పోలిరాజు, యానాపు శ్రీను, కొక్కిరి అప్పన్న, సంకురుబుక్త జోగారావు, కంచెర్ల కామేష్, వియ్యపు పోతురాజు, పిల్లా తాతారావు, వాడమొదలు రాంబాబు, వాసుపల్లి వంశీ, జంగం లక్ష్మణరావు దాసరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌బోర్డుపై ప్రయాణం... ప్రాణానికే ప్రమాదం

యలమంచిలి, ఆగస్టు 26 ప్రభాతవార్త



యలమంచిలి నుండి పాయకరావుపేట వెళ్ళు బస్సులు సాయంత్రం కాలేజీ విద్యార్థులు చాలా రద్దీగా ఉంటున్నాయి. సాయంత్రం వేళ పాయకరావుపేట వెళ్లే బస్సులు కొన్ని మాత్రమే ఉండడంతో విద్యార్థులు ఫుట్‌బోర్డుపై వేల్లాడి వెళ్ళవలసిన పరిస్థితి నెలకొంది. ఇలా ప్రయాణం చేస్తే విద్యార్థులు ప్రమాదాల గురయ్యే పరిస్థితి నెలకొంది. అటు ఆర్టీసీ సిబ్బంది గాని ఇటు స్థానిక నేతలు, అధికారులు ఎవ్వరూ పట్టించుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి విద్యార్థుల కోసం సాయంత్రం వేళ అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు.

## గ్రామ సచివాలయ వ్యవస్థతో మెరుగైన పాలన : ఎమ్మెల్యే

పాడేరు, ఆగస్టు26, ప్రభాతవార్త



గ్రామ సచివాలయ వ్యవస్థ రావడంతో ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని దానికి ఓ శాసన సభ్యురాలుగా ఎంతో గర్వపడుతున్నట్టు పాడేరు ఎం.కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పాడేరు మండలం మినుములూరు గ్రామ సచివాలయాన్ని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వం స్థాపించిన దగ్గర నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మకమైన పాలనకు తెర తీశారని ఆమె పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.తమర్భ నరసింగరావు గల్, మినుములూరు సర్పంచ్ చిట్టెమ్మ, ఎంపీటీసీ సత్యనారాయణ పాత్రుడు, ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, ఎంపిడిఓ సాయి నవీన్. ఎంపీపీ రత్నకుమారి, వైస్ ఎంపీపీ కనకాలమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గాయిత్రీ, అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చెత్త సందపకేంద్రాల పరిశీలన

నక్కపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త



మండలంలోని గొడిచెర్ల సచివాలయం పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చెత్త సంపద కేంద్రాన్ని ఇవో ఆర్టీ వెంకటనారాయణ శుక్రవారం పరిశీలించారు. ఈ కేంద్ర నిర్వహణ విషయమై పంచాయితీ సర్పంచ్ అల్లు పార్వతితో కలిసి చర్చించారు. అనంతరం గ్రామంలో తడి, పొడి చెత్త వేరు చేసే విషయమై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ తడి పొడి చెత్త సేకరించి సంపద కేంద్రంలోని ఎరువులు తయారీపై మాట్లాడారు. ఇవో ఆర్టీ వెంకటనారాయణ పలు రికార్డులను పరిశీలించి కార్యదర్శి సాయిలక్ష్మిని అభినందించారు. సర్పంచ్ భర్త అల్లు రమణ ఉన్నారు.

## నష్టపరిహారానికై జెసీని కలిసిన రైతులు

విశాఖపట్నం, ఆగస్టు 25 ప్రభాతవార్త



ఏపిఐఐసి వారు సేకరించిన భూసేకరణలో భాగంగా మండలంలోని అమలాపురం శివారు మూలపర్ర గ్రామంలో గ్రామ కంఠంలో ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు నష్ట పరిహారం మంజూరు చేయాలని కోరుతూ అనకాపల్లి జిల్లా జెసి కల్పనా కుమారిని ఆ గ్రామ రైతులు శుక్రవారం కలిశారు. మాజీ సర్పంచ్ భర్త సూరకాసుల గోవిందు, జిల్లా వ్యవసాయ మండల చైర్మన్ చిక్కాల రామారావు ఆధ్వర్యంలో ఆ గ్రామ నిర్వాసితులను కలిశారు. ఏపిఐఐసి భూసేకరణ చేసిన సందర్భంలో భూములిచ్చిన రైతులకు పరిహారం వేసి యున్నారని, కాని వేంపాడు రెవెన్యూ, అమలాపురం పంచాయితీ మూలపర్ర గ్రామానికి సంబంధిన జిరాయితీ సర్వే నెంబరుకు, ప్రభుత్వ సర్వే నెంబర్లకు సంబంధించి పరిహారం మంజూరు చేశారని జేసికి వివరించారు. ఈ గ్రామంలో ఉన్న గ్రామ కంఠంలో ఇల్లు కట్టుకున్న వారికి పరిహారం మంజూరు చేయలేదని రైతులు జేసీకి మొరపెట్టుకున్నారు. తక్షణమే పరిహారం ఇవ్వాలని, ఆర్ఆర్ ప్యాకేజీ, ఆర్ కార్డు మంజూరు చేయాలని ఇల్లు కోల్పోయిన పేదవారికి ఇల్లు కట్టించి ఇవ్వాలని జేసీని కోరారు. వీరితోపాటు రైతు నాయకులు కళ్లేపల్లి జంబోరాజు, ఎం.నానాజీ, వి.కృష్ణ, చంటమ్మలు ఉన్నారు.

## శభాష్ అనిపించుకున్న ఆ గ్రామ యువకులు

నక్కపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త



ఒక మంచి కార్యక్రమం చేయాలంటే ఒకరితో మొదలౌతుంది. కానీ ఈ గ్రామంలో ఉన్న యువకులు ఆ గ్రామం బాగుండాలి.. ప్రజలు బాగుండాలని భావించి ముందడుగు వేస్తూ పలు సేవా కార్యక్రమాలకు సిద్ధమౌతు శభాష్ అనిపించుకుంటున్నారు. మండలంలోని రాజయ్యపేట గ్రామంలో నేలబావిలో చెత్త చెదారంతో పాడైయిపోయిందని ఆ బావిలో నీటిని ఉపయోగిస్తుండటం వల్ల అనారోగాలకు గురవుతున్నారని, ఎవ్వరూ పట్టించుకోలేదని భావించిన యువకులు ఆ బావిని శుభ్రం చేసేందుకు నడుంబిగించారు. మదర్ థెరిసా జయంతి సందర్భంగా ఆమె సేవలకు స్పూర్తిగా బాల వినాయక యూత్, జనసేన యూత్ సభ్యులు పిక్కి శివ, స్వామి, ఎరుపల్లి మహేష్, చొక్కావంశీ, బొంది కృష్ణంరాజు, కొమ్మాజి నగేష్, సందీప్, గొడ్డు సింహాద్రి, ఎరిపల్లి బలరాం, రంగాల తాతాజీ, ప్రకాష్, పిక్కికోటి, చీడపల్లి కోటి జియేంద్ర, సింహాద్రితో కలిసి 12 గం.లు సమయం తీసుకుని బావిని శుభ్రం చేశారు. దీని వల్ల 100 కుటుంబాలకు ఈ బావి ఉపయోగపడుతుంది. మన పని మనం కలిసి చేసుకుంటే ఎవరికోసం చూడనవసరం లేదని ఈ యువకులు నిరేపించారు.

27-8Pg7exHMNWJQE:Layout 1 8/27/22 12:20 AM Page 1



# పేదరికం విద్యకు ఆటంకం కారాదు

# విద్యలో విప్లవాత్మక మార్పులు

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త** పేదరికం విద్య అడ్డు కాకూడదనే సదుద్దేశంతో అమ్మఒడి, విద్యాదీవేన, విద్యావసతి తదితర సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నగరానికి విచ్చేసిన ఆయన సిరిపురం సమీపంలో వున్న ఏయూ కాన్వికేషన్ హాల్లో జరిగిన మైక్రో సాఫ్ట్ అప్ స్కిల్లింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, చదువుకున్న డిగ్రీకి జాబు ఓరియెంటెడ్ కోర్సులతో ముడిపడి వుంటే తప్పకుండా ఉపాధి అవకాశాలు వస్తాయని, ఆ దిశగా ఆలోచించి మైక్రోసాఫ్ట్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదురు ్చకుందన్నారు. దేశ చరిత్రలోనే గర్వించదగ్గరోజు అని, సుమారు 36 వేల మంది విద్యార్థులకు మైక్రో సాఫ్ట్ సర్టిఫికేట్లను అందజేస్తున్న గొప్పదినమన్నారు. మైక్రోస్టాఫ్ట్‌లో క్వాలిఫై అయిన విద్యార్థిని విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఈ ఏడాది నవంబర్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న మిగిలిన వారికి కూడా మైక్రోసాఫ్ట్ సర్టిఫికెట్లు అందనున్నాయన్నారు. మైక్రోసాఫ్ట్‌లో శిక్షణ పూర్తిచేఉకున్న వారు పోటీ పరీక్షల్లో పాల్గొని మంచి ఉద్యోగాలు సంపాదించగలరని తెలిపారు. కేవలం పది నెలలు శిక్షణ పూర్తి చేసుకొని మైక్రోసాఫ్ట్ సర్టిఫికెట్లను పొందడం గర్వనీయమన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు చదువుకోవాలని, చదువుతోనే పేదరికం నుంచి బయటపడగలరని అభిప్రాయం వ్యక్తంచేశారు. 18 నుంచి 23 సంవత్సరాల మధ్యలో ఎంతమంది పిల్లలు పాఠశాల, కళాశాల స్థాయికి వెళ్తున్నారన్నది, ఇతర దేశాలతో పోలిస్తే మనదేశంలో 26శాతం ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే ఇలా జరుగుతుందని ఆయన చెప్పారు. ఇంగ్లీషు మీడియం లేకపోతే భవిష్యత్ లేదనే దృష్టితోనే, ప్రాథమిక స్థాయి నుంచి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ సర్టిఫికేట్ ద్వారా 36 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని ఆయన ఆనందం వ్యక్తంచేశారు. కార్యక్రమానికి ముందుగా ఏయూ వీసీ పీవీజీడీ ప్రసాద్‌రెడ్డి ప్రసంగిస్తూ దేశ చరిత్రలోనే ఇంతమందికి రాష్ట్ర ప్రభుత్వం మైక్రోసాఫ్ట్ సర్టిఫికెట్లను ప్రధానం చేయడం ఇదే ప్రథమం అన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్ర విద్యార్థులు ప్రావీణ్యత సాధించి, ఉపాధి పొందాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని తెలిపారు. మైక్రోసాఫ్ట్ సంస్థతో మాట్లాడి రాష్ట్రంలోని ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇప్పించడంలో ముఖ్యమంత్రి కృషి మరువలేనిదని కొనియాడారు.

**ఉద్యోగాల దిశగా.. పాఠ్య ప్రణాళిక**

ఏపీలో పాఠ్య ప్రణాళికలో సమూల మార్పులు తీసుకువచ్చినట్టు సీఎం జగన్మోహన్‌రెడ్డి వివరించారు. ఉదో ్యగాల సాధనే ధ్యేయంగా, నైపుణ్యాలను పెంచేదిగా పాఠ్యప్రణాళికను తీర్చిదిద్దామన్నారు. సర్టిఫైడ్ కోర్సులను అందిస్తున్నట్టు వివరించారు. రాష్ట్రంలోనూ, దేశంలోనూ కూడా పెద్ద సమస్య వుందని, మనకు డిగ్రీలు వుంటున్నాయి కానీ వాటి మీద ఉద్యోగాలు వస్తున్నాయా? లేదా? అన్న విషయాన్ని మనం ప్రశ్నించుకోవాలన్నారు. ఉద్యోగాల కల్పన దిశగా చదువులుండాలని ఆయన వివరించారు.

**కరికుళంలో రూపురేఖలు మార్పు..**

కరికుళంలో రూపురేఖలు మార్చే గొప్ప కార్యక్రమం జరగుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మొట్టమొదటి సారిగా చదువుకున్న డిగ్రీకి జాబ్ ఓరియంటెడ్‌గా అడుగులు వేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. పిల్లల చదువులతో పాటు స్కిల్స్‌కు సంబంధించిన అవసరాలను గుర్తించి వారి స్కిల్స్‌ను డెవలప్ చేసే విధంగా అడుగులు పడుతున్నాయన్నారు. ఆన్‌లైన్ వర్టికల్స్ డెవలప్‌చేయడం, ఆన్‌లైన్ స్కిల్స్ ద్వారా స్కిల్స్ సర్టిఫికేషన్స్‌ను కూడా క్రెడిట్ ట్రాన్స్‌ఫర్స్‌లో భాగంగా పెట్టడం, ప్రతీ స్టూడెంట్‌కు ఇంటర్న్‌షిప్ తప్పనిసరిగా తీసుకురావడం, కరికుళం కూడా జాబ్ ఓరియంటెడ్‌గా తీర్చిదిద్దడం, ఇవన్నీ ఎందుకు చేస్తున్నామో ఆలోచన చేయాలని కోరుతున్నాని సీఎం జగన్ పేర్కొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చేతులమీదుగా మైక్రోసాఫ్ట్ శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

ఈ కార్య క్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ఐటీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడుదల రజని, మేయర్ హరి వెంకటకుమారి, జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్‌కుమార్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కరణం ధర్మశ్రీ, అదీప్‌రాజ్, మైక్రోసాఫ్ట్ సంస్థ ప్రతినిధి నవదీప్ సింగ్ పాల్, లింక్డ్ ఇన్ ఇండియా ప్రతినిధి సాబా కరీం, నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు, వీఎంఆర్‌డిఎ ఛైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



నిర్మాణంలో ఉన్న పోలవరం ప్రాజెక్ట్

# 1న సిడబ్ల్యుసితో రాష్ట్ర జలవనరుల శాఖ భేటీ

## పోలవరం ప్రాజెక్టుకు రూ.10 వేల కోట్ల అడ్‌హాక్ నిధుల వ్యవహారం

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టును సత్వరం పూర్తి చేసే ందుకు రూ.10వేల కోట్లు అడ్‌హాక్‌గా ఇవ్వాలన్న ప్రతిపాదనపై చర్చించేందుకు సెప్టెంబర్1న రాష్ట్ర జలవనరులశాఖ అధికారులు, కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) అధికారులు సమావేశం కానున్నారు. ఈ సమావేశం వర్చువల్ విధానంలో జరుగుతుందని అధికారుల సమాచారం. ఈ సమావేశంలో చర్ ్చించిన అంశాల ఆధారంగా పోలవరానికి నిధుల విడుదలపై కేంద్ర జల్‌శక్తి శాఖకు సీడబ్ల్యూసీ నివేదికను అందిస్తుంది. ఈ నివేదికను కేబినేట్ ఆమోదం కోసం జల్‌శక్తి శాఖ పంపుతుంది. కేంద్రమంత్రి వర్గం ఆమోదం తెలిపిన తరువాత కేంద్ర ఆర్థికశాఖ నిధుల విడుదలకు అనుమతినిస్తోంది. ప్రధాని నరేంద్రమోడీని ఇటీవల ఢిల్లీలో కలుసుకున్న ఏపీ సీఎం జగన్ పోలవరం ప్రాజెక్ట్‌ను శరవేగంగా పూర్తి చేయడానికి కేంద్ర సహాయ, సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో 2017-18 ధరల ప్రకారం సవరించిన అంచనాల మేరకు నిధులు ఇవ్వాలని సీఎం జగన్ కోరారు. కేంద్ర జలసంఘం సాంకేతిక సలహా కమిటీ(టీఏసీ) నిర్ధారించినట్లు ప్రాజెక్ట్ నిరా ్మణ వ్యయం రూ.55.656.87కోట్లు వ్యయాన్ని ఆమోదించాలని సీఎం జగన్ ప్రధాని మోడీని అభ్యర్థించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి వ్యయం వ్యయం చేసిన రూ.2,863కోట్లును రీఎంబరు ్స మెంటు చేయాలని విజ్ఞప్తి చేసారు. ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయడానికి రూ.10వేల కోట్లును అడ్‌హాక్‌గా ఇవ్వాలని కోరారు. సహాయ, పునరావాస(ఆర్‌అండ్‌ఆర్) ప్యాకేజీ కింద నిర్వాసితులకు చెల్లించాల్సిన పరిహారాన్ని ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ) రూపంలో చెల్లించాలన్నారు.

ప్రధానితో సీఎం జగన్ సమావేశమై రాష్ట్ర సమస్యలపై విజ్ఞాపన పత్రం అందించిన నేపథ్యంలో ఇప్పటికే ఏపీ ఆర్థిక అంశాల పరిష్కారంపై ప్రధాని నరేంద్రమోడీ ప్రత్యేక ఆదేశాలు జారీ చేసారు. ఈ క్రమంలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి సోమనాద్ నేతృత్వంలో ప్రధాని ఏర్పాటు చేసిన కమిటీ రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గ ్గన రాజేంద్రనాథ్, వైకాంగ్రెస్‌పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు విజయసాయిరెడ్డితో సమావేశమయ్యారు.

ఈ సమావేశంలో పోలవరంతో నిధుల విడుదల సహా, భోగాపురం విమానాశ్రయానికి అనుమతి. విభజన హామీల అమలుపై కేంద్రం సానుకూలతను వ ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టును సత్వరం పూర్తి చేసే ందుకు రూ.10వేల కోట్లు అడ్‌హాక్‌గా ఇవ్వాలన్న ప్రతిపాదనపై చర్చించేందుకు సెప్టెంబర్1న రాష్ట్ర జలవనరులశాఖ అధికారులు, కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) అధికారులు సమావేశం కానున్నారు.

# వ్యయాలను అదుపు చేసుకుంటూ ఆలయం చేరిన వెండి!



**శ్రీకాళహస్తి,ఆగస్టు 26 ప్రభాతవార్త:** శివయ్య వెండిని ఆలయానికి చేర్చటానికి అధికారులు రూపొందించిన అన్ని వ్యయాలను పొదుపు చేసుకుంటూ ఆలయదర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వెయ్యి కిలోల వెండిని భద్రంగా ఆలయంలోని స్ట్రాంగ్ రూంకు చేర్చారు. గురువారం రాత్రి వెండి ఆలయానికి చేరింది. దేవస్థానంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి వెండి కొరత లేకుండా ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ వికె సాగర్‌బాబులు నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఆలయంలో 1994 నుంచి పూజలు జరుపుకున్న భక్తులు నాగపడగల రూపంలో సమర్పించిన వెండినికరగించి సుమారు 16టన్నుల వెండిని విక్రయించటంలో ఇఓ భ్రమరాంబ కీలకంగా వ్యవహారించారు. ప్రస్తుతం రాబోవు రోజుల్లో వెండి కొరత లేకుండా ఇఓ వికెసాగర్‌బాబు చర్యలు తీసుకున్నారు. ఇద్దరు దేవాదాయశాఖ ఉద్యోగులే. ఈ నెల 24న హైదరాబాదులోని ప్రభుత్వ మింట్‌లో రూ.6.30కోట్లకు వెండిని కొనుగోలు చేసారు. దీనిని ఆలయానికి రప్పించుటకు అధికారులు రక రరాల మార్గాలను ప్రతిపాదనలను ప్రతిపాదించారు. ముఖ్యంగా కొనుగోలు చేసిన వెండిని విమానంలో చేర్చటానికి ఒక్కొక్క కడ్డీ 30కిలోల చొప్పున ప్యాకింగ్ చేయటానికి సూచించారు. ఇందుకు విమానం చార్జిలు రూ.17వేలు అని సూచించారు. దీనికి ఇన్సురెన్సుగా బిల్ సొమ్ముల మీద 1 శాతం అంటే రూ.6.3లక్షలు చెల్లించాలని సూచించారు. మరో అంశం సెక్యూరిటికి రూ.3.5లక్షలు అని పొందుపరచారు. అంటే మరో రూ.20లక్షలుగా పొందుపరచారు. అయితే వీటిని గమనించిన ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శివయ్య సొమ్ము అంత ఖర్చుపెట్టడం ఇష్టం లేదని తాము వెళ్ళిన నాలుగు వాహనాల్లో నాలుగు 250కిలోల వెండిని తరలించారు. శివయ్యకు సుమారు రూ.20లక్షలు ఆదా చేసారు. వెండితో కూడా ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్‌బాబు, డిప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి అకౌంటెంట్ యుగంధర్, బాలాజిలు ఉన్నారు.

# ఉచితంగా లక్ష మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

- గణేశ నవరాత్రులను పర్యావరణహితంగా జరుపుకోవాలి
- పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** పర్యావరణ సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వా ములు కావాలని హెచ్ఎండిఎ కమిషనర్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అన్నారు. ఈనెల 31న వినాయకచవితి పండుగను పురస్కరించుకుని శుక్రవారం ఎంఎయుడి కార్యాలయంలో పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను ఆయన పంపిణీ చేశారు. సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ బి.రాజమౌళి, అదనపు సంచాలకులు నాగయ్య కాంబ్లే, సంయుక్త సంచాలకులు డిఎస్ జగన్, డి శ్రీనివాస్, ఉప సంచాలకులు వెంకటేశ్వర్లు, సహాయ సంచాలకులు ఎం.యామని, హెచ్ఎండిఎ ఎస్ఈ పరంజ్యోతి, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీనివాసరావు, రాధ, హెచ్ఎండిఎ, పురపాలక శాఖ సిబ్బందికి మట్టి విగ్రహాలను పంపణీ చేశారు.

పండుగలను పర్యావరణహితంగా జరుపుకోవటం వల్ల పిల్లల్లో పర్యావణం పట్ల అవగాహన, చైతన్యం పెరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 2017 నుంచి మట్టి విగ్రహాలను హెచ్ఎండిఎ ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ప్రజల్లో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని 2017లో 30వేల మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తే 2022లో లక్షల మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నగర వ్యాప్తంగా 39 ప్రాంతాలతో పాటు ఒక మొబైల్ వెహికిల్స్, ఐద రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల ద్వారా ఈనెల 25వ తేది నుంచి 30వ తేది వరకు మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విగ్రహాల పంపిణీకి పర్యవేక్షణకు ప్రాంతాలు వారి ఇంచార్జ్ అధికారులను నియమించారు.




# విశాఖ సముద్ర తీర ప్రాంత పరిశుభ్రతలో

## గ్రేటర్‌కు వండర్ బుక్ ఆఫ్ రికార్డు

## వెల్లడించిన మేయర్ గొలగాని

**విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త** విశాఖ సముద్ర తీర ప్రాంత పరిశుభ్రతలో జీవీఎంసీ 'వండర్ బుక్ ఆఫ్ రికార్డు'ను కైవసం చేసుకుంది. ఈమేరకు మేయర్ గొలగాని హరి వెంకటకుమారి ఒక ప్రకటనను విడుదల చేశారు. శుక్రవారం నిర్వహించిన విశాఖ సముద్ర తీర ప్రాంత పరిశుభ్రతకు రాష్ట్ర ప్రభుత్వం, న్యూయార్కు చెందిన పార్లే ఫర్ ద ఓషన్ ఎన్జీవో ప్రతినిధులు సంయుక్తంగా సాగర తీర పరిశుభ్రతకు శ్రీకారం చుట్టారని, ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కూడా భాగస్వామి అయిందని మేయర్ వివరించారు. 22,157 మంది పౌరులు స్వచ ్ఛందంగా ఈ పరిశుభ్రతా కార్య క్రమంలో పాల్గొన్నారని కమిషనర్ లక్ష్మీశ వివరించారు. విశాఖ నగరంలో ఇంతమంది భాగస్వామ్యంతో అతిపెద్ద కార్యక్రమం నిర్వహించడం, ఇంతటి మహోత్తర కార్యక్రమాన్ని తలపెట్టినందుకు ప్రతి అధికారిని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభినందించారని పేర్కొన్నారు. ఈ రికార్డును జీవీఎంసీ సొంతం చేసుకోవడం పట్ల నగర ప్రజలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ, ప్రయివేటు రంగ అధికారులందరికీ కమిషనర్ లక్ష్మీశ కృతజ్ఞతలు తెలిపారు.

# సీమ మీదుగా నర్సాపూర్

## యశ్వంతపూర్-నర్సాపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 26 ప్రభాతవార్త :** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వేరాయలసీమ జిల్లాల మీదుగా నర్సాపూర్-యశ్వంతపూర్-నర్సాపూర్‌ల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నర్సాపూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07153 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈన ఎల 28న ఆదివారం మధ్యాహ్నం 2:00 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి, సోమవారం ఉదయం 9:45 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07154 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 29న, సోమవారం మధ్యాహ్నం 2:20 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి మంగళవారం ఉదయం 9:00 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈరైళ్లు, పాలకొల్లు, భీమవరం టౌన్, కైకలూరు, గుడివాడ విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మల్కాపురం, గిద్దలూరు, నంద్యాల, డోన్, గుత్తి అనంతపురం, ధర్మవరం, శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం, పెనుకొండ, హిందూపురం, యలహంక రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# పారిశ్రామిక వేత్తలకు, కార్మికులకు మేలు చేసేలా చట్టాల రూపకల్పన - సిఎం వైఎస్ జగన్

*- 47వ జాతీయ కార్మిక సదస్సు ముగింపు కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న సిఎం*

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** పారిశ్రామిక వేత్తలకు, కారి ్మకులకు మేలు చేసేలా చట్టాలను రూపకల్పన చేస్తామని, నూతన పరిశ్రమల ఏర్పాటుకు అండగా నిలుస్తామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. తిరుపతిలో జరుగుతున్న 47వ జాతీయ కార్మిక సదస్సు ముగింపు కార్యక్రమంలో ఏపీ సీఎం జగన్ తాడేపల్లిని తన వ్యక్తిగత కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ సందేశం ఇస్తూ 19 రాష్ట్రాల నుంచి తిరుపతిలో జరుగుతున్న సదస్సుకు ప్రతినిధులు రావడం సంతోషమన్నారు. ఒక జాతీయ సదస్సుకు తిరుపతిని వేదికగా చేసిన కేంద్రమంత్రి భూపేంద్రయాదవ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుంచి పారిశ్రామిక రంగానికి అత్యంత సమర్ధనీయమైన సహకారం ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం నూతన పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడులను ఆహ ్వనిస్తోందన్నారు. రాష్ట్రంలో కట్టుదిట్టమైన పారిశ్రామిక విధానం, కార్మిక సంక్షేమం, భద్రత ప్రత్యేక చట్టాలను చేసిందన్నారు. గత రెండు రోజులుగా ఈ సదస్సులో చర్చించిన అంశాలు కార్మిక చట్టాల పటిష్టతకు మరింతగా ఉపయోగపడతాయని తాను భావిస్తున్నట్లు తెలిపారు.

# కొత్త ఎక్సైజ్ పాలసీలో మా డిమాండ్లు పరిగణనలోకి తీసుకోండి

## కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌కు బార్ అండ్ రెస్టారెంట్ల అసోసియేషన్ వినతి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రకటించ బోయే నూతన ఎక్సైజ్ పాలసీలో తెలంగాణ రాష్ట్ర బార్ అండ్ రెస్టారెంట్స్‌ల డిమాండ్లను పరిగణలోకి తీసుకుని పాలసీని ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర బార్ అండ్ రెస్టారెంట్స్ లైసెన్సీ అసోసియేషన్ ఎక్సైజ్‌శాఖ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను కోరింది. ఈమేరకు అసోసియేషన్ సలహాదారు బాలరాజ్‌గౌడ్, అధ్యక్షులు జి.దామోదర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అంద జేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బార్ లైసెన్స్ ఫీజును ప్రస్తుతం వైన్‌షాప్ వారు చెల్లిస్తున్న మాదిరిగా ఆరు వాయిదాలలో అనగా ప్రతిరెండు నెలల ఒకసారి బ్యాంక్ గ్యారెంటీ లేకుండా చెల్లించుకునే అవకాశం కల్పించాలన్నారు. అలాగే బార్లకు ఇచ్చే మద్యం కోటా పరిమితిని 5టైమ్స్ నుంచి 8టైమ్స్‌కు పెంచాలన్నారు. అలాగే వైన్‌షాపుల వారికి ఇస్తున్న మాదిరిగా ఎంఆర్‌పి రౌండింగ్ ఆఫ్ ను మద్యం కోటాలో కలపకుండా మద్యం సరఫరా చేసి టర్నోవర్ టాక్స్ (టిఓటి)ను 13. 6శాతం నుంచి 10శాతం చేయాలన్నారు. అలాగే బార్‌లైసెన్స్ కాలపరిమితిని 5సంవత్సరాల కు ఒకసారి రెన్యూవల్ చేసుకునేలా వెసులుబాటు కల్పించాలన్నారు. దీంతోపాటు బార్ వేళలను 9గంటల నుంచి రాత్రి 1గంటల వరకు నడుపుకునేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా బారు వైన్‌షాప్‌కు మధ్యలో ఇంతకు ముందు 100మీటర్లు ఉండేదని కానీ ఈమధ్య ఈరూల్ తీసివేయడంతో ప్రస్తుతం కక్ష సాధింపులతో లైసెన్సీలు పక్క, పక్కనే పెట్టడానికి ముందుకు వస్తున్నారని దీంతో ఇద్దరు నష్టపోతున్నారన్నారు.

# సైనికులను గౌరవించుకోవాలి..

## భారంగా పరిగణించరాదు : మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** అమరవీరుల కుటుంబాలకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా, ఇతరు సదుపాయలను నిలిపివేసి, కేవలం ప్రభుత్వం ఉద్యోగం కల్పిస్తామని కర్నాటక కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై మంత్రి కెటిఆర్ స్పందించారు. జాతీయ వాదం గురించి పెద్దగా మాట్లాడే పార్టీ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం అవమానకరం అంటూ మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. సాయుద దళాల్లో పనిచేసిన సైనికులను మనం గౌరవించుకోవాలే కానీ ఆర్థిక భారంగా పరిగణించరాదన్నారు. ఈ నిర్ణయాన్ని కర్నాటక ప్రభుత్వం ఉప సంహరించుకుంటుందని ఆశిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చేందుకు నిన్న జరిగిన కేబినెట్ మీటింగ్ కర్నాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.

# అన్ని అంశాలకు కోర్టును ఆశ్రయించాల్సివస్తోంది

## ప్రశ్నిస్తే బిజెపి నేతలపై తప్పని టిఆర్ఎస్ నేతల దాడులు

## బిజెపి సీనియర్ నేత రాంచందర్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తాము అంశాలకు కోర్టును ఆశ్రయిస్తే తప్ప అనుమతులు రావడం లేదని బిజెపి సీనియర్ నేత రాంచందర్‌రావు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి నేతలు ప్రశ్నిస్తే వారిపై దాడులు చేస్తున్నారన్నారు. వరంగల్ పోలీసు కమిషనర్ సిటీ పోలీసు యాక్టు-30 అమలుకు ఉత్తర్వులు జారీ చేయడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. శుక్రవారం హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో బిజెపి సభను పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలంటూ పిలుపునిచ్చారు. బిజెపి ఏ కార్యక్రమాలు చేపట్టిన రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం హౌస్‌అరెస్టులు చేస్తుందన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఆందోళనలు చేయవద్దని హౌజ్ అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అన్నారు. తెలంగాణలో ఎవరు మంటలు పెడుతున్నారో సిఎం కెసిఆర్ తెలుపాలన్నారు. కెసిఆర్ కుమార్తెను ఓడించారని నిజామాబాద్ ఎంపి అరవింద్‌ను నియోజకవర్గంలో తిరగనివ్వడం లేదన్నారు. తెలంగాణలో స్వేచ్ఛ పోయిందన్నారు. గుండాయిజం నడుస్తుందని, టిఆర్ఎస్ తెలంగాణలో మంటలు పెడుతున్నారు. మునుగోడులో బిజెపిలో చేరిన వారిపై కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. బండి సంజయ్ పాదయాత్రను వెయ్యి కిలోమీటర్లకు చేరుకుందన్నారు. ఈ వెయ్యి కిలోమీటర్లు తిరిగినా ఒక్క చిన్న సంఘటన కూడా జరగలేదన్నారు. జనగామ జిల్లాలో ఓ మంత్రి కావాలని పాదయాత్రపై దాడి చేయిం చారన్నారు. బిజెపి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక శాంతిభద్రతల పేరుతో అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు. కేంద్రహోంమంత్రి అమిత్ షా, పార్టీ అధ్యక్షులు నడ్డా వస్తే ఎందుకు భయపడుతున్నారన్నారు. ఆర్ట్స్ కళాశాలకు రూ.5లక్షలు కట్టిన తరువాత బహిరంగ సభకు అనుమతి లేదంటున్నారు. చట్టాన్ని ఉల్లంగించిన పోలీసులు అధికారులపై బిజెపి అధికారంలోకి వచ్చాక చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు అధికారులను సిఎం కెసిఆర్ ఉపయోగించుకుంటూనే బిజెపి, ఇడి సిబిఐలను ఉపయోగించుకుంటుందన్నారు.

# ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ ఉద్యోగవకాశాలను ధ్వంసం చేస్తోన్న మోడీ సర్కారు

- నాలుగు లేబర్‌కోడ్‌ల రద్దు ఉద్యమం మరింత ఉధృతం కావాలి
- ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపి జి.సంజీవరెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 26, ప్రభాతవార్త:** దేశం ఆర్థిక మందగమనంలో కూరుకు పోతూ, లక్షలాది మంది ఉద్యోగులు, ఉద్యోగాలు, ఉపాధి కోల్పోతుంటే ఉపాధినిస్తూ, లాభాలు ఆర్జిస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరిస్తూ ఉద్యోగ వకాశాలను ధ్వంసం చేస్తోందని ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపి జి.సంజీవరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళ్యాణమంటపంలో ఐఎన్‌టియుసి తెలంగాణ, ఎపి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మరోసారి ఐఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర విభాగం నేత ఆర్‌డి.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలు పెద్దసంఖ్యలో పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంజీవరెడ్డి మాట్లాడారు. ప్రధానమంత్రి మోదీ ప్రైవేటీకరణ విధానాల వల్ల ఆయనకు సన్నిహితంగా ఉండే కొంతమంది కార్పొరేట్ స్నేహితులు లబ్ధి పొందుతున్నారని, వీరి లబ్ధికోసమే ప్రభుత్వరంగ సంస్థలను విక్రయిస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్యం అనంతరం కాంగ్రెస్ పార్టీ దేశంలోని కార్మికుల హక్కుల రక్షణ, శ్రేయస్సు కోసం అనేక చట్టాలను తీసుకువచ్చిందని, నేడు మోదీ ప్రభుత్వం ఆ చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్‌కోడ్ చట్టాలను తీసుకువచ్చి దేశంలోని కార్మికుల హక్కులన్నీ హరించివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా కార్మికుల వేతనాలు, సామాజిక భద్రత, పారిశ్రామిక సంబంధాలు పూర్తిగా దెబ్బతింటాయని అన్నారు. కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలను దేశవ్యాప్తంగా మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల వైఖరి అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదించేవరకు శ్రామికవర్గం బలమైన పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టిసి నేతలు రాఘవయ్య, రాకేశ్వర్‌పాండే, బాబా సలీమ్ పాషా, జనక్ ప్రసాద్, ప్రకాశ్‌గౌడ్, నాగన్నగౌడ్, భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్, క్రాంతికుమార్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




ఐఎన్‌టియుసి తెలంగాణ, ఎపి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మాజీ ఎంపి, జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డిని సత్కరిస్తున్న తెలంగాణ రాష్ట్ర నేత ఆర్‌డి.చంద్రశేఖర్ తదితరులు

శ్రీకాకుళం వార్త
25
శనివారం 27 ఆగస్టు 2022

# విద్యార్థులు సేవాగుణం అలవర్చుకోవాలి

## – ఆర్‌డిఓ హేమలత



**పాలకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త :** విద్యార్థులంతా విశ్వమాత మథర్ థెరిసా స్ఫూర్తితో ప్రతిఒక్కరూ సేవా తత్పరతను అలవర్చుకోవాలని, ఇతరుల ఎడల ప్రేమ, జాలి, దయ గుణాలు కలిగివుండాలని పాలకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత ఉద్బోదించారు. శుక్రవారం పాలకొండ పెదకాపు వీధి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మథర్‌థెరిసా జయంతిని పురస్కరించుకుని ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మథర్ థెరిసా సేసిన సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలన్నారు. పాఠశాలలో అన్ని తరగతి గదులను ఆమె సందర్శించారు. విద్యార్థుల బోధనా సరళిని పరీక్షించారు. పాఠ్యాంశాలపై ప్రశ్నలు వేసి విద్యార్థుల నుండి వచ్చిన జవాబులను రాబట్టి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆమెతో పాటు పాఠశాల హెచ్ఎం జామి రవి, ఉపాధ్యాయులు రాంబాబు, పుష్పనాథం, విద్యార్థులు పాల్గొన్నారు.

# మూగజీవాలకు సంతల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలి

## – రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ



**కొత్తూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త :** మూగజీవాల సంతల్లో మౌళిక సదుపాయాల కల్పన తప్పనిసరిగా పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గో సంరక్షణ అధ్యక్షులు ఎల్.రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో వెటర్నరీ సిబ్బందితో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపశువుల సంతలో మౌళిక సదుపాయాల్లో భాగంగా విధిగా పశువుల సంరక్షణకోసం కరెంటు, నీటి కుండీలు, ధరల పట్టీ, సిమెంట్ ర్యాంపులు, ఇన్‌గేట్, అవుట్‌గేటు సంత నిర్వహణ రిజిస్టర్, సీసీ కెమెరాలు తదితర నిబంధనలు కఠినంగా అమలు చేయాలన్నారు. అలాగే మూగజీవాలను ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి తరలించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. మౌళిక సదుపాయాలు లేనివే సంత అనుమతులు ఇవ్వకూడదన్నారు. సంతల్లో మూగజీవాల క్రయ విక్రయాలు జరిపినప్పుడు ప్రతి జీవికి కొంత రుసుం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంటూ ధరల పట్టిక గురించి తెలియజేశారు. కాని అంతకంటే ఎక్కువ రుసుం వసూళ్లు జరగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అదే మాదిరిగా మండలస్థాయిలో ఒక కమిటీ ఉంటుందని తెలుపుతూ కమిటీ చైర్మన్‌గా మున్సిపల్ అడ్మిన్ లేదా పిఆర్‌గా ఉంటారని, సభ్యులుగా మండల రెవెన్యూ అధికారి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్సై) మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ లేదా ఏడి ఎఎంసి సెక్రటరీ మరియు మెంబర్ ఆఫ్ ఎస్పీసిఎ (కలెక్టర్ చే నియమించబడిన) మరియు స్టేట్ యానిమల్ వెల్ఫేర్ బోర్డు సభ్యులు ఒకరు కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో తహాశీల్దార్ పి.బాల, ఈఓపిఆర్‌డి కె.కృష్ణారావు, వెటర్నరీ వైద్యాధికారులు హరికృష్ణ, ప్రదీప్ సాహులతో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఎహెచ్ఎలు పాల్గొన్నారు.

# దువ్వాడ ఎప్పుడు ప్రజాపక్షమే

## –మీ అంగీకారంతోనే పోర్టు నిర్మాణం – పారిశ్రామికవాడగా మూలపేట అభివృద్ధి



**సంతబొమ్మాళి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** ఎప్పుడు ప్రజల కోసం, ప్రజల మనిషిగా, ప్రజలకు అండగా నిలబడ తానని మూలపేట గ్రామసభలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మూలపేట సముద్రతీరంలో పోర్టు నిర్మాణం చేస్తామని ప్రభుత్వం నిర్ణయం మేరకు శుక్రవారం ప్రభావిత గ్రామాల్లో దువ్వాడ పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ మూలపేట ప్రాంతం పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందాలంటే అది మీ సహకారంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అందుకే మీ జీవన విధానం స్వయంగా పరిశీలించి తెలుసుకోవడానికి ఈ రోజు రావడం జరిగిందన్నారు. ముందుగా ప్రభుత్వం విడుదల చేసిన ప్రకారం కాకుండా ఇక్కడ ఎవరెవరు ఆధీనంలో ఎంతెంత జిరాయితీ, ప్రభుత్వ భూములు, జీడిచెట్లు, చేపల చెరువులు ఉన్నాయో రైతుల వారీగా గుర్తించాలని ఆర్డీఓ జయరాంకు సూచించారు. ఆ నివేదిక తయారు చేశాక మరోసారి గ్రామంలో సభ ఏర్పాటు చేసి ప్రతి గ్రామస్తుడిని పిలిచి చర్చించి నివేదికలో మార్పులు, చేర్పులు జరిపాక సిఎం దృష్టికి తీసుకు వెళ్లి నిర్వాసితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని పేర్కొన్నారు. అందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపాక మీకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగి సంతృప్తి చెందాకే పోర్టు నిర్మాణం కోసం ముందుకెళ్తామని దువ్వాడ స్పష్టం చేశారు. ముందుగా మూలపేటలో జీడి తోటలు, సరుగుడు తోటలో పంట పొలాలు,రొయ్యల చెరువులో, చేపల చెరువులో ప్రభుత్వ భూము లను పరిశీలించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. మూల పేట గ్రామంలో పారదర్శకంగా ప్రతి వ్యక్తి ఇల్లును ఆస్తుల విలువ గుర్తించాలని అధికారులకు ఎమ్మెల్సీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్‌డిఓ హనుమంతు జయరాం, తహాశీ ల్దార్ చలమయ్య, ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు, వైస్ ఎంపిపి ప్రతినిధులు నక్క భీమారావు, పొందల రామకృష్ణ, స్థానిక సర్పంచ్ జీరు బాబూరావు, కోత సతీష్, సూరాడ వెంకటేష్, సూరాడ రాజారావు, టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి, ఎస్సైలు, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ-పంట నమోదు త్వరగా చేయాలి



**ఇచ్ఛాపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త :** ఈ-పంట నమోదు త్వరగా చేయాలని జిల్లా వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.త్రినాధస్వామి అన్నారు. మండపల్లి, భిర్లంగిలో పర్యటించారు. జిల్లాలోనే ఈ రెండు గ్రామాలు వెనుకబడి ఉండడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ మొదటి వారానికి పూర్తి చేయాలని రైతులు ముందుకు రావాలని, రైతు భరోసా, సున్నా వడ్డీ, పంటలబీమా కనీస మద్ధతుధరకు ఈపంట నమోదు ముఖ్యమని అన్నారు. ఈ పర్యటనలో సోంపేట అసిస్టెంట్ డైరెక్టర్ కె.జగన్మోహనరావు, వ్యవసాయాధికారులు నర్సింహమూర్తి, శ్రీనివాస్ బాబు, సహాయకులు వెంకటేష్, భవానీ పాల్గొన్నారు.

# జగనన్న ఇళ్లుకు 90 రోజులు వేతనాలు చెల్లించండి



**సంతబొమ్మాళి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** జగనన్న ఇల్లు నిర్మాణంలో లబ్ధిదారులకు అందించే 90 వేతనాలు సత్వరమే చెల్లించండని డ్వామా పీడీ చిట్టిరాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి క్షేత్ర సహాయకులతో ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. విధుల్లో చేరి మొట్టమొదటిసారిగా సంతబొమ్మాళి వచ్చిన పీడీని క్షేత్ర సహాయకులు, ఉపాధి సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఉమాసుందరి, ఎపిఓ వాసునాయుడు, ఈసీ మునింద్ర, క్షేత్ర సహాయకులు సంఘం అధ్యక్షులు పైల కృష్ణారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనను ప్రజలు కోరుకుంటున్నారు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చంద్రబాబు పాలనను ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కాళ్ల ధర్మారావు అన్నారు. తన నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. కుప్పంలో గత రెండు రోజులుగా జరుగుతున్న సంఘటనలపై విచారం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. గత 45 ఏళ్లలో ఎన్నడూ ఇటువంటి సంఘటనలు జరగలేదని అన్నారు. 2024లో తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయమని అన్నారు. పింఛన్లు, రేషన్‌కార్డులు రద్దు చేశారని, నాశిరకం మద్యంతో పోగు చేసిన డబ్బులతో ఎన్నికల్లో ఖర్చు పెట్టాలని చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నా కేంటీన్‌లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రభుత్వానికి 60 వేల మంది పోలీసులు ఉంటే తెలుగుదేశానికి 60 లక్షల మంది కార్యకర్తలు ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నందికి జాని, తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్ యాదవ్, బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి, కౌన్సిలర్లు కాళ్ల దిలీప్ యాదవ్, తవిటయ్య, లోపింటి పద్మనాభం, నందిగాం కోటి, సుభాష్ రౌళో, కొర్రాయి ధర్మరాజు, సాడి సహదేవరెడ్డి, కృష్ణయ్య, జన్నెల సంతోష్, ఎం.డి గిలాని, దక్కత విశ్వనాధరెడ్డి, గిలాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అనాధ శవానికి అంత్యక్రియలు



**రాజాం, ఆగస్టు 26 ప్రభాతవార్త :** అతను ఎవరో, ఎక్కడివాడో తెలి యదు. వయసు మీద పడి, కొద్ది రోజులుగా రాజాం పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ ఉండేవాడు. ఏమి జరిగిందో గాని, మృత్యువు ఆ అనాధ వృద్ధుడిని తన కౌగిట వాలింది. విగత జీవిగా రాజాం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో అనాధ శవం ఆనవాళ్లు పడి ఉండడాన్ని పలువురు గుర్తించారు. సమాచారాన్ని పోలీసులకు అందించారు. విషయం తెలుసుకున్న పట్టణ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు కొత్తసాయి ప్రశాంత్, పెంకి చైతన్య సంఘటన స్థలానికి చేరుకు న్నారు. అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. తమలో దాగిఉన్న మానవత్వాన్ని చాటుకున్నారు. ఖర్చుల రూపేనా కొత్తసాయి ప్రశాంత్ తన తండ్రి కొత్త అనంత్‌పేరున వెయ్యి సమర్పించారు. రెడ్‌క్రాస్ ప్రతినిధుల సేవాస్ఫూర్తిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో కరణం ఢిల్లీశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ బడ్డా, వెహికల్ డ్రైవర్ వెంకటరమణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసుపత్రిని పరిశీలించిన కేంద్ర బృందం



**సంతబొమ్మాళి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** మండలంలో దండుగోపాలపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ ఆధ్వర్యంలో జిల్లాలో పర్యటిస్తున్న కేంద్ర బృందం పరిశీలించింది. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, పథకాలపై బృందం సభ్యులు డాక్టర్ సెంటిల్‌కుమార్, డాక్టర్ సువీర్ భార్గవ్, డీజీపురం వైద్యాధికారులు డాక్టర్ అజయ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ సుధీర్‌లను ప్రశ్నించారు. రికార్డులు పరిశీలించారు. ఓపి విభాగం ఆపరేషన్ థియేటర్, లేబరేటరీ, ఫార్మశీ విభాగం, పేషెంట్లు, అబ్జర్వేషన్ గది, వైద్యాధికారిగది, స్టాఫ్ రూమ్, ఆసుపత్రి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర బృందం సభ్యులు వైద్యాధికారి సెంటిల్ కుమార్, సువీర్ భార్గవ్ మాట్లాడుతూ ఇటీవల జిల్లాలోపలు ఆసుపత్రులు పరిశీలించామని తెలిపారు. ఈ ఆసుపత్రిలో పరిశీలన రెండురోజులు ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ అజయ్‌కుమార్‌రెడ్డి, సుధీర్, ఫార్మాసిస్ట్ సుబ్రహ్మణ్యం, ఈఓలు రాజేంద్రప్రసాద్, ప్రసాద్ హెల్త్ సూపర్‌వైజర్ గణేష్, ల్యాబ్ టెక్నీషియన్ మల్లేశ్వరరావు, విజయ్‌కుమార్, స్టాఫ్ నర్సులు సావిత్రి, బి.లత, శ్రీదేవి, ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్నకు పాలాభిషేకం



**సారవకోట, ఆగస్టు 26 ప్రభాతవార్త :** బుడితి రామలింగేశ్వర వీవర్స్ సొసైటీలో నేతన్నలు జగనన్నకు పాలాభిషేకం చేసి తమ అభిమానంను చాటుకున్నారు. అలాగే మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాసుకు, యువనాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్యలకు అభినందనలు తెలిపారు.

# భూసర్వే పక్కాగా చేయాలి : ఐటిడిఎ పీవో నవ్య



**సీతంపేట,ప్రభాతవార్త ఆగస్టు 26 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న భూ సర్వే పథకాన్ని సీతంపేట మన్యంలో పక్కాగా చేయాలని ఐటిడిఎ పీవో బి నవ్య అన్నారు. శుక్రవారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సమగ్ర భూ సర్వే పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిడిఎ పీవో నవ్య మాట్లాడుతూ వివాదాలు లేకుండా రీసర్వే పూర్తి చేయాలన్నారు. ఏ ప్రాంతంలోనైతే సర్వే ప్రారంభిస్తారో ఆ ప్రాంతంలోని రైతులకు ముందస్తు సమాచారం అందించాలన్నారు. అలాగే ప్రజా ప్రతినిధులకు కూడ రీ సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. ఈ సమగ్ర భూసర్వేలో రైతులందరని భాగస్వాములను చేయాలని సూచించారు. రీ సర్వే చేసే సమయంలో ఎటువంటి వివాదాలకు తావివ్వరాదని అన్నారు. ఈ సమావేశంలో పాలకొండ ఆర్డీఓ హేమలత, సర్వే ఏడి రాజకుమార్, తహశీల్దార్ నర్శింహమూర్తి, విఆర్ఓలు, సర్వేయర్‌లు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు ఇంజనీర్ వితరణ



**పాలకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త :** పాలకొండ పెదకాపువీధి మండల పరిషత్ పాఠశాలలో చదువుతున్న సుమారు 200 మంది విద్యార్థినీ విద్యార్థులకు లోచర్ల హరిబాబు అనే ఇంజనీర్ పుస్తకాలు, పెన్నులు, అట్టలు ఇచ్చి తన వితరణ చాటుకున్నారు. ఇదే పాఠశాలలో చదువుకొని అబుదాబీలో ఇంజనీర్‌గా స్థిరపడ్డ హరిబాబు తాను చదువుకున్న పాఠశాలకు ఏదో చేయాలన్న ఆకాంక్షతో శుక్రవారం ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రాథమిక స్థాయిలో చదువుకొని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయిని అధిరోహించాలని ప్రేరణ కలిగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఇఓ అధికారి నాగబూషణరావు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతం నుండి విదేశాల్లో ఉన్నతశిఖరాలకు వెళ్లినా పాఠశాలను గుర్తుపెట్టుకొని విద్యార్థులకు సహాయం అందించడం గొప్ప విషయమని పాలకొండ కౌన్సిలర్లు దుప్పాడపాపినాయుడు, కడగల వెంకటరమణలు హరిబాబును అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఉన్నతపాఠశాల హెచ్ఎం జామిరవి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఉగోవిందరావు, ఉపాధ్యాయులు సంపత్‌కుమార్, ఎవి.రమణ, పద్మజ, పార్వతమ్మ, నిర్మల, గడ్డియ్య, వేణు, రాంబాబు, గ్రామపెద్దలు పైల తవుడు, లోచర్ల సంజీవరావు, ధీరజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# లోహరిబందలో గడపగడపకు మన ప్రభుత్వం



**పలాస, ఆగస్టు 26 ప్రభాతవార్త :** పలాస నియోజకవర్గం మందస మండం లోహరిబంద పంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, పాడిపరిశ్రమాభివృద్ధి. మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేడు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ప్రతి కుటుంబానికి వచ్చే సంక్షేమ పథకాలు వివరాలు ప్రతి గడపకు వచ్చి వివరించి ప్రతి అక్క చెల్లెమ్మలకు పలకరించి వెళ్లాలనే ఉద్దేశ్యంతో నేడు మీ ఊరు వచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి అప్పలరాజుతో పాటు ఎంపిపి డొక్కరి దానయ్య, మండల పార్టీ అధ్యక్షుడు అగ్గున సూర్యారావు, జెడ్పీటిసి సవర చంద్రమ్మ, వైస్ ఎంపిపిలు, సర్పంచ్ ప్రతినిధి రాపాక శేషగిరి, ఎంపిటిసి సుమలత వల్లభరావు, యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ అందాల శేషగిరిరావు, ఎస్ఎంసి చైర్మన్ అందాల అప్పారావు, పంచాయతీ అధ్యక్షులు దువ్వయ్య, ఉపసర్పంచ్ మోహిని కుమార్, స్వామి, బద్రి కూర్మారావు, రాపాక పార్వతీశం, అందాల వాసు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో బలసలరేవు వంతెన నిర్మాణ పనులకు టెండర్లు



**ఆమదాలవలస, ఆగస్టు 26 ప్రభాతవార్త :** నాగావళి నది పరివాహక ప్రాంతంలో ఆమదాలవలస, సంతకవిటి మండలాలను కలిపే బలసలరేవు వంతెన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. వారధి నిర్మాణానికి అవసరమయ్యే రూ.87 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సంగతి విధితమే. పనులు త్వరలో ప్రారంభించేలా గుత్తేదారులు నుంచి టెండర్లును ఆహ్వానించనున్నారు. దీని నిమిత్తం రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నయిముల్లా, ఎస్ఇ కాంతిమతి, ఈఈ రవినాయక్, డీఈ నాయక్ తదితరులు శుక్రవారం వారధి నిర్మించే ప్రాంతాన్ని పరిశీలించారు.

**బలసలరేవు వారధి నిర్మాణ సాధనలో స్పీకర్ తమ్మినేని కృషి :**

ఆమదాలవలస నియోజకవర్గ శాసనసభ్యులు, శాసనసభాపతి తమ్మినేని సీతారాం భగీరథ ప్రయత్నం ఫలించిందని, అక్కడ ప్రజానీకం హర్షం వ్యక్తం చేశారు. నాగావళి నదీ తీరాన బలసల రేవు వంతెన నిర్మాణంలో ప్రభుత్వంతో ప్రాతినిధ్యం చేయడంలో స్పీకర్ పాత్రను వారు కొనియాడారు. బ్రిడ్జి నిర్మాణం వలన ఇచ్ఛాపురం నుంచి రాజాం వరకు సుమారు 80 కిలోమీటర్ల దూరం తగ్గుతుందన్నారు. ఆమదాలవలస, శ్రీకాకుళం, పొందూరు, పాలకొండ, జి.సిగడాం, సంతకవిటి మండలాల ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతారన్నారు. వేలాది మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని దీని సాధనలో స్పీకర్ తమ్మినేని చొరవకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తమ్మినేని శ్రీరామ్మూర్తి, పొందూరు మండల పార్టీ అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, కొత్తవలస సర్పంచ్ మెట్ట ఆనందరావు, ఎంపిటిసి కుటికుప్పల సన్యాసిరావు, వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్‌అండ్‌బి ఎఈ ఆంజనేయ నాయక్, అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదకర లేబర్‌కోడ్స్‌ను రద్దు చేసే వరకు ఐక్యపోరాటం



**పాలకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త :** కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడి దారులకు ప్రయోజనకరంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేసేవరకు ఐక్య పోరాటం చేస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి దావాల రమణారావు హెచ్చరించారు. శుక్రవారం సిఐటియు కార్మికసంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దావాల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికసంఘాలు, నాయకులకు తెలియకుండా తిరుపతిలో సమావేశం నిర్వహించి ఏకపక్షంగా ఆమోదించడం కోసమే చూస్తోందన్నారు. నిరసన తెలుపుతున్న కార్మిక నాయకులను అరెస్టుచేయడం అన్యాయమన్నారు. వీటిని ప్రజలు, ప్రజాతంత్ర వాదులు తీవ్రంగా ఖండించాలని కోరారు. ప్రమాదకర లేబర్ కోడ్స్‌ను రద్దు చసేవరకు ఐక్యపోరాటాల ద్వారా తిప్పికొట్లాలని పిలుపునిచ్చారు. కార్యమ్రంలో సిటు మండల కమిటీ ప్రతినిధి కాద రాము, రైస్ మిల్ కార్మికులు కెవిపిఎస్ మండల కార్యదర్శి దూసి దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆలయంలో ఘనంగా శ్రావణ శుక్రవార పూజలు



**పాతపట్నం, ఆగస్టు 26 ప్రభాతవార్త** ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీనీలమణి దుర్గ అమ్మవారి ఆలయంలో శ్రావణ బహుళ చతుర్దశి 5వ శుక్రవారం పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం ప్రాతఃకాలార్చనలు, మహాబాలభోగం, భక్తులతో కుంకుమార్చనలు ఘనంగా జరిగాయి. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ఇఓ టి.వాసుదేవరావు, ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ జి.సంతోష్‌కుమారాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా జయంతి వేడుకలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త :** విశ్వశాంతి నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ థెరిస్సా జయంతి వేడుకలు నిర్వహించారు. జెసిఐ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో మదర్ థెరిస్సా విగ్రహం వద్ద తహశీల్దార్ ఎం.లావణ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు జీవిత చరిత్ర వివరించారు. మహిళల సమానత్వపు దినంగా పాటిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రజనీకుమారి, ఎం.రాంబాబు, హెచ్ఎం పద్మవలి, జెసిఐ అధ్యక్షులు ఢిల్లేస్, కార్యదర్శి స్వరూప్‌కుమార్, మల్లేస్, తదితరులు పాల్గొన్నారు.

**శాంతినికేతన్‌లో :**

శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ ఆవరణలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలు నిర్వహించారు. స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఇంటరాక్ట్ క్లబ్ కోఆర్డినేటర్‌కెసిపూరి, అధ్యక్షురాలు త్రిష, సెక్రటరీ లక్ష్మినర్సింహరెడ్డి, నవ్య, సురేఖ, శంకర్, పద్మజ, రాజ్యలక్ష్మి, గుణవతి, జయలక్ష్మి, మీన, తదితరులు పాల్గొన్నారు.



# వరల్డ్‌వైడ్ రిలీజ్‌కు అవతార్ సీక్వెల్ రెడీ

ప్రపంచ వ్యాప్తంగా పలు హాలీవుడ్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు జేమ్స్ క్యామెరాన్... ఆయన కెరీర్‌లో చేసినవి కొద్ది సినిమాలే అయినా వాటిలో అత్యధికంగా భారీ సక్సెస్‌లు అందుకున్న సినిమాలున్నాయి.. అప్పట్లో టెర్మినేటర్, పిరాన్హ2, ఇలా చాలా సినిమాలు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది రూపాయల కలెక్షన్లు రాబట్టుకున్నాయి. కాతా 2009లో ఆయన తీసిన గ్రాండియర్ విజువల్ అడ్వెంచరస్ చిత్రం అవతార్.. అప్పట్లో ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక కలెక్షన్లు సొంతం చేసుకుందీ చిత్రం.. కాగా అవతార్ మూవీకి సీక్వెల్‌గా తీస్తున్నట్టు ప్రకటించిన జేమ్స్ దానికి సంబంధించిన అధికారిక ట్రైలర్‌ను కూడ విడుదల చేశారు. ఈచిత్రం ఈ ఏడాది డిసెంబర్ 16న భారీగా విడుదల కాబోతోంది.. కాగా అవతార్ రీ మాస్టర్ వెర్షన్‌ను రిలీజ్ చేయాలని ఫ్యాన్స్ కోరగా సెప్టెంబర్ 23న విడుదల చేస్తున్నట్టు సోషల్‌మీడియా ద్వారా ఆయన వెల్లడించారు. కాగా సీక్వెల్ మూవీలపై భారీగా అంచనాలు ఏర్పడ్డాయి.




# గ్రాండ్‌గా 'గీత' ఆవిష్కరణ



గ్రాండ్ మూవీస్ పతాకంపై ఆర్ రాచయ్య నిర్మించిన విభిన్నకథా చిత్రం గీత. దర్శక సంచలనం వివి వినాయక్ ప్రియ శిష్యుడు విశ్వ ఈచిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకుని బిజినెస్ పరంగా మంచి క్రేజ్ సంపాదించుకున్న గీత చిత్రం సెప్టెంబర్ 9న విడుదల కానుంది.. ఈసందర్భంగా ఈచిత్రం ఆడియో విడుదల వేడుక హైదరాబాద్‌లో జరిగింది. క్రేజీ కథానాయిక హెబ్బాపటేల్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. ఈచిత్రంలో ప్రముఖ నటుడు సునీల్ ముఖ్యపాత్రలో పోషించగా, సాయికిరణ్ విలన్‌గా నటిస్తున్నారు.. సుభాష్ ఆనంద్ సంగీత సారథ్యం వహించిన గీత చిత్రంలోని గీతాలకు సాగర్ సాహిత్యం సమకూర్చారు. ప్రముఖ ఆడియో సంస్థ టిప్స్ ఈ చిత్రం ఆడియో హక్కులను దక్కించుకుంది.. గీత చిత్రం ఆడియో విడుదలలో మాజీ మంత్రి పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, మాజీ మంత్రి పి.శివారెడ్డి తనయుడు పి.గిరిధర్‌రెడ్డి ప్రముఖ నిర్మాతలు మల్లిడి సత్యనారాయణరెడ్డి, తుమ్మలపల్లి రామసత్యనారాయణ ,సెవెన్ హిల్స్ సతీష్‌కుమార్, యువ దర్శకుడు డైమండ్ రత్నబాబు, హీరో సునీల్, హీరోయిన్ హెబ్బాపటేల్ తదితరులు ప్రసంగించారు. దర్శకుడు విశ్వ మాట్లాడుతూ, ఈసినిమా అవకాశం నా గురువు దైవం అయిన వినాయక్‌గారే ఇప్పించారన్నారు. అనివార్య కారణాల వల్ల ఆయన ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని అన్నారు.. నిర్మాత రాచయ్యగారికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. అలాగే గీత విడుదలకు సహాయ సహకారాలు అందిస్తున్న పోలిశెట్టి, డివిడి విజయ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు.. నిర్మాత ఆర్ రాచయ్య మాట్లాడుతూ, సెప్టెంబర్ 9న ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నామన్నారు. హీరో సునీల్, హీరోయిన్ హెబ్బాపటేల్, ఈచిత్రంలో నటించినందుకు సంతోషం వ్యక్తం చేశారు..



# 'ఫస్ట్‌డే ఫస్ట్ షో' ట్రైలర్

ప్రతిష్టాత్మక పూర్ణోదయ క్రియేషన్స్, శ్రీజ ఎంటర్‌టైన్‌మెంట్స్, మిత్ర వింద మూవీస్ ఫస్ట్‌డే ఫస్ట్ షో చిత్రం ట్రైలర్‌ను యూనిట్ విడుదల చేసింది.పూర్ణోదయ క్రియేషన్స్ అధినేత ఏడిద నాగేశ్వరరావు మనుమరాలు శ్రీజ నిర్మాతగా , శ్రీజ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో నిర్మిస్తున్న యూత్‌ఫుల్ రోమ్-కామ్ ఎంటర్‌టైనర్ ఫస్ట్‌డే ఫస్ట్ షో.. శ్రీకాంత్‌రెడ్డి , సంచిత భాషు ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు.. మిత్ర వింద మూవీస్ సహనిర్మాతగా వ్యవహరిస్తోంది.. ఏడిద శ్రీరామ్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. అనుదీప్ కెవి ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. వంశీధర్ గౌడ్, లక్ష్మీనారాయణ పుట్టంశెట్టి ద్వయం దర్శకత్వం వహిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై భారీ క్యూరియాసిటీని క్రియేట్ చేసింది..తాజాగా ఈసినిమా థియేట్రికల్ ట్రైలుర్‌ను నాచురల్‌స్టార్ నాని విడుదల చేశారు.. ఈ ట్రైలర్‌లో మరిన్ని విజువల్స్, కంటెంట్‌ను ఆసక్తికరంగా ప్రెజెంట్ చేసింది.. హీరోకి తన గర్ల్‌ఫ్రెండ్ ను మెప్పించే అవకాశం వస్తుంది.. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఖుషి సినిమా ఫస్ట్‌డే ఫస్ట్ షో చూడాలని కోరుతున్నారు. టీజర్‌తో ఇప్పటికే ఫ్లాట్‌ఫామ్‌ను రివీల్ చేయగా, ట్రైలర్ మరిన్ని విజువల్స్, కంటెంట్‌ను ఇంట్రెరెస్టింగ్‌గా టీజర్ సినిమాపై క్యూరియాసిటీ క్రియేట్ చేసింది.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను నాచురల్‌స్టార్ నాని విడుదల చేశారు.. టీజర్‌తో ఇప్పటికే ఫ్లో లైన్‌ను రివీల్ చేయగా, ట్రైలర్ మరిన్ని విజువల్స్, కంటెంట్‌ను ఇంట్రెస్టింగ్‌గా ప్రెజెంట్ చేసింది.. హీరోకి తన గర్ల్‌ఫ్రెండ్‌ను మెప్పించే అవకాశం వస్తుంది.పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఖుషీ సినిమా ఫస్ట్ డే ఫస్ట్‌షో చూడాలని కోరుకుంటుంది. టిక్కెట్ల కోసం అన్నివిధాలుగా ప్రయత్నించి విఫలమైన హీరో చివరి ప్రయత్నంగా థియేటర్లలో విడుదలకు కథ బాగా నచ్చిందన్నారు.

# 'కొత్తకొత్తగా' థియేట్రికల్ ట్రైలర్



ఫన్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అజయ్, వీర్తి వఘాని, హీరోహీరోయిన్లుగా హనుమాన్ వాసంశెట్టి దర్శకత్వంలో మురళీధర్‌రెడ్డిముక్కర నిర్మిస్తున్న చిత్రం కొత్తకొత్తగా.. ఆనంద్, తులసి, కాశీవిశ్వనాద్, కల్యాణి నటరాజన్ ప్రధాన తారాగణంగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని బిజి గోవిందరాజు సమర్పిస్తున్నారు. ఈచిత్రం సెప్టెంబర్ 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. న్యూ ఏజ్ లవ్‌స్టోరీగా రూపొందిన ఈచిత్రానికి సంబంధించిఆన ఫస్ట్‌లుక్, పాటలకు మంచి స్పందన వస్తోంది.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. రెండు నిముషాల 30 సెకన్ల నిడివి గల ఈ ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది.. యూత్‌ఫుల్ ఎలిమెంట్స్, డిఫరెంట్ లవ్‌స్టోరీ, ఫ్యామిలీ ఎమోషన్స్‌తో కూడిన ఈ ట్రైలర్ టైటిల్‌కి తగ్గట్టే కొత్తకొత్తగా ఉంది. సరదా ఫ్యామిలీ కాలేజ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో మొదలై చివరల్లో సీరియస్ డ్రామాగా మలుపు తీసుకోవటం కథపై మరింత ఆసక్తిని పెంచింది.. అజయ్ తన నటనతో ఆకట్టుకున్నారు. కాశీవిశ్వనాద్ తులసి, కల్యాణి నటరాజన్ పాత్రలుకీలకంగా ఉన్నాయి.. సాంకేతికంగా ట్రైలర్ ఉన్నతంగా ఉంది.. ట్రైలర్‌కు శేఖర్ చంద్ర అందించిన నేపథ్య సంగీతం ఆకట్టుకుంది. సిద్ శ్రీరామ్ పాడిన ఆకాశం నా కోసం పాట నేపథ్యంలో అద్భుతంగా ఉంది.. వెంకట్ కెమెరా, పనితని డీసెంట్‌గా ఉంది. మొత్తానికి ఈ ట్రైలర్ సినిమాపై మరిన్ని అంచనాలను పెంచింది.. ఈచిత్రానికి ప్రవీణ్‌పూడి ఎడిటర్‌గా , సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు..



# ఊర మాస్ అవతార్‌లో..

నాచురల్‌స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం దసరా.. ఇది నానికి తొలిపాన్‌ఇండియా మూవీ.. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈ రూరల్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో శ్రీకాంత్ ఓదెల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. దసరా కోసం నాని తొలిసారిగా ఊర మాస్ అండ్ రగ్డ్ లుక్ లోకి మేకోవర్ అయ్యారు. ఇందులో అయన తెలంగాణ యాసలో డైలాగులుచెప్పబోతున్నారు. అనౌన్స్‌మెంట్ వీడియోలో ఆయన డైలాగులు ఆశ్చర్య పరిచాయి. ఈ సినిమా కథంతా పెద్దపల్లి జిల్లాలోనిగోదావరి ఖని లోని సింగరేణి బొగ్గ గనుల్లో ఉన్న ఒక గ్రామంలో సెట్ చేయబడింది.. ఇప్పటికే దసరా ఫస్ట్‌లుక్ గ్లింప్స్‌కు విశేష స్పందన లభించింది.. ఈచిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటించారు.. దసరా చిత్రాన్ని శ్రీరామ నవమి సందర్భంగా మార్చి 30న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు.

# జాన్ అబ్రహం ఫస్ట్‌లుక్



ఇండియాలో భారీ చిత్రాలను నిర్మించే ప్రముఖ నిర్మాణ సంస్థ యష్‌రాజ్ ఫిలింస్ బ్యానర్‌లో రూపొందుతున్న చిత్రం పఠాన్.. బాలీవుడ్ బాద్‌షా షారూక్ ఖాన్ హీరోగా రూపొందుతున్న ఈసినిమా విడుదలకు ఇంకా 5 నెలల సమయం మాత్రమే ఉంది.. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ క్రమంలో సినిమాలో ప్రతినాయకుడిగా నటిస్తున్న జాన్ అబ్రహం పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను చిత్రయూనిట్ విడుదలచేసింది.. ఇప్పటి వరకు విడుదలైన షారూక్ ఖాన్ లుక్, దీపిక పడుకొనే గ్లింప్స్ ఇంటర్నెట్‌లో సెనే ్సషన్ క్రియేట్ చేశాయి.. కిపుడు జాన్ అబ్రహం పాత్రకు సంబంధించిన లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.. ఈసినిమాకు సంబంధించి ప్రతి విషయాన్ని రివీల్ చేస్తున్నపుడు ట్రెమెండెస్ స్పందన వస్తోంది..

జాన్ అబ్రహం లుక్ రిలీజ్ సందర్భంగా దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ మాట్లాడారు. ఈచిత్రంనుంచి వచ్చిన అప్‌డేట్ ప్రేక్షకులకు మంచి అనుభూతిని మిగిల్చిందన్నారు. పఠాన్ సినిమాలో బజ్ క్రియేట్ చేసేంత గొప్ప కంటెంట్ ఉండటం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.,. దీనికి కారణం ఈసినిమా గురించి అందరూ గొప్పగా మాట్లాడుకోవటమో కాదు.. ఆసక్తిగానూ ఎదురుచూస్తున్నారని అన్నారు..

ఈ చిత్రంలో జాన్ అబ్రహం ప్రతి నాయకుడిగా నటిస్తున్నారని అన్నారు.. పఠాన్‌సినిమాలో షారూక్ ఖాన్, జాన్ అబ్రహం మధ్య రసవత్తరమైన పోరు ఉంటుందన్నారు.. అందుకనే జాన్ అబ్రహంకు సూపర్ స్లిక్ లుక్‌లో మీ ముందుకు తీసుకొస్తున్నామని అన్నారు.



# న్యూలుక్‌లో కిరణ్ అబ్బవరం

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు.. ఎలాంటి బ్యాగ్రౌండ లేకుండా ఇండస్ట్రీకి వచ్చి సక్సెస్‌అయిన నటుడు కుర్ర హీరోల్లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకున్నారు.. యూత్‌ను అట్రాక్ట్ చేసే కథలతో మరింత దగ్గరవుతున్నారు.. తాజాగా ఈ యంగ్‌హీరోకొత్త ఫొటో షూట్‌లో స్టైలిష్‌గా ఎలివేట్ అవుతున్నారు.. యంగ్ హీరో కల అద్దాలు షూట్‌లో సరికొత్త స్టైలిష్ లుక్ ఆకట్టుకుంటున్నారు. పక్కనే పాత తరం కారు నుంచి వస్తున్న పొగలు కంప్లీట్ బ్లాక్‌ల షూట్ చేసిన వింటేజ్ లుక్ ఆద్యంతం అబ్బుర పరిచింది.. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట వైరల్‌గా మారింది.. యంగ్ హరీఓ అభమానులను ఆకట్టుకుంటుంది.. ఈ లుక్ యంగ్ హీరోలో ఓ ఛేంజ్ అని చెప్పొచ్చు.. ప్రస్తుతం ఈ హీరో చేతిలో కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి. గీతాఆర్ట్స్, మైత్రీ మూవీమేకర్స్, వంటి అగ్ర నిర్మాణ సంస్థల్లో సినిమాలు చేస్తున్నారు.. మంచి కంటెంట్ ఉన్న కథలను ఎంపిక చేసుకుంటూ తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను క్రియేట్ చేసుకుంటునా్నరు.

## పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన

# 'అలా నిన్నుచేరి'



విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో మారేష్ శివన్ దర్శకుడిగా పరిచయం చేస్తూ కొమ్మాలపాటి సాయిసాయిసుధాకర్ నిర్మిస్తున్న చిత్రం అలా నిన్నుచేరి..హుషారు సినిమాతో సక్సెస్ కొట్టి నటుడిగా పేరు తెచ్చుకున్న దినేష్ తేజ్ హీరోగా, హెబ్బాపటేల్ పాయల్ రాధాకృష్ణ హీరోయిన్లుగా నటిస్తున్న ఈచిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమం వెంకటేశ్వరస్వామి ఆలయంలోజరిగింది. హీరో హీరోయిన్లు పైచిత్రీకరించిన తొలి సన్నివేశానికి మందడి కిశోర్‌రెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు.. మాజీ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు9 క్లాప్ ఇచ్చారు.. ఈ కార్యక్రమానికి ప్రముఖ జర్నలిస్టు మూర్తి , హనుమంతరావు, కృష్ణారావు, గరుడవేగ అంజి, హుషారు ఫేం తేజస్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.దర్శకత్వ బాధ్యతను మాత్రమే కాకుండా కథ, కథనం, మాటలు కూడ మారేష్ శివన్ అందించారు.. రొమాంటిక్ లవ్‌స్టోరీగా తెరకెక్కుతున్న ఈచిత్రం రెగ్యులర్ చిత్రీకరణ సెప్టెంబర్ 5 నుంచి ప్రారంభం కానుంది..

విజయనగరం వార్త
శనివారం, 27 ఆగస్టు 2022 పార్వతీపురం మన్యం

# గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి



**శృంగవరపుకోట, ఆగస్టు 26 ప్రభాతవార్త :** జగనన్న కాలనీలో గృహనిర్మాణాలు వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ యమార్ అశోక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ భర్తాపురం సచివాలయాన్ని జె.సి పరిశీలించారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన గృహనిర్మాణం, వ్యవసాయ హార్టికల్చర్ తదితరశాఖలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు సంబందించి లబ్దిదారులకు బిల్లులు సక్రమంగా చెల్లించాలన్నారు. ఎవరైనా ఇంకా గృహనిర్మాణం చేపట్టకపోతే వారి ఇళ్లపట్టాను రద్దు చేసి మరోకరికి కేటాయిస్తామన్నారు. ఈ క్రాప్ నమోద్దైన చర్యలు చేపట్టాలన్నారు. సచివాలయంలో ప్రతీఒక్కరూ తమ శాఖలకు సంబందించి విధులను సక్రమంగా నిర్వహించాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బొడ్డవర, భర్తాపురం గ్రామాలలో సాగుచేస్తున్న పామాయిల్ తోటలను ఆయన పరిశీలించారు. పామాయిల్ పంటపై రైతులతో ఆయన మాట్లాడారు. పామాయిల్ పెంపకంపై ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని రైతులు ఆ పంటపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, హార్టికల్చర్ అధికారి టి.అనితకుమారి, బొడ్డవర, కిల్తంపాలెం పంచాయతీ సర్పంచ్‌లు డి.మీనా, సుంకరి ఈశ్వరరావు, అధికారులు, కార్యదర్శులు విఆర్ఒలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వైసిపి పాలన రాక్షస పాలన సాగుతోంది



**కురుపాం, ఆగస్టు 26 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసిపి పాలన రాక్షస పాలనలా సాగుతుందని దీనికి చరమగీతం పడే రోజులు వచ్చాయని మాజీ గ్రంథాలయచైర్మన్ దత్తి లక్ష్మణరావు అన్నారు. టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుప్పాం పర్యటనలో భాగంగా సందర్శించాల్సి అన్నక్యాంటీన్‌ను వైసిపి నాయకులు ద్వంసం చేయడం బ్యానర్లు కటౌట్లను ద్వంసం చేయడం వలన రాష్ట్ర తెలుగుదేశంపార్టీ పిలుపు మేరకు శుక్రవారం కురుపాం నియోజకవర్గ హెడ్ క్వార్టర్‌లో కురుపాం బస్టాండ్ వద్ద మాజీ గ్రంథాలయ చైర్మన్ దత్తి లక్ష్మణరావు, తెలుగుదేశం సీనియర్ నాయకుడు ద్వారపురెడ్డి సత్యనారాయణ ఆధ్వ ర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. దత్తి లక్ష్మణరావు మాట్లాడుతూ పేదవాడికి అన్నం పెట్టాలనే ఉద్దేశ్యంతో గత మా ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్‌లను ప్రారంభించి ఐదు రూపా యలకే నాణ్యమైన భోజనాన్ని పేదవాడికి అందించిన ఘనత నారా చంద్రబాబునాయుడని అలాంటి పథకాన్ని వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిగా ఎత్తి వేయడం జరిగింది. అందువలన పేదవాడికి అన్యాయం జరుగుతుందనే ఉద్దేశ్యంతో నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాష్ట్రం మొత్తం కూడా సొంత నిధులతో తెలుగుదేశంపార్టీ నాయకులు అన్న క్యాంటీన్‌లను తిరిగి ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. అందులో భాగంగా చంద్రబాబునాయుడు కుప్పాంలో అన్నక్యాంటీన్‌ను ప్రారంభించడానికి నిర్ణయించగా కుప్పాంలో వైసిపి నాయకులు ఆ అన్నా క్యాంటీన్‌ను ద్వంసం చేయడం రాక్షసపాలన అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావహులు బిడ్డికి తమ్మయ్య, బిడ్డికి పద్మావతి, పువ్వల లావణ్య, భూపతి మాస్టర్, విజయ్‌మాస్టర్, చంద్రక రామకృష్ణ, సువ్వాను గోవింద, దొనక పవన్‌కుమార్, మండంగి బుసను, సర్పంచ్‌లు ఎంపిటిసిలు, జడ్పీటీసీలు అధిక సంఖ్యలో తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# 28వ తేదీ ప్రపంచ ఆర్యవైశ్య మహాసభకు ఆహ్వానం



**సాలూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త :** పేద వైశ్య కుటుంబాల అభ్యున్నత కోసం, అర్హులైన వారి సంక్షేమ పథకాల చర్యల కోసం ఈ నెల 28వతేదీన ప్రపంచ ఆర్యవైశ్య మహాసభను ఎస్.కోట పట్టణంలో ఉన్న సుబ్బిరామిరెడ్డి కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నామని సంఘం జిల్లా అధ్యక్షుడు గోపిశెట్టి నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన చెప్పిన వివరాలు ప్రకారం ఈ మహాసభకు ఆర్యవైశ్య సంఘం ఏపి స్టేట్ ఉపాధ్యక్షులు ఎం.వి.సత్య నారాయణ, అధికార ప్రతినిధి ఉప్పల ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా ముఖ్య అతిథులుగా ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొంటారన్నారు. అంతేకాకుండా ఈ సభలో ఈ ఆర్యవైశ్యుల అబివృద్ధి అంశాలపై చర్చ జరుగుతుందని అలాగే ఆర్యవైశ్యుల రిజిస్ట్రేషన్‌పై ఒత్తిడి ప్రభుత్వంపై తేవడం వివిధ అంశాలపై పెద్దలు మాట్లాడతారని తెలియ జేశారు. అందువలన ఎస్.కోట, ఎల్.కోట, కొత్తవలస, వేపాడ, జామికి చెందిన ఆర్య వైశ్యులు హాజరు కావాలని కోరారు.

# భక్తితత్వంతో మణిద్వీప వర్ణన పూజ



**గరివిడి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** స్థానిక వాసవీ ఆలయంలో వాసవి వనితా సంఘం ఆధ్వర్యం, ఆర్యవైశ్య సంఘ సౌజన్యంతో మణిద్వీప వర్ణణ పూజా కార్యక్రమం శుక్రవారం వైభవోపేతంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తితత్వంతో పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జాడ కన్నబాబు శాస్త్రోక్తంగా మణిద్వీప వర్ణన పూజా కార్యక్రమం మహిళతతో నిర్వహించి భక్తితత్వాన్ని పెంపొందించారు. వాసవీమాత ఆలయం పూజలతో పుణీతమైంది. భక్తిప్రపత్తులతో మహిళాలోకం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి అను గ్రహానికి ప్రాప్తులయ్యారు. కాగా ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు ఎస్.వెంకట రాజు, వి.వి.ఎస్.ఎన్.గుప్తా, ఉపాధ్యక్షులు దుర్గా జగన్నాథరావు, గౌరవ సలహాదారులు ఎస్.సత్యా రావు, కమిటీ ప్రతినిధులు వాసవీమాతకు తొమ్మిది రకాల నైవేద్యాలు సమర్పించి 9 రకాలు పూజా సామాగ్రితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆద్యాత్మిక వనంలా ఆప్రాంగణం తయార వ్వగా ఆద్యాత్మికవచనాలు, ప్రత్యేక కీర్తనలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

# ప్రతీ రైతు ఈ-పంట నమోదు చేసుకోవాలి



**బాడంగి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** మండలంలోని పాల్తేరు, బొత్సవాని వలస రైతు భరోసా కేంద్రాల్లో ఈ పంట నమోదు మీద రైతులకి అవగాహన కల్పించారు. ఈ పంట నమోదు అనేది ప్రతీ ఒక్క రైతు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ముమ్ముందు ఈ-పంట నమోదు ప్రామాణికంగా సున్నావడ్డీ, రైతుభరోసా, పంటల బీమా వర్తింపు దాన్యం కొను గోలుకి ఉపయోగపడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ పుష్పలత, విఎఎ ఎస్.బారతి, చినతల్లి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జానకి పాల్గొన్నారు.

# జాకేరులో వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం సేవలు



**వేపాడ, ఆగస్టు 26 ప్రభాతవార్త :** మండలంలోని జాకేరు గ్రామంలో వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం సేవలు శుక్ర వారం నుంచి అందుబాటులోకి వచ్చాయి. ఏడాది క్రితమే వెల్‌నెస్ కేంద్ర భవనాన్ని నిర్మించి ప్రారంభోత్సవం జరిపించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఈ భవనంలో వైఎస్సార్ ఆరోగ్య సేవలను ప్రారంభించగా గ్రామ సర్పంచ్ బుద్ద చిన్నమ్మలు, ఎం.ఎల్. హెచ్.పి రమ్య, ఎ.ఎన్.ఎం అచ్చియ్యమ్మ, గ్రామ పెద్ద బుద్ద కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**భోగాపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, తగిన చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్య కుమారి ఆదేశించారు. పోలిపల్లి గ్రామ సచివాలయాన్ని శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను, హాజరు పట్టికను పరిశీలించారు. సచివాలయంలో అందిన ఫిర్యాదులపై ఆరా తీశారు. స్పందన కార్యక్ర మంలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదుదారులకు సంతృప్తికరమైన సమాధానాన్ని ఇవ్వాలని సూచించారు. జగనన్న కాలనీల నిర్మాణం, ఒటిఎస్‌పై ఆరా తీశారు. జగనన్న కాలనీలో మంజూరైన 83 ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించి, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులు, ఎత్తు, బరువు నమోదు చేసే రికార్డులను పరిశీలించారు. గర్బిణీలు, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి బోజనం చేసేలా వారి చైతన్యపరి చాలన్నారు. ఈ పర్య టనలో తహశీల్దార్ కోరాడ శ్రీనివాసరావు, ఎంపిడిఒ బంగారయ్య, ఇఒపిఆర్‌డి సురేష్‌కుమార్, గ్రామ సర్పంచ్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం!



**బొండపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** అన్నివర్గాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని గరుడబిల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బొద్దల కృష్ణవేణి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, ఎంపిపి, జడ్పీటీసీలు గడపగడపకు వెళ్లి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వ పథకాలు వివరాలను లబ్దిదారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొత్స మాట్లాడుతూ అన్ని వర్గాలవారికి ఆర్థికంగా ఆదుకోవడం ద్వారా ఆయా వర్గాలు ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, ఎంపిపి చల్లచలంనాయుడు జడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, మండల వైసిపి కన్వీనర్ ఈదుబిల్లి కృష్ణ, మాజీ ఎంపిపిలు, బండారు బంగారం, సుంకరి ఈశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు బి.వి ప్రభూజీ, మహంతి రమణ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల పనితీరుపై ప్రజాప్రతినిధుల ధ్వజం




**పాచిపెంట, ఆగస్టు 26 ప్రభాతవార్త :** మండలంలోని పనిచేస్తున్న వివిధ శాఖాధికారుల పనితీరుపై మండల సమా వేశంలో ప్రజాప్రతినిధులు తీవ్ర ధ్వజ మెత్తారు. ఈ సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశ భవనంలో శుక్ర వారం ఎంపిపి బి.ప్రమీల అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ గొట్టూరు పంచాయతీ సర్పంచ్ తమ పంచాయతీ పరిదిలో సుమారు వంద మంది రైతులకు రైతుభరోసా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వలన ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ ఫలాల్లో ఒకటైన రైతు భరోసా పథకం అందకపోవడం వలన రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా కుడుమూరు భూ సమస్య సంబందిత రెవెన్యూ అధికారులు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని సర్పంచ్ మాదల సింహచలం ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పాచిపెంట ఎంపిటిసి సభ్యులు ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న కాలనీలో పట్టాలు నిష్పక్షపాతంగా మంజూరు చేయాలని జగనన్న ఆవయాలను విరుద్దంగా అధికారులు పని చేయకూడదని ఆయన రెవెన్యూశాఖను నిలదీశారు. దీనికి స్పందిస్తూ మండల వైస్ ఎంపిపికి దనంజయ నాయుడు పట్టాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ సమా వేశంలో మండల వైస్ ఎంపిపి నారాయణమ్మ, రెండవ వైస్ ఎంపిపి దనుంజయనాయుడు, ఎంపిడిఒ ఉమామహేశ్వరి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పెద్ద మనసు చాటిన యువకులు

**-బాలుని వైద్యం కోసం విరాళాల సేకరణ - రూ.1.70 లక్షలు అందజేత**



**నెల్లిమర్ల, ఆగస్టు 26 ప్రభాతవార్త :** మండలంలోని తంగుడుబిల్లి గ్రామా నికి చెందిన యువకులు పెద్ద మనసు చూపించారు.అదే గ్రామానికి చెందిన సారిపల్లి గౌతమ్ అనే బాలుడు బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతుండగా శస్త్ర చికిత్స కోసం లక్షలాది రూపాయిల ఖర్చు అవుతుందని వైద్యులు వెల్లడించారు. ఈ విషయం తెలుసుకున్న తల్లడిల్లుతున్న ఆ బాలుని తల్లిదండ్రులకు ఆ గ్రామ యువకులు బాసటగా నిలిచారు. విషయాన్ని సోషల్ మీడియా గ్రూపుల ద్వారా ఇతరులకు చేరవేసి సుమారు ఒక లక్ష 70 వేల రూపాయిలను విరాళాలుగా సేకరించారు. ఈ మొత్తాన్ని శుక్రవారం విశాఖలోని ఆసుపత్రిలో ఉన్న బాలుని వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు పోతల రాజప్పన్నతో పాటు గ్రామానికి చెందిన యువజన సంఘం ప్రతినిధులు చందక మన్మధరావు, ఎస్.నారా యణరావు, రెడ్డి ప్రకాష్, పైడితల్లి, ఎస్.రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై దృష్టి సారించాలి : ఎమ్మెల్యే



**బొబ్బిలి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో సాధారణ సర్వ సభ్య సమా వేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. మండలాభివృద్ధికి తమవంతు కృషి చేయాలన్నారు. అభివృద్ధికి అందరూ సహకారం అవసరమని, మండలంలో ప్రతీ గ్రామ సచివాలయంలో సిబ్బంది మండలాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుడివాడ నాగమణి, జడ్పీటీసీ అలజంగి రవికుమార్, వైస్ ఎంపిపి హేమంత్, ఎంపిడిఒ వి.సాయిరాం, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ గ్రీన్ అంబాసిడర్ల సమస్యలు పరిష్కరించాలి



**పార్వతీపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త :** పంచాయతీ గ్రీన్ అంబాసిడర్‌లు సమస్యలు పరిష్కరించాలని జి.వో నెంబర్ 132 ప్రకారం పది వేల రూపాయలు జీతం ప్రభుత్వం హామీ మేరకు చెల్లించా లని సిఐటియు నాయకులు అన్నారు. శుక్రవారం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. అనంతరం డిఆర్‌ఒకి వినతిపత్రం ఇచ్చారు. సిఐటియు జిల్లా ప్రదాన కార్యదర్శి మాట్లాడుతూ 15 మండలాల్లో సుమారుగా 1200 మంది గ్రీన్ అంబాసిడర్‌లు పని చేస్తున్నారని వీరికి ప్రతి నెల జీతాలు చెల్లించడం లేదని ఎనిమిది నెలల నుంచి 12 నెలల వరకు జీతాలు బకాయి ఉందని అన్నారు. అలాగే వీరికి వస్తున్న జీతం ఆరు వేల రూపాయలు మాత్రమేనని ఇది కూడా నెలలు తరబడి ఇవ్వకపోతే కుటుంబాలు ఆకలితో గడపాల్సిన పరిస్థితి నెలకొంటుందన్నారు.

# 'చెత్త'పై అంతర్మథనం..!

- అధికార కార్పొరేటర్ల చర్చ..!
- సహకరించని యంత్రాంగం..!
- వైకాపాకు అదే శాపం..!



**విజయనగరం (ప్రభాత వార్త) :** అధికారపక్షమైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేట్లలో చెత్త పన్నుపై అంర్మథనం ప్రారంభమైంది. ఒక విధంగా చెప్పాలంటే ఆ పార్టీలోని అన్ని శ్రేణుల్లో చెత్త ప్రభావం ఎక్కువగానే కనిపిస్తోంది. ఆ పార్టీకి చెందిన నాయకులు ఏ ఇద్దరు కలిసినా చెత్త గురించే చర్చిస్తున్నారు. చెత్త పన్ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి శాపంలా మారినట్లే కనిపిస్తోంది. చెత్త పన్ను దెబ్బకి ప్రజల ముందుకు వెళ్లలేని పరిస్థితిని వైకాపా నేతలు, కార్యకర్తలు ఎదుర్కొంటున్నారు. ఇందుకు తగు విధంగా అధికారులు సహకరించకపోవడం వారిని మరింత ఇబ్బందికి గురిచేస్తోంది. చెత్త పన్ను సమస్య ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి దృష్టికి కూడా వెళ్లినట్లు సమాచారం. దీనిపై మింగలేక, కక్కలేక అన్న చందంగా స్పందించినట్లు భోగట్ట. కరవమంటే కప్పకి కోపం, విడవమంటే పాముకి కోపం అన్న చందంగా చెత్త పన్ను వద్దు అంటే పార్టీ పరంగా ఇబ్బందులు తప్పవు, అలాగని చెత్త పన్ను కొనసాగించాలంటే రానున్న ఎన్నికల్లో ఓట్లకు దూరం కావడం ఖాయం. ఈ కారణంగానే ప్రజాప్రతినిధులెవరూ చెత్తపన్నుపై బయటకు ఏమీ మాట్లాడలేక లోలోపల మథన పడుతున్నారు.

**'చెత్త' శాపం!**

అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెత్త పన్ను శాపంలా పరిణమించింది. అన్నీ పథకాలు ఒక ఎత్తు అయితే.. చెత్త పన్ను ఒక్కటే ఒక ఎత్తుగా మారింది. అసలే ప్రభుత్వ పథకాల లబ్ధికి దూరమైన బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. రెండు, మూడు నెలలుగా సంక్షేమ పథకాల లబ్ధిపొందిన పలువురికి ఆ తరువాత నెల నుంచి సంక్షేమం ఆగిపోతోంది. దీనికి సంబంధించి సమాధానం చెప్పే నాథుడు లేడు. సచివాలయాలకు వెళితే పట్టించుకోరు. కార్పొరేటర్ల వద్దకు వెళితే నిస్సహాయ పరిస్థితే. ప్రజా ప్రతినిధులు సైతం చేతులెత్తేసే దుస్థితి. గడప గడపకు వెళుతున్న ప్రజా ప్రతినిధులకు అన్నీ ఇలాంటి చేదు అనుభవాలే. ప్రజల ముందు నిలబడలేక, వారి ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నీళ్లు నమలడమే మిగిలింది. ఈ కారణంగానే నగరం పరిధిలో జరిగే గడప గడపకు కార్యక్రమంలో సంబంధిత కార్పొరేటర్లు క్షణక్షణం భయం భయంగా గడుపుతూ మొక్కుబడిగా మమ అనిపించి, ఏదో అయ్యిందనిపిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో చెత్త పన్ను పులిమీద పుట్రలా వారిని వేధిస్తోంది. ప్రస్తుతం ఆ చెత్త సమస్యే శాపంలా మారింది. రానున్న ఎన్నికల్లో ఏ మొహం పెట్టుకుని ప్రజల ముందుకు వెళ్లాలో అర్థం కావడం లేదు.

**సహకరించని అధికారులు!**

విజయనగరంలో ఇటీవల ఒక బహుళ అంతస్థుల భవనం ముందు చోటు చేసుకున్న చెత్త వివాదం రాష్ట్రస్థాయిలో వైరల్ అయ్యింది. దీనితో పార్టీ పరిస్థితి ఇరకాటంలో పడింది. కార్పొరేటర్లందరూ స్థానిక ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. చెత్త సమస్యతో ప్రజల ముందుకు వెళ్లలేకపోతున్నామని తమ గోడు వెళ్లబోసుకున్నారు. దరిమిల నగరపాలక సంస్థ కమిషనర్‌ను పిలిచి ఎమ్మెల్యే కోలగట్ల కాస్తంత క్లాస్ పీకినట్లు విశ్వసనీయ సమాచారం. చెత్త పన్ను వసూళ్ల విషయంలో బలవంతం చేయవద్దని, చెల్లించినవారి నుంచే తీసుకోవాలని సూచించినట్లు తెలిసింది. కానీ కమిషనర్ మాత్రం బయటకు వచ్చి ఈ చెవి నుంచి విన్న మాటలను ఆ చెవి నుంచి వదిలేసినట్లు కనిపిస్తోంది. ఎందుకంటే కార్యాలయానికి వెళ్లిన వెంటనే యధావిధిగా వార్డు సచివాలయ సిబ్బందికి చెత్త పన్ను వసూళ్లలో లక్ష్యం నిర్ణయించినట్లు తెలిసింది. ఈ ఒత్తిడితో సిబ్బంది మళ్లీ ఇళ్లపై పడినట్లు సమాచారం. ఎవరైనా చెత్త పన్ను చెల్లించేందుకు నిరాకరిస్తే గృహనిర్మాణానికి సంబంధించి ఇంటి ప్లాన్ గురించి నిలదీయాలని సూచించినట్లు సమాచారం. ఇది కూడా వ్యతిరేకతనే కూడగట్టింది. ఆ అధికారుల తీరుపై ప్రజల్లో ఆగ్రహావేశాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. మళ్లీ ఏదో ఒకటి జరిగి ప్రజలందరూ నగరపాలక సంస్థ కార్యాలయంపై దాడి చేసినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని సాక్షాత్తు వైకాపాకు చెందిన కొందరు నాయకులే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఎమ్మెల్యే చెప్పినా కమిషనర్ తీరులో మార్పు రాకపోవడంపై కార్పొరేటర్లు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య చివరికి ఎవరి కొంప ముంచుతుందోనని వైకాపా శ్రేణుల్లో భయం మొదలైంది.

# ప్రశాంతంగా కొనసాగిన సామాజిక తనిఖీ



**రామభద్రపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త :** మండల పరిధిలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులు, వివిధ రకాల పథ కాలపై జరిగిన సామాజిక తనిఖీ ప్రశాం తంగా ప్రారంభమై చిన్న చిన్న తప్పులు, వాటిపై వెంటనే వివరణలతో కొనసాగి చివరికి ఒక గ్రామంలో రెండు వర్గాలుగా విడిపోయి గొడవపడి అధికారుల హామీతో ప్రశాంతంగా ముగిసింది. శుక్రవారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రాంగంలో 2019-20,2020-21,22 సంవత్స రాలకు గాను జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ జరిగింది. ఈ మూడు ఆర్థిక సంవత్సరాలలో జరిగిన సుమారు 45.52 కోట్ల రూపాయల ఖర్చుతో జరిగిన 3062 పనులకు ఉపాధి హామీ పథకం నిధులతో వివిధ శాఖల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అద్యక్షత వహించి ఎంపిడిఒ రమామణి పాల్గొని ప్రసంగించారు. మండలంలో సుమారు 19 రోజుల పాటు సోషల్ ఆడిట్ టీం స్టేట్ రీసోర్స్ పర్షన్లు ఎస్.అచ్యుతరావు, బి. కన్నారెడ్డిల ఆధ్వర్యంలో 19 మంది జిల్లా రీసోర్స్ పర్షన్లతో 22 గ్రామ పంచాయతీలలో సామాజిక తనిఖీ నిర్వమించామని వాటి నివేదికలను శుక్రవారం జరుగుతున్న సామాజిక తనిఖీ ప్రజావేదిక ద్వారా తెలియపరుస్తున్నామన్నారు. వీటిపై అభ్యంతరాలు ఏమైనఉంటే తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడి పంచాది రాధ, జిల్లా విజిలెన్స్ అధికారి విష్ణు, ఎపిడి లోకేష్ హార్టకల్చర్, వెలుగు అధికారులతో తదితరులు పాల్గొన్నారు.

# సాక్షరభారత్ కోఆర్డినేటర్లను విధుల్లోకి తీసుకోవాలి



**మెంటాడ, ఆగస్టు 26 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సాక్షరభారత్ గ్రామ సమన్వయ కార్యకర్తలు ఎఐటియుసి జిల్లా కార్యదర్శి పురం అప్పారావు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సమన్వయ కార్యకర్తలుగా పని చేసి ఎటువంటి సమాచారం లేకుండా నిర్థాక్షిణ్యంగా విధుల నుంచి 2018లో తొలగించారు. అప్పటికే గౌరవం వేతనాలు ఇవ్వకపోవడంతో దిక్కుతోచని స్థితిలో గ్రామ కోఆర్డినేటర్లు ఉన్న నేపథ్యంలో ప్రస్తుత వైఎస్సార్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా తాను అధికారంలోకి వచ్చాక తమకు ఉద్యోగ భద్రత కల్పిస్తానని చెప్పడం జరిగిందన్నారు. అయినప్పటికీ నేటివరకు ఉద్యోగాలు కల్పించడం గ్రామ కోఆర్డినేటర్లకు మొండి చేయి చూపడం పట్ల తీవ్ర ఆందోళన చెందుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ కోఆర్డినేటర్లు మండల కేంద్రాల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

27-08Pg10exHMNWJQE:Layout 1 8/27/22 11:58 PM Page 1





## బాక్సింగ్ రింగ్‌లోనే కుప్పకూలిన యువ కిక్‌బాక్సర్

**చెన్నై:** జాతీయ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌పోటీల్లో భాగంగా ఆదివారం చెన్నైలోని సదరన్‌సిటీ వేదికగా జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో 24 ఏళ్ల భారతయువ కిక్ బాక్సర్ యోరాటేడ్ కన్నుమూసాడు. కేశవ్ ముడేల్‌తో ఫైనల్ మ్యాచ్‌లో ఉండగానే బౌట్‌లో భాగంగా ప్రత్యర్థి ముడేల్ ఇచ్చిన పంచ్ యోరా తలకు బలంగా తాకింది. దీనితో స్పృహ తప్పిన యోరా రింగ్‌లోనే కుప్పకూలాడు. వెంటనే చెన్నైలోని రాజీవ్‌గాంధీ ఆసుపత్రికి తరలించారు. కానీ దురదృష్టవశాత్తూ రెండు రోజులపాటు మృత్యువుతో పోరాడిన యోరా గురువారం కన్ను మూసినట్లు ఆసుపత్రి డైరెక్టర్ వెల్లడించారు.

## ఆ ముగ్గురుపేసర్లు భారత్ జట్టును వణికిస్తారు

### పాక్ కోచ్ ముస్తాక్



**దుబాయ్:** పాక్‌జట్టులో షాహీన్ అఫ్రిదీ లేకున్నా ముగ్గురు పేసర్లు భారత్ జట్టును ఓడిస్తారని హెడ్‌కోచ్‌సక్లైన్ ముస్తాక్ అన్నాడు. గాయంతో షాహిన్ అఫ్రిది దూరం అయిన సంగతి తెలిసిందే. ఆతని స్థానంలో జట్టులోకి మహ్మద్ హస్నైన్, నసీమ్‌షా, హారీస్ రవూఫ్‌లు పాక్ పేస్ విభాగం పర్యవేక్షిస్తారు. ఆసియా కప్‌లోగట్టిపోటీ ఇస్తారని ఈ ముగ్గురు భారత్ జట్టును ఓడించే సత్తా ఉన్నవారన్నారు. గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో షాహీన్ అఫ్రిది భారత టాపార్డర్ బ్యాటర్లు కోహ్లీ, రాహుల్; రోహిత్‌శర్మలను ఔట్‌చేయడంతో భారత్ భారీ స్కోరుచేయలేక చతికిలపడింది. ఈమ్యాచ్‌లో పాకిస్థాన్ 10 వికెట్లతేడాతో విజయం సాధించింది. కొన్నేళ్లుగా పాక్ జట్టు ప్రణాళికలు, డిమాండ్లను ప్రస్తుతం జట్టులో ఉన్న ముగ్గురుపేసర్లు అమలుచేస్తున్నారని మా కెప్టెన్ బాబార్ ఆజామ్‌కు ప్రధాన కోచ్‌గా నాకు మొత్తం సహాయక సిబ్బందికి ఈముగ్గురి పేస్ సామర్థ్యంపై నమ్మకం ఉందని షాహీన్ ఉంటే పేస్ ఎటాక్‌కు లీడర్‌గా ఉండేవాడని, అయితే ఈముగ్గురూ ఒక నిర్దిష్టరోజు లేదా ఓ కండిషన్‌లో ఆటను మార్చే బౌలింగ్‌చేయగలరని ముస్తాక్ అన్నాడు. శ్రీలంక సిరీస్‌లో మొదటిటెస్టులో గాయపడినప్పటినుంచి షాహీన్ అఫ్రిది ఆటకు దూరం అయ్యాడు. ఆసియాకప్ 2022 కోసం ది హండ్రెడ్ టోర్నీలో పాల్గొంటున్న 22 ఏళ్ల మహ్మద్ హాస్నైన్‌ను అఫ్రదిస్థానంలో పిసిబి ఎంపికచేసింది. షాహీన్ స్థానంలో హ్యారిస్ రవూఫ్ పేస్ విభాగం నడిపిస్తున్నాడు.



## కిక్‌స్కూటర్‌పై రోహిత్‌శర్మ చక్కర్లు

**దుబాయి:** పాకిస్థాన్‌లో ఆసియాకప్ మ్యాచ్‌ముంగిట భారత్ కెప్టెన్ రోహిత్‌శర్మ ఒత్తిడిని తగ్గించుకునే యత్నంచేస్తున్నాడు. దుబాయ్ వేదికగా ఆదివారం రాత్రి 7.30 గంటలకు చిరకాల ప్రత్యర్థులమధ్య మ్యాచ్‌జరుగుతోంది. దాంతో ఇప్పటికే అక్కడికి చేరుకున్న ఇరుజట్ల ఆటగాళ్లు సీరియస్‌గా ప్రాక్టీస్‌చేస్తున్నారు. అయితే ప్రాక్టీస్ సెషన్ ముగిసిన తర్వాత రోహిత్‌శర్మ సరదాగా స్టేడియంలో కిక్‌స్కూటర్‌పై చక్కర్లు కొట్టారు. ఆసియా కప్‌లో తొలిసారి రెగ్యులర్ కెప్టెన్‌గా రోహిత్‌భర్మ భారత జట్టును నడిపిస్తున్నాడు. మెగా టోర్నీలో ఇప్పటికే భారత్ తరపున అత్యధిక పరుగులుచేసిన రెండో బ్యాటర్‌గా 883 పరుగులతో రోహిత్‌శర్మ కొనసాగుతున్నాడు. ఈ రికార్డులో రోహిత్‌శర్మ కంటే ముందు సచిన్ టెండూల్కర్ 971 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. అలాగే టోర్నీలో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా నిలిచేందుకు రోహిత్‌శర్మకి అవసరమైన సిక్సర్లు ఆరుమాత్రమే. ఇప్పటికే రోహిత్ 21సిక్సర్లు కట్టగా షాహిద్ అఫ్రిది 26 సిక్సర్లతో టాప్‌లో ఉన్నాడు. ఆసియాకప్‌లో భారత్ పాకిస్థాన్ ముఖాముఖి రికార్డుల్లో టీమిండియాదే ఎక్కువ. ఇప్పటివరకూ ఈ జట్లు 14 మ్యాచ్‌ల్లో పోటీపడితే భారత్ ఎనిమిది మ్యాచ్‌లు, పాకిస్థాన్ ఐదు మ్యాచ్‌ల్లో గెలిచాయి. ఒక మ్యాచ్‌లో ఫలితం లేలలేదు. కానీభారత్ పాకిస్థాన్ మధ్య మ్యాచ్ అనగానే రెండు జట్ల ఆటగాళ్లు ఒత్తిడికి గురవుతుంటారు. టోర్నీ విజేతగా నిలవలేకపోయినా ఈ దాయాదుల పోరులోమాత్రం గెలవాలన్న పట్టుదల రెండుజట్లలోను పతాకస్థాయిలో కొనసాగుతుంది.

## సెమీస్‌కు చేరిన సాత్విక్, చిరాగ్ శెట్టిజోడీ

**టోక్యో:** జపాన్ రాజధాని టోక్యోలో జరుగుతున్న ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో స్టార్ జోడీ చిరాగ్‌శెట్టి, సాత్విక్ సాయిరాజ్‌రంకిరెడ్డిలు కొత్త చరిత్రను సృష్టించారు. పురుషుల డబుల్స్ విభాగంలోప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం ఖరారుచేసుకుని ఈ ఘనత సాధించిన తొలి భారత షట్లర్ జంటగా నిలిచింది. శుక్రవారం మ్యాచ్‌లో జపాన్ బ్యాడ్మింటన్‌జోడితో తలపడి ఈరికార్డుసాధించింది.

బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా చిరాగ్‌శెట్టి, సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి జోడీ రెండోసీడ్ టకురో హోకి, యుగో కొబయాషితో క్వార్టర్‌ఫైనల్‌లో తల పడింది.తొలి గేమ్‌లో తీవ్ర ప్రతిఘటన ఎదురైనా భారత జోడీ 24:22తో పైచేయి సాధించింది. రెండో గేమ్‌లో మాత్రం జపాన్ షట్లర్ల ద్వయం చిరాగ్ సాత్విక్‌లకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా 21: 15తో ఓడించింది. తిరిగి పుంజుకున్న భారత జంట 21:14తో టకురో హోకి యుగో కొబయాషి లను అధిగమించి విజయంసాధించింది.

## ఆసియాకప్‌లో ధోనీని గుర్తుచేసుకున్న కోహ్లీ



**దుబాయ్:** క్రికెట్ టోర్నీల్లో విరాట్‌కోహ్లీ, ఎంఎస్‌ధోనీలమధ్య ఎంతో సాన్నిహిత్యం ఉందన్న సంగతి అందరికీ తెలిసిందే. కెప్టెన్‌గా ధోనీ, వైస్‌గా కోహ్లీ ఉన్న టైమ్‌లో కోహ్లీ టాపార్డర్‌లో చెలరేగితే ధోనీ చివరిలో ఫినిషింగ్ టచ్ ఇచ్చేవాడు. వీరిద్దరూ అనేకమ్యాచ్‌ల్లో విలువైన భాగస్వామ్యాలు తెచ్చారు. ఆసియా కప్ 2022లో భారత్ వర్సస్ పాకిస్థాన్ మ్యాచ్‌కు ముందుశుక్రవారం కోహ్లీ ధోనీకి తన తీపిగుర్తులు మళ్లీ తెరపైకి తెచ్చాడు. తన ట్విట్టర్ హ్యాండిల్ వేదికగా ధోనీతోకలిసి ఉన్న చిత్రాన్ని కోహ్లీ పోస్ట్‌చేసాడు. ఇది నెటిజన్ల విశేషంగా ఆకట్టుకుంది. ఈటైమ్‌లో ధోనీని కోహ్లీ ఎందుకు గుర్తుచేసు కున్నాడని ఆరాతీస్తే ధోనీ హయాంలోనే మంచి క్రికెట్‌కెరీర్‌తో కొనసాగాడు. ధోనీనిఉంచి అన్ని ఫార్మాట్ల కెప్టెన్సీ అందుకున్నాడు. ధోనికి డిప్యూటీగా బాద్యతలు చేపట్టాడు. ఇకపోతే ఆసియా కప్‌లో భారత వర్సెస్ పాక్‌మ్యాచ్‌కోహ్లీకి 100వ ఇంటర్నేషనల్ టి20 మ్యాచ్. ఇంతసుదీర్ఘకాలంగా టి20 క్రికెట్‌లో రాణిస్తున్నానంటే అందుకు ధోనీ కీలకమని కోహ్లీ గుర్తుచేసుకున్నాడు. చాలా సందర్భాల్లో దోనీ కోహ్లీకి మంచి సపోర్టు ఇచ్చాడు. భారత వైస్‌కెప్టెన్‌గా కోహ్లీ ధోనీ కెప్టెన్సీలో మంచి ఆటతీరు చూపించాడు. ధోనీ కెప్టెన్సీలో నమ్మదగ్గ వైస్‌కెప్టెన్‌గా కొనసాగడం నాకెరీర్‌లో అత్యంత ఆనందం కలిగించిందని, ఉత్తేజకరమైన కాలమని, మా ఇద్దరిభాగస్వామ్యాలు ఎంతోప్రత్యేకంగా నాకు గుర్తుంటూనే ఉంటాయని కోహ్లీ చెప్పాడు.

## నువ్వు మళ్లీ ఫామ్‌లోకి రావాలి

### కోహ్లీతో అఫ్రిది చిట్‌చాట్



**దుబాయి:** పాకిస్థాన్‌అగ్రశ్రేణి బౌలర్ షాహిన్ అఫ్రిదితో భారత్ మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ సంభాషణ లీక్ అయింది. దుబాయ్ వేదికగా ఆదివారం రాత్రి 7.30 గంటలకు భారత్ పాక్‌జట్లు ఆసియాకప్‌లో తలపడుతున్నాయి. ఈమేరకు ఇప్పటికే దుబాయ్‌చేరిన ఇరుజట్ల ఆటగాళ్లప్రాక్టీస్ చేస్తున్నారు. ఈ ప్రాక్టీస్ సెషన్‌కివెళుతూ షాహిన్ అఫ్రిదిని కలిసిన విరాట్‌కోహ్లీ ఓ 30 సెకన్లపాటు ఆతనితో మాట్లాడాడు.

వాస్తవానికి ఆసియా కప్‌లో షాహిన్ అఫ్రిది ఆడటంలేదు. పాక్‌జట్టులోకి ఎంపికైనా మోకాలి గాయం కారణంగా టోర్నీలో ఆడటంలేదని పాక్‌బోర్డు ఇప్పటికే తెలిపింది. అయినా పాక్‌జట్టుతోకలిసి దుబాయ్‌కి షాహిన్ అఫ్రిది వచ్చాడు. అక్కడ సహచరులు ప్రాక్టీస్‌చేస్తుండగా చూస్తూ కనిపించాడు.

అదేసమయంలో అటుగా వెళ్లిన విరాట్‌కోహ్లీ అఫ్రిదిని పలకరించాడు. గాయం వివరాలను కోహ్లీ ఆతడిని అడిగి తెలుసుకున్నాడు. షాహిన్ అఫ్రిది నువ్వు మళ్లీ ఫామ్ అందుకోవాలని మేం ప్రార్థిస్తున్నాం అని కోహ్లీకి చెప్పాడు. దాంతో కోహ్లీకూడా నవ్వుతూ షేక్‌హ్యాండ్ ఇచ్చి నిష్క్రమించాడు.

## చైనా విమానాలు రద్దుచేసిన అమెరికా

**న్యూయార్క్, ఆగస్టు 26:** చైనాకు చెందిన విమాన సర్వీసులను అమెరికా రద్దు చేసింది. నాలుగు చైనా విమానయాన సంస్థలకు చెందిన 26 విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సెప్టెంబర్ 5 నుంచి సెప్టెంబర్ 28 మధ్య ఈ విమానాలు నడవాల్సి ఉంది. ఇటీవల కొవిడ్-19 కేసులను కారణంగా చూపి అమెరికా విమానయాన సంస్థలకు చెందిన విమానాలను చైనా రద్దు చేసింది. అయితే చైనా ఎన్ని విమానాలయితే రద్దు చేసిందో అమెరికా కూడా అన్నే విమానాలను రద్దుచేసింది. రద్దైన విమానాల్లో జియామెన్, ఎయిర్ చైనా, చైనా సదరన్ ఎయిర్ లైన్స్, చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ సంస్థలకు చెందిన విమానాలు ఉన్నాయి. లాస్ ఏంజెలెస్ నుంచి బయల్దేరాల్సిన 19 విమానాలు, న్యూయార్క్ నుంచి బయల్దేరాల్సిన 7 విమానాలు ఈ



జాబితాలో ఉన్నాయి. అమెరికాకు చెందిన అమెరికన్ ఎయిర్‌లైన్స్, డెల్టా ఎయిర్‌లైన్స్, యునైటెడ్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానాలను ఇటీవల చైనా రద్దుచేసింది. దానికి ప్రతిగా అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ ఈ నిర్ణయం తీసుకుంది. కొవిడ్-19 తర్వాత అమెరికా, చైనా మధ్య విమాన రాకపోకల విషయంలో వివాదంనడుస్తూనే ఉంది. అమెరికా ఎయిర్‌లైన్స్ లక్ష్యంగా చైనా ఆంక్షలు విధించడంతో గతేడాది ఆగస్టులో కూడా అమెరికా ఇలానే చేసింది. చైనాకు చెందిన ఎయిర్‌లైన్స్‌ను నాలుగుకే పరిమితం చేసింది. నాలుగు వారాల పాటు 40 శాతం కెపాసిటీతో నడపాలని ఆదేశించింది. కొవిడ్‌కు ముందు ఇరు దేశాల మధ్య వారానికి 100 సర్వీసులు నడిచేవి.

## మా వాటాలకు సెబి అనుమతి అవసరం లేదు: అదానీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** తమ ప్రమోటరు కంపెనీ ఆర్ఆర్‌పిఆర్‌లో వాటాలు స్వాధీనం చేసుకోవడానికి అదానీ గ్రూప్ సంస్థ విశ్వప్రధాన్ కమర్షియల్ ప్రైవేట్ లిమిటెడ్ (విసిపిఎల్)కు సెబి విధించిన నిషేధం కేవలం ఎన్‌డిటివి వ్యవస్థాపక ప్రమోటర్లయిన ప్రణయ్, రాధికా రాయ్‌లకు మాత్రమే వర్తిస్తుందని తెలిపింది. దీనికి ఆర్ఆర్‌పిఆర్‌కు ఎటువంటి సంబంధం లేదని పేర్కొంది. ఈ నేపథ్యంలో వాటాల స్వాధీనానికి సెబి అనుమతి తప్పనిసరి అంటున్న ఎన్‌డిటివి వాదన నిరాధారమైందని, చట్టపరంగా చెల్లుబాటు కాదని అదానీ గ్రూప్ తెలిపింది. కాబట్టి ఒప్పందం ప్రకారం చెల్లించని రుణాల కింద విసిపిఎల్‌కు వెంటనే ఆర్ఆర్‌పిఆర్‌లో వాటాలు కేటాయించాలని డిమాండ్ చేసింది. ఎన్‌డిటివిలో 29.18 శాతం వాటా కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించిన అదానీ గ్రూప్, అదనంగా 26 శాతం వాటాకు ఓపెన్ ఆఫర్‌నూ వెల్లడించింది. శుక్రవారం ఎన్‌డిటివి షేరు, రోజులో అనుమతించిన గరిష్ట పరిమితికి చేరింది. బిఎస్ఇలో 4.99శాతం లాభంతో రూ.423.85 వద్ద, ఎన్ఎస్ఇలో 4.99శాతం పెరిగి 427.95 రూపాయల వద్ద స్థిరపడింది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 99 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 121 |
| విత్ స్కిన్ | (with skin) | 175 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 200 |

## తగ్గుతున్న 'మధుమేహ' ఔషధ ధరలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** డయాబెటిస్ వ్యాధితో బాధపడుతున్న వారికి గుడ్‌న్యూస్. షుగర్‌తో పాటు ఇతర చికిత్సలకు ఉపయోగించే మొత్తం 45 రకాల మందుల ఎమ్ ఆర్‌పి ధరలను ధరల నియంత్రణ సంస్థ తాజాగా సవరించింది. దీంతో ఈ ఔషధాల ధరలు తగ్గనున్నాయి. ధరలు తగ్గిన మందుల జాబితాలో డయాబెటిస్‌తో పాటు జలుబు, కొలెస్ట్రాల్, నొప్పి నివారణ, జీర్ణాశయ సమస్యలకు ఉపయోగించేవి కూడా ఉన్నాయి. షుగర్ వ్యాధితో బాధపడుతోన్న వారు ఉపయోగించే సిటాగ్లిప్లిగ్ మెట్ ఫామిన్, లినాగ్లిప్లిన్ మెట్‌పామిన్ కాంబినేషన్ డ్రగ్స్ ధరలు తగ్గనున్నాయి. ఈ ఔషధాలపై మెర్క్‌షార్ప్ అండ్ డోమ్‌కు ఉన్న పేటెంట్ హక్కుల కాల పరిమితి గత నెలతో ముగిసింది. దీంతో



మార్కెట్లోకి ఇతర రకాల సిటాగ్లిస్టిన్ జనరిక్ మందులు అందుబాటులోకి వచ్చాయి. పేటెంట్ హక్కుల పరిమితి ముగిసిన నేపథ్యంలో తగ్గిన ధరల ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించేందుకు ఎన్‌పిపిఎ ఈ నిర్ణయం తీసుకుంది. ఇదిలా ఉండగా, ఇప్పటి వరకు 15 టాబ్లెట్లు ఉండే సిటాగ్లిప్లిన్ మెట్‌ఫామిక్ ప్యాకెట్ ధర 345 రూపాయలుగా ఉండగా, కొత్తగా సవరించిన ధరలతో ఒక్కో ట్యాబ్లెట్ ధర రూ.16 నుంచి 21 మధ్యకు చేరింది. ఇక లినాగ్లిప్లిన్ మెట్‌పామిన్ ధరలను కూడా ఔషధ నియంత్రణ సంస్థ నియంత్రించింది. ఒక్కో ట్యాబ్లెట్ ధర రూ.16 నుంచి 25గా నిర్ణయించగా, 2.5 ఎంజీ ట్యాబ్లెట్ ధరను 16.17 రూపాయలుగా, 5 ఎంజి ట్యాబ్లెట్ ధర 25.33 రూపాయలుగా నిర్ణయించారు.

# వాణిజ్యం

## బిఎస్ఎన్ఎల్ 10వేల టెలికం టవర్ల అమ్మకం

**ముంబై, ఆగస్టు 26:** భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన 5జి సేవలను అక్టోబర్ నెలలో ప్రారంభిస్తుందని టెలికం మంత్రి అశ్విని వైష్ణవ్ చెబుతున్నారు. కానీ మరోవైపు బిఎస్ఎన్ఎల్ తన 10వేల మొబైల్ టవర్లను విక్రయించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బిఎస్ఎన్ఎల్ తన మొబైల్ టవర్లను విక్రయించడం ద్వారా మెరుగైన సేవలందిస్తుందా? ఇతర టెలికం కంపెనీలతో పోటీపడనుందా? ఇతర టెలికం కంపెనీలతో పోటీ పడనుందా? అనేది తెలియాలి. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ కింద మొత్తం 13,567 మొబైల్ టవర్లను విక్రయించడం ద్వారా 2025 నాటికి బిఎస్ఎన్ఎల్‌కి రూ.4వేల కోట్లు సమీకరించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి బిఎస్ఎన్ఎల్ మొదటి దశలో 10వేల టవర్లను విక్రయించాలని యోచిస్తోంది. ఇందుకోసం కెపిఎంజిని ఆర్థిక సలహాదారుగా నియమించారు. రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ వంటి థర్డ్ పార్టీ టెలికం సర్వీస్ ప్రొవైడర్లతో కో-లోకేషన్ ఏర్పాటులో ఉన్న టవర్లను మాత్రమే బిఎస్ఎన్ఎల్ విక్రయిస్తుంది. ఢిల్లీ, ముంబై మినహా దేశంలోని అన్ని ప్రాంతాల్లో మొబైల్ సేవలను అందించే బిఎస్ఎన్ఎల్ మొత్తం 68 వేల టెలికం టవర్లను



కలిగి ఉంది. ఈ టవర్లలో 70 శాతం ఫైబర్ కేబుల్స్ ద్వారా అనుసంధానించబడి 4జి, 5జి సేవలను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయి. దేశంలో ఇంత భారీ టవర్ నెట్‌వర్క్‌ను కలిగా ఉన్న ఏకైక టెలికం కంపెనీ బిఎస్ఎన్ఎల్. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ కింద 2025 నాటికి దశలవారీగా 13,567 టవర్లను బిఎస్ఎన్ఎల్‌కి, 1350 టవర్లను ఎంటిఎన్ఎల్‌కి విక్రయిం చాలి. రెండు ప్రభుత్వ సంస్థలు కలిసి 14,917 టెలికం టవర్లను విక్రయించాల్సి ఉంది. నష్టాల నుంచి బయటపడేందుకు బిఎస్ఎన్ఎల్ సేవలను ప్రోత్సహించాలని ప్రభుత్వం కోరుకుంటోంది. దీని కోసం భారత్ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్‌ను

## రెండు కంపెనీలకు అదానీ గ్రూప్ ఓపెన్ ఆఫర్



**న్యూఢిల్లీ,ఆగస్టు 26:** నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, విద్యుత్తుప్లాంట్లు, బొగ్గు గనులు, డేటా కేంద్రాలు, డిజిటల్ సేవలు, రిటైల్ విభాగాల్లో అగ్రగామిగా ఉన్న అదానీ, సిమెంటు రంగంలోనూ దూసుకెళ్లేందుకే వడివడిగా అడుగులు వేస్తోంది. అంబుజా సిమెంట్స్, ఎసిసిల్లో మెజారిటీ వాటాను స్విట్జర్లాండ్ సంస్థ హోల్సిమ్ నుంచి 10.5 బిలియన్ డాలర్లతో కొనుగోలు చేస్తున్న అదానీ గ్రూప్, వాటిల్లో మరో 26శాతం చొప్పున వాటాను సొంతం చేసుకునేందుకు శుక్రవారం ఓపెన్ ఆఫర్ ప్రారంభించనుంది. సెప్టెంబర్ 9న ఇది ముగియనుంది. ఇందుకు రూ.31వేల కోట్లు వెచ్చించనుంది. అంబుజా సిమెంట్స్ ఒక్కో షేరుకు రూ.385, ఎసిసికి రూ.2300 చొప్పున చెల్లించనుంది. అంబుజా సిమెంట్స్‌లో 51.63 కోట్ల ఈక్విటీ షేర్లను పబ్లిక్ వాటాదార్ల నుంచి కొనుగోలు చేసేందుకు రూ.19,879.57 కోట్లను అదానీ గ్రూప్ వెచ్చించనుంది. ఎసిసిలో 4.89 కోట్ల షేర్లను కొనుగోలు చేసేందుకు రూ.11,259.97 కోట్లను వినియోగించనుంది. హోల్సిమ్‌కు అంబుజా సిమెంట్స్‌లో 63.19 శాతం, ఎసిసిలో 54.53శాతం వాటాలున్నాయి. ఈ రెండు సంస్థలకు కలిపి సంయుక్తంగా 70 మి.టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యముంది.

## స్వల్ప లాభాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఆగస్టు 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో ఉత్సాహంగా ప్రారంభమైన సూచీలు ఒకదశలో అమ్మకాలతో నష్టాల్లోకి జారుకున్నాయి. కానీ కనిష్టా వద్ద కొనుగోళ్ల మద్దతుతో చివరికి స్వల్ప లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. సెన్సెక్స్ చివరికి 59.15 పాయింట్లు లాభపడి 58,833.87 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 36.45 పాయింట్లు పుంజుకొని 17,558.90 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.83 వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి, ఏసియన్ పెయింట్స్, డాక్టర్ రెడ్డీస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, టైటాన్ కంపెనీ, కోటక్ మహీంద్రాబ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రాఅండ్ మహీంద్రా, ఎల్అండ్‌టి, టెక్‌మహీంద్రా, టాటా స్టీల్, సన్ ఫార్మా, స్టేట్ బ్యాంకు ఆఫ్ఇండియా, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి.



## ఐషర్ మోటార్స్ సిఒఒ రాజీనామా

**ముంబై, ఆగస్టు 26:** ద్విచక్ర వాహన తయారీ దిగ్గజం ఐషర్ మోటార్స్ చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ రాజీనామా చేయడంతో ఐషర్ మోటార్స్ మూడు శాతానికిపైగా పతనమైంది. సిఒఒ కాళేశ్వరన్ అరుణాచలం తన రాజీనామాను సమర్పించారని కంపెనీ వెల్లడించింది. సెప్టెంబరు 2న పనివేళలు ముగిసే సమయానికి అమల్లోకి వస్తుందని తన ఫైలింగ్‌లో తెలిపింది. రాజీనామాకు గల కారణాలను సంస్థ వెల్లడించలేదు. కాగా యేడాదికాలంలో సంస్థకు గుడ్‌బై చెప్పిన సీనియర్ ఉద్యోగుల్లో ఇది తాజాది కావడం విశేషం. గతేడాది ఆగస్టులో రాయల్ ఎన్‌ఫీల్డ్ సిఇఒ వినోద్ దాసరి రాజీనామాతో నిష్క్రమణల పరంపర మొదలైంది. తర్వాత చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ లలిత్ మాలిక్, నేషనల్ బిజినెస్ హెడ్ పంకజ్ శర్మ కూడా రాజీనామా

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.